THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

ESTABLISHED 1984

సపరివార పత్రిక

₹ 20

20.7.2018



కొత్త సీరియల్ ప్రారంభం


Others say they will
make you beautiful.
We know you already are.
Beyouty. An innerwear designed for the real me - true comfort, soft fabric, perfect fit. So thoughtful, it's as if it's designed by a friend.
Celebrate the real you.
Beyouty™
You deserve it
NEW YORK · LONDON · PARIS
BRANDIS INDIA
MARKETING TO INDIA
For enquiries call +91 9972399488 / 080 41170656 www.brandisindia.com


EPSON
EXCEED YOUR VISION
7 PAISE BLACK*
18 PAISE COLOUR
Composite Colour*
*The total Colour CPP including black ink is 25 paise.
ఇల్లైనా లేదా
ఆఫీస్ అయినా
ఇండియా
అతి తక్కువ
ధరకే
ప్రింట్ చేస్తుంది
India's No.1 Inkjet Printer
70 మిలీ రీఫిల్ ఇంకు బాటిళ్ళు
₹299 నుండి ప్రారంభం
Y C Bk M
ఎప్సన్ ఇంక్‌ట్యాంక్ ప్రింటర్స్
ప్రింట్ చేయడానికి ఏకైక మార్గం
2.5 MILLION HAPPY USERS IN INDIA
భారతదేశపు నం.1* ఇంకు జెట్ ప్రింటర్
330 సర్వీసు సెంటర్లు 252 నగరాలు
శ్రేణి ఎ4, ఎ3, కలర్/మోనో, వైఫై, ఎథెర్నెట్, డ్యూప్లెక్స్
1 సంవత్సరం ఆన్-సైట్ వారంటీ*+ ఉచిత ఇన్‌స్టాలేషన్
Visit jointherevolution.co.in or call
ANDHRA PRADESH Vijayawada 98852 22296, Vizag 95028 85566, Tirupati 75696 95781 TELANGANA 99896 33221
eClean
Epson Helpline: For product info or service - 1800 425 0011
For service - 1860 3000 1600 (9AM - 6PM) (Mon - Sat)
Email: think@eid.epson.co.in
SMS EPSON TO 58558
*Total Colour Cost Per Print - 18 Paise (CMY) + 7 Paise (K) = 25 Paise. Cost Per Print (CPP) is calculated based on quoted Page Yield for Black (4,500 pages) and Composite (Cyan/Magenta/Yellow - 7,500 Pages) ink bottles, and MRP of Epson genuine ink bottles. Quoted yields are based on the ISO 24711/24712 patterns of mixed text and colour graphics with Epson methodology. Quoted yields are based on the replacement ink bottles purchased. Part of the ink from the included bottles is used for printer startup so yields could be lower than those of replacement ink bottles. Actual yields vary due to reasons including images printed, print settings, temperature and humidity. Yields may be lower when printing infrequently or predominantly with one ink colour. Ink is used for both printing and printhead maintenance. All inks are used for both black and colour printing. Quoted CPP applicable for L130, L310, L360, L405 and L565. *Source: IDC Asia Pacific Quarterly Hardcopy Peripherals Tracker 2018 Q1. Volume and Value Market share of A4 Inkjet Printers and MFPs. Conditions apply.



THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

సీరియల్స్

కథలు


స్పెషల్ ఫీచర్స్

శీర్షికలు

చందాను www.swatipublications.com
వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com
swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్)
₹6666 (100 డాలర్లు)

ESTABLISHED 1984
సంపుటి 35 | 20.7.2018 | సంచిక 3
అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట
పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002



పాఠక దేవుళ్ళకు నమస్కారం

ఎడిటర్
వేమూరి బలరామ్

If you can't make it good,
atleast make it look good



ముఖచిత్రం
కేథరిన్ థ్రెసా

ప్రయోజనమందరిదీ!

ప్రేమ అంటే, నీ ఇరుగుపొరుగులతో, నీకు సంబంధముండే ప్రతివానితో ఐక్యం కావడమే. ఏకత్వం అనుభవించడమే!

ఒక కుడిచేయి తనలోతానీవిధంగా తర్కించుకుంది; నేను ఈ శరీరాన్నంతా పోషిస్తున్నాను. అన్ని పనులూ నేను చేస్తున్నాను. నా కష్టంవల్ల ఇతరేంద్రియాలన్నీ సుఖపడుతున్నాయి.

నా సంపాదనంతా పొట్టకు సమర్పించడమూ, దాని ద్వారా తదితర అవయవాలకు పోవడం సమంజసంగా లేదు. నేను సర్వం అనుభవించాలి" అని తలపోసి అన్నాన్ని తన చర్మంలోకి ఎక్కించుకుంది. కాని ఇటువంసంకుచితత్వంవల్ల దానికేమైనా ప్రయోజనముంటుందా?

దానివల్ల చేయి లావెక్కింది. వాచింది. కాని వాపు బలం కాదు. ఆరోగ్యం కాదు.

అలాగే ఒక కందిరీగను తీసుకొని కుట్టించుకుంటే వాయడంలేదా? ఇతరేంద్రియాలకన్నా, బలంగా ఉండడానికి మార్గమిదేనా? ఇటువంటి స్వార్థపద్ధతులవల్ల, ఆత్మవంచనే జరుగుతుంది. స్వనాశనమే సంభవిస్తుంది.

ఈ ప్రపంచమంతా ఒక్కటే శరీరం. దానికి నీ శరీరం ఒక చేయిలాంటిది కనుక, నీవు జయం పొందాలంటే ప్రపంచమంతా వేరు. నేనొక్కణ్ణే వేరు అని పాక్షికబుద్ధిని పరిత్యజించాలి. చెయ్యి అభివృద్ధి పొందాలంటే, శరీర ప్రయోజనమే తన ప్రయోజనమని గ్రహించవలసివచ్చింది.

తన ఆత్మ, మణికట్టు మొదలు, భుజాలవరకే బంధింపబడివుండలేదు. శరీరమంతా ఉన్న ఆత్మ తన ఆత్మే అని చేయి గుర్తించలేకపోతే, స్వనాశనం సంభవిస్తుంది. నాకూ విశ్వానికీ భేదం లేదు. విశ్వమే నేను, నేనే విశ్వం; నేనే దేవుడను మేమిద్దరమొక్కటే అని నీవు గ్రహిస్తేనే కాని, నీకు పరిపూర్ణ జయం లభించదు.

-స్వామి రామతీర్థ

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002
Printed and Published by the owner VEMURI BALARAM

Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233
Mktg. 243 3938 Fax: 0866-243 0433

ప్రతి అమ్మాయికి సెక్యూర్ ప్లేస్ అనూస్...!



అనూస్ గురించి నా చిన్నప్పటి నుంచి వింటున్నాను. కాని అనూస్‌ను ఎక్స్‌పీరియన్స్ అయ్యే అవకాశం నాకు ఇప్పటికి కలిగింది. అక్కడికి వెళ్ళగానే ఒక పాజిటివ్ ఫీలింగ్, ఇది నా ప్లేస్ అని అనిపించింది. అనూస్‌లో అన్ని సర్వీసెస్ నాకు నచ్చాయి. అనూస్‌లో బెస్ట్ విషయం ఏమిటంటే, ఏ ట్రీట్‌మెంట్ గురించి అయినా సరే వారు అపారమైన శ్రద్ధ తీసుకోవటమే కాక, కస్టమర్ సంతృప్తి చెందారా లేదా అని నిర్ధారించుకుంటారు. నేను అనూస్‌లో కంప్లీట్ నేచురల్ మేకోవర్ ప్యాకేజ్ తీసుకున్నాను. ఈ ప్యాకేజ్‌లో కస్టమర్‌కి కావలసిన హెయిర్, స్కిన్, బాడీ మరియు వెయిట్ గురించిన కస్టమైజ్డ్ సర్వీసెస్ ఉంటాయి. ప్యాకేజ్ పూర్తయిన తరువాత కూడ అనూస్ టీమ్ మనకి పూర్తిగా టచ్‌లో ఉండటమే కాక మనకెన్ని సందేహాలున్నా క్లియర్ చేస్తూ ఉంటారు. బ్యూటీ గురించి కాని, అలాగే హెల్త్ గురించి కాని బోలెడన్ని టిప్స్ ఇస్తూ ఉంటారు. ఏం చేయాలో ఏం చేయకూడదో ఎప్పటికప్పుడు మనకు గుర్తు చేస్తూనే ఉంటారు. ఈపాటికే మీకు అర్థమై ఉంటుంది, అనూస్ వారిని ఒక్కసారి కలిస్తే చాలు, లైఫ్‌లాంగ్ అనూస్ ఫ్యామిలీలో మెంబర్ అయిపోయినట్లే అని.



హరితేజ, సినీ యాక్ట్రెస్, బిగ్ బాస్ ఫేమ్

మామూలుగా మనం హెయిర్ స్టైల్ గురించి ఒకచోటికి, ఫేషియల్ గురించి మరోచోటికి, స్కిన్ లిఫ్టింగ్, వెయిట్‌లాస్, హెయిర్ లాస్ ఇలా ఒక్కొక్క సమస్యకు ఒకచోటికి వెడుతుంటాం. అంతేకాకుండా ఎక్కడ రీజనబుల్ ప్రైస్‌కి చేస్తారు, ఏది బెస్ట్ ఇలా చాల ఆరా తీస్తుంటాం. ఇవన్నీ పెద్ద తలనొప్పి పైగా టైమ్ వేస్ట్. ఇలా ఆలోచిస్తున్న నాకు ఒక మంచి విషయం అర్థం అయింది. బ్యూటీకి సంబంధించిన అన్ని సర్వీసెస్ అనూస్‌లోనే లభ్యమవుతాయని, అనూస్ అన్ని విషయాల్లోనూ మనకు సహాయంగా ఉంటుందని, ప్రతి విషయంలో గల మంచి చెడ్డలు మనకు ఎక్స్‌ప్లెయిన్ చేసి అది కావాలా వద్దా అనే నిర్ణయం మన చేతుల్లోనే పెడతారని అర్థమయింది. అక్కడి స్టాఫ్ అంతా ఎటువంటి భేషజాలకు పోకుండా చక్కటి ఫ్యామిలీ ఎన్విరాన్‌మెంట్‌తో పాటు ప్రతి అమ్మాయికి అవసరమైన సెక్యూర్ ప్లేస్ అని నేను ట్రీట్‌మెంట్స్ కోసం అనూస్‌కి వెళ్ళినప్పుడు అర్థం చేసుకున్నాను. **థాంక్యూ ఫర్ ఆల్ ద లవ్.** ♥ 🙂

జుట్టు రాలుతోందా? కెమికల్స్ ఏ మాత్రం లేని నేచురల్ బ్లాక్ హెయిర్ కలర్ ఒక్కటే మీ జుట్టును కాపాడుతుంది



అనూస్ బ్లాక్ ఎక్స్‌పర్ట్ అప్లికేషన్‌కై YouTube లో ఈ క్రింది లింక్‌ను క్లిక్ చేయండి :

https://www.youtube.com/watch?v=JIuUHIbfGxk&t=16s

హెయిర్ డై మీకు అవసరం లేదా? అయినా జుట్టు రాలుతోందా?

అనూస్ హెన్నా ఒక్కటే మీకు సరి అయిన పరిష్కారం



అనూస్ హెన్నా అప్లికేషన్‌కై YouTube లో ఈ క్రింది లింక్‌ను క్లిక్ చేయండి :

https://www.youtube.com/watch?v=A0uyzQHlukg&t=3s

అనూస్ వీడియోస్‌కై మీ వాట్సప్ నంబరును ఈ **91000 34054** కు షేర్ చేయండి. ఆన్‌లైన్‌లో కొనాలంటే **www.anoos.com**

అనూస్ హెర్బల్ ప్రొడక్ట్స్ మీ దగ్గరలోని సూపర్ మార్కెట్స్‌లోగాని, షాపులోగాని పొందాలంటే, పదే పదే అడిగి ఒత్తిడి పెంచండి.

మా సేవలకై మీ ప్రశ్నలను ఈ నంబరుపై 99596 16106 సంప్రదించండి – అనూస్ సిస్టర్స్

ANOO'S
SALON & CLINIC Since 1983
TELANGANA | ANDHRAPRADESH
KARNATAKA | TAMILNADU | USA

Watch Anoo's Programme
Every Friday in TV'9 at 12.30 PM
Every Saturday in STAR MAA at 7.30 AM
Every Saturday in HMTV at 1.30 PM.

***Services & International Beauty School Courses:* 99596 16106**
***Product Enquiries:* 9100034054**

అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక

సాక్షి
6.7.2018



తెలుగు వారపత్రికా రంగంలో... స్వాతిముత్యం! తెలుగింటి అభిమాన వారపత్రిక స్వాతి సపరివార పత్రిక శ్రీ వేమూరి బలరామ్ గారి సారథ్యంలో అపురూప వారపత్రిక చిన్నలనుండి పెద్దలవరకూ ఆసక్తికరంగా చదివించే విజ్ఞాన వారపత్రిక తెలుగింట తెలుగునాట, తెలుగు నోట కళకళలాడే అందాల వారపత్రిక స్వాతి సపరివార పత్రిక ఎన్నో సీరియల్స్, మరెన్నో కథలు విభిన్న శీర్షికలు... సరస శృంగార 'సమరం' సమ్మేళనం రసవత్తర వారపత్రిక స్వాతి సపరివార పత్రికకు జన్మదిన శుభాకాంక్షలు!

ఎల్.ప్రఫుల్లచంద్ర ధర్మవరం

స్వాతి సపరివార పత్రిక 34వ జన్మదినం జరుపుకున్న సందర్భంగా మాయొక్క సంస్థ పదాదికారులు, సభ్యులు మరియు సోలాపూర్ పట్టణ 6 లక్షల తెలుగు ప్రజల తరపున హార్దిక శుభాకాంక్షలు.

జి.తిప్పణ్ణ కార్యదర్శి
తెలుగు భాషాభివృద్ధి సార్వజనిక గ్రంథాలయం, సోలాపూర్

బి.కె.ఎస్.వర్మ... కుంచె దించిన 'తెలుగింటి స్వాతి ముత్యం' 34వ జన్మదిన సంచిక ఆదే ఆప్యాయతానురాగ వల్లరులతో మేము కూడా మా ప్రత్యేక శుభాకాంక్షలు ప్రశంసాపూర్వకంగా అందజేసుకుంటున్నాం.

ఎస్.ఎస్.చంద్రబోస్ విశాఖపట్నం

పాఠకుల ముంగిళ్లలో తను ఓ కుటుంబసభ్యురాలిగా అలరిస్తోంది. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడిని కోరుకుంటున్నాను. శీర్షికలన్నీ ఎంతో ప్రయోజనకరంగా ఉంటున్నాయి.

జి.వి.మురళీమోహన్ ముచ్చుమిల్లి

34 సంవత్సరాలు నిర్విఘ్నంగా పూర్తిచేసుకొని 35వ సంవత్సరంలోకి సగర్వంగా అడుగిడిన మా స్వాతికి జన్మదిన శుభాకాంక్షలు దీర్ఘాయుష్మాన్‌భవ! 34వ జన్మదిన సంచికను 'తండ్రీ-కూతుళ్ళు' స్పెషల్‌గా తీర్చిదిద్ది మమ్మల్ని మైమరపించే విషయాలకు పెద్దపీట వేస్తుంది స్వాతి అని చెప్పకనే చెప్పారు.

పి.నరసయ్య హైదరాబాద్

వచ్చేవారం స్పెషల్
ఫిజియోథెరపీ

34 దాటిన స్వాతి పాఠకుల హృదయసీమల్లో చిరంజీవిగా కొలువుండాలని ఆకాంక్షిస్తున్నాం.

34వ జన్మదిన సంచికలో ఎడనెడ తండ్రికీ-కుమార్తెకు మధ్య విరాజిల్లే అనుబంధాన్ని సూచించే సూక్తి ముక్తాలను వెదజల్లడము మాకు ఎంతో నచ్చింది.

ప్రసాద్ గొడారిగుంట

ఇది మంచి సమయం



12.7.2018 మరియు 13.7.2018 - శ్రీ విలంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, నిజజ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. 14.7.2018 నుండి ఆషాఢమాసం, శుక్లపక్షం.

12.7.2018 గురువారం
తిథి: చతుర్దశి మ. 12.02 వరకు
నక్షత్రం: ఆరుద్ర రా. 9.54 వరకు
వర్జ్యం: ప. 8.08-9.33 వరకు
దుర్ముహూర్తం : ప. 9.57-10.49 వరకు. మ. 3.10-4.02 వరకు
రాహుకాలం: మ. 1.45-3.22 వరకు
మంచి సమయం : లేదు
సూర్యోదయం: 5.38కి
సూర్యాస్తమయం: 6.39కి

13.7.2018 శుక్రవారం
తిథి: అమావాస్య ప. 8.18 వరకు.తదుపరి ఆషాఢ శుద్ధ పాడ్యమి తె. 4.32 వరకు
నక్షత్రం: పునర్వసు సా. 6.59 వరకు
వర్జ్యం: ప. 8.27 నుండి 9.51 వరకు. రా. 2.02 నుండి 3.26 వరకు
దుర్ముహూర్తం: ప.8.13 నుండి 9.05 వరకు. మ. 12.33-1.25 వరకు
రాహుకాలం: ప.10.30-12.08 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.39కి
సూర్యాస్తమయం: 6.39కి

14.7.2018 శనివారం
తిథి: విదియ రా. 12.55 వరకు
నక్షత్రం: పుష్యమి సా. 4.07 వరకు
వర్జ్యం: రా. 3.30-4.55 వరకు
దుర్ముహూర్తం: ఉ.5.37-7.20 వరకు
రాహుకాలం: ప. 8.53-10.30 వరకు
మంచి సమయం: ప. 10.30-11.50 వరకు
సూర్యోదయం: 5.39కి
సూర్యాస్తమయం: 6.39కి
జగన్నాథస్వామి రథోత్సవం

15.7.2018 ఆదివారం
తిథి: తదియ రా. 9.35 వరకు
నక్షత్రం: ఆశ్లేష మ. 1.28 వరకు
వర్జ్యం: రా. 12.20-1.47 వరకు
దుర్ముహూర్తం: సా.4.53-5.45 వరకు
రాహుకాలం: సా. 5.00-6.38 వరకు
మంచి సమయం: మ. 12.05 నుండి 1.25 వరకు
సూర్యోదయం: 5.39కి
సూర్యాస్తమయం: 6.39కి

16.7.2018 సోమవారం
తిథి: చవితి సా. 6.41 వరకు
నక్షత్రం: మఘ ప. 11.12 వరకు
వర్జ్యం: సా. 6.37-8.06 వరకు
దుర్ముహూర్తం : మ. 12.32 నుండి 1.24 వరకు.మ. 3.09-4.01 వరకు
రాహుకాలం: ఉ. 7.11-8.52 వరకు
మంచి సమయం: ప. 9.00 నుండి 10.25 వరకు
సూర్యోదయం: 5.39కి
సూర్యాస్తమయం: 6.38కి

17.7.2018 మంగళవారం
తిథి: పంచమి సా. 4.20 వరకు
నక్షత్రం: పూర్వఫల్గుని ప.9.27 వరకు
వర్జ్యం : సా. 4.19-5.51 వరకు
దుర్ముహూర్తం: ప. 8.12 నుండి 9.04 వరకు రా. 11.02-11.52 వరకు
రాహుకాలం: మ.3.22-4.59 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.37కి
సూర్యాస్తమయం: 6.38కి

18.7.2018 బుధవారం
తిథి : షష్ఠి మ. 2.37 వరకు
నక్షత్రం:ఉత్తరఫల్గుని ప.8.20 వరకు
వర్జ్యం: సా. 4.34-6.08 వరకు
దుర్ముహూర్తం : ప. 11.40 నుండి 12.33 వరకు
రాహుకాలం: మ.12.07 నుండి1.45 వరకు
మంచి సమయం: మ. 2.40-3.25 వరకు
సూర్యోదయం: 5.40కి
సూర్యాస్తమయం: 6.38కి

* మన మాష్టారు గొప్పవాడు.

దశదిశలా నవ్వులు కురిపించే

కామెడీ కథల పోటీ



ఒక్కో కథకి నజరానాగా

₹10,000 బహుమతి



అలా పది కథలకు

లక్ష రూపాయల బహుమతులు



ప్రచురణకు తీసుకున్న ప్రతి కథకు ₹ 2,000

నవ్వగలిగిన ఏకైక ప్రాణి మనిషి ఒక్కడే! నవ్వు మానవజాతికే గొప్ప వరం. 'నవ్వు, నవ్వించు' అన్నారు. నవ్వు ఓ గొప్ప టానిక్.

శరీరంలో ఎక్కడ నలతగా వున్నా సరే, నవ్వితే ఆ నొప్పి తగ్గుతుందనేది ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయవేత్తల పరిశోధనల్లో తేలింది. అందుకే నవరసాలలో ఒకటైన నవ్వును అందరికీ పంచేందుకే ఈ కామెడీ కథల పోటీ. ఆరోగ్యాన్ని, ఆయుష్షును పెంచే ఈ ఛాలెంజీ పోటీలో రచయిత(త్రు)లందర్నీ పాల్గొనవలసిందిగా కోరుతున్నాం.




: నిబంధనలు :

మీ కామెడీ కథ, స్వాతి సపరివార పత్రికలో బొమ్మతో సహా, ప్రచురణలో రెండు పేజీలుమాత్రమే రావాలి.అనగా మీ వ్రాతప్రతి **ఆరు అరఠావులకు** మించకుండా వుండాలి. కాగితానికి ఒకవైపున మాత్రమే రాయాలి.

ప్రతి అరఠావుకు సుమారుగా ఇరవై ఐదులైన్లు ఉండాలి.

1. కామెడీ కథల ఎంపికలో స్వాతి సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. ఈ పోటీ గడువు తేదీని పొడిగించేందుకుగానీ, పోటీని రద్దు చేసేందుకుగానీ, స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి.
2. అనువాదాలూ, అనుకరణలు, ఇతర పత్రికలకి పంపబడి పరిశీలనలో ఉన్న రచనలను పంపవద్దు.
3. కామెడీ కథలు తమ స్వంతమే అని, అముద్రితమని, తమ స్వదస్తూరితో రాసిన హామీ పత్రాన్ని విధిగా జత పరచాలి.
4. బహుమతి యోగ్యం కానివాటిని సాధారణ ప్రచురణకు తీసుకునే హక్కు మాకుంది.
5. ప్రచురణార్హం కాని కథలను తిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవరు జతపరచాలి. 'కామెడీ కథల పోటీ'కి అని కవరుమీద స్పష్టంగా రాయాలి.

మీ కామెడీ కథలను ఎడిటర్, స్వాతి సపరివార పత్రిక, అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట, పోస్ట్ బాక్స్ 339, విజయవాడ 520 002కు పంపాలి



కామెడీ కథలు మాకు చేరవలసిన ఆఖరు తేది : **10.8.2018**

Glenmark

డేండ్రఫ్ గురించి మరియు
మీరు ప్రస్తుతం వాడుతున్న యాంటి-డేండ్రఫ్ షాంపు గురించి
మీ నమ్మకాలను, మీరు తెలుసుకోబోయే నిజాలు మార్చేస్తాయి.

విశ్వాసం #1 డేండ్రఫ్ అంటే కంటికి కనిపించే ఫ్లేక్స్ మరియు వాటిని శుభ్రపరచుకుంటే డేండ్రఫ్ సమస్యనుండి విముక్తి పొందవచ్చును

నిజం: డేండ్రఫ్ లక్షణాలలో ఒకటి మాత్రమే ఫ్లేక్స్. వాస్తవంగా చూస్తే డేండ్రఫ్ పలు రకాల, విభిన్నమైన సమస్యల కాంప్లెక్స్ ఇంటర్‌లింక్, స్కేల్ప్‌పై మైక్రోఆర్గానిజమ్స్ పేరుకుపోవడం వల్ల కలుగుతుంది (మాడ). ఈ మైక్రోఆర్గానిజమ్స్ పలు లక్షణాలుగా వాటంతట అవే కనపడతాయి. ఇవి ఫ్లేకింగ్ నుండి ఇచింగ్ వరకూ, చివరికి స్కేల్ప్‌పై ఫంగల్ ఇన్ఫెక్షన్ కూడా కలుగవచ్చును. అందువల్ల, ఫ్లేక్స్‌ను కడిగేసుకుంటే డేండ్రఫ్ సమస్యను పరిష్కరించుకున్నట్లు కాదు.

SCALPE+ యాంటి-డేండ్రఫ్ షాంపు ఈ పలు రకాలుగా కలిగే వాటిని పరిష్కరించడానికి ప్రత్యేకంగా ఫార్ములేట్ చేయబడినది. ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన దీని కెటోకోనజోల్ ఫార్ములేషన్ డేండ్రఫ్‌ను కలిగించే మైక్రోఆర్గానిజమ్స్ ఎదుగుదలను అడ్డుకుంటుంది, ఆ విధంగా డేండ్రఫ్ సమస్యకి సమగ్రమైన పరిష్కారాన్ని అందజేస్తుంది.

విశ్వాసం #2 డేండ్రఫ్‌ని నయం చేసుకోవడానికి మీ జట్టుకు ప్రతి రోజు షాంపు పెట్టుకోవాలి

నిజం: లేదు! మీ జుట్టుకు మరియు స్కేల్ప్‌కు రోజూ షాంపు పెట్టుకోవడం వల్ల వాటి నేచురల్ నూనెలను వదిలేలా చేయవచ్చును మరియు దానికి పోషణ లేకుండా చేస్తుంది, దాంతో ఇంకాస్త డేండ్రఫ్ సంబంధిత ఇబ్బందులకు దారితీస్తుంది.

డెర్మటాలజిస్టులు సిఫారసు చేసినట్లుగా **SCALPE+** యాంటి-డేండ్రఫ్ షాంపును డేండ్రఫ్ సంబంధిత సమస్యలు అన్నిటి నుండి విముక్తి కొరకు 4 వారాలలో 3 రోజులకు ఒకసారి వాడాలి. దాని కెటోకోనజోల్ ఫార్ములేషన్, 72 గంటల* పాటు డేండ్రఫ్‌ను కలిగించే మైక్రోఆర్గానిజమ్స్ పనిపడుతుంది, మొదటి సారి ఉపయోగించిన వెంటనే, అందువల్ల రోజూ మీ జుట్టుకి షాంపూ పెట్టుకోవలసిన అవసరం లేదు.

విశ్వాసం #3 డేండ్రఫ్ ఒక సారి వచ్చిందంటే, మరలామరలా వస్తూనే ఉంటుంది

నిజం: ఇచింగ్/ఫ్లేకింగ్/స్కేలింగ్, హెయిర్ ఫాల్ మరియు డ్రైనెస్ లాంటి పలు రకాల సమస్యల యొక్క ఇంటర్‌లింక్ డేండ్రఫ్. ఇంకాపైగా, ఈ పలు రకాల సమస్యల పరిష్కారానికి రెగ్యులర్ యాంటి-డేండ్రఫ్ షాంపూలను వాడడం తగినంతగా ఉండదు, ఇది మామూలుగా డేండ్రఫ్ సమస్య మరలామరలా రావడానికి దారితీస్తుంది.

SCALPE+ యాంటి-డేండ్రఫ్ షాంపు ఈ ఇంటర్-లింక్డ్ సమస్యలు ప్రతి ఒక్కదానిని పరిష్కరించడానికి డిజైను చేయబడినది, దీనిని సిఫారను చేయబడిన విధంగా 4 వారాలలో 3 రోజులకు** ఒకసారి వాడడం వల్ల తరచుగా డేండ్రఫ్ తిరగబెట్టడాన్ని# నివారిస్తుంది.

విశ్వాసం #4 యాంటి-డేండ్రఫ్ షాంపూలను వాడడం జుట్టు రాలిపోయేలా చేస్తుంది

నిజం: స్కేల్ప్ ఇచింగ్, డ్రైనెస్, అధింగా స్కేలింగ్ మరియు ఫ్లేకింగ్ లాంటి సమస్యలను డేండ్రఫ్ తనతో పాటుగా కొని తెచ్చుకుంటుంది. దీని కారణంగా దురదపుట్టే స్కేల్ప్‌ను ఎప్పుడూ గోక్కోవలసిన అవసరం పడుతుంది. వదలకుండా గోక్కోవడం జుట్టు మొదళ్ళను దెబ్బతీయవచ్చును, దాంతో అవి చిట్లిపోవచ్చును. ఇంకాపైగా, సర్ఫేక్టెంట్స్ కలిగి ఉన్న రెగ్యులర్ యాంటి-డేండ్రఫ్ షాంపూలు స్కేల్ప్‌ను పొడిగా మరియు దురదపుట్టేలా చేస్తాయి.

SCALPE+ యాంటి-డేండ్రఫ్ షాంపు, డేండ్రఫ్‌ను కలిగించే మైక్రోఆర్గానిజమ్స్ ఎదుగుదలను ఆపివేస్తుంది, దాంతో ఇవి స్కేల్ప్ పరిస్థితిని తగ్గిస్తుంది, పర్‌సిస్టెంట్ స్క్రేచింగ్‌ను కనీసంగా చేస్తుంది. ఈ విధంగా జుట్టు రాలిపోయే సమస్యని పరిష్కరిస్తుంది.

BBDO INDIA

SCALPE+
EXPERT ANTI DANDRUFF SHAMPOO

విశ్వాసం #5 యాంటీ-డేండ్రఫ్ షాంపూలు అన్నీ జుట్టు పొడిగా అయ్యేలా చేస్తాయి

నిజం: రెగ్యులర్ యాంటీ-డేండ్రఫ్ షాంపూలు, బ్యాలెన్సింగ్ కండిషనర్ బేస్ లేకుండా ఉన్న డిటర్జెంట్ బేస్డ్ సర్ఫెక్టెంట్లను కలిగి ఉంటాయి. యాంటీ-డేండ్రఫ్ షాంపూలు ఎక్కువ సమయం పాటు వాడితే, పొడి మరియు చిక్కుపడిన జుట్టుకు దారితీస్తుంది.

SCALPE+ యాంటీ-డేండ్రఫ్ షాంపు, కండిషనింగ్ బేస్‌ను కలిగి ఉంటుంది, ఇది స్కాల్ప్‌పైన మాయిశ్చర్‌ను మరియు జుట్టును సంరక్షిస్తుంది. ఇంకా, దాని సమర్థవంతమైన ఫార్ములేషన్ కారణంగా దీనిని 3 రోజులకు** ఒకసారి మాత్రమే వాడాలి. అందువల్ల, పొడి మరియు చిక్కుపడే జుట్టు రిస్క్ ఉండదు.

డేండ్రఫ్ గురించి పై నమ్మకాలలో ఏదైనా మీకు నిజమయితే, మీ యాంటీ-డేండ్రఫ్ షాంపును గురించి సీరియస్‌గా మరలా ఆలోచించవలసిన అవసరం ఉంటుంది.

SCALPE+ యాంటీ-డేండ్రఫ్ షాంపుకు మారిపోండి, ఇది మీ డేండ్రఫ్ సంబంధిత సమస్యలన్నిటి నుండి ఎక్కువ సమయం ఉండిపోయే ఉపశమనాన్ని కొరకు ఉన్న టోటల్ డేండ్రఫ్ సొల్యూషన్



*ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కాస్మెటిక్ సైన్స్‌లో ప్రచురించబడిన స్టడీ ప్రకారం
షాంపూ ఉపయోగించినంత కాలం
~డేండ్రఫ్ కారణంగా
**4 వారాల పాటు 3 రోజులకు ఒకసారి మరియు ఆపై వారానికి ఒకసారి, సంపూర్ణమైన ఫలితంగా ఉపయోగించాలి.

ముందస్తు మూడ్ వచ్చింది

ఎన్నికలు ఎప్పుడు! ఇదే ఇప్పుడు దేశమంతా వేసుకుంటున్న ప్రశ్న. వాస్తవానికి ఎన్నికలకు పదినెలల కాలం వున్నప్పటికీ అంతదాకా ఎన్నికలు ఆగవని, ముందుగానే ఎన్నికలు వచ్చితీరతాయన్న ఆలోచనలోకి అన్ని పార్టీలూ వచ్చాయి. ఢిల్లీ, అమరావతి, హైదరాబాద్‌లలో ప్రభుత్వాలు నడిపే నాయకులు కూడా ఆ ఆలోచన నిజమేననిపించేలా ప్రవర్తిస్తున్నారు.

నరేంద్రమోడీ మనసులోకి ఒక రాజకీయ ఆలోచన వస్తే ఇక దానిని అమలుచెయ్యకుండా వుండడని, ఏదోక విధంగా అందరినీ ఒప్పించి ముందస్తుకు సిద్ధం చేస్తాడు. ఆ నేర్పు ప్రధాని నరేంద్రమోడీ దగ్గర వుంది.

ముందస్తు ఎన్నికలు నిర్వహించే హక్కు రాజ్యాంగం ప్రకారం కేంద్రప్రభుత్వానికి వుంది. అలాగే లోక్‌సభ గడువుకు ఆరు నెలలు ముందుగా ఎన్నికలకు వెళ్ళే అవకాశం కేంద్రంలో అధికారంలో వున్నవారు ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చు.

గతంలో పలుమార్లు ఇటువంటి ముందస్తు ఎన్నికలు జరిగాయి. నాడు ఆ నిర్ణయాన్ని అన్ని పార్టీలూ అంగీకరించాయి.అటువంటి ముందస్తు ఎన్నికలవల్ల కేంద్రంలో అధికారంలోవున్న పార్టీలు లబ్ధిపొందిన సందర్భాలు, దెబ్బతిన్న సందర్భాలు ఉన్నాయి.

ఈ అంశాలను నరేంద్రమోడీ పరిగణనలోకి తీసుకోకుండా వుండడు. అయితే ఈసారి ముందస్తు ఎన్నికలమీద జాతీయస్థాయిలో ఆసక్తి పెరగటానికి కారణం నరేంద్రమోడీ చేస్తున్న జమిలి ఎన్నికల ప్రతిపాదన. ఈ ఆలోచన ఒక సంవత్సరకాలంగా నలుగుతున్నది. కాని జూలై నెలలో దానికి ఒక స్పష్టమైన రూపం ఇచ్చే యత్నం జరుగుతున్నది. జమిలి ఎన్నికలపై మీ అభిప్రాయం ఏమిటో తెలియజేయమని ఎన్నికల సంఘం వివిధ రాజకీయ పార్టీలకు ఉత్తరాలు రాసింది.

అదే సమయంలో జమిలి ఎన్నికల ప్రతిపాదనా అంశంమీద అఖిలపక్ష సమావేశాన్ని లా కమీషన్ ఏర్పాటుచేసింది. ఆ రెండు రాజ్యాంగసంస్థలు ఏర్పాటుచేసిన సమావేశాలు లేదా అభిప్రాయసేకరణ గడువుతేదీలు ఒకేలావుండటం గమనించాల్సిన విషయం.

పార్లమెంట్ వర్షాకాలపు సమావేశాలకు తేదీలను ప్రకటించారు. జూలై ఎనిమిదవ తారీఖు నుండి ఆ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సరిగా అదే సమయంలో జమిలి ఎన్నికలపై పార్టీలు తమ అభిప్రాయాలను తెలియజేయమంటున్నారు.

ఒకవిధంగా జమిలి ఎన్నికల ప్రతిపాదనా అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకు తీసుకురావాలనేప్రభుత్వం భావిస్తున్నది. జమిలి ఎన్నికల అంశం మీద నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా ఒక నిర్ణయం తీసుకుంటుందేమోనన్న సందేహం కాంగ్రెస్ పార్టీకివుంది.

అటువంటి అవకాశం నరేంద్రమోడీకి ఇవ్వకుండా, జమిలి ఆలోచన వద్దనుకునేలా ఆయనకు రాజకీయ షాక్ ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ఆలోచన.

అందుకోసం రాజ్యసభ ఉపాధ్యక్ష పదవికి జరిగే ఎన్నికను ఉపయోగించుకుంటున్నది. రాజ్యసభ ఉపాధ్యక్షుడు కురియన్ పదవీకాలం ముగిసింది.

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన వెంటనే కొత్త ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవాలి. సంఖ్యాపరంగా రాజ్యసభలో బిజెపియేతర పార్టీలదే పైచేయి.

అయితే బిజెపితో మిత్రపక్షంగా వున్న శివసేన ఎదురుతిరిగేందుకు సిద్ధంగా వుంది.అదే సమయంలో ఎన్.డి.ఎ. కూటమిలో లేని కొన్ని పార్టీలు బిజెపికి మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా వున్నాయి.

ప్రతిపక్షాల ఐక్యతా ప్రదర్శనకు ఇదే తగిన సమయం అనేది కాంగ్రెస్ పెద్దల ఆలోచన.

అందుకే తమ 'అహం' చంపుకుని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదిత అభ్యర్థికైనా మద్దతు ఇవ్వటానికి తమ సంసిద్ధతను ప్రకటించింది.

కాంగ్రెస్ ఐక్యతా ఎత్తుకు పైఎత్తుగా భారతీయ జనతాపార్టీ కూడా మరో ప్రాంతీయపార్టీ బిజెడి అభ్యర్థి పేరును తెరమీదికి తెస్తోంది. రాజ్యసభ ఉపాధ్యక్ష ఎన్నికలో విజయం సాధిస్తే బిజెపి కూటమికి కొత్త ఉత్సాహం వస్తుంది. ప్రతిపక్షాల సమైక్యతను సులభంగా దెబ్బ తీయగలుగుతారు.

అధికార బిజెపి బలహీనపడిన ఈ సమయాన్ని ప్రతిపక్షాలు వదులుకోవు. ఎన్నిరకాలుగా ఇబ్బందులుపెట్టాలో అన్నిరకాలుగా అవరోధాలు ఏర్పరుస్తారు. బడ్జెట్ సమావేశాలలో సభను జరగకుండా అడ్డుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా అంశంపై పోటాపోటీగా వైకాపా, తెలుగుదేశం పార్టీలు ప్రతిపాదిత అవిశ్వాస తీర్మానాలు చర్చకు రాకుండా అధికారపక్షం అడ్డుకున్నది.

ఆ అంశాన్ని ఏదో ఒక విధంగా చర్చిద్దామన్న ఆసక్తి ప్రతిపక్షాలకు వుండివుంటే సభలో ప్రశాంతత ఏర్పడివుండేది. అలా కాకుండా ప్రాంతీయపార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగానే సభలో గందరగోళం నిర్వహించారు.

నాటికీ నేటికీ పరిస్థితుల్లో అంతకన్నా మార్పేమీ లేదు. తిరిగి అదే పరిస్థితి నెలకొని పార్లమెంట్ సమావేశాలు తుడిచిపెట్టుకుపోతే అది అధికారపార్టీకిదెబ్బ. తాము అమలుచేయాలనుకున్న విధానాలను అమలు చేయలేరు. తీసుకురావాలనుకున్న కొత్త బిల్లులను సభ ముందు ఉంచలేరు. సభను ఎదుర్కోలేక ఆర్డినెన్స్‌లవైపు మొగ్గటం బి.జె.పి.కి ఇబ్బంది కలిగిస్తుంది.

ఎలాగూ జరగని సభను

కార్పోరేట్ రంగంలో ఘరానా నేరాలు పెరగటం చూస్తుంటే కంపెనీ సి.ఎ.లు తమ విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారా! అనే సందేహం కలుగుతోంది. -రామనాథ్ కోవింద్, రాష్ట్రపతి





వాతావరణ మార్పులవల్ల భారత్ తీవ్రంగా నష్టానికి గురయ్యే ప్రమాదం నుండి వ్యవసాయాన్ని కాపాడుకోవాలి. -అరవింద్ సుబ్రమణ్యం, కేంద్ర ఆర్థిక సలహాదారు

నమ్ముకుని ఎన్నికల కాలవ్యవధివరకు ఎదురుచూస్తూ కూర్చుంటే ప్రతిపక్షాలు పుంజుకునేందుకు అవకాశం ఇచ్చినట్టవుతుందనేది బిజెపి అగ్రనేతల ఆలోచన.

కాబట్టి సమయం చూసుకుని ఎన్నికల్లోకి వెళ్ళి పోవటమే మంచిదనుకుంటున్నారు. జమిలి ఎన్నికలు రాజకీయ నిర్ణయం.

అయితే కేవలం రాజకీయనిర్ణయంగా వెళ్ళేందుకు వీలులేని పరిస్థితి వుంది. ప్రధాని నరేంద్రమోడీ ముఖ్యమైన ప్రాంతీయపార్టీ నేతలతో ఈ విషయం మీద చర్చ జరిపినట్టు కనిపిస్తోంది. నీతి ఆయోగ్ సమావేశాలు జూన్‌లో జరిగినపుడు అటువంటి సంప్రదింపులు జరిగాయన్నది సంకేతం.

నీతి ఆయోగ్ సమావేశాలు ముగించి వచ్చిన వెంటనే కె.సి.ఆర్. చంద్రబాబులిద్దరూ ముందస్తు ఎన్నికల విషయం తమ పార్టీ కార్యకర్తల దగ్గర ప్రస్తావించారు. అదేవిధంగా జమిలి ఎన్నికలకు తాను సిద్ధమని ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయిక్ ప్రకటించాడు.

తమిళనాడులో అధికారంలోవున్నది బిజెపి మిత్రపక్షమైన అన్నా డి.ఎమ్.కె. బీహారు ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ముందస్తు, జమిలి ఎన్నికలకు సిద్ధమవటంకన్నా మరోమార్గం లేని పరిస్థితి. ఇక హర్యానా, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలన్నీ భారతీయ జనతాపార్టీ చేతిలోనే వున్నాయి కాబట్టి ఆ యా రాష్ట్రాలను ఒప్పించటం కష్టమైన విషయం కాదు.

రాజస్తాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాలలో నవంబరులో ఎన్నికలు జరగాల్సివుంది.

ఆ రాష్ట్రాల ఎన్నికలతో లోక్‌సభ ఎన్నికలను కలపాలన్నది బిజెపి ఆలోచన. ఆ ఆలోచన వెనుక స్వార్థ రాజకీయం వుంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో బి.జె.పి. ప్రభుత్వాలు వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి.ఆ రెండురాష్ట్రాలలో ఓడిపోతామేమోనన్న భయం బిజెపిలో వుంది.

2013 ఎన్నికల్లో ఆ రెండు రాష్ట్రాలలో బిజెపి గెలుపు ప్రభావం 2014 లోక్‌సభ ఎన్నికలమీద పడి నరేంద్రమోడీ గెలుపును సులభం చేసింది.

ఇప్పుడు 2018 నవంబరులో ఆ రెండు రాష్ట్రాలలో బిజెపి గెలవకపోతే ఆ ఓటమి ప్రభావం ఖచ్చితంగా 2019 ఎన్నికలమీద పడితీరుతుంది.

కాబట్టి రాజస్తాన్, ఎమ్.పి.లాంటి రాష్ట్రాల ఎన్నికలతోపాటు లోక్‌సభ ఎన్నికలు జరిపితే సమస్యలు రాష్ట్రస్థాయివికాక జాతీయస్థాయివి ప్రధానమౌతాయి. రాష్ట్ర బిజెపిముఖ్యమంత్రుల పాలన విషయం మీద నుండి ప్రధాని నరేంద్రమోడీ పరిపాలన మీదికి ప్రచారాన్ని, ప్రజల దృష్టిని మళ్ళించగలుగుతారు.

జమిలి ఎన్నికల విషయంలో ఖర్చు తగ్గింపు, పదే పదే ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేకపోవటం, అభివృద్ధి కార్యక్రమాలు ఆటంకం లేకుండా అమలు వంటి సాంకేతిక, ఆకర్షణీయ అంశాలను చూపిస్తున్నారు. మనదేశంలో 1952 సంవత్సరంలో తొలి సారస్వత ఎన్నికలు జరిగాయి.

ఆ తర్వాత 1967 వరకు లోక్‌సభ, శాసనసభ ఎన్నికలు ఏకకాలంలోనే జరిగాయి. 1967 వరకు కాంగ్రెస్ పార్టీ హవా అన్ని రాష్ట్రాలలో నడిచింది.

ఆ ఎన్నికల్లో ప్రతిపక్షాలు కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్‌ని ఓడించాయి. కొన్నింటిలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటుచేశాయి. సంకీర్ణ ప్రభుత్వాలు అంతర్గత విభేదాలతో పతనమైన దరిమిలా లోక్‌సభ, శాసనసభ ఎన్నికలు విడిపోయాయి.

తిరిగి 1967కు ముందున్న ఏకకాలంలో ఎన్నికలు జరిపించాలన్నది నరేంద్రమోడీ ఆలోచన.

అన్ని పార్టీలు అంగీకరించకుండా జమిలి ఎన్నికలు నిర్వహించటం కష్టం. పంజాబ్, కర్ణాటక, కేరళ, పశ్చిమబెంగాల్ వంటి చోట్ల బిజెపియేతర పార్టీలు అధికారంలో వున్నాయి.

తమ ఐదేళ్ళపదవీకాలం ముగియకుండా ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరం వాటికి లేదు.గెలుపుమీద

⇨ ముందస్తా! జమిలి ఎన్నికలా!

⇨ జమిలి ఎన్నికలకు మోడీ ఉత్సాహం

⇨ ప్రతిపక్షాలు అంగీకరించవు

⇨ ముందస్తుకు తెలుగు సి.ఎమ్.లు సై

పూర్తి విశ్వాసముంటే,జమిలి ఎన్నికలు దేశానికి మేలని ఆ యా పార్టీలు భావిస్తేమాత్రమే అది సాధ్యమౌతుంది. ప్రస్తుతానికి అటువంటి ఏకాభిప్రాయం కష్టమే.

నరేంద్రమోడీకి మిగిలింది తన చేతిలోవున్న లోక్‌సభ ఎన్నికలను ముందుకుతీసుకురావటం.అదినవంబరు, డిశంబరు సమయంలో ఎమ్.పి., రాజస్తాన్, చత్తీస్‌ఘడ్ శాసనసభల ఎన్నికలతో కలపటం.

లేదా జమిలి ఎన్నికలఆలోచనే అమలుచేయాలనుకుంటే ఆ మూడురాష్ట్రాలలో ప్రభుత్వ పదవీకాలం ముగిసినా వెనువెంటనే ఎన్నికలు నిర్వహించక, ఆ మూడు రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించటం.

పాలనను నేరుగా కేంద్రం చేతిలోకి తీసుకుని, ప్రస్తుతం ఆ యా రాష్ట్ర ప్రభుత్వాల మీదున్న వ్యతిరేకతను ఓటర్లు మరచిపోయే పనులు చేసి ఆపైన లోక్‌సభ ఎన్నికలతో కలపటం.

రాజకీయ అంచనాలు అన్ని పార్టీలు వేసుకుంటున్నాయి. ఆరునెలలు ముందస్తుగా ఎన్నికలు జరిపే ఆలోచన నరేంద్రమోడీ చేస్తాడా!లేదా! అనేది స్పష్టమవ్వాల్సివుంది.

2004లో వాజ్‌పేయి ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్ళి ఓడిపోయింది. తొలి ఎన్.డి.ఎ. ప్రభుత్వ చేదు అనుభవమేతిరిగి రెండవ ఎన్.డి.ఎ.ప్రభుత్వానికి కలిగితే! ఈ సందేహం బిజెపి పెద్దల మనసులో వుండేవుంటుంది. మరోవైపు ప్రతిపక్షాలు ఐక్యతారాగం ఊపులో వున్నాయి.

యు.పి.లో గెలుపు, కర్ణాటకలో ఫలించిన ప్రయోగం ప్రతిపక్షాలకు అనుకూల అంశాలు. అయితే ప్రతిపక్షాలు పరిష్కరించుకోవాల్సిన అంశాలు ఇంకా చాలా వున్నాయి. సీట్ల సర్దుబాట్లు, మోడీని ఢీకొనే నాయకుడి పేరు ఇంకా తేల్చుకోలేదు.

వారి చర్చలు ఒక కొలిక్కివచ్చి, వారంతా ఏకమై మరింత బలపడేలోపే ఎన్నికలు ప్రకటిస్తే సీట్ల ఒప్పందాల పేచీలు మొదలై ప్రతిపక్షాలు పీలికలవుతాయన్నది బిజెపి అంచనా. ఎన్నికల విజయాలపై ఎవరి అంచనాలు వారివి. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు తమదేనన్న ధీమా కొందరు నేతలది.

ఎన్నికలు రాకున్నా తమ పార్టీ యంత్రాంగాన్ని బలపరచుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు విస్తృతమైన ప్రచారం ఇప్పటినుండే మొదలుపెట్టారు. ఒక్కొక్క ఎమ్.పి. చేత ఆ ప్రాంత అంశానికి సంబంధించి, విభజనచట్టంలోని అంశాల అమలుపై దీక్షలు చేయిస్తున్నాడు.

కడప ఉక్కుదీక్ష అవగానే విశాఖ రైల్వేజోన్‌దీక్ష మొదలవుతున్నది. మధ్యలో దళితతేజం.ఏదోఒక పేరుతో ప్రతి జిల్లాలో ఒక దీక్ష నడుపుతున్నాడు. ఇలా ఎన్నికల వరకు పార్టీలో ఆ వేగం తగ్గనివ్వని విధంగా చూడటం చంద్రబాబు లక్ష్యం.

తెలంగాణలో కె.సి.ఆర్. ఇటువంటి రాజకీయ వాతావరణం సృష్టించాడు. స్థానిక సంస్థల ఎన్నికలతో మొత్తం అధికారం తన చేతిలోకి వచ్చేయ్యాలని టి.ఆర్.ఎస్. భావిస్తున్నది.

తాను వాగ్దానంచేసిన ముస్లిమ్ రిజర్వేషన్ వంటి అంశం మరుగునపడేలా చేస్తూ తనకు అనుకూల అంశాలను మాత్రమే ప్రజలలోకి తీసుకువెళుతున్నాడు కె.సి.ఆర్. కాబట్టి ఈ రెండు రాష్ట్రాలలో ముందస్తు ఎన్నికల హడావుడి అధికంగా కనిపిస్తోంది.

కాని మిగిలిన దేశంలో ఈ స్థాయిలో ముందస్తు హడావుడి కనిపించటంలేదు. "ఎన్నికలను ముందుకు తెచ్చి, జమిలిచేసి లబ్ధిపొందే ఆలోచన బిజెపి విరమించుకోవాలని" కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. జమిలి ఎన్నికలు తెచ్చి జాతీయ ప్రాధాన్యతా అంశాలు, దేశభద్రత, సమగ్రత వంటి అంశాలను ప్రచార అస్త్రాలుగా ఎంచుకుని ఎన్నికల్లో దూసుకుపోవాలన్నది బిజెపి ఎత్తుగడ.

'జాతి ప్రయోజనాలు పట్టని ప్రతిపక్షాలు' అనే థీమ్‌ని ప్రచార అంశంగా ఇప్పటికే బిజెపి ఎంచుకుంది. 'మోడీ వర్సెస్ ఎవరు?' అనే కొత్త నినాదం తెచ్చితీరతారు. నరేంద్రమోడీ తప్ప ఈ దేశానికి రక్షకుడు లేడన్న నినాదం హోరెత్తనుంది.

ఆ ప్రవాహంలో కొట్టుకుపోకూడదనే తెలుగు ముఖ్యమంత్రులు తాపత్రయపడుతున్నది.

ముందస్తు ఎన్నికలకు 'సై' అన్న తర్వాత ఇకఎవరి ఎత్తుగడలు వారివి. గెలుపే ప్రధానంకాని, మార్గం ప్రధానం కాదన్న రీతిలో ప్రచారం సాగనుంది.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు

జగన్నాథ రథోత్సవం

ఎన్ని దేవాలయాలు లేవు? ఎందరు దేవతలు లేరు? ఎన్ని దేవాలయాల్లో ఎన్నెన్ని రథోత్సవాలు లేవు? మరి ఆ రథోత్సవాలకి లేని ప్రత్యేకత ఈ పురి జగన్నాథస్వామికి మాత్రమే ఎందుకుందిట?... అని ఈ తీరుగా ఆలోచించిలోనికి దిగితే అనేకానేక విశేషాలు మనకి కన్పిస్తాయి.ప్రతి విశేషమూ అంతరార్థమయంగానే గోచరిస్తుంది. క్రమంగా చూద్దాం!

ఈ దైవం పుట్టుక

ఆ దేశాన్ని ఏలే ఇంద్రద్యుమ్న మహారాజుకి ఓ కల తెల్లవారుజామున వచ్చింది. ఆ కలకి అనుగుణంగా ఆయన 'చంకీ' అనే పేరున్న నదికి వెళ్ళాడు నిద్రలేచాక. కలలో కన్పడ్డవిధంగానే పెద్ద కొయ్య కొట్టుకొచ్చింది. ఒడ్డుకి చేరింది. భటులతో తన భవనానికి తెప్పించాడు.

ఆ కలలో కన్పడ్డతీరుగానే ఆ కొయ్యని శిల్పంగా చేయగల నైపుణ్యమున్న శిల్పి వచ్చాడు గొడ్డలీ ఇతర పరికరాలతో ఈ కొయ్యని మూడు దైవవిగ్రహాలుగా చేసిపెడతానన్నాడు. రాజు ఇంకా ఆశ్చర్యం నుండి తేరుకోకుండగానే శిల్పి అన్నాడు-

'ఆ కొయ్యని ఓ పెద్దగదిలో వేయించండి. 40 రోజులపాటు ఎవరూ లోనికి రాకుండా ఏర్పాటు చేయండి. ఈ రోజే పనిని ప్రారంభిస్తాను.

సమయానికి తిండీ నీరూ పంపితే చాలు'-అని. నిజమా? కలా? అని అంటాం కదూ! ఇక్కడయితే కలే నిజమౌతోందన్పించింది రాజుకి.



జగన్నాథస్వామి రథోత్సవం : 14.7.2018

ఆ నోటా ఆ నోటా ఈ వార్త పరిసరాలంతా వ్యాపించింది. గదిలో కొయ్య-శిల్పి... తలుపులన్నీ మూసి ఉండడం... ఏ చప్పుడూ విన్పడకపోవడం... తండోపతండాలుగా జనం చూసివెళ్తూండడం... జరిగిపోతోంది. ఇదంతా దైవలీల అనుకుంటూ ఉండిపోయారంతా.

అందరికీ ధైర్యంగానే ఉన్నా రాణిగారికి ఇతర స్త్రీలంతా చెప్పిన మాటలూ అక్కడక్కడి వార్తలూ ప్రకారం ఏవేవో అనుమానాలు రేకెత్తాయి. లోపల శిల్పి జీవించి ఉన్నాడా? ఏదైనా అపశకునవార్త వినాల్సి వస్తుందా? అని. స్త్రీలంతా రాణిగారిమీద ఒత్తిడి తెస్తే రాణిగారు రాజుగారిని ఒత్తిడి చేశారు.

అంతే! బలవంతానా గది తలుపులని తెరిపించారు. శిల్పి క్రోధంతో చూస్తూ 'నీచుడా! మాట తప్పావుగా! ఇవిగో ఈ విగ్రహాలింకా కాళ్ళూ చేతులూ కళ్ళూ పూర్తికాకుండా అసంపూర్ణంగానే ఉన్నాయి.

ఇలాగే విడిచేసివెళ్ళిపోతున్నా'నంటూ తన పని ముట్లని తీసుకుని ఎంత ప్రాధేయపడినా వినకుండా వెళ్ళిపోయాడు శిల్పి. రాజుతోపాటు అందరూ బాధ పడ్డారు. అపచారం చేశామనుకున్నారు.

అదే రోజు రాత్రి కలలో జగన్నాథుడు కన్పించి 'అలాగే ప్రతిష్ఠించు. పూజల్ని అలాగే అందుకుంటా' నన్నాడు. జగన్నాథ-సుభద్ర-బలభద్ర విగ్రహాలని అలాగే ప్రతిష్ఠించదలిచాడు రాజు.

ప్రతిష్ఠాపన

తెల్లవారుజామున వచ్చే కల తప్పక నిజమవుతుందని శాస్త్రం. అందుకే కొయ్య రావడం-శిల్పి రావడం పని ప్రారంభంకావడం క్రమక్రమంగా జరిగిపోయాయి. ఇక్కడి ప్రధాన కథలో దైవమే కలలో కన్పించి 'అలాగే ప్రతిష్ఠించవలసిం'దనడమేదుందో అది- ఆ ప్రతిష్ఠింపబడే శిల్పాలకి శాశ్వతత్వం ఉండదని చెప్పడానికి సంకేతం.

అందుకే ఈ విగ్రహాలని 8-11-12-19-27 సంవత్సరాలకి ఓ మారు అలా ఓ ప్రత్యేకమయిన లెక్కప్రకారం వాటిని తొలగించి మట్టిలో ఖననం చేస్తారు. శ్రాద్ధభోజనాలని కూడా పెడతారు.

విగ్రహాలన్నీ కొయ్యతోనే ఉండడమనేది- కొయ్యకి ఎలా గొడ్డలి నరుకుడు బాధ ఉంటుందో, పుచ్చు పట్టడం, బుగిలిపోవడం, చెదలు పట్టడం, పగుళ్ళు రావడం... వంటివి ఉంటాయో- అలాగే ఈ పుట్టిన శరీరానికీ వ్యాధులూ ఆందోళనలూ భౌతికమయిన కష్టాలూ మృత్యువూ అనేవి ఉంటూనే ఉంటాయని చెప్పడానికి సంకేతం.

బలభద్రుడూ సుభద్రా జగన్నాథుడూ అనే ఈ మూడే మూడు విగ్రహాలుండడమనేది మూడూ వేరు కావనీ ఇవి స్థూల సూక్ష్మ కారణ శరీరాలకి సంకేతాలని చెప్పడానికీ వీటిని నిజానికి ఒక్కటిగానే చూపవలసి ఉన్నప్పటికీ అందరికీ అర్థమయ్యేందుకు వీలుగా మూడుగా ఉంచామని చెప్పడానికి సంకేతం.

ఎవరికి వారికి పెళ్ళిళ్ళంటూ అయిపోయాక ఎవరికివారుగా అయినప్పటికీ పుట్టింట్లో అన్నదమ్ముల్లా అప్పచెల్లెళ్ళలా, అన్నాచెల్లెళ్ళులా, అప్పాతమ్ముళ్ళలా కలిసిమెలిసే ఉండాలని చెప్పేందుకు సంకేతమే ఈ 3 విగ్రహాలూ ఒకేచోట కన్పిస్తూ ఉండడానికి కారణం. ఇద్దరు అన్నలమధ్యా చెల్లెలు ఉండడమనేది చెల్లెలిని అన్నలు ఎంతో జాగ్రత్తగా - తండ్రితర్వాత తండ్రిలా చూసుకోవాలని చెప్పడానికి సంకేతం.

రథమంటే...?

'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే'

రథంలో ఊరేగుతూ ఉన్న జగన్నాథుణ్ణిగాని చూస్తే ఇక మరో జన్మంటూ ఉండనే ఉండదనేది ఈ ప్రసిద్ధమైన వాక్యానికి అర్థం. ఇదే నిజమైతే ప్రతి సంవత్సరం ఈ జగన్నాథుణ్ణి ఆ రథోత్సవంలో దర్శించే లక్షలాదిమంది భక్తులకి పునర్జన్మే ఉండదని అనుకోవాలా? అది సరికాదు. రథమంటే ఊరేగబోతున్న ఊరేగుతున్న రథాలనేది అర్థంకాదు.

'ఆత్మానం రక్షినం విద్ధి శరీరం రథ మేవ చ' అని చెప్పబడిన తీరుగా ప్రతి వ్యక్తీ ఓ రథానికి సంకేతం. అందుకే రథానికి సరిపోయే తీరులోనే- ఏదో ఎలాగో బండి లాక్కుంటూ వస్తున్నాను,కూసాలు (ఇరుసులు) అరిగిపోయాయి. జీవిత చక్రాలని ఈడ్చుకుంటూ వస్తున్నాను, వాడికేం రోజూ ఊరేగుతాడువంటి నానుడులు లోకంలోకొచ్చాయి.

అలాంటి శరీరమనే రథానికి పైభాగమైన శిఖరం వ్యక్తి శిరసుకి సంకేతం. రథచక్రాలు వ్యక్తి పాదాలకి సంకేతం. రథంలో దైవాన్ని ఉంచే మధ్యభాగం వ్యక్తి హృదయస్థానానికి సంకేతం. రథం ఊరేగుతూ ప్రయాణించే మార్గం వ్యక్తి మనస్సుకి సంకేతం.

ఆ రథానికి కట్టబడిన రెండువైపుల తాళ్ళూ వ్యక్తికున్న అహంకార మమకారాలకి సంకేతం.

దైవం తనదైన ఆలయానికి రాగానే రథపు తాళ్ళని తొలగించడమనేది దైవసన్నిధానాన్ని చేరితే అహంకార మమకారాలు తొలగిపోతాయనీ అలా తొలగింప జేసుకోవాలనీ చెప్పడానికి సంకేతాలు.

ఇంతటి గొప్పదైన రథం మధ్యభాగంలో భగవంతుణ్ణి ఊరేగిస్తూ భక్తులవద్దకి ఆయనే రావడమంటే, అది ఎవరిమటుకువారే ఈ జగన్నాథస్వామిని తమ హృదయాలనే రథమధ్యభాగంలో ఉంచుకుని ఆయన్నే నిరంతరం దర్శించుకోగల్గుతూవుంటేగనుక మళ్ళీ జన్మంటూ ఉండనే ఉండదని చెప్పడానికి సంకేతం.

డా॥ మైలవరపు శ్రీనివాసరావు



దైవం మానుషరూపేణ...

ఇక్కడ దేవుడే మనుషునికి సంకేతంగా కన్పిస్తున్నాడని చెప్పడానికి మరిన్ని ఆధారాలు కన్పిస్తాయి ఆ దృష్టితో పరిశీలిస్తే.

ప్రతిరోజూ ఆయనకి 65 తీరుల పిండివంటలతో భోజనాలని ఏర్పాటుచేసి నైవేద్యం పెట్టడం జరుగుతూవుంటుంది.ఎవరైనా అన్నిటినీ చేసుకుంటారు ఇళ్ళలో? ఒకవేళ చేసుకోవాల్సిన అవసరం ఏ ఉత్సవం కారణంగానో శుభకార్యం సందర్భంగానోగాని వస్తే అన్నిటిని తినగలరా? మరెందుకు ఇన్నిటిని చేయడం? అని మనం ఆలోచిస్తాం.

అయితే జగన్నాథునికి 84 లక్షల జీవరాశుల చొప్పున 14 భువనాలలోనూ కలిపి 14 x 84 లక్షల జీవరాశులూ సంతానమే. అందుకే ఆయన ఇన్ని ఆహార పదార్థాలనీ ఆరగించినట్లుగా చేసుకుంటూ అలా నైవేద్యంపెట్టిన ఆహార సారాన్ని ఆ యా ప్రాణులకి అందిస్తూవుంటాడు.

తన సంతానం కడుపు నిండిందీ లేనిదీ అనుక్షణం గమనించుకుంటూవుంటాడు.

స్నేహితుడా-రహస్య



పినిశెట్టి శ్రీనివాసరావు

రాత్రి పదకొండు.బార్లు, పబ్బులు మూసేసే టైము. మందుబాబులు ఇళ్ళదారిపట్టారు. ఆ దారిలోనే అతను ఇంటికిచేరాడు. ఆ ఇంటికిదీపం ఇల్లాలు, చీకట్లోనే అప్పటిదాకా అతనిరాకకై ఎదురు చూసి, లేచి తలుపుతీసింది.ప్యాంటు, షర్టు విప్పేసి అతను లుంగీచుట్టుకొని మంచమెక్కాడు.

ఆమె కూడా ఒంటిమీదున్నవన్నీ తీసి పక్కనపడేసి, అతని పక్కన చేరింది. ఆ సమయంలో ఆలస్యం అతనికి ఆగ్రహం తెప్పిస్తుంది.

అతను రంగప్రవేశం చేశాడంటే వీరంగంమొదలు. హుక్స్, బటన్స్, జిప్స్... ఇవన్నీ వేగ నిరోధకాలు. అతని ధాటికి ఫటాఫట్ ధనాధన్...

ట్రిగ్గర్‌మీద వేలు పడిందంటే గన్‌షాట్‌కి టార్గెట్ నేలకొరిగినట్లు, అవన్నీ ఊడిపడాల్సిందే. అతడు ఆడుకునే అందాల ఆటబొమ్మ ఆమె.తేడా అల్లా ప్రాణం ఉన్న బొమ్మ. ప్రాణమూ ఉంది.

పంజరంలో చిలుకలా మనసూ ఉంది. దాన్నిండా వేదన గూడుకట్టుకుంది. మనసు మమత, స్పందన, వేదన... ఇవన్నీ ట్రాష్ అతని దృష్టిలో. అతనికి కావల్సింది ఆమె శరీరమే. అది అతని ప్రాపర్టీ. దాంతో తన ఇష్టానుసారంగా ఆడుకునే లిబర్టీ అతడికుంది.

ఆటంటే ఆటకాదు. అదొక మూకీషో. మాటలుండవు, చేతలు తప్ప. చేతలు కూడా అతనివైపునుంచే. ఆమె జస్ట్ స్లీపింగ్‌పార్ట్‌నర్.ఒళ్ళప్పగించిచూస్తూ ఉండటమే. ఆమె నగ్నశరీరంపై అతని ఉగ్రదాడి. గాట్లు, గాయలే తప్ప ముద్దుముచ్చట్లుండవు. ఆమె మెడలో మూడు ముళ్ళు వేశాడుగా. ముళ్ళు గుచ్చుకుంటున్నాయని ఆమె మొత్తుకుంటే ఎలా?

మొత్తంమీద ఓ అరగంట సాగే రాసక్రీడ... రాక్షస క్రీడ. ఇది సరసమా, విరసమా, శృంగారమా, వికారమా? ఆమె దృష్టిలో అనాగరికం, ఆటవికం, అరాచకం, అత్యాచారం, ఇది నిత్యకృత్యం.

ఉదయం పదిగంటలకు అతను బిజినెస్ పని మీద బయటకు వెళ్తూ "తలుపు వేసుకో" అన్నాడు. ఆమె వెనుకనేవచ్చి తలుపు మూసింది. అతడు వెళ్ళాడన్న నిర్ధారణ చేసుకున్నాక హమ్మయ్య! మళ్ళీ రాత్రిదాక ఇంటికి రాడు.

ప్రశాంతంగా ఉండవచ్చు అనుకుంటూ మూసిన తలుపు తెరిచింది. మది తలుపూ తెరుచుకుంది. స్వేచ్ఛావాయువులు ఇంట్లోకి ప్రవేశిస్తుంటే హాల్లోఉన్న సోఫాలో కూర్చుని, తలవెనక్కు వాల్చి కళ్ళు మూసుకుంది. మనసునిండా ఆలోచనలు ముసురుకున్నాయి. ఏమిటీ హింస! పెళ్ళికి ముందు తనేమి ఊహించుకుంది. వాస్తవంలో ఏం జరిగింది?

ఏ రాకుమారుడో కాకపోయినా, తన మనసుకు నచ్చినవాడు, తనను మెచ్చినవాడు మనసున మనసై, బ్రతుకున బ్రతుకై తోడొకరుండిన అదే భాగ్యము... అదే స్వర్గము అనుకుంది.

తనది ఎంత అందమైన రూపం! తనకు తనే ముద్దొస్తుంది. నిలువుటద్దంలో తనను తాను చూసుకుని మురిసిపోని రోజులేదు.

నిజానికి ఆయన తనకు సరిజోడు కానేకాదు. అయినాసరే దేవుడిచ్చిన మొగుడని సరిపెట్టుకుంది. 'నచ్చానుఅన్నావా ఏమైన ఇస్తాను'అనాలనుకుంది.

అతను తనను ప్రేమగా చేరదీసి, ముద్దుచేసి, ముచ్చట్లు చెప్పి... తన వలువల పరదాలమాటున దాగినపరువాల ఖజానాను శోధించి అంచెలంచెలుగా కొల్లగొట్టి తన కాయప్రవేశం చేసే శుభతరుణంకోసం పెళ్ళయిన నాటినుంచి వేచి చూస్తూనే ఉంది.

మరి ఆయనేంటి తన అందంగురించి పట్టించుకోడు. అపరంజి బొమ్మ తన కళ్ళముందుంటే,కళ్ళున్న కబోదిలా, కసాయిలా ప్రవర్తిస్తాడు.

తన శరీరంపై ఆగంతకుడిలా మెరుపుదాడిచెయ్యటమే తప్ప, తన మనసునాడి పట్టుకోవటం తెలీదు అతనికి. అతనో వింతజీవి, పరలోకవాసి, శాడిస్టు, మూడిస్టు.


ఆమె భర్త బిజినెస్ పనిమీద నాగపూర్ వెళ్ళాడు. ఆ రాత్రి ఆమెకు జ్వరం వచ్చింది. వాచ్‌మేన్‌తో మెడికల్ షాపునుంచి టాబ్లెట్స్ తెప్పించుకుంది. కాలింగ్‌బెల్ మోగితే లేచి వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా అతడు... చనువుగా లోపలకొచ్చి ఆమె చెయ్యి పట్టుకున్నాడు. ఆ సమయంలో...

అందుకే, ఈమధ్య ఆమెకు తరచూ మదన్ గుర్తొస్తున్నాడు.బ్రహ్మచారి,పెంట్‌హౌస్‌లో ఉంటాడు. ఆ మధ్య ఒకసారి వచ్చి,

"ఇది మీ లెటరేమో చూడండి.పోస్ట్‌మేన్ నా లెటర్ బాక్సులో పడేశాడు" అంటూ ఓ కవరు తెచ్చిచ్చాడు. అదే అతనితో మొదటి పరిచయం.

మదన్ మంచి అందగాడు. హ్యాండ్‌సమ్ పర్సనాలిటీ. అతను వెళ్ళిపోయిన కాసేపటిదాక,ఆమె కళ్ళల్లో అతని రూపమే అలా నిలిచిపోయింది. 'థ్యాంక్స్' చెప్పటం కూడా మర్చిపోయింది. ఆ తర్వాత ఒకరోజు లిఫ్టులో ఇద్దరూ కలుసుకున్నారు, విష్‌చేసుకున్నారు. ఈలోగా లిఫ్టు పెంట్‌హౌస్‌కి చేరుకుంది.

స్నేహితుడా!



"అరే! ఇదేంటి తను థర్డ్ ఫ్లోర్‌లో కదా దిగాలి!" అని ఆమె అనుకుంటుంటే, "రండి, మా ఫ్లాట్ చూద్దురుగాని" అని మదన్ ఆహ్వానించాడు.

"లేదండి, వెళ్ళాలి" అంది ఆమె.

"సరే, మీ ఇష్టం" అంటూ మదన్ లిఫ్టు డోర్ క్లోజ్ చేశాడు. తన ఫ్లాట్‌లోకి వచ్చి కూర్చున్న చాలాసేపటి వరకు, మదన్ తను లిఫ్టులో కలిసి వెళ్తున్న అనుభూతికి లోనయ్యింది ఆమె. అతను పిలిచినప్పుడు వెళ్తే బాగుండేదనిపించింది.

కరెంటుపోయి, లిఫ్టు మధ్యలో ఆగిపోతే, మదనూ, తను అలా లిఫ్టులో కాసేపు ఉండిపోతే..."ఆ ఊహే ఆమెకు ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది.

ఆమె భర్త బిజినెస్ పనిమీద నాగపూర్ వెళ్ళాడు. ఆ రాత్రి ఆమెకు బాగా జ్వరం వచ్చింది.పొద్దున్న లేవటం కూడా కష్టం అనిపించింది. వాచ్‌మేన్‌తో మెడికల్ షాపునుంచి టాబ్లెట్స్ తెప్పించుకుంది. కాలింగ్‌బెల్ మోగితే లేచి వెళ్ళి తలుపుతీసింది.

ఎదురుగా మదన్... ఆమె మనసు ఆనందంతో నిండిపోయింది. "ఎలా ఉంది మేడమ్?"అంటూనే చనువుగాలోపలకొచ్చి ఆమెచెయ్యి పట్టుకున్నాడు.

"చెయ్యి కాలిపోతోంది. జ్వరం చాలా ఎక్కువగా ఉంది. సార్ ఊరెళ్ళారటగా? నేను జాగింగ్ చేసి వస్తూ బ్రేక్‌ఫాస్ట్‌కని బేకరీలో బ్రెడ్ కొంటుంటే, పక్కనున్న మెడికల్ షాపులో మన అపార్టుమెంటు వాచ్‌మేన్ కన్పడ్డాడు. అతనే చెప్పాడు- మీకు జ్వరంగా ఉందని, టాబ్లెట్స్ తెమ్మన్నారని. ఈ బ్రెడ్ తీసుకోండి. ఇప్పుడే వస్తాను" అంటూ వెళ్ళిన మదన్ కాసేపట్లోనే ఫ్లాస్కులో కాఫీ తెచ్చి-

"కాస్త లేచి ముఖం కడుక్కొని కాఫీ తాగి టాబ్లెట్ వేసుకోండి.నేను ఈరోజు 'వర్క్ ఫ్రమ్ హోమ్' చేస్తున్నాను. ఏదైనా అవసరముంటే ఫోన్ చేయండి" అని ఆమె ఫోన్‌కి మిస్డ్‌కాల్ చేసి వెళ్ళేముందు ఆమె నుదుటిమీద చెయ్యుంచి...

"జ్వరం బాగా ఉంది... రెస్టు తీసుకోండి" అంటూ మదన్ వెళ్ళిపోతుంటే ఆమెకు అది కలో నిజమో అర్థంకాని సందిగ్ధావస్థలో ఉండిపోయింది.

మదన్ టచ్‌చేసింది తన చేతిని, నుదురునికాదు. తన మనసుని. తనకు జ్వరం వచ్చినందుకు సంతోషించింది. ఆమె అంతరంగం ఆర్ద్రమయ్యింది.

గుండె తడి తెలుస్తూనే ఉంది. మధ్యాహ్నానికి జ్వరం నెమ్మదించింది. సాయంత్రానికి చాలావరకు తగ్గింది. ఆమె మదన్‌కి ఫోను చేసి చెప్పింది.

"గుడ్! త్వరగా తగ్గిపోయింది. బాగా రెస్టు తీసుకోండి" అన్నాడు మదన్.

"డాక్టరుగారు వచ్చి చూశారుగా. స్వయంగా కాఫీ పెట్టి తెచ్చారుగా, అందుకే తగ్గిపోయింది" అంది.

"భలేవారే... నన్ను డాక్టర్ని చేసేశారన్నమాట" అని "రేపు ఉదయాన్నే నేను సింగపూర్ వెళ్తున్నాను... వారంరోజులు ప్రాజెక్టు పనిమీద, వచ్చాక కలుస్తాను" అన్నాడు మదన్. "త్వరగా వచ్చేయండి" అంది.

ఆమెకు దుఃఖం ముంచుకొచ్చింది.

నాగపూర్ నుండి మూడోరోజే తిరిగొచ్చాడు ఆమె భర్త.వచ్చిన దగ్గర్నుంచి ఆగ్రహావేశంలో ఉన్నాడు. ఎవరెవరికో ఫోన్లు చేస్తున్నాడు.

ఫోన్లోనే అరుపులు, కేకలు. అతని దగ్గరకు వెళ్ళాలంటేనే భయమేస్తోంది ఆమెకు. తనకు జ్వరం వచ్చిందన్న విషయమూ చెప్పలేదు.అసలే చైన్ స్మోకర్ ఐన అతను, ఏదైనా వ్యాపార సంబంధమైన ఒత్తిడిలో ఉంటే మరింతగా స్మోక్ చేస్తాడు.

గుప్పుగుప్పుమని అతను వదులుతున్న సిగరెట్ల పొగ ఇల్లంతా చుట్టేస్తోంది.

పెళ్ళయిన మొదట్లో ఆ వాసన భరించలేక శిరోభారం, వికారంతో బాధపడిన ఆమె రానురాను అలవాటుపడిపోయింది. ఆ రోజంతా అతను ఇంట్లోనే ఉన్నాడు. అతను బయటకు వెళ్తేనే ఆమె స్వేచ్ఛగా ఇంట్లో తిరగ్గలిగేది.

రాత్రయ్యింది. జాతర మామూలే. నీరసంవల్ల నిస్త్రాణగా ఆమె మంచం మీద పడుకుని ఉంది అతనికి నైవేద్యంలా. అతని ఆరగింపు పూర్తయ్యింది. 'అతనితో కాపురం చెయ్యటమంటే ప్రేమాభిమానాల పొత్తిళ్ళలోంచి, ప్రాణాంతక ఒత్తిళ్ళలోకి జారిపోవడమే...' ఆమె అంతరంగం ఘోషిస్తోంది.

మదన్‌లేని వారంరోజులు.. ఆమెకు రోజూ గుర్తొస్తూనే వున్నాడు. అతన్ని చూడాలనిపిస్తోంది, మాట్లా

అదో అడ్డు కాదు

పెళ్ళయిన తర్వాత కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టాలనో, జోరు తగ్గుతుందనో అంటే అస్సలు ఒప్పుకోనంటున్నది అలియాభట్.

"ప్రతిభ ఉంటే అవకాశాలు ఆగవనేది నా అభిప్రాయం. పరిశ్రమలో సక్సెస్ జర్నీకి పెళ్ళితో సంబంధం లేదనుకుంటాను. ఈ విషయాన్ని ఇప్పటికే అనుష్కాశర్మ, సోనమ్‌కపూర్‌లు రుజువు చేశారు. నేను కూడా అలాగే కొనసాగుతాను.

అంతేకాదు- మంచి కెరీర్‌ను రిలేషన్‌షిప్ స్టేటస్ ప్రభావితం చెయ్యదు" అని తెలిపింది. ఇప్పుడు ఎందుకంట ఈ కబుర్లు? ఏమో!



డాలనిపిస్తోంది. "నువ్వు వివాహితవు... నువ్విలా ఆలోచించటం తప్పు" ఆమె అంతరాత్మ వారిస్తోంది. వారందాటి రెండురోజులైంది.

మదన్ కనపడలేదు. వచ్చాడో లేదో తెలీదు. ఫోను చేస్తే? బాగోదేమో! వాచ్‌మేన్‌ని అడిగితే... ఊహు! మరెలా? ఐడియా వచ్చింది.

వెంటనే అమలుపర్చింది. సాయంత్రం వాచ్‌మేన్ వచ్చి"అమ్మా పెంట్‌హౌస్ సార్ ఈ కవర్ మీకిమ్మన్నారు" అని ఓ కవరు ఇచ్చాడు.

అంటే మదన్ వచ్చేశాడన్నమాట. ఆమెకు వసంతం తిరిగొచ్చినట్లయింది.

కానీ... మదనే వచ్చి ఆ కవరు ఇస్తాడనుకుంది. తన ప్లాన్ 'ఫ్లాప్' అయినందుకు నిరాశ చెందింది. 'పిచ్చి మొహమా! ఇలాంటి 'ట్రిక్స్' ప్లే చేయటం మాని, నీ లిమిట్స్‌లో నువ్వుండు' అంటూ ఆమె అంతరాత్మ హెచ్చరించింది.

ఆ తర్వాత మూడురోజులు ఆమె భర్తకి ఒంట్లో బాగోక ఇంట్లోనే ఉన్నాడు. పగలు మదన్ గురించి ఆలోచించటానికి కూడా ఆమెకు సమయం చిక్క లేదు. అతని అనారోగ్యంతో ఆమెకు రాత్రుళ్ళు రెస్టు దొరికింది.

కంటి నిండా నిద్ర పడుతోంది. కలలొస్తున్నాయి. మదన్ కలల్లోకి వస్తున్నాడు.

హైపర్ మార్కెట్‌లో షాపింగ్ చేసి, రోడ్డుపక్కన ఆటోకోసం ఎదురుచూస్తుంటే, ఆమె పక్కగా కారు వచ్చి ఆగటం, ఫ్రంట్ డోర్ తీసి "రండి. నేను డ్రాప్ చేస్తాను"అని మదన్ పిలవటంతో ఆమె మొహమాట పడుతూనే కార్లో ఎక్కి కూర్చుంది.

కారులో వెళ్తుంటే "సింగపూర్ నుంచి వచ్చాక కన్పడలేదు. ఏమైపోయారు?"అని అడిగింది ఆమె.

"ప్రాజెక్టు వర్కులో బిజీ... అంతే, మీరు ఒకే అంటే దారిలో కరాచీ బేకరీ దగ్గర ఆగి స్నాక్స్ తినేసి వెళ్దాం. జస్ట్ ఫైవ్ మినిట్సే. బాగా ఆకలిగా ఉంది. పనిలోపడి మధ్యాహ్నం లంచ్ మిస్సయ్యాను" అన్నాడు మదన్.

"అలాగే... ఇలా ఆకలేసినప్పుడు బైట తినటం కన్నా, పెళ్ళంటూ చేసుకుంటే ఇంటికెళ్ళి చక్కగా మీ ఆవిడ చేతివంట తినొచ్చుగా! అయినా మీరింకా పెళ్ళెందుకు చేసుకోలేదు" అని అడిగింది ఆమె.

"పెళ్ళి చేసుకోవాలంటే నచ్చినపిల్ల దొరకాలిగా?" అన్నాడు మదన్. "అంటే పిల్ల ఎలా ఉండాలేమిటి? బాపూబొమ్మలానా, రవివర్మ చిత్రసుందరిలానా, అజంతా శిల్పంలానా?" అంది ఆమె.

"నండూరి వారి ఎంకిలా" అన్నాడు మదన్.

"అబ్బో మీదంతా యూనిక్ టేస్ట్‌లాగుంది. అదేంటో చెప్పొచ్చుగా?" అంది ఆమె.

"చెప్తాను రండి" అంటూ కరాచీ బేకరీ దగ్గర కారు ఆపి, లోపలికి తీసుకువెళ్ళాడు ఆమెను.

"చెప్పండి.... వెజ్ శాండ్‌విచ్, పిజ్జా... ఫిఫ్టీ ఫిఫ్టీ తిందామా?" అడిగాడు మదన్.

"నాకొద్దు... మీరు తినండి" అంది ఆమె.

"ఐతే వెళ్ళిపోదాం పదండి" అన్నాడు మదన్.

"ఐతే ఆర్డరివ్వండి. తిందాం" అంది.

మదన్ ఆర్డర్ చేశాడు. ఇద్దరూ నవ్వుకున్నారు. ఆమె నవ్వు ముఖంచూసి "ఒక్క నవ్వే వేలు-వొజ్జిర వయిడూరాలు" అన్నాడు.

సిగ్గుతో ఆమె తల దించుకుంది.

"మీకో విషయం చెప్పనా?" అన్నాడు.

ఏమిటన్నట్లు ఆమె కళ్ళెత్తి చూసింది. "కళ్ళెత్తితే చాలు కనకాభిషేకాలు" అన్నాడు. ఆమె మూతి ముడుచుకుంది. బుగ్గన సొట్టపడింది.

"సెక్కిట సిన్నీ మచ్చ (సొట్ట) సెపితే సాలదులచ్చ" అన్నాడు ఆమె సొట్టబుగ్గల్ని చూస్తూ 'ఏమిటి ఇతను, తనను ఉద్దేశించి మాట్లాడుతున్నాడు!' అనుకుంటూ చిరుకోపం ప్రదర్శించింది.

అప్పుడే హాట్‌హాట్ శాండ్విచ్ సర్వ్ అయ్యింది. ఆమె నాజూకుగా తింటుంటే, "నా సామ్మునా గుండె నమిలి మింగే పిల్ల" అంటూ చమత్కరించాడు.

"అసలేమిటీ మీ ఉద్దేశ్యం?" కోపం నటిస్తూ అంది ఆమె, లోలోన అతను తనను పొగుడుతున్నందుకు ఉబ్బితబ్బిబ్బవుతూ.అప్పుడే పిజ్జా సర్వ్ అయ్యింది.

ఆమె తినటం మొదలుపెట్టాక"అంసల్లె, బొమ్మల్లె, అందాల భరిణల్లె... టోటల్‌గా నండూరివారి ఎంకిలాంటి అపరంజి బొమ్మల్లె... రాసోరింటికైన రంగు తెచ్చేపిల్ల దొరకాలేకాని, ఈ క్షణమే కళ్యాణానికి కాలుదువ్వనూ?" అన్నాడు మదన్ నవ్వుతూ.

"ఏం పాపం! మీ 'డ్రీమ్‌గర్ల్' ఇంతవరకు ఎక్కడా తారసపడలేదా?" అని అడిగింది ఆమె.

"తారసపడింది... కానీ ఆమెకి పెళ్ళయిపోయింది. అదే నా బ్యాడ్‌లక్" అన్నాడు.

"ఇది చెప్పటానికేనా నన్ను రమ్మంది?"అంది కోపం నటిస్తూ.

"అలాగే అనుకోండి. మీకు పెళ్ళి కావల్సిన సిస్టర్ ఎవరైనా ఉంటే చెప్పండి, నన్ను ఒక ఇంటివాడిని చేసి పుణ్యం కట్టుకోండి" అన్నాడు మదన్.

"సారీ! నాకు సిస్టర్స్ ఎవరూ లేరు" అంది ఆమె.

"ఐతే నాకిక వివాహయోగం లేదన్నమాటే" అన్నాడు.

"కబుర్లు బాగానే చెప్తున్నారు.పదండి పదండి,ఇప్పటికే చాలా లేటయ్యింది"

అన్ని రంగాల్లో సరైన రిజర్వేషన్ సాధించాలంటే జాతిగణన జరగాల్సిన అవసరం వుంది.

-జస్టిస్ ఈశ్వరయ్య,
జాతీయ ఓ.బి.సి. సమాఖ్య ఛైర్మన్





కాలానుగుణంగా సేద్యంలో మార్పులు చోటుచేసుకోవాలి. అందుకు వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే వ్యూహాలు అవసరం.

-వెంకయ్యానాయుడు, ఉపరాష్ట్రపతి

అంటూ లేచి నుంచుంది ఆమె. మదన్ ఆమెను అనుసరించాడు.

> అధికారంలోకి ఎవరు వచ్చినా వారు న్యాయవ్యవస్థను ప్రభావితం చేసే ప్రయత్నం ఎప్పుడూ చేస్తూనే వున్నారు.
> -జస్టిస్ జాస్తి చలమేశ్వర్, రిటైర్డ్ జడ్జి





> ఆడవారు మనసులోని మాటను ధైర్యంగా చెప్పటం... దానిని మగవారు వినటం... ఇది నేడు కనిపిస్తున్న మార్పు. -మనీషా కోయిరాలా, నటి

శనివారం సాయంత్రం మదన్ఇంట్లోనే ఉన్నాడు.కాలింగ్‌బెల్ మోగితే వెళ్ళితలుపు తీశాడు. వేగంగా లోపలికొచ్చి, రెండు హాట్ బాక్సులు డైనింగ్‌టేబిల్‌మీద పెట్టి,

"తిన్నాక ఫోన్ చేయండి. హాట్‌బాక్సులు తర్వాత నేనే వచ్చి తీసుకుంటాను" అంటూ వచ్చినంత వేగంగా వెళ్ళిపోయింది ఆమె.

ఆశ్చర్యపోవటం మదన్ వంతయింది.

గారెలు, ఆవడలు, చక్కెర పొంగలి, పూర్ణం బూరెలు.. 'ఏంటివన్నీ!' అని ఆశ్చర్యపోయి చూస్తూ ఒక్కొక్కటిగా రుచి చూసి చాలా టేస్టుగా ఉన్నాయనుకుంటూ ఆమెకు ఫోన్ చేసి "ఇన్నిరకాలు ఇంత రుచిగా చేసి పెట్టే పిల్ల దొరికితే వెంటనే పెళ్ళిచేసుకోవాలనిపిస్తుంది.

అయినా నాకు ఇందుకిచ్చారు ఇవన్నీ?" అని అడిగాడు మదన్.

"మాకోసం చేసుకున్నాం. మీరూ మా ఫ్యామిలీ మెంబరే, అందుకనే మీకు కూడా ఇచ్చాను. మీ పెళ్ళయ్యేంతవరకు,నేను చేసి పెట్టినవి తినండి"అంది ఆమె.

"థ్యాంక్యూ వెరీమచ్. నన్ను మొహమాటం పెట్టేస్తున్నారు" అన్నాడు మదన్.

ఆ తర్వాత, అవకాశం దొరికినప్పుడల్లా తనకిష్టమైనవన్నీ చేసి ఇస్తూనే ఉంది మదన్‌కి. రోజూ మదన్‌తో ఫోన్లో మాట్లాడుతోంది.

తన కష్టనష్టాలు మదన్‌తో చెప్పుకుంటోంది. మదన్ ఓపికగా వింటూ, ఆమెపట్ల సానుభూతి జాలి చూపిస్తుంటే సాంత్వన చెందుతోంది. మదన్ తన సొంతమనిషి అన్నంతగా తనకు సంబంధించిన ప్రతి విషయం అతనితో పంచుకుంటోంది.

ఇంతకాలం నిరాశ, నిస్పృహ,నిర్వేదంలో కూరుకుపోయిన ఆమె హృదయం, మదన్ పరిచయంతో చీకట్లోంచి వెలుగులోకి వచ్చినట్లు ఉంది.

సెల్లార్ పార్కింగ్‌లో వున్న మదన్ కారుకి ఆనుకుని నుంచుని, మదన్ బైక్‌మీద కూర్చుని... వాటితో కూడా తనకు అనుబంధం ఉన్నట్లు ఫీలవుతుంది.

ఆదివారం ఉదయం.

ఆమె పెంట్‌హౌస్‌లో ఉన్న మదన్‌ని కలిసి "అర్జెంట్‌గా ఊరెళ్తున్నాం. మా అత్తగారికి సీరియస్‌గా ఉంది. ఏదైనా జరిగితే, తిరిగి రావటానికి పదిహేను రోజులు పట్టొచ్చు. వీలైతే ఫోను చేస్తాను" అని

మదన్ చెయ్యిపట్టుకుని ఉంటాను "బై" అంటూ వేగంగా వెళ్ళిపోయింది.

అనుమానించినట్లుగానే అత్తగారు కాలం చేయటం, ఆ కార్యక్రమాలన్నీ పూర్తయ్యి తిరుగు ప్రయాణం అయ్యేసరికి పదిహేను రోజులుపట్టింది. అంత బిజీలోనూ మదన్ గుర్తొస్తూనే ఉన్నాడు.

ఇంటికి తిరిగొచ్చేసరికి 'టు లెట్-పెంట్‌హౌస్' బోర్డుచూసి హతాశురాలైంది ఆమె.

బెంగళూరు ట్రాన్స్‌ఫర్ అవటంతో, నాలుగు రోజుల క్రితమే మదన్ ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయినట్లు వాచ్‌మేన్ చెప్పటంతో 'దైవం ఎంత నిర్దయుడు! తనకు నచ్చినోడు, తనను మెచ్చినోడు... ఆత్మీయ నేస్తం మదన్‌ని తననుంచి అర్ధాంతరంగా దూరం చేశాడు. ఆమెకు ఏడుపొచ్చేసింది.

ఆ షాక్‌నుంచి తట్టుకోవటానికి నెలపట్టింది. 'చాలాసార్లు మదన్‌కి ఫోన్ చేద్దామనుకుంది.



దానివల్ల తన బాధ మరింత పెరుగుతుందే కాని తగ్గదు' అనుకుని ఊరుకుంది.

ఫోను రింగైతే నిరాసక్తంగా చూసింది. మదన్ నుంచి కాల్.

"హలో మదన్!" అంది ఆనందం పట్టలేక.

"మదన్‌నే మేడమ్... ఎలా ఉన్నారు. సార్ బాగున్నారా?మీకో గుడ్‌న్యూస్ చెప్పనా?ఇక్కడ ఒక అమ్మాయిని చూశాను.మీరే అనుకున్నాను.అచ్చం మీ ట్విన్ సిస్టర్‌లా ఉంది. అవే కళ్ళు... అదే నవ్వు.

ముట్టుకుంటే మాసిపోయే, పట్టుకుంటే కందిపోయే అచ్చం అపరంజి బొమ్మే అనుకోండి. బాడీ లాంగ్వేజ్ కూడా డిటో మీదే. అందుకే ఒప్పేసుకున్నాను. త్వరలోనే పెళ్ళి" ఎక్సైట్‌మెంట్‌తో చెప్తున్నాడు మదన్.

"కంగ్రాచ్యులేషన్స్... ఆ అమ్మాయి చాలా అదృష్టవంతురాలు. మీలాంటి మంచి మనిషి దొరికినందుకు, మీరు ఇక్కడ నుంచి వెళ్ళిపోయారని తెలిసి బాధపడ్డాను.

కానీ ఆ వెళ్ళటమే, మీకు మంచి చేసిందని తెలిసి సంతోషిస్తున్నాను. మీరు నాకు ఒక మంచి స్నేహితుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతారు.

నాకు ఏ కష్టం, సుఖం, బాధ కలిగినా పంచుకోవటానికి మీరొక్కరే ఉన్నారు. మీ ఓదార్పు, మంచి మాటలు నాకు కావాలి. అవే, నా బాధలను మరిపించి నన్ను బ్రతికించేవి.

మీ మేరేజ్‌కి నేను రాలేకపోవచ్చు. అందుకే అడ్వాన్స్‌గా 'ఐ విష్‌యు ఎ హేపీ మ్యారీడ్ లైఫ్' ఉంటాను. మై డియర్ బెస్ట్ ఫ్రెండ్ మదన్" అంటూ ఫోన్ పెట్టేసింది ఆమె.

ఆ తర్వాత 'గుండె గొంతుకలోన కొట్లాడుతుంది రా స్నేహితుడా... నా రహస్య స్నేహితుడా!' అనుకుంటూ చెమ్మగిల్లిన కళ్ళతో సోఫాలో చేరబడింది ఆమె.

మూడు భాషల్లోనూ

జీవిత, రాజశేఖర్‌ల పెద్దకుమార్తె శివాని తమిళ సీమలోకి అడుగుపెట్టనున్నది. తెలుగులో 'టూ స్టేట్స్' చిత్రానికి ఇప్పటికే సంతకాలు చేసింది.

ఆఫర్లు బాగా వస్తున్నా ఆచితూచి ఎంచుకుంటున్నదట. తమిళనాడులో ప్రఖ్యాతిగాంచిన సంప్రదాయ ఆట జల్లికట్టు నేపథ్యంలో తీస్తున్న తమిళ సినిమాలో విష్ణువిశాల్‌తో కలిసి నటిస్తుంది.

అంతేనా-మలయాళ సినిమా చర్చలూ సాగుతున్నాయట. మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ కుమారుడు ప్రణవ్ కొత్త సినిమాను ఆరంభించనుండగా, హీరోయిన్‌గా శివానికి దర్శకుడు ఓటేశాడని వినికిడి. మొత్తానికి మూడు భాషలకూ ఒకేసారి ప్లాన్ చేసేశారు.

ఒక చిన్నమాట





డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

దేశాభివృద్ధిలో, అభివృద్ధి ఫలాలలో స్త్రీలు భాగస్వాములు కాకపోతే సగం జనాభా వెనుకబడినట్లే.

అప్పుడది అభివృద్ధి చెందిన దేశం ఎలా అవుతుంది? ఐక్య రాజ్యసమితికి చెందిన మహిళావిభాగం నేటి ప్రపంచంలో మహిళాశక్తిని చాటి చెప్పేందుకు వీడియో ప్రచారం ప్రారంభించింది. 'యు.ఎన్.ఉమెన్ ఇండియా' వీడియోలో వివిధ రంగాలలో స్త్రీ శక్తికి ప్రతీకగా నిలిచే ప్రముఖులు ఎందరో పాల్గొన్నారు. దానికి ప్రేరణగా నిలిచేపాట హిందీ (ఉర్దూ)లో అర్థవంతంగా ఉంది.

"కాలం ఆగమనలేదు, పాదమూ ఆగమనలేదు, నడకే నాకిష్టమైనపుడు నేనెందుకు ఆగాలి?

ఈ భూమిపై నాకూ హక్కుంది. నామీద నాకు మాత్రమే హక్కుంది"అని అర్థమిచ్చేపాట స్త్రీల ఆత్మ విశ్వాసాన్ని, దృఢ నిర్ణయాన్ని, ముందడుగునూ తెలియజేస్తుంది. స్త్రీలకు తమ హక్కులగురించి అవగాహన కలగటానికి, ధైర్యంగా ముందుకు పోవటానికి స్ఫూర్తినివ్వటమే ఈ ప్రచారలక్ష్యం.

దేశంలో స్త్రీల ప్రగతి పరిస్థితి గురించి చెప్పాలంటే ఒకే నాణేనికి రెండువైపుల భిన్నమైన చిత్రాలు కనిపిస్తాయి.ఒకటి ఆశాజనకం,మరొకటి శోచనీయం. ఒకటి ఆహ్లాదకరం మరొకటి హేయనీయం.

ఏనాటి వార్తాపత్రిక తీసినా, ఏ మాధ్యమాన్ని పరిశీలించినా ఈ విచిత్ర పరిస్థితి, విరోధాభాసం స్పష్టమవుతుంది.సాంకేతికంగా మనమెంతో ప్రగతిసాధించాము. ట్విట్టర్లు, ఫేస్‌బుక్కులు మరిన్నివసతులు భావప్రకటనకు అవధులు లేకుండా చేశాయి. దానితో పాటు నైతికవిలువలూ దిగజారుతూ వచ్చాయి.

భారతదేశానికి విదేశీవ్యవహారాలమంత్రి సుష్మాస్వరాజ్‌ను కూడా సామాజిక మాధ్యమాలలో ట్రోలింగ్ చేసేవారు వదలలేదంటే, హేయమైన వ్యాఖ్యలతో దాడి జరిపారంటే, ఐఐటిలో అధ్యయనం చేసే వ్యక్తి సుష్మాస్వరాజ్ భర్తను "ఆమెను కొట్టండి" అని అడిగాడంటే మన సంస్కారం ఎక్కడుంది?

చదువు,ఉన్నతవిద్య కూడా మనల్ని కనీసం మనుషుల్ని చేయకపోతే మనముందు నరకద్వారం తెరచుకొన్నట్లే కదా! ఆఫీసువిషయాల్లో సముచితమైన నిర్ణయాలు తీసుకోవటానికే కదా వారాస్థాయిల్లోఉన్నారు. దారినపోయే దానయ్యలంతా తమ నిర్ణయాలు తెలియజేసి అధికారంలో ఉన్నవారిని బెదిరించటమేమిటి? నమోదయిన నేరాలనుబట్టి చూసినా స్త్రీలపట్ల అపరాధాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి.

మరింత కఠినమైన చట్టాలు వస్తున్నా నేరాలు తగ్గటంలేదు. దీనికి పరిష్కారంగా ప్రచారాలు జరగాలని, ఆలోచనాతీరు మారాలని, పాఠ్యాంశాలలో నేమి, వృత్తివిద్యలలోనేమి జెండర్ సెన్సిటివిటీ (అవగాహన) బోధనాంశంగా ఉండాలని ఎన్నో సూచనలున్నాయి. ఇన్ని అవరోధాలు ఉన్నా, ఇన్నినేరాలు జరుగుతున్నా, భద్రత కరువైనా, స్త్రీలు ప్రగతి సాధిస్తున్నారు, అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నది మనకెంతో ఆత్మవిశ్వాసాన్నిస్తుంది.

మన సమస్యలు మనకే తెలుసు. వాటి పరిష్కారాలూ మనమే వెతుక్కోవాలి. ఇంకొకరెవరో వచ్చి "మీ సమాజంలో స్త్రీలు బతకటమే కష్టం. ప్రపంచంలోకెల్లా స్త్రీలరక్షణలో దరిద్ర దేశం మీది" అని అన్నారంటే సహజంగానే మనకు కోపం వస్తుంది.


అంతేకాదు. "ఈ అభిప్రాయానికి వచ్చిన మీరే చెత్తవాళ్ళు" అని కూడా ఎదురుతిరుగుతాము.

ఇటీవల థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ సర్వే ఒకటి వెలువడింది. మహిళలపై హింసలో భారతదేశం ప్రపంచదేశాలన్నిటిలో మొదటిస్థానంలో నిలబడింది. ఈ సర్వేలో ఎంత సత్తా ఉందో గ్రహించకుండానే రాహుల్‌గాంధీ,నరేంద్రమోడీ యోగా వీడియోను పరిహసిస్తూ 'భారతదేశస్థితి ఇలా ఉంది ఎంత సిగ్గుచేటు' అని ట్వీట్ చేశారు. రాజకీయాలలో నిజానిజాలు పట్టించుకోని విమర్శలు చెల్లుతాయేమో!

ఈ రాయిటర్స్ సర్వేను దేశంలో అందరూ తిరస్కరించారు.దానిని వాళ్ళు "పర్‌సెప్షన్ పోల్" అన్నారు. దృక్పథమన్నమాట. ఎవరి దృక్పథం? ఎవరో 500 మంది దేశ విషయాలు సమగ్రంగా తెలిసినవారట! భారతదేశం గురించి సమగ్రంగా తెలిసినవారెవరైనా ఉన్నారా అనేది మౌలిక ప్రశ్న.ఇదే సర్వే 2011లో వెల్లడయినప్పుడు అన్నిటికంటే అధమంగా ఉన్న దేశాల్లో భారతదేశం నాలుగవ స్థానంలో ఉంది.

అప్పుడు ఇంత వ్యతిరేకత కనిపించలేదు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో పది అధమమైన దేశాలుఇవి- భారతదేం, ఆఫ్ఘనిస్తాన్, సిరియా, సొమాలియా, సౌదీ అరేబియా, పాకిస్తాన్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, యెమెన్, నైజీరియా, యు.ఎస్.ఎ.

ఇది కేవలం దృక్పథం మీద ఆధారపడింది కాని ఇతర వివరాలమీద కాదు, దేశ జనాభా అపరిమితం కాబట్టి నేరాలసంఖ్య ఎక్కువ అనే వాదనలతో మనకు అంటిన మురికిని దులుపుకొనేప్రయత్నం చేయవచ్చు. కాని అటువంటి దృక్పథం ఏర్పడిందంటే ఎక్కడో నిజం ఉండాలి కదా! నిప్పు లేనిదే పొగరాదంటారు. అంతా పొగమంచు అని కొట్టిపారేస్తామా?



అన్ని రకాల కణతులు బ్రెస్ట్ క్యాన్సర్ కాదు



Dr. Ch. Mohana Vamsy
Chief Surgical Oncologist
Omega Hospitals, Hyderabad.
Ph : 98480 11421
Kurnool : 08518 273001
Guntur : 0863 2223300

కణాల ఎదుగుదలను నియంత్రించే మరియు ఆరోగ్యంగా ఉండేట్లుగా చేసే జన్యువులలో అసాధారణ మార్పులు జరగడం వలన క్యాన్సర్ వస్తుంది. దేహంలో పెరిగే అన్ని రకాల కణుతులు / ట్యూమర్లు ప్రమాదకరం కాదు. క్యాన్సర్ కారకమైన ట్యూమర్లు స్థనాలలో వేగంగా విస్తరిస్తూ ఇతర కణాలను కూడా వ్యాధికి గురిచేస్తాయి. స్థనాలలో పెరిగే ఈ ప్రమాదకర ట్యూమర్‌లను ''బ్రెస్ట్ క్యాన్సర్'' అంటారు. సాధారణంగా బ్రెస్ట్ క్యాన్సర్ అనేది పాలను ఉత్పత్తి చేసే గ్రంథులలోని కణజాలంలోను లేదా గ్రంథుల నుండి చనుమొనలకు పాలను సరఫరా చేసే నాళాలలోను వస్తుంది. అతి కొద్దిమందిలో స్థన కండరాలకు కూడా వచ్చే అవకాశం ఉంది.

90% వరకు క్యాన్సర్ అనేది వయసు ప్రభావం వలన జన్యువులలో కలిగే అసాధారణ మార్పులవల్ల వస్తుంది. కేవలం 10% మందిలో వంశపారం పర్యంగా వచ్చే అవకాశం ఉంది.

చాలా వరకు క్యాన్సర్ కారకాలు మన నియంత్రణలో ఉండవు. ఉదాహరణకు వయస్సు, కుటుంబ నేపధ్యం, ఆరోగ్య నేపధ్యం, మొదలైనవి. కాని అధిక బరువు వ్యాయామం, మద్యపానం వంటి కారకాలను మనం నియంత్రించ వచ్చు.

నియంత్రించగలిగే కారకాలు :

బరువు : అధిక బరువు కలిగిన మహిళలకు మరీ ముఖ్యంగా మెనోపాజ్ దాటిన వారికి క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

ఆహారం : వైజ్ఞానికంగా నిరూపించాల్సి ఉన్నప్పటికీ, ఆహారపుటలవాట్ల వల్ల కూడా క్యాన్సర్ వస్తుందనేది నిపుణుల భావన. కాబట్టి మాంసాహారము, జంతు సంబంధిత కొవ్వు పదార్థాల వినియోగం తగ్గించడం మంచిది. ఎందుకంటే వీటిలో వివిధ రకాల హార్మోనులు, యాంటిబయోటిక్స్, పురుగు మందుల అవశేషాలు ఉండే అవకాశం ఎక్కువగా ఉంది. తక్కువ కొవ్వు శాతం గల తాజా కూరగాయలు, పండ్లు వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

వ్యాయామం : వ్యాయామం వల్ల క్యాన్సర్ అవకాశాలు చాలా వరకు తగ్గుతాయి. ప్రతిరోజు కనీసం 45 నుండి 60 నిమిషాలు వ్యాయామం చేయడం ఉత్తమం.

మద్యపానం : మద్యపానం వలన రక్తంలో ఈస్ట్రోజోన్ హార్మోన్ స్థాయి పడిపోతుంది. దాని వలన క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి మద్యపానానికి దూరంగా ఉండటం మంచిది.

ధూమపానం : ధూమపానం వలన కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుంది.

ఈస్ట్రోజోన్ : ఈస్ట్రోజోన్ హార్మోన్ స్థనాల పెరుగుదలకు తోడ్పడుతుంది. దీర్ఘకాలం పాటు బయటి నుండి ఈస్ట్రోజోన్ హార్మోన్ తీసుకోవడం వలన బ్రెస్ట్ క్యాన్సర్ పెరిగే అవకాశాలు ఎక్కువ. ఎక్కువ కాలం కంబైన్డ్ హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపి (Estrogen + Progesterone; HRT) ని తీసుకోవడం వలన లేదా కేవలం ఈస్ట్రోజోన్ హార్మోన్ రీప్లేస్‌మెంట్‌ను 10 సంవత్సరాల కంటే ఎక్కువకాలం ఎటువంటి విరామం లేకుండా తీసుకోవడం వలన క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ.

స్ట్రెస్ & యాంగ్జైటీ : స్ట్రెస్ మరియు యాంగ్జైటి అనేవి క్యాన్సర్ కారకాలుగా వైజ్ఞానికంగా నిరూపించబడనప్పటికీ మానసిక వత్తిడి, ఆందోళనలను సాధ్యమైనంతగా తగ్గించుకోవడం వలన సుఖమయ జీవితాన్ని గడపవచ్చు.

(సశేషం)



సరికొత్త వ్యసనం

ప్రతి తరానికీ ఏదో ఒక వ్యసనం అలవడుతుంది. అది పెద్దలకు తప్పుగా అనిపిస్తుంది. తలనొప్పిగా మారుతుంది. తమ పిల్లలను ఆ వ్యసనం నుండి ఎలా రక్షించుకోవాలా అనే ఆలోచనలతో వారు సతమతమవుతుంటారు.

ఒక 'తరంలో' పిల్లలను సిగరెట్ అలవాటుకు బానిసకాకుండా కాపాడు భగవంతుడా అని తల్లిదండ్రులు వేడుకునేవారు. ఆ తర్వాత తాగుడు, సినిమాలు, పేకాట ఇలా పలురకాల వ్యసనాలు యువతను వెంటాడాయి. కొంతకాలం టెలివిజన్ వ్యసనం వేధించింది.కంప్యూటర్ వ్యసనంలో చాలామంది పడ్డారు. ఇప్పుడిక స్మార్ట్‌ఫోన్ వచ్చింది.

అరచేతిలోనే లోకం అనే నమ్మకం ఏర్పడింది. ఆ నమ్మకం యువతను సామాజిక మాధ్యమ వ్యసనపరులుగా మార్చింది. అవును ఇది నమ్మలేని నిజం. నమ్మాల్సిన వాస్తవం. యువతని వేధిస్తున్న వ్యసనం సామాజిక మాధ్యమం.

> అలసిన శరీరానికి విశ్రాంతి, అలసిన మనసుకు మరొకరకమైన వినోదం అవసరం. అటువంటి వినోదం లేదా అలసట పోగొట్టే సాధనంగా సంగీతం, రేడియో, టీవీ వంటివి వినియోగించినట్టే సోషల్ మీడియాను పరిమితంగా వాడితే మంచిదే. కాని ఇప్పుడు విశ్రాంతిగా, వినోదంగా కాక సోషల్ మీడియానే అలసట తెచ్చేదిగా మారింది. జీవితమంతా సోషల్ మీడియా చుట్టూ తిరుగుతోంది.

నిద్రపోయేముందు చివరిగా చేసేది ఫోన్‌లో మెసేజ్‌లు చెక్‌చేసుకోవటం. నిద్రలేస్తూనే చేతిలోకి తీసుకునేది పళ్ళుతోముకునే బ్రష్‌ని కాదు, మెసేజ్‌లు చూసుకునేందుకు స్మార్ట్‌ఫోన్‌ని.

నిద్రమధ్యలో లేచి ఫోన్‌లో మెసేజ్‌లు చెక్‌చేసుకునే వారున్నారు. ఎక్కడ మిస్ అవుతామోనని నిద్రపోకుండా ఫోన్‌లో మెసేజ్‌లకోసం ఎదురుచూస్తున్న వారున్నారు. ఇది ఒక చిత్రమైన పరిస్థితి. కాలంతో పాటు వచ్చిన కొత్త ఇబ్బంది.

వెంటాడే భూతం

సోషల్ మీడియా అనేది యువతను వెంటాడుతున్నది. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఇలా ఒకటికాదు రెండుకాదు పలురకాలుగా సోషల్ మీడియా అవకాశాలు పెరిగాయి. అన్నింటిలో చేరాల్సిందే. ఏ ఒక్కదానిలో లేకపోయినా, చురుకుగా వ్యవహరించకపోయినా అదొక చిన్నతనం.

అందుకే హైస్కూల్ స్థాయిలోనే సోషల్ మీడియా ఎకౌంట్ తెరుస్తున్నారు. ఆ వయసులోనే కంప్యూటర్ విద్య నేర్పిస్తున్నారు స్కూల్‌లో. కాబట్టి స్మార్ట్‌ఫోన్ ఎలా వాడాలో పెద్దలు నేర్పనక్కరలేదు. ఒక మంచి స్మార్ట్‌ఫోన్ కొని ఇస్తే చాలు ఈ లోకం మరచిపోయి తమ ఊహాలోకంలో విహరించగలిగిన శక్తి సామర్థ్యాలు యువతలో వచ్చాయి.

సోషల్ మీడియా తోడిదే లోకం ఇప్పుడు. ప్రతి ఐదు పది నిమిషాలకు ఒకసారి సోషల్ మీడియాలోకి వెళ్ళాలి.తానేమిటో, తనగొప్పతనంఏమిటో అందులో తెలియపరుస్తుండాలి. ప్రతిగంటకు ఒకసారి అప్‌డేట్ చెయ్యాలి. అప్‌డేట్ చెయ్యటానికి తగినట్టుగా ఫోటోలు తీసుకోవాలి.

ఆ ఫోటోలు భిన్నంగా వుండాలి. భిన్నమైన డ్రెస్‌లు, విభిన్నమైన ప్రదేశాలలో సెల్ఫీలు తీసుకుని పోస్ట్ చెయ్యాలి. ఇదంతా ఎంత సమయం తీసుకుంటున్నది, దీనివలన ఎంత సమయం వృథా అవుతున్నది అన్నది యువతకు పట్టడంలేదు.

ఫేస్‌బుక్‌లోనో మరొకచోటో పోస్టింగ్ పెట్టినప్పటి నుండి సమాధానాలకోసంఎదురుచూడాలి.కామెంట్స్ ఎలా వున్నాయో చూసుకోవాలి. ఇతరుల పోస్టింగ్‌లు తనకన్నా మెరుగ్గా వున్నాయేమో పోల్చుకోవాలి. తన పోస్టుల మీద ఎన్ని లైక్‌లు వచ్చాయో లెక్కించుకోవాలి. ఇంత పని వుంటున్నది యువతకు.

ఏ పని చేస్తున్నా యువత ఆలోచనలు సోషల్ మీడియా చుట్టే తిరుగుతున్నాయి.

ఆఫీసులో పనిచేస్తున్నా సోషల్ మీడియాలో చురుకుగా సందేశాలు పంపుతుండాల్సిందే. వస్తున్న సమాచారం బుర్రలోకి ఎక్కిస్తుండాల్సిందే.

కష్టాలు, నష్టాలు

సోషల్ మీడియాకి బానిసలుగా మారుతున్నందు వల్ల, సోషల్ మీడియా వ్యసనంవల్ల యువతలో పలు రకాల మార్పులు వస్తున్నాయి.

- మెదడు మొద్దుబారడం అనేది ఏ వ్యసనంలో ఐనా కనిపించే లక్షణం. సోషల్ మీడియా వ్యసనం కూడా అటువంటిదే. అనవసరపు సమాచారం అతిగా మెదడుకు అందిస్తున్నది సోషల్ మీడియా. మెదడుకు అందిన సమాచారం అది వడకట్టి అవసరమైనదే దాచుకుని మిగిలినది వదిలేస్తుంది. ఆ వడపోతకు కొంతసమయం అవసరం. ఆ సమయాన్ని ఇవ్వనంతవేగంగా మెదడుకు సోషల్

మీడియా ఒత్తిడితగులుతోంది. దీనివలన ఆలోచనలు, స్పందనలు సక్రమంగా లేకుండా పోతున్నాయి.మెదడునిండిపోయి మొద్దుబారుతోంది.

- సోషల్ మీడియాను పరిమితంగా వాడితే మంచిదే. కాని ఇప్పుడు విశ్రాంతిగా, వినోదంగా కాక సోషల్ మీడియానే అలసట తెచ్చేదిగా మారింది. జీవితమంతా సోషల్‌మీడియా చుట్టూతిరుగుతోంది. ఆలోచనలు మారుస్తున్నది.
- యువతమూడ్ సోషల్ మీడియాని బట్టిమారటం ఒక ప్రమాదం. ఎందుకు చిరాకుపడతారో, ఎందుకు కోపగిస్తారో అర్థంచేసుకోవటం కష్టమవుతున్నది పెద్దలకు.
- మానవ సంబంధాలకు దూరమవుతున్నారు. పరిసరాలు పట్టడం లేదు. ఎవరువున్నారు, ఎవరిని పలుకరించాలి, ఎవరితో మర్యాదగా వ్యవహరించాలి అనేది మరచిపోయి పూర్తిగా ఫోన్‌లో మునిగిపోవటం నేడు యువతలో కనిపిస్తున్నది. సోషల్ మీడియాకి బానిసలుగా మారి తమ కుటుంబంలోని సభ్యుల కష్టసుఖాలను కూడా పట్టించుకోవటం లేదు. యువతలో వ్యక్తిత్వం దెబ్బతింటున్నది. వింత మనుషులలా తయారవుతున్నారు.
- సోషల్ మీడియాతో నిద్ర సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు. అర్ధరాత్రి దాటినా సోషల్ మీడియాలోనే విహరిస్తున్నారు.విశ్రాంతి ఆలోచన వుండటం లేదు. రోజులో నాలుగైదుగంటలు మించి నిద్రకు నోచుకోవటం లేదు. సోషల్ మీడియా వ్యసనపరులు. కారణం ఏదైనా తగినంత నిద్రలేనపుడు వచ్చే సమస్యలన్నీ ఒక లాంటివే.

చిరాకులు, కోపం తరచుగా ప్రదర్శిస్తారు. విచక్షణ కోల్పోయి మాట్లాడటం, ప్రవర్తించటం వారిలో కనిపిస్తుంది. పార్శ్వనొప్పి, ఇతర అనారోగ్యాలు క్రమంగా వస్తాయి. దీర్ఘకాలంలో జీర్ణక్రియ ఇబ్బందులు వచ్చి తీరతాయి.

- సోషల్ మీడియా వ్యసనంతో డిప్రెషన్‌కి గురవుతున్నవారున్నారు. మానసిక అనారోగ్యాలు సోషల్ మీడియావ్యసనంతో వస్తుం దనేది నేడు ధృవీకరించబడిన అంశం. తానుచేస్తున్నపనిని నలుగురు చూడాలని,మెచ్చుకోవాలన్నకోరికచాలాసహజం. కొత్త డ్రెస్ వేసుకోగానే నలుగురిలోకి రావటం, పరీక్షల్లో పాసవగానే సినిమాలకు వెళ్ళటం అనేది తన 'విజయం' ఇతరులకు తెలియపరి చేందుకే. ఇదేయత్నం సోషల్‌మీడియాద్వారా చేస్తున్నారు. తన ఫోటో పెట్టగానే అందరూ చూడాలనుకుంటారు. చూసినవారంతా లైక్ కొట్టాలను కుంటారు. పెట్టిన వెంటనే ఇక స్పందనకోసం ఆశగా ఎదురు చూడటం చేస్తారు.

తాను అనుకున్న స్థాయిలో స్పందన లేకుంటే మానసికంగా బాధ.

బయటపడటం ఎలా!

వాస్తవం వీడి ఊహాలోకంలోకి అతిగా నడిపించే సోషల్ మీడియాతో మానసిక సమస్యలు వస్తున్నాయి. సోషల్‌మీడియా వ్యసనంలోకి పూర్తిగా కూరుకోక ముందే మేలుకుని దానినుండి బయటపడి సాధారణ జీవితంలోకి రావాలి.

సోషల్ మీడియాలోనూ కొందరిని అనుసరించదగినవారుంటారు. అటువంటి పరిమితమైనవారితోనే టచ్‌లో వుండండి. కనిపించిన ప్రతి వారినీ స్నేహితుడిగా సోషల్ మీడియాలో స్వీకరించనవసరంలేదు.



Courtesy : SANANDA

- జీవితంలో క్రమశిక్షణ చాలా అవసరం. ప్రాధాన్యతలు నిర్ధారించుకోవాలి. దేనికి ఎంత సమయం కేటాయించాలనేది అర్థంచేసుకుని సోషల్ మీడియాకి పరిమిత సమయం కేటాయించుకుని ఆ సమయానికి కట్టుబడివుండటం వ్యసనంలోనుండి బయటపడేందుకు తొలిమెట్టు.
- సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టినా దాని గురించి ఇతరులు ఏమనుకుంటున్నారు, ఎలా స్పందిస్తున్నారు అనేది తెలుసుకోవాలనే ఆత్రుతను అదిమిపెట్టండి. వెనువెంటనే చూసే అలవాటుకు క్రమంగా దూరంకండి.
- నలుగురిలోకి వెళ్ళినప్పుడు మీ స్మార్ట్‌ఫోన్‌కి ఇంటర్నెట్ వాడవద్దు. అదేవిధంగా సైలెంట్‌లో పెట్టుకుని చాలాచాలా అర్జంట్ కాల్స్ అనుకున్నవి మాత్రమే తీసుకోండి. ఎదురుగా వున్నవారితో మాట్లాడటం అవసరం. ఫోన్ సంభాషణలు మీ వ్యక్తిత్వాన్ని చెడుగా చూపుతాయి. దూరంగా వున్న వారితో ఎప్పుడైనా మాట్లాడవచ్చు. ఎదురుగా వున్నవారితో సమయం గడపగలిగినది, మాట్లాడగలిగినది ఆ కొద్ది నిమిషాలు మాత్రమే.
- విజేతలను గమనించండి.వారు ఎక్కువ సమయం ఆన్‌లైన్‌లో గడపరు. సామాజిక మాధ్యమాలకు దూరంగా వుంటారు. సామాజిక మాధ్యమాల దుష్ప్రభావం అర్థం చేసుకున్నవారే విజేతలుగా నిలుస్తారు. సోషల్ మీడియా ప్రభావానికి గురి కాని వారిలో ఆత్మవిశ్వాసం అధికం.
- ఒక వ్యసనం నుండి బయటపడాలంటే ఒక మెరుగైన కొత్తహాబీని అలవాటుచేసుకోవాలి అనేసూత్రం సోషల్ మీడియా బానిసలకు వర్తిస్తుంది. క్రమంగా సోషల్ మీడియా నుండి బయటపడుతూ పుస్తకం, వ్యాయామం, పజిల్స్‌లు పరిష్కరించటం వంటి ఇతర అంశాలమీదకు మనసును మళ్ళించాలి. ఇది క్రమంగా సోషల్ మీడియా వ్యసనం నుండి బయటకు తెస్తుంది. యువతలో తీవ్రంగా కనిపిస్తున్న సోషల్ మీడియా వ్యసనం మిగిలిన వ్యసనాల కన్నా ప్రమాదకరమైనది.

ఇతర వ్యసనాలు చదువులేనివారిలో కనిపిస్తాయి. కాని సోషల్ మీడియా వ్యసనం చదువుకున్నవారిలో కనిపిస్తోంది.దీనివలన వారిమేధస్సు వృధా అవుతుంది, సమాజానికి చెరుపు చేస్తుంది. అందుకే ఎంత త్వరగా దానినుండి బయటపడితే అంతగా యువతకు,వారి సామర్థ్యంమీద ఆశపెట్టు కున్న కుటుంబ పెద్దలకు, వారి ప్రతిభతో ముందుకు నడిపిస్తారని ఆశించే సమాజానికి మేలు.

టి.యశ్వంత్

కొత్త సీరియల్ ప్రారంభం



మంగళవారం సంతలో ఉన్న రద్దీ కారణంగా సన్నటి రోడ్డు మీద క్యాబ్ వేగంగా పరుగులు తీసే అవకాశము లేక వీలయినంత నియమిత వేగంతోనే పోనిస్తున్నాడు డ్రైవర్.

సాధారణంగా ఒకటీ అరా చొప్పున ఆటోలు కనిపించే దివాణం రాదారిలో ఇవాళ ఇన్ని ఆటోలూ, క్యాబులూ వెళుతున్నాయేంటి అని అరవిందపురం జనం సందేహపడ్డారు.

అప్పుడప్పుడూ ఏవో ప్రత్యేకమైన కార్యక్రమాలు జరుగుతాయని తెలిసినప్పటికీ ఈసారి ఆ సందర్భం ఏంటన్నది తెలియక సందిగ్ధం అలుముకుంది.

కొంతమంది వీలయిన మార్గాల ద్వారా భోగట్టా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.

నిత్య పడుతున్న కంగారుకు తగ్గట్టుగానే గమ్యం చేరడానికి ఆలస్యం అవుతోంది.

వచ్చిన పని జరగకపోతే ఎలా అన్న ఆలోచనను ఆదిలోనే తుంచేస్తోందామె. ఎందుకంటే ప్లాన్-బి, ప్లాన్-సి అంటూ ఏం లేవు.

"ఇంకేదయినా షార్ట్ కట్ వుందా...?" డ్రైవర్ నుంచి ఏ సమాధానం లేకపోవడంలోనే ఉన్న జవాబుని అర్థంచేసుకుంది.

ఆమె కంగారును అర్థంచేసుకున్నప్పటికీ ప్రత్యామ్నాయం లేదన్న వాస్తవం ఎరిగినవాడయి పరిమితుల మేరకు క్యాబ్‌ని పోనిస్తున్నాడు.

"ఇంకొక్క పదిహేను నిమిషాలలో దివాణం దగ్గరికి చేరుకుంటాం మేడమ్"

మూడువైపులా గుట్టల్లా పరుచుకున్న తూర్పు కనుమల నడుమ సన్నని పాయలా పారుతుండే కర్ణావతి ఒడ్డున సమాంతరమైన మలుపులతో సాగిపోయే కచ్చారోడ్డుమీద అరవిందపురం పొలిమేరల్లో వారానికొకసారి జరిగే బుధవారం సంత ఆ చుట్టుపక్కల గిరిజనాలకి అవసరమైన ఆధారం.

అందుచేతే ఎక్కడెక్కడి కొండలనుంచీ దిగివచ్చి తమ సరుకులు అమ్మి నిత్యావసరాలు కొనుక్కునిపోయే జనంతో ఆ రోజంతా కూడా మహా సందడిగా ఉంటుంది.

"కుడివైపు మామిడితోపు, పక్కనే తెల్ల బిల్డింగులు కనిపిస్తున్నాయి కదా మేడమ్... అదే దివాణం" నిత్య మాటల్లో తెలుస్తున్న కంగారుని తగ్గించడానికి డ్రైవర్ ఈ విషయం చెప్పాడు.

"ఇక్కడ్నుంచి దివాణం కనిపిస్తున్నప్పటికీ ఏటి మీది బ్రిడ్జిమాత్రం ఆ చివరన ఉండడంచేత మనం అక్కడివరకూ వెళ్ళి వెనక్కి మళ్ళాలి.."

ఇంచుమించుగా దివాణం సమీపానికి వచ్చేయడంచేత నిత్య కొంచెం స్థిమితపడింది.

అంతవరకూ ఉన్న కంగారు తగ్గడంతో కుదుటపడి పరిసరాలను గమనించింది.

కంటికి ఎదురుగా కనిపిస్తున్న పనోరమిక్ కాన్వాస్ మీద స్వచ్ఛమయిన పల్లెటూరి వర్ణాలు అలవోకైన కుంచెతో తీర్చిదిద్దినట్లు కనిపిస్తూ ప్రకృతి అందాలకు ఆనవాళ్ళుగా నిలుస్తున్నాయి.

పచ్చని కార్పెట్ మీద పేర్చినట్లు కనిపిస్తూ ఒంపుల హొయలు తిరిగి ఉన్న కచ్చారోడ్డుమీద క్యాబ్ పరుగులుపెడుతూంటే అటూ ఇటూ దాటుకుపోయే పల్లె అందాలు స్వచ్ఛదనపు పరిమళాలనిస్తున్నాయి.

సరిగ్గా పన్నెండునిమిషాల తర్వాత క్యాబ్ దివాణం సమీపానికి చేరుకుంది. దిగుతూనే అక్కడి వాతావరణాన్ని చూస్తూ ఆశ్చర్యానికి లోనైంది నిత్య.

సుమారు ఇరవైకి పైగా రకరకాల వాహనాలు పార్కింగ్ ప్లేసులో నిలిచివున్నాయి.

దివాణం గేటుకి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వందమందికి పైగా జనాలు వెయిట్ చేస్తున్నారు.

గేటుదగ్గర ఆ(్రలేడీ పదిహేనుమంది యువతులు చేతుల్లో ఫైళ్ళతో, ఫోల్డర్‌లలో నిలబడివున్నారు.

క్యూలో నిలబడ్డవారి రిజిస్ట్రేషన్ డీటెయిల్స్ చూసుకుని ఒక్కొక్కర్నీ కన్‌ఫర్మ్ చేసుకున్నతరువాత లోపలికి వదులుతున్నారు.

క్యాబ్ డ్రైవర్‌కి హైర్ ఛార్జెస్ ఇచ్చేసి పరుగులాంటి



సాయిరాం ఆకుండి
98481 10790
E-mail: sairamakundi@gmail.com

నడకతో దివాణం గేటు దగ్గరకి చేరుకుంది నిత్య.

అలా నడుస్తూనే ఫోల్డర్ పైకవర్‌లో ఉన్న ప్రింట్ అవుట్‌ని పైకిలాగి చూసుకుంది. క్యూలో పావుగంట గడిచినతరువాత నిత్య టర్న్ వచ్చింది.

సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్‌కి ప్రింట్ అవుట్ ఇచ్చింది.

"మీ పేరు..."

"నిత్య"

"ఒకే. ఫోటో ఐడీప్రూఫ్ ఏం తెచ్చారు?"

ఫోల్డర్‌లోంచి పాస్‌పోర్ట్ జిరాక్స్ కాపీ తీసి ఇచ్చింది నిత్య.

"లిస్ట్ అవుట్ చేసిన డాక్యుమెంట్‌లు అన్నీ తెచ్చుకున్నారు కదా?" అన్నాడు.

తలాడిస్తూ అవునంది నిత్య.

"సరే... లెఫ్ట్ సైడ్ థర్డ్ బిల్డింగు లోనికి వెళ్ళండి... అక్కడ వున్న అసిస్టెంట్స్ గైడ్ చేస్తారు"

మెయిన్ గేటుదాటి లోపలికి నడిచింది నిత్య. మూడో భవంతి గ్రౌండ్‌ఫ్లోర్‌లో వున్న విశాలమయిన హాల్లో అడుగుపెట్టగానే నిత్యకి పరిస్థితి అవగాహనకు వచ్చింది.

ఆసరికే అక్కడున్న సీట్లలో సుమారు అరవైమంది



యువతులు కూర్చొనివున్నారు. డాక్యుమెంట్లు వెరిఫైచేస్తున్న టీమ్ దగ్గరకు వెళ్ళి మొదటి టేబుల్ దగ్గర కూర్చున్న అసిస్టెంట్‌కి తన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ అందించింది.

అతను ఒక టోకెన్ ఇచ్చాడు.

"మీ టర్న్ వచ్చేవరకూ వెయిట్ చెయ్యండి"

డాక్యుమెంట్ల తనిఖీకోసం టోకెన్ నెంబర్ ప్రకారం యువతులు గదులలోకి వెళ్ళివస్తున్నారు. ఈ టాస్క్ వేగంగా కంప్లీట్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఏడెనిమిదిమంది స్టాఫ్ బిజీగా పనిచేస్తున్నారు. ఓ గంట గడిచినతరువాత ఓ సీనియర్ పర్సన్ వచ్చి కొన్ని పేర్లు ఎనౌన్స్ చేశారు "వీళ్ళుమాత్రం ఉండాలి... మిగిలిన వాళ్ళు వెళ్ళిపోవచ్చు"

ఉండాల్సిన జాబితాలో నిత్య పేరు ఉన్నందున ఆమె అక్కడే కూర్చుంది.

"మీ అందరికీ తొలిరౌండ్ ఇంటర్వ్యూలు ఉంటాయి. ఒక్కొక్కళ్ళని పిలుస్తారు. అంతవరకూ ఎదురుచూడండి. ఎవరికైనా రిఫ్రెష్‌మెంట్స్, కాఫీ, టీ... ఏది కావాలన్నా అడగండి... మా స్టాఫ్ సర్వ్ చేస్తారు"

కూర్చున్న చోటినుంచే చుట్టూ పరిశీలనగా చూసింది నిత్య. సుమారు ఇరవైమంది వరకూ యువతులు ఉన్నారక్కడ.

అందరూ ఇంచుమించు తన వయసుకి అటూ ఇటూగానే ఉన్నారు.

లిస్టులో పైనుంచి ఉన్న మూడు పేర్లను పిలవడంతో వాళ్ళు లోపలికి వెళ్ళారు.

తన టర్న్ రావడానికి సుమారు రెండు గంటల సమయం పట్టొచ్చని అనిపించి లేచెళ్ళి కాఫీ తెచ్చుకుని వచ్చి కూర్చుంది.

కాఫీ తాగేవరకూ ఎదురుగా ఉన్నవాళ్ళని అబ్జర్వ్ చేస్తూ గడిపింది. వాచీలో టైమ్ చూసుకున్నాక ఛెయిర్లో వెనక్కివాలి కళ్ళుమూసుకుంది.

సరిగ్గా నెళ్ళాళ్ల క్రితం సంఘటనలు ఆమె కళ్ళ ముందు కదలాడాయి.

యూనివర్సిటీ ఆఫ్ హెల్సింకి...

ప్రపంచస్థాయి పేరెన్నికగన్న అత్యుత్తమ విద్యాసంస్థ... పరిశోధనల అంశంలో ప్రఖ్యాతి పొందిన విశ్వవిద్యాలయం... మూడు శతాబ్దాలపైబడి చారిత్రక నేపథ్యం కలిగి, ఫిన్లాండ్‌కి గర్వకారణంగా నిలిచిన ఈ సంస్థ ముఖ్యంగా పరిశోధన, బోధన, సామాజిక ప్రయోజనం... ఇలాంటి మౌలిక లక్ష్యాల సాధనతో 'హాల్ ఆఫ్ ఫేమ్'లో ఒకటిగా నిలిచింది.

ఏడాదికి ముప్పైవేల పైగా విద్యార్థులకు బోధనతో పాటు పరిశోధనలకు చేయూత అందించే హెల్సింగ్‌కి యూనివర్సిటీలో పదికిపైగా ఫ్యాకల్టీలూ, ఇండిపెండెంట్ ఇన్‌స్టిట్యూట్‌లు, నెట్‌వర్క్‌లూ, సర్వీసులూ ఉన్నాయి.

మాస్టర్ ఆఫ్ సైన్స్ పేరుమీద ఆఫర్ చేసే పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సు... దానికే మరో పేరును మాస్టర్స్ ప్రోగ్రామ్ ఇన్‌ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్.

వైద్యవిద్యలో అండర్ గ్రాడ్యుయేషన్ తర్వాత పరిశోధనకు సంబంధించి నైపుణ్యం, మానవ దేహంలోని రుగ్మతల పరిశీలన... ఇలాంటి నైపుణ్యాలు సాధించేందుకు దోహదపడే కోర్సు 'ట్రాన్స్ మెడ్'.

విదేశీ విద్యార్థులకు ఇంగ్లీషులో అందించే ఏకైక కోర్స్ అయిన 'ట్రాన్స్ మెడ్'కి ప్రతి యేటా చాలా దేశాల విద్యార్థులు దరఖాస్తు చేస్తుంటారు.

హైదరాబాద్‌లో ఎమ్.బి.బి.ఎస్ పూర్తికాగానే తెలిసినవారి ద్వారా ఈ యూనివర్సిటీకి అప్లయ్ చేసి సీటు సంపాదించుకుంది నిత్య.

ఆమె ఇక్కడికొచ్చిన కొత్తల్లో ఎడ్జెస్ట్ అవటానికి కాస్త ఇబ్బంది అనిపించినా తొలి సెమిస్టర్ ముగిసే నాటికి పూర్తిగా కుదురుకుంది.

ఇండియాలో ఎమ్.బి.బి.ఎస్ చదివేటప్పుడు క్లాస్‌మేట్‌గా ఉన్న విక్రాంత్ రాజ్ పెదనాన్న అయిన ద్విజ్ ప్రసూన్ ఫిన్లాండులో స్థిరపడి ఉన్న విషయం తెల్సి అతని గైడెన్స్ ప్రకారం ఇక్కడికి వచ్చినతరువాత టెంపరరీ ఏర్పాట్లు చేసుకుంది.

ఎస్పోసిటీలో పోరారికాట్టు ఏరియాలోని హెలిస్టిన్ అపార్టుమెంట్‌లో సింగిల్ ఎకామిడేషన్ తీసుకుంది. పాతికేళ్ళ క్రితం పెద్దలని ఎదిరించి ప్రేమించి పెళ్ళి చేసుకున్న నిత్య తల్లిదండ్రులు ఒకరికోసం ఒకరు బతికారు. వాళ్ళ ప్రేమకు చిహ్నంగా పుట్టిన నిత్య కోసం ఇద్దరూ ఒకటిగా బతికారు.

ఇన్నేళ్ళయినా అయినవాళ్ళెవరూ దగ్గరకు రాని పరిస్థితుల్లో కూడా ఒక్కటై ఒకే ప్రాణంగా జీవించారు. వాళ్ళ కోరికంతా నిత్య డాక్టర్ కావాలని.

అందుకోసంస్థాయికి మించి ఆమెని ఎమ్‌బీబిఎస్ చదివించారు. ఐతే మెడిసిన్లో అండర్ గ్రాడ్యుయేషన్ సాధించేదేమీలేదని ఎరిగిన నిత్య తనంత తాను పీజీకోసం ప్రయత్నాలు చేసింది. ఇలా ఫిన్లాండులో

అన్నీ కొత్తే

హిందీ సీరియల్‌లో పరిచితురాలైన హర్షిత గౌర్ మలయాళ సినిమా 'అంగమాలి డైరీస్' తెలుగు రీమేక్‌లో నటిస్తూ, ఈ సినిమాకోసం కొత్త కళలు అభ్యసిస్తున్నది. దర్శకుడు, నటుడు అయిన విశ్వక్ సేన్ అభ్యర్థనమేరకు క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకుంటున్నది.

"క్లాసికల్ డ్యాన్స్ ట్రైనింగ్ సెషన్‌లకు వెళ్తున్నాను. చాలా ఎగ్జయిటింగ్‌గా వుంది. నాట్యభంగిమలు, ఎక్స్‌ప్రెషన్‌లు నేర్చుకుంటున్నా. తెలుగు కూడా నేర్చుకుంటున్నాను. తెలుగు పరిశ్రమగురించి తెలిసినా హైదరాబాద్ కొత్త. ఇక్కడి బిర్యానీ, కద్దుకి ఖీర్, ఖుబానీకా మీఠా నాకు బాగానచ్చాయి" అంటూ నవ్వులు విసిరింది.

విద్యాసంస్థలు సేవకు బదులు వ్యాపారం చెయ్యటంతో చదువుల తల్లి సరస్వతి... లక్ష్మిగా మారింది.

-నరసింహన్, గవర్నర్





కర్ణాటకలో కర్షకుల కష్టాలకు ముగింపు లభించింది. వారి సంక్షేమంకోసం పనిచేసే ప్రభుత్వం వచ్చింది.

-వాజూభాయివాలా, కర్ణాటక గవర్నర్

'ట్రాన్స్ మెడ్' కోర్స్‌లో చేర గలిగే అవకాశం వెనుకా, దేశాంతరం వచ్చి వరల్డ్‌క్లాస్ యూనివర్సిటీలో చదవగల్గే అదృష్టం వెనుకా అమ్మా-నాన్నల కష్టం ఆమెకి ప్రతి నిమిషము గుర్తుకువస్తుంటాయి... అందుకే ఎంత త్వరగా ఈ కోర్సు కంప్లీట్ చేసి డిగ్రీతో ఇండియా చేరుకుంటానా... పేరెంట్స్‌ని కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటానా! అనే ఆలోచన ఆమెని నిద్రపోనివ్వదు.

మొదటి సెమిస్టర్ అసైన్‌మెంట్‌లో భాగంగా ఇన్ఫెక్షన్ బయాలజీమీద తను రాసిన పేపర్‌పై సమీక్ష అడిగేందుకు ప్రొఫెసర్ విట్టో నిమెల్లాని కలవడంకోసం నిత్య మెలాహ్తి టవర్ బిల్డింగ్‌లోనికి నడుస్తుంటే ఆమె సెల్‌ఫోన్ మోగింది.

ప్రసూన్ నుంచి ఫోన్. అప్పుడప్పుడూ వారాంతాల్లో రమ్మని, తన పిల్లలతో సరదాగా గడపమని పిలవడానికి తరచుగా ఫోన్ చేస్తుంటాడతను.

"ఆ.. చెప్పండి అంకుల్..." ఆయన ఇంకా ఏం అనకుండానే సంజాయిషీ ఇచ్చింది నిత్య.

"సారీ అంకుల్. ముఖ్యమైన టాస్క్‌లో బిజీ అయి నిన్న రాలేకపోయా.వచ్చేవారం ఖచ్చితంగా వస్తాను. ఆంటీ, పిల్లలు బాగున్నారా?" అంది. అటునుంచి ప్రసూన్ మాట్లాడాడు- వివరం చెప్పడానికి ఇబ్బందిపడ్తున్నాడు. "నిత్యా.. ఇట్స్ ఓకే. కాని నీకొక విషయం చెప్పాలి. డోంట్ బీ ప్యానిక్"

నిత్య మనసులో అలజడి రేగింది "ఏంటంకుల్... ఎనీ ఇష్యూ?" అనడిగింది.

"విక్రాంత్ నీ నెంబర్‌కి రెండు గంటలనుంచీ ట్రై చేస్తున్నాడు. కనెక్ట్ కావడంలేదంట... నాకు చేసి మాట్లాడాడు"

"ఓహ్... నా ఫోన్ స్విచ్ ఆఫ్ అయిపోయింది అంకుల్... పదినిమిషాలక్రితమే చూసుకున్నా... సో... విక్రాంత్‌కి ఫోన్ చెయ్యనా"

"వద్దు... అతను ఫ్లయిట్‌లో ఉన్నాడు. హీ ఈజ్ ట్రావెలింగ్ టూ యూఎస్. ట్రాన్సిట్ ఎయిర్‌పోర్ట్ 'ఆమ్‌స్టెర్‌డామ్'లో ఉన్నప్పుడు నాకు కాల్‌చేశాడు" క్షణం ఆగి మాట్లాడాడు ప్రసూన్-

"నువ్వు ఇండియా వెళ్ళాలి.." ఈ మాట వినగానే నిత్యని కలవరం కమ్మేసింది.

"మీ పేరెంట్స్ వెళ్తున్న కారుకి చిన్న యాక్సిడెంట్ అయ్యిందంట. పెద్దగా కాదుగానీ దెబ్బలు తగిలాయట. బట్ నథింగ్ టు వర్రీ" విశాలమైన మెట్లమీద పెద్ద అడుగులు వేస్తూ నడుస్తున్న నిత్య ఒక్కసారిగా కూలబడిపోయింది. మైండ్ బ్లాంక్ అయిపోయి తీవ్రమైన నిస్సత్తువ ఆవరించింది.

ఆమె గొంతులో వినిపిస్తున్న ఏడుపుని ముందే ఊహించిన ప్రసూన్ ఊరడించడానికి ప్రయత్నిస్తున్నాడు "నిత్యా... నువ్విలా అయిపోతావని ఊహించాను... బట్ విక్రాంత్ చెప్పాడుగా... ఏమంత పెద్ద దెబ్బలు తగల్లేదంట... హాస్పిటల్లో ఉన్నారు.

ఓ నాలుగైదు రోజులు ఉంటే సరిపోతుందంట. ఇలాంటి టైమ్‌లో నువ్వెళితే బావుంటుందనిమాత్రమే నా ఆలోచన..." ఆమెను తీవ్రమైన బాధలోనికి నెట్టకుండా ఉండేందుకు తగ్గించి చెప్పాడు.

కానీ విక్రాంత్ చెప్పినమీదట చాలా మేజర్ యాక్సిడెంట్ అనీ, నిత్య పేరెంట్స్ ఇద్దరూ క్రిటికల్ సిట్యుయేషన్లో ఉన్నారనీ ప్రసూన్‌కి తెలుసు.

ప్రసూన్ కావాలని తగ్గించి చెపుతున్నాడేమో, పెద్ద ప్రమాదమే జరిగిందేమో అనే ఆలోచన నిత్య మనసులో అలజడిని రేపుతున్నాయి.

ఒక్క విక్రాంత్‌తప్ప తన పేరెంట్స్‌తో కాంటాక్ట్స్ ఉన్నవాళ్ళెవరూ లేరు. విశాఖపట్నంలో ఉండే విక్రాంత్ ఒకట్రెండుసార్లు తన పేరెంట్స్ ఇంటికి వెళ్ళాడు. చాలాసార్లు ఫోన్‌లో వాళ్ళ సమాచారాలు తెలుసుకున్నాడు. నాన్నదగ్గర ఉండే పాకెట్ డైరీలో విక్రాంత్ నెంబర్‌కి ఎవరో ఫోన్ చేసి చెప్పారట.

కానీ ఆసరికే విక్రాంత్ ట్రాన్సిట్ ఫ్లైట్‌కోసం దోహా ఎయిర్‌పోర్ట్‌లో ఉన్నాడు. రోమింగ్ యాక్టివేట్ చెయ్యబట్టి అతను కాల్ రిసీవ్ చేసుకోగలిగాడు.

"నిత్యా... ఖతార్ ఎయిర్‌వేస్‌లో నీకు టికెట్ బుక్ చేశాను. ఇంకో మూడున్నరగంటల్లో ఫ్లైట్ ఉంది. నువ్వు అర్జెంటుగా రూముకు వెళ్ళి లగేజీ రెడీ చెస్కో. ఒక్క అరగంటలో ట్రావెల్ డాక్యుమెంట్లు పట్టుకుని నేనొస్తా. సో... మరో గంటన్నరలో హెల్సింకి ఎయిర్‌పోర్టులో ఉండాలి"

ప్రసూన్‌తో మాట్లాడుతూనే వెనుతిరిగి పరుగులు పెట్టింది నిత్య. "సరే అంకుల్... ట్వంటీ మినిట్స్‌లో రూమ్‌కెళ్తాను... బట్... మీరేం దాచట్లేదుగా?"

"లేదు నిత్యా.. దే ఆర్ ఇంజ్యూర్డ్ బట్ సేఫ్. నిజం నా మాట నమ్ము" కష్టంమీద నిజాన్ని తొక్కిపెట్టేస్తూ అవసరార్థపు అబద్ధం చెప్పాడు.

ట్యాక్సీ ఎక్కినతరువాత విక్రాంత్ నెంబర్‌కి డయల్‌చేసింది. బట్ కనెక్ట్ కాకపోవడంతో యూఎస్ ఫ్లయిట్ ఎక్కేసి ఉంటాడని అర్థంచేసుకుంది. తండ్రి నెంబర్‌కి చేసింది. అటునుంచి డయల్ టోన్ వినపడడం లేదు.

రూమ్‌కి చేరుకున్నతర్వాత పావుగంటలో లగేజీ సిద్ధంచేసుకునేసరికి సొంత కారు డ్రైవ్ చేసుకుంటూవచ్చాడు ప్రసూన్, అతని భార్య సోఫ్నా. వాళ్ళని చూడగానే తెలియకుండానే నిత్యకి దుఃఖం వచ్చేసింది. "అంతా మంచిగానే



ఖుషీఖుషీ

ఇటు దక్షిణాదీ బావుంది, అటు ఉత్తరాది లోనూ అవకాశాలూ వస్తున్నాయి. పూజహెగ్డే ప్రస్తుతం ఖుషీఖుషీగా ఉంది.

హిందీలో 'హౌస్‌ఫుల్ 4' సినిమాకి ఆమెను తీసుకున్నారు. పూర్తి వినోదాత్మక చిత్రం.

ఇటువంటిసినిమాలో తొలిసారి నటిస్తుండడం కాస్తంత కంగారుగా ఉందంటున్నది పూజ.

"నా తొలి కామెడీ సినిమా. నా చుట్టూ అనేక మంది గొప్ప నటులు ఉన్నారు.

నేనూ నా ప్రతిభను ఖచ్చితంగా నిరూపించు కుంటాను. పాత్రలోకి వెళ్ళిపోయి ప్రేక్షకులను నవ్వించాలి కదా. అదంత సులువు కాదన్నది నా అభిప్రాయం" అంటున్నది పూజాహెగ్డే.

జరుగుతుంది. ఏం టెన్షన్ పడకుండా వెళ్ళు నిత్యా" సోఫ్నా ఆమెని దగ్గరకి తీసుకుని ఓదార్చింది.

నిత్యని హెల్సింకి ఎయిర్‌పోర్ట్ దగ్గర డ్రాప్ చేసి ఆమె చెకిన్‌కోసం వెళ్ళేవరకూ ధైర్యం చెబుతూనే ఉన్నారు. లగేజీ చెకిన్ అయ్యాక సెక్యూరిటీ, ఇమ్మిగ్రేషన్ చెక్స్ పూర్తి అయ్యేసరికి బోర్డింగ్ ఓపెన్ అయి ఉండడం చూసి అటు నడిచింది నిత్య.

ఖతార్ ఫ్లయిట్ టేకాఫ్ అయ్యేందుకు రన్‌వేమీద పరుగులు తీస్తుంటే కళ్ళు మూసుకుని నిస్త్రాణగా చేరబడిన నిత్య అంతరంగంలో అమ్మానాన్నల సాంగత్యంలోని ప్రతి క్షణమూ ప్రతిబింబిస్తోంది. కళ్ళ ముందు కదలాడుతోంది.

మొత్తంగా పదహారు గంటల ప్రయాణంతర్వాత శంషాబాద్ ఎయిర్‌పోర్టు చేసుకునేసరికి లోకల్ టైమ్ ఉదయం ఐదయ్యింది. లగేజీ కలెక్టు చేసుకుని బయటికి వచ్చింది నిత్య. తన సెల్‌ఫోన్ స్విచ్ ఆన్ చేసి మెసేజీలను చూసింది.

ప్రసూన్ అప్పటికే ఫోన్ ద్వారా తనకు తెల్సిన ట్రావెల్ ఏజెంట్‌తో మాట్లాడి నమ్మకమైన డ్రైవర్‌ని కుదిర్చిన క్యాబ్ ఎరేంజ్ చేశాడు. ఆ వివరాల కోసమే ఫోన్ మేసేజి చెక్ చేసింది నిత్య.

అరైవల్స్ గేటు దగ్గర ప్లకార్డుతో డ్రైవర్ ఎదురు చూస్తున్నాడు. అతనిదగ్గరకి నడిచింది.

"మా సార్‌తో ప్రసూన్‌గారు మాట్లాడారండి... మీకిక్కడ పని ఏదన్నా ఉంటే చెప్పండి... లేదంటే తిన్నగా వైజాగ్ వెళ్ళిపోవడమే..."

పదినిమిషాలు వెయిట్ చెయ్యమని చెప్పి ఆమె రెస్ట్ రూమ్‌కి వెళ్ళి ఫ్రెషప్ అయ్యి వచ్చింది.



చిలిపి



బాటసారి కోరుకునేదేమిటి?
మఱ్ఱిచెట్టు.

అబ్బాయిది లక్షల్లో వ్యాపారమా?
ఏం వ్యాపారం?
లాటరీ టిక్కెట్ల వ్యాపారం.

'నిప్పులాంటి మనిషి' ఎవరు?
ఫైర్ ఆఫీసరు!

మనకు కళ్ళుండి కూడా గ్రుడ్డివాడిలా ఎప్పుడు ప్రవర్తిస్తాం?
సినిమా థియేటర్‌లోనికి ఆలస్యంగా వెళ్ళినప్పుడు.

మనమే డబ్బులు ఇచ్చి బరువులు ఎత్తేది?
వ్యాయామశాలలో.

P.T.O. కామెంట్ ప్లీజ్...
పేజీ తిరగెయ్యవో!

చైనాలో తల్లిదండ్రులు తమ పిల్లలకు పేర్లెట్లా పెడతారు?
చెంబును మెట్లమీద జారవిడిచి!
(వాళ్ళ పేర్లు టంగ్, టింగ్, మింగ్, కంగ్ ఈ విధంగా ఉంటాయికాబట్టి)

న్యూస్‌పేపర్లెందుకు?
పక్కింటివాళ్ళు చదవడానికి.

ఆపదలో ఆదుకునేవి ఏవి?
ఖాళీ సీసాలూ, చిత్తుకాగితాలూ!

కారు బయల్దేరింది. ఆమె కోరిక మీదట చాలా వేగంగా కారుని పోనిచ్చాడు డ్రైవర్. దారిలో ఎక్కడా ట్రాఫిక్ సమస్య పెద్దగా లేకపోవడంతో సాయంత్రం నాలుగున్నరకి విశాఖపట్నం చేరుకున్నారు.

ఇంటిదగ్గర ఇరుగుపొరుగులతో మాట్లాడినాక జరిగినది పెద్ద యాక్సిడెంటే అని నిత్యకి అర్థమైంది. తల్లిదండ్రులిద్దరూ క్రిటికల్ సిట్యుయేషన్లో ఉన్నారనీ తెలిసింది. పేరెంట్స్ ఇద్దరూ అచేతనస్థితిలో ఉన్నారన్న వాస్తవం ఆమె కన్నీటికి అడ్డుకట్ట వేసింది.

అబ్బో! కైరా...

'భరత్ అనే నేను' భామ కైరా అద్వానీ మొదటి సారి బాలీవుడ్ అనుభవం ఉన్నా, ఆపైన దక్షిణాదిపై ఎక్కు పెట్టింది. అవకాశాలూ బావున్నాయి. ఇవన్నీ ఇలావుంటే, ఆమె ఓ హిందీ వెబ్ సిరీస్‌లో నటించి సంచలనం రేపింది. దాని తాలూకు ట్రైలర్‌లో కైరా కైపు ఎక్కిస్తున్నది.

దీనికితోడు 'పెళ్ళికి ముందు శృంగారం తప్పుకాదంటూ' ఓ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించి మరింత సంచలనానికి కారణమైంది.

'అసలు ఇది తప్పంటారని ఎందుకంటారో' అంటూ ఓ ముక్తాయింపు కూడా ఇచ్చింది.

మొత్తానికి ఈమె కబుర్లు ప్రస్తుతం ఓ వైరల్ లాగా మారిపోయాయి.

వాళ్ళిద్దర్నీ బతికించుకోవడానికి తాను ముందర నిలబడాలని ఆమెకు అవగతమైంది. ఏమాత్రం సమయం వేస్ట్ చెయ్యకుండా మంచి వైద్యం అందేలా చూడాలని ఆమె నిశ్చయించుకుంది. పదినిమిషాల్లో కేర్ హాస్పిటల్‌కి చేరుకుంది నిత్య.

చీఫ్ డాక్టర్ సుగుణారావుగారిని కలిసి తనగురించి ఇంట్రడ్యూస్ చేసుకుంది. ఆమె కూడా మెడిసిన్ చదువుతున్న అమ్మాయే కావడంతో మెడికల్ టెర్మినాలజీతో వివరించి చెప్పారాయన.

"సారీ అమ్మా... బ్యాడ్‌లక్. ఇద్దరికీ బాగా గాయలపాలైనప్పటికీ అమ్మగారి కండిషన్ ఇంకొంచెం సీరియస్. మదర్‌కి హెడ్ ఇంజ్యూరీ ఉంది. ఇంటర్నల్ బ్లీడింగ్ ఉంది. ఐసియూలో ఉంచాం. న్యూరాలజిస్ట్ వివేకానంద్ అటెండ్ అవుతున్నారు. ఇంకోసారి ఆయనకి చెప్తాను. నువ్వు కూడా కలువు..."

ఆయన చెప్తున్న వివరాలను బట్టి సిట్యుయేషన్ని అంచనా వేయడానికి ప్రయత్నిస్తుంది నిత్య.

"నాన్నగారూ తెలివి లేకుండా పడివున్నారు. ఆయనకి తలమీద గాయాలేవీ లేవుగానీ కాలుకీ, చేతికీ రెండుచోట్ల ఫ్రాక్చర్స్ ఉన్నాయి. సుగర్‌లెవెల్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. తగ్గితేనే కానీ ఆపరేట్ చెయ్యలేం... హెవీ డోస్ మెడిసన్స్ ఇస్తున్నాం... షుగర్ కంట్రోల్లోకొచ్చాక ఆపరేట్ చేద్దాం. ఐసియూ అవసరంలేదని రెగ్యులర్ రూమ్‌లో ఉంచాం"

ఇంకా ఉంది



జాక్వెలిన్ ఫెర్నాండెజ్

విభిన్న దేశాల సంస్కృతులను పుణికిపుచ్చుకున్న శ్రీలంక బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్ బాలీవుడ్‌లో బావుటా ఎగరేసింది. 'హార్డ్ వర్కింగ్ గాళ్' అంటూ స్వయంగా సల్మాన్ ప్రశంసించిన తార. ఆమె వ్యక్తిగత అభిమానాలు,విశేషాల్లోకి వెళ్తే...

▸ **నేను ఇండియా వచ్చాక?:** సల్మాన్‌ఖాన్ నాకు పెద్ద సపోర్టర్‌గా నిలిచారు. నిజంగా నేను సినిమాకు సంతకాలు చెయ్యగలనా లేదా? అనుకునే రోజులనుంచి ఆయన నా ఫ్రెండ్ అయ్యారు

▸ ***తదుపరి నా భవిష్యత్ :*** 'కిక్' తర్వాత పూర్తిగా మారిపోయింది.సల్మాన్‌ఖాన్ అంటే నాకెంతో గౌరవం.అతనికోసం నేను ఏమైనా చెయ్యగలను. మేం ఇద్దరం ఒకరిపట్ల ఒకరం నిజాయితీగా వుంటాం. నేను ఏ సలహా అడిగినా నిజాయితీగా చెప్తారు

▸ **సల్మాన్‌ఖాన్ పట్ల :** నాకెంతో గౌరవం. ఓ సహ నటుడిగా, ఓ టీమ్‌గా, స్నేహితులుగా మా నడుమ ఉన్న ప్రధాన బలం నిజాయితీగల ప్రతిస్పందనే

▸ **విభిన్న సంస్కృతుల నడుమ పెరిగినా:** ప్రపంచం చాలా చాలా చిన్నదైపోతున్నది.

ఆధునీకరణ అంతగా వుంది. మతం, దేశం వంటివేమీ పరుగులో అవరోధాలు కావడం లేదు. బహుళ సంస్కృతుల నడుమ పెరగడం నా అదృష్టం

▸ **ఎగిదే కొద్దీ:** ఎన్నో నేర్చుకుంటున్నాను. ఓపెన్ మైండ్ అత్యంత ముఖ్యమని అర్థంచేసుకున్నాను. మనుషుల మధ్య గ్యాప్ పెరిగినప్పుడే గొడవలు, అపార్థాలు చోటు చేసుకుంటాయన్నది నా అభిప్రాయం

▸ **నాకున్న మంచి అలవాటు:** సాధారణంగా రాత్రి పూట తొమ్మిది, తొమ్మిదిన్నరకల్లా నిద్రపోతాను. ఉదయాన్నే లేచిపోతా. అలా లేవటం ఆనందాన్నిస్తుంది

▸ **శ్రీలంకలో నేను :** చాలా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నాను. ఎన్నో ప్రాజెక్టుల్లో నా వంతు సాయం అందించాను. చెన్నైలోనూ పాల్గొన్నాను.

శ్రీలంకలో, ఇక్కడ కూడా ఈ ప్రాజెక్టులలో సల్మాన్ చాలా సాయపడ్డారు. 'పెటా'లో చురుగ్గా వున్నాను

▸ **నేను చేసే సినిమాలు :** ఏవైనా నాకు ఇష్టం.నేను కమర్షియల్ తారను. ఇది నా కోటగా నిజాయితీగా భావిస్తుంటా. ఒకవేళ ఇతరత్రా అవకాశాలు వచ్చినా అందుకు వందశాతం రెడీగా వుంటాను.

కమర్షియల్ సినిమాలతో కంఫర్ట్‌గా వున్నాను. ఎంజాయ్ చేస్తున్నాను. అయితే విభిన్న అవకాశాలు వస్తే మాత్రం తిరస్కరించను

అ ని ల్



బాల్యంలోని పాఠాలు

చిన్నపిల్లలే కదా అని వారేం మాట్లాడినా, ఏం చేసినా చూసీచూడనట్లు అస్సలు ఉండకూడదు.

బాల్యంలో వారు నేర్చుకునే పాఠాలు పెద్ద య్యాక వారిపై తప్పనిసరిగా ప్రభావం చూపు తాయి. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలకు సంబంధించిన ప్రతి విషయంలోనూ జాగ్రత్త వహిస్తుండాలి. వారికి కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇస్తూనే క్రమశిక్షణ అలవరచాలి.

ముఖ్యంగా వారు తెలియకుండానే ప్రతి విషయంలోనూ తల్లిదండ్రులను గమనిస్తుం టారు. తమకు మంచి చెప్పిన అమ్మానాన్నలే అలా ప్రవర్తిస్తున్నారన్న భావాన్ని పిల్లలకు అస్సలు రానీయకూడదు. అమ్మానాన్నలు చెప్పే మాటలు, వారు ఉపయోగించే పదజాలం వంటివన్నీ పిల్లల మన స్సులో బలంగా నాటుకుపోతాయి.

గెలుపు ఓటములు


ఊహ తెలిసి, కొంత పెరిగినప్పటి నుంచీ పిల్లల్లో గెలుపు సాధించాలన్న పోటీతత్వం నాటుకుపోతుంది.

ఐతే ప్రతిసారీ గెలుపు సాధ్యపడదు. ఓట మినికూడా ఎదుర్కోవాలన్న సంగతిని వారికి అవగతం చేయాలి. ఓటమిపాలయినంత మాత్రాన జీవితం కోల్పోయినట్లు కాదని వారికి అర్థం అయ్యేలా వివరించాలి.

ఓటమిని విజయానికి మెట్టుగా చేసుకునే తత్వాన్ని వారికి చిన్నతనంనుంచీ అలవరుస్తు ఉండాలి. ఆదిలోనే ఓడినకొద్దీ పోరాడాలన్న తత్వాన్ని అలవరిస్తే, ఎదిగే ప్రక్రియలో ప్రతిదాన్నీ ధైర్యంగా తట్టుకోగల తత్వం వారికి చిన్నతనంలోనే అలవడుతుంది.

బొమ్మల పజిల్

ఈ రెండు బొమ్మల్లోగల ఐదు వ్యత్యాసాలను గుర్తించండి.





"Life is beautiful inspite of the world"
When You-turn, your life will turn

సామాజిక మాధ్యమాల ప్రభావం

భావోద్రేక సంబంధిత సమస్య లకు పిల్లలు స్పందించే తీరు గత కొన్నేళ్ళుగా మారుతూ వస్తున్నది.

టీనేజర్ల జీవితంలో ఇంటర్నెట్, సామాజిక మాధ్యమాల పాత్ర కీల కంగా వుంటున్నది.

తోటివారితో ఏ విధంగా విషయా లను పంచుకుంటారన్న విషయమూ ప్రభావితం అవుతున్నది.

తెలిసీ తెలియని వయస్సులో పిల్లల్లో డిప్రెషన్ తలెత్తుతున్నది.

తల్లిదండ్రులు ఈ విషయంలో నిశితంగా పరిశీలించుకోవాలి.

ఎప్పుడూ దిగులుగా వుండడం, ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడడం, కోపం, చిరాకు, యాంగ్జయిటీ, ప్రతి చిన్న విషయానికీ ఎదుటివారిని తప్పు పట్టడం, నిద్ర ఎక్కువగా పోవడం లేదా సరిగ్గా పోలేకపోవడంవంటి ఎన్నో లక్షణాలు కనిపిస్తాయి.

వాటికి తగినట్లుగా పెద్దవాళ్ళు స్పందించాలి. అనుక్షణం వారికి సపోర్ట్ చేయాలి.

వారిని ఎక్కువసేపు ఒంటరిగా ఉండనివ్వకూడదు.

కారణాన్ని గుర్తిస్తే, పరిష్కారం సులువు అవుతుంది.

నిజాయితీ తత్వం

పదీ, పదకొండు సంవత్సరాల పిల్లలు ఏదో ఒక సందర్భంలో, ఏదో ఒకవిషయంలో అబద్ధాలు చెప్పడమో, మాట మార్చడమో చేస్తుంటారు.

ఇందుకు పనిష్మెంట్ల భయమే చాలావరకు కారణం అవుతుంటుంది. ఉదాహరణకు ఏ వస్తువునో పగల గొట్టినా లేదా ఇంకేదైనా ఒలకబోసినా తామే చేశామని ఒప్పుకుంటే తిడతా రనో, కొడతారనో భయం వాళ్ళలో ఏర్పడటం జరుగుతుంది.

అలాంటి భయం పిల్లల్లో వున్న ప్పుడు విషయాన్ని నిజాయితీగా ఒప్పుకోలేకపోతారు.

కాబట్టి నిజం చెప్తే దండించరన్న భరోసా పిల్లలకు పెద్దలు ఇవ్వాలి.

ఏంచేసినా తప్పు ఒప్పుకోవాలన్న దృక్పథం అప్పుడే వారికి అలవడు తుంది. నిజాయితీగా లేకపోతే వారి పట్ల నమ్మకం తగ్గిపోతుందన్న సంగ తిని పిల్లలు గ్రహించగలగాలి.

దీర్ఘకాలంలో నిజాయితీవల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించాలి. నిజం చెప్తే దండించరన్న భరోసా ఇవ్వ డంతోపాటు ఏం చేసినా పర్వాలేదన్న ధోరణిని వారిలో తలెత్తనీయకూడదు. దీనివల్ల పిల్లల్లో నిజాయితీతత్వం తప్పకుండా అలవడుతుంది.



సత్యాన్వేషణ

శ్రీ జగన్నాథస్వామి స్తుతి

నమస్తుభ్యం జగన్నాథ దేవకీతనయ స్థిభో
వసుదేవసుతానంద ఆనంద యశోదానందవర్ధన
ఓం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే
దేహి మే ధ్యాయం కృష్ణ త్వామహ శరణం

దేవకీ తనయుడివి, వసుదేవుని కుమారుడివి, యశోద ముద్దుబిడ్డవైన ఓ వాసుదేవా! ఈ జగత్తుని పరిపాలించే వాడా, నీ శరణు కోరుతున్నాను రక్షించు స్వామీ! ❐

సప్తపురాలు

మోక్షాన్ని ఇచ్చేపురాలు 7 మాత్రమే అని ఆగమాలు నిర్ణయించాయి.

అయోధ్యా మధురా మాయా
కాశీ కాంచీ హ్యవంతికా
పురీ ద్వారవతీ చైవ
సప్తైతే మోక్షదాయకాః

అయోధ్య, మధుర, మాయాపురి, కాశీ, కాంచీ నగరం, అవంతిక, పురి (పూరీ అనకూడదు) అనేవి మాత్రమే ఆ ఏడున్నూ. పురమంటే శరీరం. పురి అంటే ఆ శరీరంలో జగన్నాథుణ్ణిఉంచుకున్న శరీరమని అర్థం. ❐

జగన్నాథ రథం

పచ్చని వస్త్రాలతో ఉంటాడుస్వామి. రథం పేరు నందిఘోషం. ఈ రథ నిర్మాణం కోసం 832 కొయ్యముక్కలు ఉపయోగిస్తారు. అటూఇటూ 8+8 చక్రాలు ఉంటాయి.

45 అడుగుల ఎత్తు రథం ఇది. లోపల రత్నాలపీఠం ఉంటుంది.

సాంఖిక, రోచిక, మోచిని, త్వళిని అనే 4 గుర్రాలు తెల్లనిరంగులో ఉండి రథాన్ని లాగుతూన్నట్లు చెక్కడం ఉంటుంది. దారుకుడు రథసారథి.

లోనున్న జగన్నాథునికి అటూఇటూ బ్రహ్మమహేశ్వరుడూ ఉంటారు.

మోక్షాన్నిచ్చే రథం ఇది. ❐

బలభద్ర రథం

నీలిరంగు వస్త్రం చుట్టిన రథం ఇది. ఈ రథనిర్మాణం కోసం 763 కొయ్యముక్కలు ఉపయోగిస్తారు.

44 అడుగుల ఎత్తు. అటూ ఇటూ 7+7 చక్రాలుంటాయి.

ఇంద్రరథ సారథి అయిన 'మాతలి' దీన్ని నడుపుతూన్నట్లు ఉంటాడు.

లోపల బలభద్రునికి అటూ ఇటూ గణేశుడూ కుమారస్వామీ ఉంటారు.

భూతభవిష్యత్ వర్తమాన తర్ధర్మ కాలాలు నాల్గిటికీ సంకేతంగానూ, నాలుగు వేదాలకీ సంకేతంగానూ నాలుగు గుర్రాలు లాగుతున్నట్లు చెక్కడం ఉంటుంది.

రథం పేరు తాలధ్వజం.జీవితంలో సౌఖ్యాలని ప్రసాదించే రథం ఇది. ❐

సుభద్ర రథం

ఎర్రటి చారలున్న నల్లని వస్త్రంతో రథం అలంకరింపబడి ఉంటుంది.

ఈ రథనిర్మాణంకోసం 593 కొయ్యముక్కలు ఉపయోగిస్తారు.

పద్మాకారధ్వజం - రథం మీద తామరపూవు చెక్కబడి కన్పిస్తుంది. ఐశ్వర్యానికి సంకేతంగా లెక్కింపబడే ఈ రథానికి సారథి అర్జునుడు.

రథం లోపల చందనాన్ని దట్టంగా పూస్తారు(భీతర చందన). 43 అడుగుల ఎత్తు రథం ఇది.

భక్తులకి శుభాన్నీ, మంగళాన్నీ కలిగించే రథం (శుభమంగళయోర్భద్రమ్) కాబట్టి సుభద్రారథమనీ 'దేవదలనం' లేదా 'దర్పదలనమ'నీ ఈ రథానికి పేర్లు. దుఃఖం లేకుండా రాకుండా చేసే రథం ఇది.

ద్వేషించడం అసురత్వం. క్షమించడం మానవత్వం. ప్రేమించడం దైవత్వం.



చెకుముకి రాయి

చందమామ రావే







పూర్వకాలంలో ఒక సిపాయి యుద్ధం నుంచి తిరిగి తన దేశం పోబోతున్నాడు. దారిలో వానికి ఒక భూతం ముసిలిదాని రూపంతో ఎదురుపడి, "ఏమయ్యా సిపాయీ! నిన్నూ, నీ వేషమూ చూడగా గొప్ప ధైర్యవంతుడిలా కనపడుతున్నావు. మరి, నీకు కోరినంత ధనం దొరికే ఉపాయం చెబుతాను, నేచెప్పినట్టు చేస్తావా?" అంది.

"అయ్యో అంతకంటేనా! ఆ ఉపాయం ఏమిటో చెప్పు" అన్నాడు సిపాయి.

"అదుగో, ఆ చెట్టు చూశావా? దాని లోపలంతా డొల్లగానే ఉంటుంది. నీవు చెట్టు ఎక్కి ఆ డొల్లలోకి దిగు. నీ నడుముకి ఒక మోకు కడతాను. నీవు లోపలనుంచి ఎప్పుడు పిలిస్తే అప్పుడు మోకుపట్టి లాగుతాను. నువ్వు బయటకు వచ్చేసేయొచ్చు" అని ముసిలిది చెప్పింది.

"సరే" అన్నాడు సిపాయి.అప్పుడు చెట్టులోపలికి దిగిన తరువాత ఏమి చేయాలో ముసిలిది చెప్ప సాగింది."కిందికి దిగగానే ఒక పెద్దచావడీ, వరసగా మూడు గదులూ కనబడతాయి. చావడిలో ఎల్లప్పుడూ వేయి దీపాలు వెలుగుతూఉంటాయి.

మొదటిగది తెరవగానే మధ్యన ఒకపెద్ద భోషాణమూ, దానిపైన ఒక భయంకరమైన కుక్కా కనబడతాయి. ఇదిగో నా నీలితివాసి నీకు ఇస్తున్నాను. ఇది నేలమీద పరిచి కుక్కను ఎత్తి దానిమీద పడుకోబెట్టితివంటే అది నిన్నేమీచేయదు. అప్పుడు భోషాణంలో వుండే రాగినాణాలు నీ ఇష్టం వచ్చినన్ని తీసుకోవచ్చు. ఒకవేళ నీకు రాగినాణాలు అక్కరలేకపోతే, రెండో గది తెరువు.

అక్కడ భోషాణం నిండా వెండినాణాలు, దానిపైన ఇంకా భయంకరమైన కుక్కా కనపడతాయి. కుక్కను తివాసిపైన పడుకోబెట్టి, నువ్వు మోయగలిగినన్ని నాణాలు తెచ్చుకో. రాగీ వద్దు, వెండీ వద్దు, బంగారం మీద మోజున్నదంటావా? మూడవ గది తెరువు. ఈ గదిలో భోషాణంమీద మరింత భయంకరమైన కుక్క ఉంటుంది. దాన్ని తివాసీమీద పడుకోబెట్టి, కావలసినంత బంగారం తెచ్చుకో" అని ముసిలిది రహస్యాలు వెల్లడించింది.

అప్పుడు సిపాయి, "పెద్దమ్మా! నువ్వు చెప్పిందంతా బాగానే ఉంది. తెచ్చిన ధనంలో నీకేపాటివంతు కావాలో ఇప్పుడే తేల్చు" అన్నాడు.

"నాకు ఒక్క దమ్మిడీ ఐనా వద్దు. నీవు వచ్చేటప్పుడు ఆ వసారాలో అగపడే 'చెకుముకిరాయి' మాత్రం తెచ్చి నాకియ్యి. మా అమ్మమ్మ బతికివుండగా ఒక మాటు అక్కడకువెళ్ళి దాన్ని మరిచిపోయివచ్చింది. అది తెచ్చిపెట్టావంటే ఆవిడ జ్ఞాపకార్థం దానిని మేము జాగ్రత్తగాపెట్టుకుంటాము. అని ముసిలిది చెప్పింది. సిపాయి 'సరే'నన్నాడు.

సిపాయి నడుముకి ముసిలిది మోకు బిగించింది. తన నీలి తివాసీ చేతికిచ్చింది.

అతను చెట్టులోపలి నుంచి కిందికి దిగి, వసారా మొదటిగది తెరిచాడు.భోషాణంమీద కూర్చున్న కుక్క బంతులంతేసి కళ్ళతో సిపాయి వైపు భయంకరంగా చూసింది.

అతను జంకులేకుండా కుక్కను ఎత్తుకుని నీలితివాసిమీద ఉంచి 'ఓయి నేస్తం! హాయిగా తివాసిపైన కూర్చో' అన్నాడు.

కిక్కురుమనకుండా ఆ కుక్క పడుకుంది. అప్పుడు సిపాయి భోషాణం తెరిచిజేబులు పట్టినన్ని రాగినాణాలునింపుకొని, తిరిగి భోషాణం మూసివేసి, కుక్కను మళ్ళీ దానిపైన కూర్చోబెట్టాడు.

తరువాత అతను రెండోగది తెరిచేసరికి బండిచక్రాలంతేసి కళ్ళతో భోషాణం మీది కుక్క భయంకరంగా చూసింది.

మునుపటిలాగానే ఈ కుక్కనూ నీలి తివాసిపైన పడుకోబెట్టి భోషాణం మూతతీసేసరికి అతని కళ్ళు జిగేలుమన్నాయి. జేబులలో ఉన్న రాగినాణాలన్నీ అక్కడనే విసిరేసి, ఈమారు జేబులలోనూ, సంచిలో కూడా వెండినాణాలు నింపుకున్నాడు.

మళ్ళీ భోషాణం మూతవేసి, కుక్కను దానిపైన కూర్చోబెట్టి మూడవగది వద్దకువచ్చాడు.ఇక్కడవుండే కాపలాకుక్క బ్రహ్మరాక్షసంత భయంకరమైంది.

దీన్నికూడా నీలితివాసిపైన పడుకోబెట్టి భోషాణం తెరిచేసరికి, దానినిండా బంగారునాణాలు ఉన్నాయి. సిపాయి కళ్ళు మిరుమిట్లు గొలిపాయి.

దీంతో జేబుల్లోనూ ఇంకా ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ పట్టినన్ని బంగారు నాణాలు నింపుకున్నాడు. తరువాత భోషాణం మూసివేసి, కుక్కను దానిపైన బెట్టి, చెట్టు మొదలుకువచ్చి "పెద్దమ్మా మోకులాగు" అన్నాడు. ముసిలిది మోకు లాగింది. సిపాయి బయటకు వచ్చి "ఇదుగో చెకుముకిరాయి. దీనితో ఏమి చేస్తావో చెప్పు" అని అడిగాడు.

"ఆ గొడవంతా నీకెందుకు? నేను కోరిన చెకుముకి రాయి నాకివ్వడమే న్యాయం. కనుక, నా చెకు ముకిరాయి ఇచ్చేసి, నీ దారిని నువ్వు వెళ్ళు" అని ముసిలిది అన్నది.

మొండిపట్టుపట్టేసరికి, సిపాయి చ(రున కత్తి దూసి, ఆమె పీక తెగవేశాడు.

ముసిలిదాని పీడ అంతటితో వదిలిపోగానే సిపాయి తన ధనమంతా నీలితివాసిలో కట్టి భుజాన వేసుకుని, చెకుముకిరాయి జేబులో వేసుకొని, నాలు గామడల దూరంలోవున్న బస్తీ చేరుకున్నాడు.

సిపాయికి ఇప్పుడు ధనం బాగా చేతుల్లోఆడుతూ ఉండటం వల్ల ఒక సత్రంలో పెద్ద గదితీసుకుని, దర్జాగా కాలక్షేపం చేస్తున్నాడు.

అతని వేషమూ, అతని భాగ్యమూ చూసి అనేక మంది సిపాయినిఆశ్రయించి ఊళ్ళోజరిగే ఊసులు పిచ్చాపాటీగా చెప్పేవారు. మాటల సందర్భంలో రాజునుగురించీ, త్రిలోకసుందరి అయిన రాజకుమారిని గురించీ అతనికి చెప్పారు. "అయితే ఆమెను నేను చూడాలి. ఎలా చూడగలనో, ఎప్పుడు చూడగలనోచెప్పండి"అని సిపాయి వాళ్ళను అడిగాడు.

అందుకు వాళ్ళు "ఓయి సిపాయీ! రాజకుమారిని చూడటమనేది తేలికయిన పని కాదు. దోమ దూరని కంచుకోటలో ఆమె ఉన్నది. ఆ కోటలోకి ఎవ్వరూ వెళ్ళటానికి శక్యం కాకుండా చుట్టూ కందకాలూ, బురుజులూ కట్టించారు.

జ్యోతిష్కులు శాస్త్రాలు తిరగవేసి, ఒక సామాన్యమయిన సిపాయి ఆమెకు భర్త అవుతాడని చెప్పారు. రాజుకి అది ఇష్టంలేక, అటువంటి పని జరగకుండా ఆమెను కంచుకోటలో బంధించి ఉంచారు" అని వాళ్ళు చెప్పారు. ఐనా, సిపాయి పట్టుదలతో రాజుగారి పేర జాబు రాశాడు. కాని, రాజుగారు 'టట్, వీలులేదు' అని జవాబు పంపారు.

ఇంతలో సిపాయి తెచ్చిన ధనమంతా ఖర్చయిపోయింది. ఒకనాటి రాత్రి, అతనికి చుట్ట కాల్చుకుందామని బుద్ధిపుట్టింది. అతనికి చెకుముకిరాయి సంగతి జ్ఞాపకం వచ్చి, జేబులో నుంచి తీసి నిప్పు కొట్టాడు. అలాకొట్టగానే అతనుఆశ్చర్యపడేటట్టుగా బంతులంతేసి కళ్ళుగల కుక్క ప్రత్యక్షమయి, "స్వామీ మీకేమి కావాలో చెప్పండి, తీసుకువచ్చి ఇస్తాను" అన్నది. "నాకు ధనం కావాలి" అన్నాడు.

వెంటనే కుక్క ధనంపట్టుకుని వచ్చింది. అప్పుడు సిపాయి చెకుముకిరాయి తమాషా తెలుసుకొన్నాడు. రాతి నేలమీద ఒకసారి గీస్తే రాగినాణాల గదిలో వుండే కుక్క వచ్చింది. రెండు సార్లుగీస్తే వెండినాణాల గదిలో కుక్క వచ్చిందీ, మూడుసార్లు గీసేసరికి బంగారునాణాల గదిలోఉండే కుక్క వచ్చింది.

ఈ విధంగా సిపాయి మూడుకుక్కలచేత డబ్బు తెప్పించి మళ్ళీ అతివైభవంగా కాలక్షేపం చేయ సాగాడు. మళ్ళీ ఇప్పుడు అతని దృష్టి రాజకుమారి మీదికి మరలింది.

బంతులం తేసి కళ్ళుగల కుక్కనురప్పించి, తన ఉద్దేశం చెప్పాడు. ఒక్కక్షణంలో ఆ కుక్క, నిద్రపోతున్న రాజకుమారిని తీసుకునివచ్చింది.రాజకుమారి సౌందర్యం కళ్ళారా చూసి సిపాయిమళ్ళీ రాజకుమారిని రాజుగారి మేడలో దిగబెట్టి రమ్మని కుక్కతో



చెప్పాడు.అలాగేకుక్క ఆమెని కోటలోదిగబెట్టింది.

మరునాడు ఉదయం భోజనం చేసేటప్పుడు రాజకుమారి తల్లిదండ్రులతో గతరాత్రి తనకు ఒక కల వచ్చిందనీ, ఆ కలలో ఒక కుక్క, ఒక సిపాయీ కనపడ్డారనీ, ఆ సిపాయి తన చేయి పట్టుకొన్నాడనీ చెప్పింది. "ఓహో, ఇది తమాషాగా ఉంది. నిజం తేల్చుకోవాలి" అని చెప్పి రాణి ఒక ముసలిదానిని రాజకుమారి గదికి కాపలా పెట్టింది.

రెండవ రోజున మళ్ళీ ఒకసారి రాజకుమారిని చూడాలని మన సిపాయికి బుద్ధిపుట్టింది.

ఇవాళకూడా కుక్కవచ్చి రాజకుమారిని తీసుకుని పోబోయింది. అయితే దానిజాడ కనిపెట్టిన ముసలిది, ఆ కుక్క వెంబడే వెళ్ళి, సిపాయి ఇంటి తలుపుమీద సుద్దముక్కతో ఆనవాలుపెట్టి,ఈ సంగతి రాజుగారితో చెప్పింది.

మరునాడు ఆ ఇల్లు పట్టుకుందామని రాజూ, రాణీస్వయంగా పరివారంతోసహావచ్చారు.

కాని, ఆ బజారునవున్న ఇళ్ళన్నిటిపైనా ఒకే మోస్తరుగా ఆనవాళ్ళు వున్నాయి. రాజకుమారిని ఎత్తుకునివచ్చిన కుక్కే ఇలా చేసింది. అందువల్ల అసలు ఇల్లు వారు కనిపెట్టలేకపోయారు.

అప్పుడు రాణిగారు ఒక ఉపాయంచేసింది. ఒక సిల్కు సంచీకుట్టి, దానినిండా పిండిపోసి, రాజకుమారికి తెలియకుండా ఆమె మెడలో కట్టి ఉంచింది.

మూడవరోజున మళ్ళీ కుక్కవచ్చి రాజకుమారిని వీపుమీద ఎక్కించుకుని, సిపాయి వద్దకు తీసుకుపోయింది.రాణీకట్టిన పిండిసంచికి అడుగున చిన్న చిల్లి ఉండడంవల్ల దారిపొడుగునా ఆ పిండి రాలింది. ఈ సంగతి కుక్కకు తెలియదు.

సంచిలో పిండి కింద రాలినందువల్ల రాజూరాణీలకు ఈసారి సులువుగా ఇల్లుఆనవాలు దొరికింది. అప్పుడు సిపాయిని వెంటనే పట్టించి, ఉరి తీయమని ఆజ్ఞాపించారు. ఆ మరునాడు జైలు కాపలావాడు వచ్చి "రేపు రాజుగారు నిన్ను ఉరితీస్తారు" అని సిపాయితో చెప్పాడు.

సిపాయికి ఏమీతోచలేదు. చెకుముకిరాయి బసలోమరిచిపోయివచ్చానే అని విచారించాడు. సిపాయిని ఉరితీసేరోజు వచ్చింది.

జైలు కటకటాలలోంచి చూసి అటుగాపోయే ఒక పిల్లవాడిని పిలిచి నాకు ఒక చిన్న పనిచేసిపెట్టు, నీకుఒక రూపాయి బహుమతిఇస్తాను" అన్నాడు.

కుర్రవాడు సంతోషంతో ఒప్పుకొనేసరికి సిపాయి, తన ఇల్లు ఆనవాలు చెప్పి, అక్కడవున్న చెకుముకిరాయి తెచ్చిపెట్టమన్నాడు.

నిమిషంలో ఆ కుర్రవాడు చెకుముకి రాయి తెచ్చి ఇచ్చి బహుమతి తీసుకుపోయాడు.

ఉరితీసేవేళకు జనం అపరిమితంగా మూగారు. సిపాయి మెడకు ఉరితాడు తగిలించగానే, చచ్చిపోయేముందు తనకొక కోరికఉన్నదని అతను రాజుగారితో మనవి చేశాడు.

"ఏమీ లేదు. మహాప్రభూ! ఒక్క చుట్టకాల్చుకుందామని కోరిక ఉన్నది. తీరగానే మీరు నన్ను ఉరితీయవచ్చును" అన్నాడు.

"ఇదేమంత భాగ్యం.చిన్న కోరికేకదా!" అని రాజుగారు సరేనన్నారు.



అప్పుడు సిపాయి చెకుముకిరాయితీసి నేలమీద ఆరుసార్లు కొట్టేసరికి, భయంకరమైన మూడు కుక్కలూ ప్రత్యక్షమైనాయి.సిపాయి, సంజ్ఞచేసే సరికల్లా మూడుకుక్కలూ ఎగిరి అక్కడి పెద్దలందరి పిక్కల్ని పట్టుకోనారంభించినాయి. జనం ఎక్కడి వాళ్ళు అక్కడనే హడలి పారిపోయారు.

రాజుగారికి కూడా భయం పట్టుకొన్నది.


"ఓయి, సిపాయీ! నీకు పుణ్యముంటుంది, నీ కుక్కలను దగ్గరకుపిలుచుకొని, కట్టేసెయ్యి. ఇదుగో ఇప్పుడే మా అమ్మాయిని నీకు ఇచ్చి పెళ్ళిచేసి, నా రాజ్యం నీకిస్తున్నాను"అని బతిమలాడేసరికి సిపాయి వాటిని మాయం చేశాడు. అప్పుడు రాజుగారు అతనిని గుర్రపు బగ్గీలో తీసుకుని వెళ్ళి, రాజకుమారిని ఇచ్చి అతివైభవంగా పెళ్ళిచేశాడు.

రాజుగారు కుమార్తెను కంచుకోటలో దాచి కాపలా పెట్టినప్పటికీ బ్రహ్మరాసిన గీటు ప్రకారం ఆమెను సిపాయికిచ్చి పెళ్ళిచేయక తప్పిందికాదు.

డి.నరసింహమూర్తి

కామెడీ కథ

మంత్రోపదేశం



డా॥ శ్రీమతి కొఠారి వాణీచలపతిరావు

"చిన్నపిల్లలకోసమని బేబీకేర్ సెంటర్లు, ముసలాళ్ళకోసమని ఓల్డ్ఏజ్ హోమ్‌లు ఉన్నట్టు ఈ మగాళ్ళకోసం కూడా ఎవరన్నా హజ్బెండ్ డే కేర్ సెంటర్లు పెడితే బాగు... మా ఆయన్ని తీసుకెళ్ళి అక్కడ చేర్పించి... ఇంట్లో నేను హాయిగా ఉండేదాన్ని" తనలో తను అనుకుంటున్నాననుకుని అనేసింది చేతిలో చీపురుతో ఇల్లూడుస్తూ అలివేణి.

"ఏమిటి అంటున్నావ్...?" అన్నాడు విష్ణుమూర్తి పేపర్‌లోనుంచి తల పైకెత్తి.

"ఏం లేదు...!"

"ఏంలేకపోవడం ఏంటి...నేను వినలేదనుకున్నావా.. ఇంకా అంత చెవుడు రాలేదు నాకు... 'ఏదో, హజ్బెండ్ డే కేర్ సెంటర్...!' అంటున్నావు.

డే కేర్ ఎందుకూ. ఆ పెట్టేదేదో నైట్‌కేర్ సెంటర్లను, అదీ ఎయిర్‌హోస్టెస్‌లాంటి అందమైన అమ్మాయిలతో ఎవరినైనా పెట్టించమను... అందులో చేరటానికి నేను రెడీ!" అన్నాడు విష్ణుమూర్తి నవ్వుతూ.

"ముసలితనానికి దసరా పండుగ అన్నట్లు... ఈ వయసులో మీకు అదొక్కటే తక్కువైంది. నైట్ అంతా గుర్రుపెట్టి నిద్రపోతారుగనుక మీతో నాకు బాధలుండవు! పగలే.. ఛస్తున్నాను మీతో!

"ఇప్పుడు నేను ఉద్యోగ విరమణ చేసి విశ్రాంత జీవితం గడుపుతున్నానే... 'పాతికేళ్ళు చాలా కష్టపడి పనిచేశావు... ఇక ఇంట్లో హాయిగా రెస్ట్ తీసుకో...' అని పంపించారు గవర్నమెంట్‌వాళ్ళు"

"మీరు పాతికేళ్ళు ఉద్యోగం చేశారు... నేను యాభై ఏళ్ళనుంచీ చేస్తున్నాను జీతంబత్తెం లేని 'ఇంటెడు చాకిరీ' అనే ఉద్యోగం. మరి నాకెప్పుడు రిటైర్మెంట్? కనీసం ఆ ఆలోచనైనా ఏ రోజైనా వచ్చి 'అయ్యో పాపం' అనుకున్నారా మీరు?"

"నాలుగు మెతుకులు ఉడకేసి పెట్టడంకూడా ఒక పనేనా? రోజూ పచ్చడి మెతుకులుతప్ప ఏం పంచభక్ష్యపరమాన్నాలు వండిపెడుతున్నావనీ...!"

"పచ్చడి మెతుకులా... హవ్వ... పప్పు,కూర, పచ్చడి ఇలా మూడో, నాలుగో పదార్థాలు కంచంలో వడ్డించందే ముద్ద దిగదే మీకు. పైగా అబద్ధం ఆడుతున్నారా...?"

రుసరుసలాడుతూ వంటింట్లోకి వెళ్ళిపోయిన భార్యను వెనకనుంచి నవ్వుతూ చూస్తూ 'ఈ రోజుకు ఈ వాదనతో టైమ్‌పాస్ అయిపోయింది...' అనుకున్నాడు. 'ఏదో ఒకటి అని కెలికి పెళ్ళాంతో ఇలా గిల్లికజ్జాలు పెట్టుకుంటేగాని ఏమీ తోచకపోవటం అంటూ ఉండదు' అనికూడా మనసులో అనుకున్నాడు.

శ్రీరికగా పనీపాటాలేకుండా కూర్చుని ఎప్పుడూ ఏదో గొడవపెట్టుకుంటూ వాగ్వాదం చేసే మొగుణ్ణి భరించటం రానురాను చిరాకు పుట్టించడమేగాక నిత్య నూసెన్స్‌గా మారటం మొదలుపెట్టింది అలివేణికి.

'ఈ జీవితానికి ఒక శాంతి లేదు, సౌఖ్యం లేదు' అని రోజుకు ఎన్నిసార్లు గొణుక్కుంటోందో లెక్కే లేదు. ఒకసారి ఇంటివెనుక దండెంమీద బట్టలారేస్తూ అలాగే గొణుక్కుంటుంటే అప్పుడే గోడ ఎక్కిన ఐ మీన్ గోడపక్కన బల్ల వేసుకుని ఎక్కిన పక్కింటి లీలావతి "ఏంటి వదినగారూ ఏదో 'శాంతి, సౌఖ్యం' అంటూ మీలో మీరే మాట్లాడుకుంటున్నారు. వాళ్ళెవరు?' అని దీర్ఘంతీస్తూ అడిగింది.

"ఎవరిగురించో కాదు నేను అనుకుంటున్నది.. నా జీవితంలోనుంచి దూరంగా తొలగిపోయిన శాంతి సౌఖ్యాల గురించి విచారిస్తున్నాను" అంది అలివేణి.

"జీవితంలో మనకు కావాల్సింది ఏదీ మననుంచి దూరమైపోదు. మనమే దూరం చేసుకుంటాం"

"నాకులా రిటైరైపోయి ఇంట్లో ఖాళీగా కూర్చున్న మొగుడు మీకు ఇంట్లో ఉంటే తెలిసేది నా బాధ!"

"ఓ... అర్థమయింది. అన్నయ్యగారా మీ ఇంతటి కష్టానికీ కారణం. ఆయన ఎంతగా మిమ్మల్ని సతాయిస్తున్నారో అదికూడా నేను ఊహించి అర్థం చేసుకోగలను" అంది లీలావతి నవ్వుతూ.

"ఐతే... నేనేమీ చెప్పనవసరంలేదంటారా!"

"అవసరం లేదు... నేనే ఒక మాట చెబుతాను. వినండి!"

"ఏంటది?"

"అంత దూరంలో నిల్చుంటే ఎలా చెప్పను. ఇలా దగ్గరికొస్తే చెవిలో ఓ మంత్రోపదేశం చేస్తాను. దాంతో అన్నయ్యగారి 'నస' రేపటినుంచీ మీకుండదు!"

"అవునా...! అయితే ఉండండి. ఉండండి...

వస్తున్నాను..." అంటూ తనూ ఒక ఎత్తుపీట తెచ్చుకుని ఇటువైపు గోడ పక్కన వేసుకుని లీలావతికి అత్యంత సమీపముగా నిల్చుని వుంది అలివేణి.

"మీరు చెప్పబోయే మంత్రాన్ని మావారిమీద ప్రయోగిస్తే గుణం చూపిస్తుందంటారా?

"ఖచ్చితంగా...!" అన్నది.

"ఏమీలేదు. చాలా సింపుల్. వడ్లగింజలో బియ్యపుగింజలాంటి చిన్న సంగతి! సోమరులైన మగవాళ్ళకు సొల్లువాగుడు కాస్తంత ఎక్కువగా ఉంటుంది.

వాళ్ళ చేతికి కాస్త పని కల్పించగలిగామంటే నోరు ఆటోమేటిక్‌గా మూతపడిపోతుంది. అది మీరెలా చేస్తారు, ఏం చేస్తారన్నది మీ ఇష్టం. మీ తెలివితేటలమీద ఆధారపడి వుంటుంది" అంది లీలావతి.

"ఆవిడ నోట్లో మాటలు నోట్లో ఉండగానే. అర్థమయిపోయింది వదినగారూ, ఇక ఏం చెప్పకండి. ఈ సంసార చక్రాన్ని ఎలా తిప్పుతానో మీరే చూద్దురు గాని...!" అంటూ రెట్టించిన ఉత్సాహంతో లేడికి లేచిందే పరుగన్నట్లు ఎత్తుబల్ల దిగి ఇంట్లోకి చకచకా అడుగులు వేసింది అలివేణి. అది చూసి ముసిముసి నవ్వులు నవ్వుకుంది లీలావతి.

"ఏమండీ... ఏం చేస్తున్నారు మీరు?" వంటింట్లో నుంచి భర్తనుద్దేశించి గట్టిగా అరిచింది అలివేణి.

"ఏం చేస్తాను. సోఫాలో పడుకుని టీవీ చూస్తున్నాను" అని సమాధానం ఇచ్చాడు విష్ణుమూర్తి.

"హాల్లో సోఫా ఉన్నది కూర్చోవటానికిగానీ పడుకోవటానికి కాదని తెలియదా మీకు? వంటింట్లోని నాన్‌స్టిక్ గిన్నెలకు, కుక్కర్లకు, ఇడ్లీప్లేట్ల స్టాండుకు స్క్రూలు, నట్లు, లూజై లుకలుక కదులుతున్నాయి. కాస్త బిగించిపెడతారా తెస్తాను!"

"నువ్వు బిగించుకుందూ... ఇప్పుడు నాకు ఓపిక లేదు!" అన్నాడు.

"అలాంటి పనులు నాకు రావు...!" మీరు చేస్తే చెయ్యండి... లేకుంటే అన్నీ పాత సామానులవాడికి అమ్మేసి కొత్తవి కొనుక్కుంటాను!"

"చాలా ఉన్నాయా?"

"ఉన్నాయి. ఏడో, ఎనిమిదో... ఎన్నో రోజుల నుండి వాటితో అవస్థపడలేక ఛస్తున్నాను...!"

వంటింట్లో వంటపని చేసుకుంటూనే మధ్య మధ్య హాల్లోకి తొంగిచూస్తే శ్రద్ధగా తలవంచుకుని స్క్రూడ్రైవర్‌తో, కటింగ్ ప్లేయర్‌తో పని చేస్తున్న భర్తను చూసి మురిసిపోయింది అలివేణి.

'ఈయనకు ఒళ్ళు బద్ధకమేగానీ పనిచేయటం మొదలుపెడితే మాత్రం దీక్షగా అలా చేస్తూనే వుండిపోతారు' అనుకుంది మెచ్చుకోలుగా.

నాడు దేశాన్ని కాపాడేందుకే ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించారు. ఆమె కుర్చీని కాపాడుకునేందుకు కాదు.

-అశోక్ గెహ్లాట్, కాంగ్రెస్ నేత





అభ్యంతరకర ప్రవర్తన ప్రదర్శించే విమాన ప్రయాణీకుల సంఖ్య నిబంధనలు మార్చటంతో తగ్గింది.

-జయంత్ సిన్హా, కేంద్రమంత్రి

ఓ గంటసేపు ఏకాగ్రతతో పనిచేయటంవల్ల ఆయన నోరు మూతపడి మౌన వ్రతం పాటిస్తున్న మునిలా మారిపోయి ఇల్లంతా నిశ్శబ్దం అలముకుంది.

అలివేణికి కంఠశోష తప్పినందువల్ల గొంతు నొప్పి రాలేదు. నస, వాగుడూ అన్నీ ఆ కాసేపూ మటుమాయమయిపోయాయి.

'ఇదేదో బాగానే ఉందే... మంత్రం పారుతోంది!' అనుకుంది ఖుషీఖుషీగా అలివేణి.

"ఏమండోయ్... ఏం చేస్తున్నారు?" వంటింట్లో నుంచి మరోసారి కేక పెట్టింది అలివేణి.

"ఏం చేస్తాను... పేపరు చూస్తున్నాను" సమాధానం ఇచ్చాడు విష్ణుమూర్తి.

"పేపరుని ఎవరయినా చదువుతారుగానీ చూస్తారా?" అన్నది.

"చూడటం అంటే చదవటం అనే అర్థం!"

"ఏంటి వార్తలు?"

"పురుష కమిషన్ రాబోతోందట!"

"అదెందుకు?"

"ఎందుకంటే మొగుళ్ళచేత అడ్డమయిన చాకిరీ చేయించే నీలాంటి పెళ్ళాలనుంచి విముక్తి కోసమట!" అన్నాడు.

"పెద్ద కష్టపడి పోతున్నారులే గానీ ఈ మిక్సీ ఎందుకో 'తిరగ' నని మొరాయిస్తోంది. కాస్త... ఇలా వచ్చి దీని సంగతి ఏంటో చూడండి" అన్నది.

"ఏదో లూజ్ కనెక్షన్ అయి వుంటుంది. నువ్వే చూడు..."

"నాకు రిపేర్‌ల గురించి తెలియదని చెప్పానా... చెయ్యనంటే చెప్పండి. ఎక్స్చేంజ్‌లో మార్చేసి... కొత్తది తీసుకుంటాను!" అన్నది.

"ఇలా తే - ఇక్కడే కూర్చుని చేస్తాను. ఆ వంటింటి వాతావరణం నా ఒంటికి పడదు!" అని విష్ణుమూర్తి అనగానే మిక్సీతోపాటు జార్‌లు అన్నీ తెచ్చి భర్త ముందు పెట్టి... "మీ పని పూర్తయ్యాక వీటన్నిటినీ బాగా తుడవండి" అడుగున బాగా జిడ్డు, మురికి నల్లగా పేరుకునిపోయి... బ్లేడ్లు జామ్ అయిపోయాయి!" అంది అలివేణి.

"వస్తువులు కొని బరాబరా వాడటంతప్ప మెయిన్‌టినెన్స్ తెలియదు నీకు!" అన్నాడు విష్ణుమూర్తి భార్యను ఎద్దేవా చేస్తూ.

"అందుకే ఇకనుంచీ మార్కెట్‌కెళ్ళి వస్తువులు



క్రెడిట్ ప్రేక్షకులదే

హీరోయిన్ ప్రాధాన్యంగల పాత్రలనే ఎంచుకోవడానికి ప్రాధాన్యం ఇస్తున్నది నయనతార. ఇందుకోసం ఆమెకు కోలీవుడ్ వేదిక అయింది. "నేను కొత్తగా ఏం చేస్తున్నానన్న ప్రశ్న నాలో తలెత్తింది. ఆ తర్వాత అమ్మాయిల్ని గౌరవించే పాత్రలనే చెయ్యాలని నిర్ణయించుకున్నాను.

అటువంటి స్క్రిప్ట్‌లను వినడం మొదలు పెట్టాను. నా అభిమతాన్ని ప్రేక్షకులూ స్వాగతించారు. నా సినిమాలను ఆదరించారు. మిగతా వారూ అటువంటి సినిమాలు నిర్మించడానికి సిద్ధమయ్యారు. మహిళలకు కనీస ప్రాధాన్యం గల సినిమాల సంఖ్య ఇప్పుడు పెరుగుతున్నది. ఈ మార్పుకు కారణం ప్రేక్షకులే.

సినీ పరిశ్రమ ప్రేక్షకుల అభిరుచి మీదే ఆధారపడివుంటుంది" అంటూ క్రెడిట్‌ను ప్రేక్షకులకే ఇచ్చేసింది నయనతార.

కొనటము, వంట ఇంట్లో వాడటం నేను చేస్తాను. మీరు మెయిన్‌టెయిన్ చేయండి. ఆ పని మీరు నాకన్నా బాగా చేస్తారు...'' అంది అలివేణి నవ్వుతూ.

"నేను పని చెయ్యను గానీ- చేశానంటే ఇక దానికి వంక ఉండదు... నాకున్న తెలివితేటలు ఆ విషయములో నీకు ఎక్కడ ఉన్నాయి!'' పొగడ్తకు పొంగి పోతూ అన్నాడు విష్ణుమూర్తి.

"అదే నేనూ అనేది'' అని పైకి అని... లోపలమాత్రం 'అమాయక చక్ర వర్తులు ఈ మగాళ్ళు' అనుకుంది అలి వేణి నవ్వుముఖంతో.


"ఈ సిటీ దోమలకు సీజన్ అంటూ లేదు. ఇంతకుముందు వర్షాకాలంలో మాత్రమే వచ్చేవి. ఇప్పుడు అన్ని కాలాలలోనూ వస్తున్నాయి, మనుషుల రక్తం పీల్చటానికి!'' అంటూ ఠపాఠపా భుజంమీద, చెంపమీద అరచేతితో కొట్టుకుంటున్న భర్తను చూసి బ్రహ్మాండమైన అయిడియా వచ్చింది ఆ రోజు అలివేణికి.

ఆలోచన రావటం ఆలస్యం సూపర్ మార్కెట్‌కి వెళ్ళి మస్కిటో బ్యాట్ ఒకటి కొనుక్కొచ్చింది.

'రాకెట్' అనాలట దాన్ని... కానీ షేపులోను... వర్కులోనూ కూడా అది బ్యాట్‌లాగే ఉండటంతో అలివేణి దాన్ని అలానే పిలుస్తోంది ముద్దుగా.

తండ్రులు ఇచ్చే ప్రోత్సాహం ఎటువంటి నిరుత్సాహాన్ని అయినా పోగొడుతుంది.
-సానియా మీర్జా, టెన్నిస్ స్టార్





కృత్రిమ మేధస్సు మానవులను బిచ్చగాళ్ళుగా మారుస్తుంది.
-మహమ్మద్ యూనస్
నోబెల్ బహుమతి విజేత

గుమ్మంలోనే నిల్చుని "ఏమండీ- మీకోసం నేను ఏం తెచ్చానో చూడండి!'' అంది చేతిలో మస్కిటో బ్యాట్ పట్టుకుని. అది చూస్తూనే విష్ణుమూర్తి ముఖం వెలిగిపోయింది ఆనందంతో.

కళ్ళు మిలమిలా మెరిశాయి. "ఏమో అను కున్నాను గానీ అప్పుడప్పుడూ నీ బుర్రకూడా బాగానే పనిచేసి నాకు రాని ఆలోచనలు నీకు వస్తుంటాయే!'' అని భార్యను మెచ్చుకుని... బ్యాట్‌ను చేతిలో పట్టు కుని అటూ ఇటూ తిప్పిచూసి... ఛార్జింగ్‌కు పెట్టి దాని వినియోగంకోసమని వెయిట్ చేస్తూ కూర్చు న్నాడు, దానివంకే చూస్తూ విష్ణుమూర్తి.

చిన్నపిల్లాడికి ఆడుకోవటానికి బ్యాటు, బాల్ కొనిస్తే ఎంతగా ఆనందపడిపోతాడో అంతగా ఆనందపడిపోతున్న భర్తను చూసి తను చేసిన పనికి తనే 'శభాష్' అని ఆనందంతో భుజం చరుచుకుంది అలివేణి.

చీకటిపడటం ఆలస్యం బ్యాట్‌చేతపట్టి కత్తితో యుద్ధానికి సిద్ధమైన వీరుడిలా చెలరేగి దోమల మీద యుద్ధానికి దిగిన భర్తను తలుపు చాటు నుంచి, కిటికీ వెనకనుంచిచూసి మూతి మూసు కునే తెగ నవ్వుకుంది.

తను 'ఏం చేస్తున్నాను' అన్న వంటిమీద స్పృహ లేకుండా లాంగ్‌జంపులు, హై జంపులు, చిత్రవిచిత్ర కరచరణ విన్యాసాలతో బోలెడన్ని భంగిమలు పెట్టి దోమలతో బ్యాట్ ఆట ఆడుతున్న భర్తను చూసి పడిపడి నవ్వింది.

చిటుకు చిటుకుమన్న దోమల చావు ఆర్తనాదాలు... అన్ని దోమల్ని చంపగలుగుతున్నానన్న భర్త విష్ణు మూర్తి వీరావేశం తాలూకు విజయగర్వం ఆ రాత్రంతా అలివేణికి ముచ్చట గొల్పుతూనేవుంది.

ఆ ఒక్కరాత్రి అనే కాదు... ఆ రోజునుంచీ రాత్రీ, పగలూ ఆయనకు అదే ధ్యాస. తన కళ్ళముందు నుంచి ఎగురుతూ ఒక్క దోమ కనిపించినా విష్ణు మూర్తికి మెంటల్ పీస్ ఉండటం లేదు. ఎగిరెగిరి వాటిని బ్యాట్‌తో కొట్టి చంపేస్తున్నాడు.

అన్నం లేదు, నీళ్ళు లేదు... కంటి మీద కునుకు లేదు. ఎప్పుడూ అదే ధ్యాస. భర్త నస, సాధింపులు, వాగ్వాదాలూ లేకపోవడంతో అలివేణిమాత్రం కంటి నిండా పగటి నిద్రకూడా తీసేస్తోంది.

భర్త దోమాసుర సంహారంలో మునిగిపోయిన ఓ సందర్భంలో ఉండబట్టలేక తనకు తెలియకుం డానే తను 'సక్సెస్!' అని అరిచింది అలివేణి.

'దోమలను చంపటంలో...!' అనుకున్నాడు విష్ణు మూర్తి. కానీ ఆమె ఉద్దేశం వేరు!

ఆ మర్నాడు పక్కింటి లీలావతి 'గోడమీద' కని పించినపుడు రెండు వేళ్ళతో విక్టరీ సింబల్‌చూపించి "మీ మంత్రోపదేశం బాగానే పనిచేస్తోంది వదిన గారూ!'' అంది ప్రశంసాపూర్వకంగా. దానికి ఆమె విజయగర్వంతో నవ్వింది.

అలివేణికి అంతలోనే ఏదో గుర్తొచ్చినట్టు చకచకా ఎత్తుపీట వేసుకుని తనూ గోడెక్కి "అన్నట్టు వదిన గారూ... మావారి చేతికి పని కల్పించటంవల్ల నోరు మూతపడి 'నస'మటుమాయమైందిగానీ నా కష్టాలు ఇంకా పూర్తిగా తీరలేదు.

ఒకచోట సిద్దిలా కూర్చుని మాత్రమే ఆయన పనులు చేస్తున్నారుతప్ప కాళ్ళకు పని కల్పిం చకపోవడంతో ఆయనకు రోజూ ఒక డజను మంచి నీళ్ళ గ్లాసులు, అరడజను టీ కప్పులు కూర్చున్న చోటికి తెచ్చి ఇవ్వలేకచస్తున్నాను.

ఒక్కపనీ స్వయంగా చేసుకోరు-అదేంటో' దీనికి ఏదయినా మీరు మంత్రోపదేశం చెయ్యగలిగితే-!'' అంటూ ఆగిపోయి వేడుకోలుగా చూసింది.

"అలాగే!'' అంటూ ఒక్క నిముషం బుగ్గన వేలు ఉంచుకుని ఆలోచించి "ఒక పని చెయ్యండి, మీరు స్లిప్ అయి పడిపోయినట్టు యాక్ట్‌చేసి 'కాలు బెణికిం దని బెడ్ ఎక్కెయ్యండి కొద్దిరోజులు.దాంతో అన్నయ్య గారు తన పనులు తను చేసుకోవటమే కాదు... మీ పనులూ చేసిపెడతారు!'' అంది లీలావతి.

అంతే "ఐడియా అదుర్స్'' అని ఆనందంతో గట్టిగా అరిచింది అలివేణి.



కలల అనుభూతే

కలల పాత్రలగురించి అడిగితే రకుల్‌ప్రీత్ సింగ్ నవ్వుల జడివాన కురిపించింది. తాను వినే కథలు, చేసే పాత్రలు అందమైన కలల అనుభూతినే ఇస్తున్నాయంటోంది.

"ఇప్పటికైతే చేసే ప్రతి సినిమా కలల సినిమా లాగే ఉంటున్నది. నాలుగయిదేళ్ళతర్వాత కలల పాత్ర కోరిక వస్తుందేమో తెలియదు. ఏదో ఒక సినిమా చేస్తే అనుభవం అయినా వస్తుందికాని, ఖాళీగా వుంటే ఏమొస్తుందనే ధోరణి నాది. అలా అలా మంచి పాత్రలూ వస్తు న్నాయికదా'' అంటూ కిసుక్కుమన్నది.

ఫర్ U

'డి' విటమిన్

ఎండలోకి వెళ్తే కమిలిపోతామనుకుంటూ ఏసి గదులకే పరిమితం అయిపోతున్నారు. దీనివల్ల అనేక మంది డి విటమిన్ లోపాన్ని ఎదుర్కోవాల్సివస్తున్నది. ఈ విటమిన్ లోపించడంవల్ల ఎముకలకు సంబంధించిన సమస్యలతోపాటు ఇతరత్రా అనారోగ్యాలు కూడా కలుగుతుంటాయి.

సాధారణంగా సూర్యకాంతి నుంచి, చేపనూనెల నుంచి విటమిన్ డి లభిస్తుంది. ఉదయం ఎనిమిది గంటలలోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత శరీరానికి ఎండ వేడిమి కొద్ది సేపైనా తగిలేలా చూసు కోవడంవల్ల అనేక ఆరోగ్య సమస్యలకు దూరంగా వుండవచ్చు. ◆

ప్లేట్‌లెట్స్ సంఖ్య

వైరల్ జ్వరాలు వచ్చినప్పుడు ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోతుంటుంది. వీటి సంఖ్య తక్కువ వుంటే రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది.

కొన్ని ఆహారపదార్థాలు తినడం వల్ల ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోదని నిపుణులు సూచిస్తున్నారు. బొప్పాయి పండు బాగా పనిచేస్తుంది. బొప్పాయి ఆకుల్ని నీటిలో మరిగించి, ఆ నీటిని తాగినా ఫలితం కనపడుతుంది.

గోధుమగడ్డిలో క్లోరోఫిల్ ఎక్కువగా వుండి, ప్లేట్‌లెట్స్ సంఖ్య పెరగడంలో ప్రయోజనకరంగా వుంటుంది. అరకప్పు వీట్‌గ్రాస్ రసంలో నాలుగైదు చుక్కలు నిమ్మకాయరసం కలుపుకుని తాగుతుండాలి. దానిమ్మగింజల్లో వుండే యాంటీఆక్సిడెంట్స్ ప్లేట్‌లెట్స్ పెరగడానికి ఉపకరిస్తాయి.

చేపనూనె క్యాప్స్యూల్స్, గుమ్మడిరసం, విటమిన్ సి ఎక్కువగావుండే పండ్లు, కూరగాయలు, ఉడకబెట్టిన గుడ్లు, పాలు ప్లేట్‌లెట్స్‌ను పెంచుతాయి. ◆

ఎలా తాగాలంటే

మంచినీరు శరీరానికి ఎంత అవసరమో పదేపదే చెప్పుకోనక్కర్లేదు. రోజుకు కనీసం ఎనిమిది గ్లాసుల నీరు అవసరం అవుతుంది.

అయితే, నీరే కదా అని ఎలాపడితే అలా తాగేయకూడదు.

నీరు తాగడానికీ కొన్ని పద్ధతులు ఉంటాయి. నీటిని ఒకేసారి నోట్లో ఎత్తిపోసుకుని తాగకూడదు.

కొద్ది కొద్దిగా తాగుతూ, మధ్యలో శ్వాస తీసుకుంటూ వుండాలి.

ఇలా చేయడంవల్ల పేగులు మంచి రసాయనాలను విడుదలచేస్తాయి. ఫలితంగా జీర్ణక్రియ పెరుగుతుంది.

నీళ్ళను నింపాదిగా కూర్చుని తాగాలి కాని, నిలబడి, హడావిడిగా తాగవద్దు.

నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడంవల్ల శరీరంలోని క్రియలన్నీ సక్రమంగా సాగుతాయి. శరీరంలోని మలినాలు తొలగిపోతాయి.

మరీ చల్లని నీరు తాగవద్దు. ◆

ఔషధాల పండు

ఈ సీజన్‌లో విరివిగా లభించే పండు నేరేడు. ముఖ్యంగా డయాబెటిస్‌గలవారికి మంచి ఆహారం. వీటిలో క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ సి, బి6, రైబోఫ్లేవిన్, నియాసిన్, కెరొటిన్, ఫోలిక్ యాసిడ్ వంటివి సమృద్ధిగా లభిస్తాయి. పీచు కూడా ఎక్కువ.

డయాబెటిస్‌ను నియంత్రణలో ఉంచగల గుణం వుంది. దంతాలు, చిగుర్ల ఆరోగ్యంకోసం నేరేడుపండ్లు తింటుండాలి. నోటిలో వచ్చే కురుపులు, పండ్లు వీటిని తినడంవల్ల తగ్గుతాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యం కాపాడుతుంది. ఊపిరితిత్తుల సమస్యలనూ తగ్గించగలవు.

రోగనిరోధకశక్తిని పెంచి, అనేక రకాల చర్మవ్యాధుల నుంచి పరిరక్షిస్తాయి. ఎముకలకు సంబంధించిన సమస్యలు కూడా వీటిని తినడంవల్ల తగ్గుతాయి. ◆

బ్యాక్టీరియాకు దెబ్బ

పొట్టలో బాగాలేకపోయినా మెదడు పనితీరు మందగిస్తుంది. ఆలోచనా శక్తి తగ్గిపోయి చికాగ్గా వుంటుంది. ఈ రెండింటికీ కారణం మెదడుకూ, పొట్టకు నడుమ అవినాభావ సంబంధం వుండడమే.

ఒత్తిడి, ఆందోళనలవల్ల పొట్టలోని మంచి బ్యాక్టీరియా దెబ్బతింటుంది. దీనివల్ల జీవక్రియ సన్నగిల్లుతుంది. మంచి బ్యాక్టీరియా లోపంవల్ల ఉదరంలో నొప్పి, అజీర్తివంటి సమస్యలు వస్తాయి. అందుకే ఒత్తిడికీ, ఉదరంలోని మంచి బ్యాక్టీరియాకు సంబంధం వుంటుంది. S



Courtesy : MAJI SAHELI

Discipline is your ability to subordinate your likes and dislikes to the purpose of your life

సెక్స్ సైకాలజీ Q AND A

Your body's way of telling you that you hit her spot



డా॥జి. సమరం

కె.ఆర్. కాకినాడ

సన్నగా, నాజూకుగా ఉండే అమ్మాయిని పెళ్ళిచేసుకుంటే శృంగారం మధురంగా ఉంటుందనే భావంతో అటువంటి అమ్మాయినే పెళ్ళిచేసుకున్నాను. నాకు సెక్స్ అంటే చెప్పలేనంత ఆసక్తి, నేను ఇష్టపడి సన్నగా, నాజూకుగా ఉన్నమ్మాయిని పెళ్ళిచేసుకున్నా ఆమెలో ఎటువంటి శృంగారం లేదు.

సెక్స్‌లో ఇంట్రెస్ట్ చూపదు. నేనే మనస్సు కల్గించుకుని సెక్స్‌లో పాల్గొంటే కొద్ది క్షణాలకే ఇక చాలు అంటుంది. దాంతో నా మూడ్ అంతా అవుట్ అవుతుంది. నాకు తెలియక అడుగుతున్నాను. సన్నగా, నాజూకుగా ఉండే అమ్మాయిలు చూడటానికి బాగుంటారేగాని శృంగారానికి పనికిరారా? వాళ్ళల్లో సెక్స్‌లో పాల్గొనే శక్తి ఉండదా? నీరసంగా ఫీలవుతారా? మా ఆవిడ ఒళ్ళుచేస్తే సెక్స్‌లో చక్కగా పాల్గొంటుందా? ఆమె ఒళ్ళు చేయాలంటే ఏం చేయాలి?

శృంగారపరమైన కోరికలు కలగడానికి, శృంగారంలో ఆసక్తి చూపడానికి సన్నగా లేదా లావుగా ఉండటానికి సంబంధం లేదు. ఎలా ఉన్నప్పటికీ సెక్స్‌లో ఆసక్తి ఉంటే చక్కగా స్పందిస్తారు, పాల్గొంటారు. ఆరోగ్యంగా ఉన్నవాళ్ళు సన్నగా ఉన్నా, లావుగా ఉన్నా శృంగారంలో ఒకటేలాగా స్పందిస్తారు.

మీ ఆవిడ మనస్సు మారకపోతే లావుగా తయారైనప్పటికీ ఫలితం ఏమీ ఉండదు. అందుకని ఒకసారి డాక్టర్‌ని కలవండి. ఆమెలో శృంగారపరమైన స్పందనలు కలగాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. అప్పుడు మీ దాంపత్యం బాగుపడుతుంది.

వి.ఎస్.ఆర్. అదిలాబాద్

మావారి వయస్సు 30 సంవత్సరాలు. స్మోకింగ్ ఎక్కువగా చేస్తారు. ఈ వయస్సుకే ఆయన సెక్స్‌లో డౌన్ అయ్యారు. వారానికో, పదిరోజులకో ఒకసారి సెక్స్‌లో పాల్గొంటారు. నాకు రోజూ సెక్స్ కావాలని ఉంటుంది. సెక్స్ లేకపోతే మనస్సు ఎంతో వికలంగా మారుతుంది. నన్ను ఆయన అర్థంచేసుకోరు.

పడకగదిలో కూడా ప్రతి పదినిమిషాలకి ఒక సిగరెట్ తాగుతారు. ఆ పొగతో ఛస్తున్నాను. మావారికి సెక్స్ తగ్గిపోవడానికి స్మోకింగే కారణమా? ఆయనైతే

వానాకాలం రొమాంటిక్ కాలం

వర్షాలు వచ్చాయి. ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నల్లని మేఘాలు, జడివానలు. ఇల్లు వదిలి బయటకు వెళ్ళలేని వాతావరణం.

జంటలకు ఏకాంతంగా గడిపే సమయం. ఎవరో ఒకరు వస్తారన్న భయం ఉండదు. ఎవరి ఇళ్ళకు వారు పరిమితమయ్యే సమయం.

ఇంతకన్నా రొమాన్స్‌కి సరిపడే వాతావరణం ఏముంటుంది. అందుబాటులోకి వచ్చిన ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోగలగాలి జంటలు.

వర్షాకాలంలో రొమాంటిక్ మూడ్‌లోకి సులభంగా వెళ్ళగలుగుతారు. అయితే ఆలోచనలు పడకగది చుట్టూనే తిరగకూడదు, అక్కడే ఆగి దానికే ప్రాధాన్యతనివ్వకూడదు.

పడకగదికి ఆవల ఇద్దరు చేసే పనులు, మనసును పడకగదిలోకి తీసుకువెళ్ళేలా ఉండాలి. అందుకు తగిన విధంగా ప్రవర్తిస్తే వానాకాలంలో రొమాన్స్ మరెంతో తృప్తికరంగా ఉంటుంది.

దొరికిన సమయం సద్వినియోగం చేసుకోవాలి. కబుర్లు చెప్పుకోగలగటం అత్యుత్తమం. కబుర్లకు ఒక అంశమంటూ వెతుక్కోవాల్సిన పనిలేదు. చుట్టూ ఉన్న వాతావరణమే కబుర్లు కలుపుతుంది. కిటికీకి దగ్గరగా కుర్చీలు జరుపుకోండి.

బాల్కనీలో నుండి అయినా సరే. పక్కపక్కనే కూర్చుని వర్షాన్నే చూస్తుండండి. వర్షపు జల్లులు వచ్చి మీద తగులుతుంటే ఆనందించండి.

వర్షపు వాసనలు, వర్షం పడే తీరు, మధ్య మధ్యలో వచ్చే ఉరుములు, మెరుపులు ఇద్దరి కుర్చీలను మరింత దగ్గరికి చేరుస్తాయి.

పడిన జల్లులు, పరుగెడుతున్న నీరు అందులో కనిపించే విశేషాలు కబుర్లుగా వచ్చితీరతాయి.

వర్షాకాలపు వాతావరణం వేడివేడిగా ఏదైనా తినాలనిపిస్తుంది. కబుర్లకు తోడుగా మరేదైనా సిద్ధంగా ఉంటే... అందుకోసం గబగబా వంట ఇంటిలోకి జంటగా వెళ్ళి అప్పటికప్పుడు భర్త సహాయంతో ఆమె తయారుచేసే పకోడీలు లేదా బజ్జీలను తీసుకుని వరండా అంచుకు చేరి చిరువర్షపు జల్లులను ఒకవైపు, రుచికరమైన బజ్జీలను మరోవైపు ఆనందంగా అనుభవించగలరు.

వర్షంలో తడిసే అనుభవానికి వయసు అడ్డంకే కాదు. చిన్నతనంలో ఇరుగుపొరుగు పిల్లలతో కలిసి 'వానా వానా వల్లప్పా' ఆట ఆడివుంటారు. ఇప్పుడు ఆ ఆటను జీవిత భాగస్వామితో ఆడవచ్చు.

వర్షం మొదలవుతున్న సమయంలో చేతిలో చేయి వేసి నడిచిచూశారా! అది పూర్తిగా పెద్దదవకముందే తిరిగి ఇంటికి చేరారా! గతంలో అటువంటి రొమాంటిక్ క్షణాలు అనుభవించనివారు ఈ వర్షాకాలంతో మొదలుపెట్టండి. పూర్తిగా తడిసేవరకు వర్షంలో ఇరువురూ నీళ్ళు చల్లుకుంటూ ఒకరినొకరు తడుపుకుంటూ ఉత్సాహంగా గడపగలరు.

నీళ్ళల్లో తడవటం ఇష్టం లేనివారికి జంటగా కూర్చుని నచ్చిన సంగీతం వినటం. టెలివిజన్‌చూడటం చెయ్యగలరు. డ్యాన్స్‌మీద మక్కువ కలవారు జంటగా ఆ పని చేయగలరు లేదా ఒకరు చేస్తుంటే రెండవ వారు ఆ దృశ్యాన్ని కెమెరాలో బంధించగలరు.

కలిసి కూర్చుని ఒకే పుస్తకాన్ని చదవటం లేదా ఇరువురు చెరొక పుస్తకాన్ని వరండాలో కూర్చుని చదవటం చెయ్యగలరు. వీలైనంతవరకు చిరుస్పర్శలు అనుభవించాలి. పక్కపక్కనే కూర్చున్న సమయంలో ఒకరి స్పర్శను మరొకరు ఆనందించాలి.

వర్షాకాలపు సమయంలో అటువంటి స్పర్శలు, చేసే పనులు ఎంత అదిమిపెట్టాలనుకున్నా కుదరనంతగా సెక్స్ కోర్కెలను రెచ్చగొడతాయి.

వర్షాకాలపు వాతావరణం, వర్షం సమయంలో గడిపే తీరు ఇద్దరినీ పడకగదివైపు నడిపిస్తుంది. అలా చిట్టచివరిగా జరిగే కార్యక్రమం ఆనందాన్ని, తృప్తిని అంతులేనిదిగా మిగులుస్తుంది. ◆

డా॥ జి.సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

స్మోక్‌చేస్తేనే మూడ్ వస్తుందని, హుషారనిపిస్తుందని అంటారు. కాని ఏం లాభం? సెక్స్ చేయరు.

సెక్స్ చేయకపోవడానికి నేనంటే ఇష్టం లేకపోవడమా లేక స్మోకింగ్‌వల్ల సెక్స్ తగ్గిపోవడమా? స్మోక్ చేస్తే మూడ్ వస్తుందని, హుషారొస్తుందని అంటారు. అయినా సెక్స్ చేయలేకపోతున్నారు, ఎందుకని?

స్మోకింగ్‌వల్ల మెదడులో కాస్త స్టిమ్యులేషన్ వచ్చి హుషారుని పెంచవచ్చు. కాని సిగరెట్‌లోని నికోటిన్ పదార్థం రక్తనాళాలని దెబ్బతీసి సన్నబడేటట్లుచేస్తుంది. పురుషాంగంలోని రక్తనాళాలు తగినంత వ్యాకోచిస్తేనే అంగం దృఢంగా మారుతుంది.

స్మోకింగ్ చేసేవాళ్ళల్లో పురుషాంగానికి కావలసినంత రక్తం చేరక అంగం గట్టిపడదు. స్మోకింగ్ మానేస్తే కొద్ది వారాలలోనే అంగస్తంభనలు చక్కగా వస్తాయి. స్మోకింగ్ మానడానికి డాక్టర్‌ని సంప్రదించమనండి. మీ సంసారం బాగుపడుతుంది.

జె.కె. బెంగళూరు

నాకు ఒక గర్ల్‌ఫ్రెండ్ ఉంది. నేను ఎన్ని ముద్దులు పెట్టినా చక్కగా పెట్టించుకుంటుంది. హగ్‌చేస్తే చక్కగా దగ్గరకి చేరుతుంది. కాని సెక్స్‌లో పాల్గొందామంటే ఏమాత్రం ఇష్టం చూపించదు. ఎన్నిసార్లు సెక్స్‌గురించి ప్రయత్నించినా ఆసక్తి చూపించదు. ఇప్పుడు నాకు భయం పట్టుకుంది.

ఒకవేళ ఆ అమ్మాయిని నేను పెళ్ళిచేసుకుంటే అప్పుడు కూడా మా ఇద్దరి మధ్య సంబంధం కేవలం ముద్దులు, కౌగిలింతలకే పరిమితంగా ఉండిపోతుందా? ఒకవేళ బలవంతంగా సెక్స్‌లో పాల్గొన్నప్పటికీ ఆమెలో ఎటువంటి సెక్స్ స్పందనలు కల్గవా? ఆమెలో ఫ్రిజిడిటీ ఉందా?

ఫ్రిజిడిటీ ఉన్నవాళ్ళు మగ వాడియెడల ఇష్టం చూపుతారేగాని సెక్స్‌లో ఆసక్తి చూపరని, అందులో వాళ్ళు ఎటువంటి సుఖం పొందరని విన్నాను. మీ సలహాపైనే మా గర్ల్‌ఫ్రెండ్‌ని పెళ్ళి చేసుకునేదీ లేనిదీ ఆధారపడి ఉంది. మీ అభిప్రాయం వెంటనే చెప్పగలరు.

పెళ్ళికాకుండా చాలామంది అమ్మాయిలు సెక్స్‌లో పాల్గొనడానికి ఏమాత్రం ఇష్టం చూపించరు. ముద్దులు, కౌగిలింతలకి మాత్రం ఆసక్తి చూపుతారు. అంతమాత్రాన వాళ్ళల్లో ఫ్రిజిడిటీ ఉన్నట్లు కాదు.పెళ్ళికాకముందే సెక్స్‌లో పాల్గొంటే కడుపు వస్తుందనే భయం దాదాపు అందరిలోనూ ఉంటుంది. కొంతమందే సెక్స్ కోరికని అదుపు చేసుకోలేక సెక్స్‌లో పాల్గొంటారు.

పెళ్ళికాకముందు బాయ్‌ఫ్రెండ్‌తో సెక్స్‌లో ఆసక్తి చూపని అమ్మాయిలు పెళ్ళయ్యాక అతనితో శృంగారంలో చక్కగా ఎంజాయ్ చేస్తారు. అందుకని మీరు ఎటువంటి భయం లేకుండా మీ గర్ల్‌ఫ్రెండ్‌ని పెళ్ళిచేసుకోండి.

ఎ.ఎన్. హైదరాబాద్

నాకు తెలిసిన ఒక అమ్మాయి ఉంది. ఆ అమ్మాయి ఒకరితోనే కాకుండా అనేకమందితో చాలా క్లోజ్‌గా మూవ్ అవుతుంది. ఆమెలో రొమాంటిక్ టాక్, బిహేవియర్ కనపడుతుంది. ఒకబ్బాయిమీదే కాకుండా ఇంకా ఎక్కువమంది మీద మోజుపడటం ఉన్నట్లయితే ఆమెలో మదపిచ్చి ఉన్నట్లుగా భావించవచ్చా? ఇటువంటి అమ్మాయిని ఎవరైనా పెళ్ళిచేసుకుంటే వాళ్ళ కాపురం కొల్లేరు అవుతుందా?

కొందరు అమ్మాయిలలో సోషల్ బిహేవియర్ ఉంటుంది. అందరితో చాలా సరదాగా, జోవియల్‌గా, ఫ్రెండ్లీగా ఉంటారు. అబ్బాయిలతో పాటు వాళ్ళు కూడా సెక్సీ జోక్స్ వేస్తారు.

అంతమాత్రాన వాళ్ళల్లో విచ్చలవిడితనం ఉందనుకోవడం, మదపిచ్చి ఉందనుకోవడం తప్పు. అందుచేత తెలిసిన ఆ అమ్మాయిమీద మీ అభిప్రాయం మార్చుకోండి.



Courtesy : MAXIMINDIA

▶■ సీరియల్

వేట



ఆరగంటలో ట్యాక్సీ కరోల్‌బాగ్ చేరింది. ఇద్దరూ ట్యాక్సీ దిగి నడవటం మొదలుపెట్టారు. వారు దిగిన ప్రదేశానికి దగ్గర్లో దాదాపు 750 ఫ్లాట్లు ఉన్న అశ్వని ఎస్టేట్స్ ఉన్నాయి. వాటి లోపలకు నడిచాడు అవినాష్.

అందులో ఒక ఫ్లాట్ ముందు నిలబడి లాకర్ నుండి తెచ్చిన ఒక తాళంచెవితో ఆ ఫ్లాట్ తలుపు తీసి లోపలకు నడిచాడు.

"ఎవరిది ఈ ఫ్లాట్?"

"నాదే. కానీ నా పేరుతో లేదు. మారుపేరుతో కొన్నాను. విపత్కర పరిస్థితులు ఎదురయితే పనికొస్తుందని ఇలా ఉంచాను"

"ఎప్పుడూ నువ్వు ఉండేది ఇక్కడ కాదా?"

పెద్దగా నవ్వాడు అవినాష్. "నేను ఉండే ఫ్లాటుకు వెళ్తే ఇప్పటికే మనల్ని పట్టుకునేవారు, అక్కడ దాదాపు ఒక బెటాలియన్ పోలీసులు ఉండి ఉంటారు"

బేసిక్ ఎమినిటీస్ అన్నీ ఆ ఫ్లాటులో ఉన్నాయి. ఒక మూల టేబుల్ మీద కంప్యూటర్, దానికి ఇంటర్‌నెట్ సౌకర్యం ఏర్పాటుచేసి ఉంది.

దానిముందు ఉన్న కుర్చీలో కూర్చుని సిస్టమ్ ఆన్ చేశాడు అవినాష్.

ధర్మేంద్ర అసహనంగా కదుల్తున్నాడు. అతని నోట్లో పైపు ఇటుఇటూ ఊగుతోంది. దీమాపూర్ నుండి గౌహతివరకు వెంటాడికూడా అవినాష్,లక్ష్మిలను పట్టుకోలేకపోయాడు ప్రధాన్.

అవినాష్‌ని ఈ పనికోసం పంపినపుడే అతన్ని కంట్రోల్ చేయటం ఎంతకష్టమో ధర్మేంద్రకి తెల్సు. కానీ ఆ రోజు అతన్ని ఉపయోగించుకోక తప్పనిపరిస్థితి. ఇప్పుడు అతను దొరకటంలేదంటే అది తన మనుషుల వైఫల్యం.

అతని కోసం అంతా అతను ఎన్నికచేసుకున్న మనుషుల మీదకు వెళ్ళింది.

'చేతకాని వెధవలు...' అని మనసులో వారిని తిట్టుకున్నాడు. ఎంత ఫీడ్ బ్యాక్ ఇచ్చినా చేతిలోకి చిక్కినవాడిని వదిలేశాడు ప్రధాన్.

ఆ అవినాష్‌గౌహతి ఎప్పుడో వదిలిపెట్టిఉంటాడు. ప్రధాన్ మాత్రం ఇంకా పిచ్చోడిలా ఆ గౌహతిలోనే పరుగులు పెడుతున్నాడు.

అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ లోపలకు వచ్చాడు సునీల్ సర్కార్. అతను ఇంటెలిజెన్స్ బ్యూరో ఢిల్లీ బ్రాంచికి హెడ్డు. ఢిల్లీలో అవినాష్‌ని పట్టుకునే టీమ్‌లీడర్ అతనే!

"కమిన్ మిస్టర్‌సర్కార్.నీమీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. ఆ ప్రధాన్ చేసినట్లు నువ్వూ నన్ను డిజప్పాయింట్ చేయవనే అనుకుంటున్నాను" అన్నాడు.

"మీరే చూస్తారుగా" అన్నాడు సునీల్ సర్కార్.

"ఏ నీ ప్రోగ్రెస్? ఆ అవినాష్ విషయం ఏమన్నా తెలిసిందా?"

"అతను ఢిల్లీ వచ్చాడు"

"ఎప్పుడు?ఎలా?ఆవిషయం నీకెలా తెలిసింది?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు ధర్మేంద్ర.

"అతను హోటల్లో రూమ్ తీసుకున్నాడు. నేను

పుట్టగంటి గోపీకృష్ణ



ముందే అన్ని హోటళ్ళకు అతని పేరు,ఫోటో ఇచ్చాను. ఇప్పుడే ఒక హోటల్ నుండి ఫోన్ వచ్చింది. అవినాష్ పేరుతో రూమ్ బుక్ అయిందంట"

"అతను కనిపించాడా?"

"ఇంకా లేదు. ఎవరో అతని పేరు మీద రూమ్ బుక్ చేశారు. అతను తరువాత వస్తాడని అడ్వాన్స్ ఇచ్చి వెళ్ళారంట..."

"నువ్వు ఆ విషయాన్ని నమ్మావా? ఆ అవినాష్ ఇలాంటి పిచ్చి పొరపాట్లు చేయడు. నిజంగా హోటల్లో ఉండాల్సివస్తే తనపేరుమీద ఎందుకు రూమ్ బుక్ చేస్తాడు?" అన్నాడు ధర్మేంద్ర.

"దానిదేముంది?ఒక్కోసారి తెలివిగల వాళ్ళుకూడా చిన్న చిన్న విషయాల్లో పొరపాటు చేయవచ్చు"

ఇంతలో సునీల్‌సర్కార్‌ఫోన్‌మోగింది. "హలో" అన్నాడతను ఫోన్ ఆన్ చేసి. ఆ తరువాత రెండు నిమిషాలు ఫోన్‌లో వినిపిస్తున్న మాటలు విని నిరుత్సాహంగా ఫోన్ ఆఫ్ చేశాడు.

అతని మొహంలోని భావాలు చూసి ఏదోతప్పు జరిగిందని అర్థం చేసుకున్నాడు ధర్మేంద్ర. "ఏమయింది?" అని అడిగాడు.

"ఇంకో హోటల్ నుండి ఫోన్ వచ్చింది. అక్కడ కూడా అవినాష్‌పేరుమీదరూమ్‌బుక్‌అయిందంట"

"మరి ఏం చేశావ్?"

"ఆ రెండో హోటల్ దగ్గరకు కూడా కొంతమంది మనుషులను పంపాను"

"అతను రెండు రూములు బుక్‌చేయటం ద్వారా నీ మనుషులను, నీ శక్తిని, శ్రమని వృధా చేస్తున్నాడు" అన్నాడు ధర్మేంద్ర.

"తెలుసు. కానీ ఇన్ఫర్మేషన్ వచ్చాక కూడా ఏ యాక్షనూ తీసుకోకుండా ఉండలేముగా..."

"అతను చాలా తెలివిగలవాడు సునీల్. అంత తేలిగ్గా తన ఆచూకీని తెలియపరచడు. అతన్ని పట్టుకోవాలంటే ఒకటే మార్గం.

అతనికి కాలసినవారు ఎవరు? అతను ఎవరెవరితో స్నేహంగా ఉంటాడు?... ఇలాంటి విషయాలు సేకరించు. వారందరినీ అబ్జర్వేషన్‌లో ఉంచు. వారిలో ఎవరో ఒకరికి అతను ఫోన్ చేయకుండా ఉండడు"

జ్ఞానమే తండ్రి, ధర్మమే సోదరుడు
దయయే మిత్రుడు, శాంతియే పత్ని
క్షమయే పుత్రుడు.

సలహా చెప్పాడు ధర్మేంద్ర. అతను పొగ పీలుస్తుంటే కణకణలాడుతున్న పొగాకు చివర్లకంటే అతని కళ్ళు ఎర్రగా ఉన్నాయి.

"యస్సర్" అతని సలహా నచ్చి అప్పటికప్పుడు అమలుచేయటానికివెళ్తూ అన్నాడు సునీల్ సర్కార్.

అవినాష్ ఫ్లాట్‌లోకి ఎంటరయ్యాకమొదటలక్ష్మి చేసినపని హైదరాబాద్‌లో తనవారిని కాంటాక్ట్‌చేసింది. తరువాత తన అధికారులతో మాట్లాడింది.

అవినాష్‌ని పట్టుకోవటం కుదరటంలేదనిచెప్పింది. ఇక వెనక్కివచ్చెయ్యమన్నారు వారు. వెంటనే బయలుదేరుతున్నానని చెప్పింది. "ఇప్పుడు వెళ్తావా?" అడిగాడు అవినాష్ నిరుత్సాహంగా.

ఆమె వెళ్ళిపోతుందంటే అతనికేదోగా ఉంది.

"అలా చెప్పకపోతే మనకోసం వెతుకుతున్న వారి జాబితాలో మరో ఏజెన్సీ చేరుతుంది.

హైదరాబాద్ పోలీసులు కూడా ఢిల్లీ బయలుదేరి వస్తారు. ఇప్పుడు వాళ్ళు నేను వస్తానని ఎదురు చూస్తూంటారు. కనీసం రెండురోజులు నా గురించి పట్టించుకోరు" చెప్పింది లక్ష్మి.

ఆ తరువాత ఆమె బాత్రూమ్ వైపు వెళ్ళిపోయింది. కాసేపట్లో ఆమె ఫ్రెష్ అయి బయటకు వచ్చింది.

"స్నానం చేయటానికి కూడా కుదరకుండా తిప్పుతున్నావ్. ఇన్నాళ్టికి కాస్త ఫ్రెష్ అవటానికి వీలు దొరికింది" అంది లక్ష్మి.

కిటికీలో నుండి బయటకు చూస్తున్న అవినాష్ వెనుతిరిగి ముత్యంలా మెరిసిపోతున్న ఆమెను ఆరాధనగా చూస్తూ ఉండిపోయాడు.

అతని మూడ్ మార్చటానికి, "నెక్స్ట్ మన ప్రోగ్రామ్ ఏమిటి?" అని అతన్ని అడిగింది ఆమె.

"నా స్ట్రాటజీ మార్చదలచుకున్నాను. నన్ను వేటాడదలచుకున్నవారినుండి తప్పించుకోవటం కాదు, ఎదురుదాడి చేయాలి. అప్పుడు కానీ అసలు విషయం బయటకు రాదు" అన్నాడు అవినాష్.

"అందుకు ఏం చేస్తావ్" అంది లక్ష్మి.

"మనం ఢిల్లీలో ఉన్న సంగతి మనల్ని వెతుకుతున్నవారికి తెలియచెయ్యాలి"

"అదేం పిచ్చి పని?"

"వాళ్ళు వెతుకుతుంటే ఎల్లకాలం నేను చేతకానివాడిలా పారిపోతూఉంటాననుకున్నావా? అటో ఇటో తేల్చుకోవాలంటే వాళ్ళ మనసులో ఏముందో తెలుసుకోవాలి. అందుకుగానూ ఒకరికొకరు ఎదురుపడాలి. అలా జరగాలంటే నేను ఇక్కడ ఉన్న విషయం వారికి తెలియాలి"

"అదెలా? నువ్వు ఎక్కడ ఉన్నావో తెలిస్తే వాళ్ళు ఊరుకుంటారా? నిన్ను పట్టుకోరూ. అంతమందిని

17 జరిగిన కథ

అవినాష్ మీద 'ఎలిమినేషన్' ఆర్డర్ పాస్ అయ్యింది కాబట్టి ఎక్కడ కనబడినా కాల్చేయమని తన సిబ్బందికి చెబుతాడు ప్రధాన్. తమ నిఘాని తప్పించుకుని అవినాష్ వెళ్ళిపోవడంతో హతాశుడవుతాడు ప్రధాన్. ఈలోగా ధర్మేంద్ర నుండి ప్రధాన్‌కి ఫోన్ వస్తుంది.

తన ఐడీకార్డులో చొప్పించిన రిసీవర్ ద్వారా తన ఉనికిని కనిపెడుతున్నారని అవినాష్‌గ్రహించి ఆ రిసీవర్‌ని ఐదు భాగాలుగా చేసి ఐదు వాహనాలపైకి విసిరివేస్తాడు. అవినాష్‌కి తన సంగతి అర్థమైపోయిందేమో అని ధర్మేంద్ర సందేహపడతాడు. లక్ష్మి,అవినాష్‌లిద్దరూ ఎయిర్‌పోర్టు చేరుకోవటానికి ఒక వ్యాన్ ఎక్కుతారు.

ఆ వ్యాన్ నాటకం కంపెనీ వాళ్ళది. లక్ష్మి,అవినాష్‌లు ఇద్దరూ మేకప్ వేసుకుంటారు. చెక్‌పోస్ట్ దగ్గర వీరిద్దరినీ పోలీస్‌లు గుర్తించలేక పోతారు. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఎరైవల్ దారిలోనుండికాకుండా వేరేవైపునుండి బైటకొస్తారు లక్ష్మి, అవినాష్‌లు. ఎయిర్‌పోర్ట్‌నుండి తిన్నగా కమర్షియల్ లాకర్ ప్లాజాకి చేరుకుంటాడు. ఇక చదవండి.

కాన్ఫిడెన్స్ పెరిగింది

'డియర్ కామ్రేడ్' సినిమాలో క్రికెటర్ పాత్ర పోషిస్తున్న రష్మిక మండొన్నా బ్రహ్మాండంగా ప్రాక్టీస్ చేసిందట. "బ్యాట్ పట్టుకోవడం ఇదే మొదటిసారి. మహిళా క్రికెట్ టీమ్‌పట్ల నా గౌరవం మరింత పెరిగింది. ఈ క్రీడ కోసం మానసిక సామర్థ్యం కూడా అవసరం. ఆట మొదలుపెట్టి ఎడిక్ట్ అయిపోయా. నిజానికి ఈ పాత్ర గురించి విన్నప్పుడు చేయగలనన్న విశ్వాసం రాలేదు.

క్రికెట్ నాకు కొత్త. కాని, దర్శకుడు నన్ను కన్విన్స్ చేశారు. క్రికెట్‌లో శిక్షణ ఆరంభించాక కాన్ఫిడెన్స్ వచ్చింది" అంటున్న రష్మిక కన్నడ, తెలుగు సినిమాల సెట్స్ నడుమ షటిల్ కొడుతున్నది.



నువ్వు ఒక్కడివే ఏం చేయగలవు?"

"క్లూ ఇచ్చేదే నేనయినప్పుడు వాళ్ళు నన్నేం చేస్తారు? ఏమీ చెయ్యలేరు. కానీ అంతకుముందే ఇంకో పని కూడా చెయ్యాలి.

మనల్ని కాంటాక్ట్ చేయటానికి ఎవరైనా ప్రయత్నిస్తున్నారేమో కనుక్కుందాం"

లక్ష్మి ఆశ్చర్యం అయిపోవటంలేదు. "అదెలా చేస్తావ్?" అని అడిగింది.

"మనం బుక్ చేసిన హోటళ్ళకు ఫోన్ చేసి, నా కోసం ఏదన్నా మెసేజ్ వచ్చిందేమో అడుగు" చెప్పాడు అవినాష్.

లక్ష్మి తన ఫోన్ బయటకు తీసింది.

"ఈ ఫోన్ నుండి కాదు. ఏదన్నా పబ్లిక్ ప్లేస్‌నుండి పే ఫోన్ ద్వారా చెయ్యి. అది కూడా ఈ ప్రదేశానికి దూరంగా వెళ్ళి..." చెప్పాడు అవినాష్.

లక్ష్మి ఆ పని చేయటానికి బయలుదేరింది.


"ఎక్కువ జాగ్రత్తలు తీసుకోకు. మామూలుగా ఉండు. వాళ్ళకు కావలసింది నేను, నువ్వు కాదు. నిన్ను వెతుకుతుంటారని అనుకోను. కాబట్టి కొద్దిగా హెయిర్ స్టయిల్ మార్చు. ఫ్రీ గా ఉండు. ఒంటరిగా ఉన్న నిన్ను ఎవరూ గుర్తుపట్టరు" సలహా చెప్పాడు అవినాష్. ఆ తర్వాత అవినాష్ సిస్టమ్ ముందు కూర్చుని మెయిల్స్ చెక్ చేసుకుంటూ గడిపాడు. అందులో అతనికి పనికివచ్చే విషయాలేమీ కనపడలేదు. గంట గడిచింది.


లక్ష్మి తిరిగివచ్చింది. ఆమెకు ధైర్యం చెప్పి ఆ పనిమీద పంపాడు కానీ ఆమె క్షేమంగా తిరిగివచ్చేవరకు అతని మనసు మనసులో లేదు. ఒకవేళ ఆమె పట్టుబడినా ఆమె ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం ఉండదని అతనికి తెలుసుకాబట్టే ఆ రిస్క్ తీసుకున్నాడు. ప్రస్తుతం ప్రమాదంలో ఉంది తను. ఆమె తన పక్కన కాకుండా దూరంగా ఉన్నంత సేపూ ఆమెకి వచ్చిన ప్రమాదం ఏమీ ఉండదు.

"వెళ్ళిన పని ఏమయింది?" అడిగాడు అవినాష్. నిజానికి అతను తనకు ఎవరూ సాయంచేస్తారని అనుకోవటంలేదు. తనకు స్నేహితులు కానీ శత్రువులు కానీ అందరూ ప్రభుత్వవర్గాల్లోనే ఉన్నారు.

ఇప్పుడు వారెవరూ తనని కన్నెత్తి చూడటానికి కూడా ఇష్టపడరు.

జమ్మూ, కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం... దాని విచ్ఛిన్నానికి జరిగే కుట్రలను తిప్పికొడతాం.
-అమిత్ షా, బి.జె.పి. అధ్యక్షుడు





కళ్ళముందున్న అందమైన ప్రకృతిని ప్రత్యక్షంగా చూడక తర్వాత ఎప్పుడో గూగుల్‌లో చూసుకుందాంలే అనుకుంటున్నది నేటి యువత. -అనుపమ్‌ఖేర్, నటుడు

అయినా ఒక రాయి వేసినట్లు ఆ ప్రయత్నం చేశాడు అవినాష్.

"రెండు హోటళ్ళకూ ఫోన్ చేశాను. ఉదయం అవినాష్ పేరుమీద రూమ్ బుక్ చేశామని, ఆ వ్యక్తిని కలుసుకోవటానికి ఎవరైనా రావటంకానీ, ఏదయినా మెసేజ్ ఇవ్వటం కానీ జరిగిందా అని అడిగాను. ఒక హోటల్ వాళ్ళు ఏమీ లేదన్నారు.

రెండో హోటల్ వాళ్ళు మాత్రం ఎవరో వచ్చి అవినాష్‌కి ఇవ్వమని ఒక కవర్ ఇచ్చి వెళ్ళారని చెప్పారు. ప్రస్తుతం ఆ కవర్ నీ పేరుమీద బుక్ చేసిన రూములో పెట్టారంట" చెప్పింది లక్ష్మి.

"నాకోసం కవర్ వచ్చిందా?"

"అనే చెప్పారు" చెప్పింది లక్ష్మి.

"దాన్ని నా పేరుతో బుక్ చేసిన రూములో పెట్టారా?" అడిగాడు అవినాష్.

"అవును" అంది లక్ష్మి.

"దాని కోసం నేను వస్తానని ధర్మేంద్ర మనుషులు అక్కడ కాపలా కూడి ఉండి ఉంటారు. అయినా... దాంట్లో ఏముందో అర్జంటుగా తెలుసుకోవాలి..." సాలోచనగా అన్నాడు అవినాష్.

"హోటల్‌కి వెళ్తావా ఏమిటి?"

"అక్కడ డజనుమంది మనుషులు నాకోసం ఎదురుచూస్తూ ఉంటారు. ఇప్పుడు నువ్వు మాట్లాడిన మాటలు కూడా రికార్డ్ చేసి ఉంటారు. కాబట్టి నేను వెళ్ళను"

"మరి నన్ను వెళ్ళమంటావా?"

"నిన్ను రూముదాకా వెళ్ళనివ్వరు. ముందే అరెస్ట్ చేస్తారు" అంది లక్ష్మి.

"మరెట్లా?"

"నేను పంపే మనిషిని వాళ్ళే రూముకు పంపుతారు. అలాంటివాడిని పంపుతాను"

"ఎవరతను?"

అవినాష్ ఆమెకి సమాధానం చెప్పకుండా ఇప్పుడే వస్తాను అని బయటకు నడిచాడు. ఒక ఆటో ఎక్కి బస్టాండ్‌కెళ్ళి బస్‌లో దూరంగా వెళ్ళి అక్కడ ఉన్న పబ్లిక్ ఫోన్ నుండి ఫోన్ చేశాడు. అవతల కుమార్ ఫోన్ లిఫ్ట్‌చేసి "హలో" అన్నాడు.

"నేనోయ్ అవినాష్‌ని"

"అయ్యబాబోయ్! మీరు నాకు ఫోన్ చేశారేమిటి?"

"స్నేహితుడివి కదోయ్... నీకు ఫోన్ చెయ్యటం కూడా తప్పేనా?" అన్నాడు అవినాష్.

"ప్రస్తుతం తప్పేనండీ. మీతో మాట్లాడితే మీతో పాటు నేను కూడా ప్రమాదంలో పడతాను"

"సరే మాటలు ఆపేస్తాను. నువ్వు ఒక చిన్న పని చేసి పెట్టాలోయ్..."

"ఏం పని?" అనుమానంగా అడిగాడతను.

"నేను మౌర్య హోటల్లో ఒక రూమ్ బుక్ చేసుకున్నాను. అక్కడికి నాకు ఒక కవర్ వచ్చింది. దాన్ని చూసి ఆ మెసేజ్ ఏమిటో

చెప్పాలి" అవినాష్.

"ఆ పని నేను చెయ్యటమెందుకు? మీరే చేసుకోవచ్చుగా" అన్నాడు కుమార్.

"నీకు తెలియందేముందోయ్. అక్కడ బోల్డెంతమంది నన్ను పట్టుకోవటానికి కాపలా కాస్తున్నారు"

"వాళ్ళు నన్ను మాత్రం పట్టుకోరేమిటి?" అన్నాడు కుమార్.

"పట్టుకోరు. నిన్ను అడ్డుపెట్టుకుని నన్ను పట్టుకుందాం అని చూస్తారు తప్ప నిన్ను పట్టుకోరు" అన్నాడు అవినాష్.

"మరి ఆ కవర్ మీరు ఎలా కలెక్ట్ చేసుకుంటారు?" అన్నాడు కుమార్.

"అది కవర్ నీ చేతికి అందాక చెప్తాను. ముందు హోటల్‌కి వెళ్ళు. రిసెప్షన్‌లో నా పేరు చెప్పి రూమ్ తాళం తీసుకో.

రూములోకి వెళ్ళి కవర్‌లో ఏమి ఉందో చూడు. నాకు ఫోన్ చేసి చెప్పు..." అని ఫోన్ డిస్కనెక్ట్ చేశాడు అవినాష్. అవతల పక్క కుమార్ కూడా ఫోన్ ఆఫ్ చేసి పక్కకు చూశాడు.

అప్పటిదాకా అతని పక్కన కూర్చుని సంభాషణ అంతా వింటున్న సునీల్ సర్కార్ కాసేపు దీర్ఘంగా ఆలోచించాడు.

తరువాత కుమార్ వైపు తిరిగి, "వెళ్ళు. ఆ అవినాష్ చెప్పినట్లు చెయ్యి" అన్నాడు.

ఆ కవర్ కుమార్ దగ్గర నుండి కలెక్ట్ చేసుకోవటానికి అవినాష్ బయటకు రాకతప్పదు. అప్పుడు అతన్ని పట్టుకోవటం చాలా తేలిక అని భావించాడు సునీల్ సర్కార్.

అదే విషయం ధర్మేంద్రకి ఇన్ఫార్మ్ చేశాడతను.

కుమార్ బెరుకు బెరుగ్గా నడుస్తూ మౌర్య హోటల్ రిసెప్షన్ ఏరియాలోకి ప్రవేశించాడు. అతని పక్కన సునీల్ సర్కార్ ఉన్నాడు.

చుట్టూ పరిసరాలను పరికించి చూసిన కుమార్‌కి అనుమానాస్పదంగా ఎవరూ కనపడలేదు. కానీ, అది అతను ఊహించిందే. అక్కడ రహస్యంగా కాపు కాస్తోంది రహస్య ఏజెన్సీలకు చెందినవారు.

వారు అంత తేలిగ్గా తనలాంటి వాడికి కనిపించేలా ఎందుకు ఉంటారు? అని తన ప్రశ్నకు తనే సమాధానం చెప్పుకున్నాడు.

రిసెప్షన్ దగ్గరకు వెళ్ళిన కుమార్, "అవినాష్ పేరు మీద రూమ్ బుక్ అయిందేమో చూడండి" అన్నాడు.

"అయింది" అని చెప్పాడు హోటల్ మేనేజర్.

"దాని కీ ఇవ్వండి" అన్నాడు కుమార్.

"మీరెవరు? మీకు కీ ఎందుకు?" అన్నాడు హోటల్ మేనేజర్.

"రూములో ఒక వస్తువు కలెక్ట్ చేసుకోవాలి.." చెప్పాడు కుమార్.

"అయామ్ సారీ" అనబోతున్న మేనేజర్ ఆగాడు.

60 ఏళ్ళ దరిద్రాన్ని అంటగట్టి ఈ నాలుగేళ్ళలో ఏం అభివృద్ధి చేయలేదనటం అన్యాయం.

-కె.టి.ఆర్., తెలంగాణ మంత్రి





దేశ నిర్మాణంలో ఉపయోగపడేవారిని తప్పించి మా దేశానికి భారంగా మారేవారిని అమెరికాలోకి రానివ్వం.

-డొనాల్డ్ ట్రంప్, అమెరికా అధ్యక్షుడు

కుమార్ వెనుక నిలబడి ఉన్న సునీల్ సర్కార్ తాళంచెవి ఇవ్వమన్నట్లు కళ్ళతోనే సైగ చేశాడు. సునీల్ సర్కార్ ఎవరో ఆ మేనేజర్‌కి తెలుసు. అందుకే అతని భావాన్ని అర్థంచేసుకుని విషయాన్ని ఎక్కువ సాగదీయకుండా రూమ్ కీ తీసి కుమార్ చేతిలో పెట్టాడు.

కుమార్ ఆ కీ తీసుకుని పైకి వెళ్ళాడు. సునీల్ సర్కార్ అతన్ని అనుసరిస్తూనే ఉన్నాడు.

తాళం తీసి గదిలోకి అడుగుపెట్టిన కుమార్‌కి టీపాయ్ మీద పెట్టి ఉన్న తెల్ల రంగు కవర్ ఎదురుగా కనిపించింది. సునీల్ సర్కార్ ఆ కవర్ ముందే తెరచి చూశాడు. కానీ అందులో ఉన్న మెసేజ్ ఏమిటో అతనికి అర్థం కాలేదు.

ఇప్పుడు కుమార్ కూడా ఆ కవర్ ఓపెన్ చేసి చూశాడు. ఒక బార్ అండ్ రెస్టారెంట్ లెటర్ హెడ్ అది.

పైన ఆ రోజు తారీకు వేసి ఉంది.

మే 1, 2016 అని. కాగితం మధ్యలో ఒక నక్షత్రం బొమ్మ తప్ప మరేమీలేదు. కాగితం తీసి సునీల్‌కి చూపించాడు కుమార్.

"ఇంతకుముందే దాన్ని చూశాను. నాకేమీ అర్థంకాలేదు. నీకు దాని అర్థం తెలిస్తే చెప్పు" అన్నాడు సునీల్ సర్కార్.

"అక్కడ ఏమన్నా ఉంటేగా అర్థంకావటానికి" అన్నాడు కుమార్.

"ఈ విషయం అవినాష్‌కి ఎలా చెప్తావ్?"

"నేను చెప్పేదేమీ లేదు. అది ఒన్ వే ట్రాఫిక్. అతను ఏ పబ్లిక్‌ఫోన్‌నుండో చేస్తాడు. అతను ఫోన్ చేసేవరకు వేచి ఉండటం తప్ప చేసేదేమీ లేదు"

అయితే అతను ఎక్కువసేపు ఎదురుచూడకుండా ఫోన్ మోగింది.

"స్పీకర్ మోడ్‌లో పెట్టు" అన్నాడు సునీల్ సర్కార్. స్పీకర్ ఆన్‌చేసి, "హలో..." అన్నాడు కుమార్.

"హోటల్ రూమ్‌లోనే ఉన్నావా?" అడిగాడు అవినాష్.

"ఆర్డర్ వేశావుగా. ఇంకెక్కడ ఉంటాను"

"పక్కన ఎవరన్నా ఉన్నారా?"

పక్కనడున్న సునీల్‌వైపు చూస్తూ "ఎవరు ఉంటారు. ఎవరూ లేరు" అన్నాడు కుమార్.

"ఆ కవర్‌లో ఏముంది?" అని అడిగాడు అవినాష్.

"ఏమీ లేదు"



పాత్రనుబట్టి ఫిజిక్

లావా? సన్నమా? అన్న విషయంలో మలయాళీ మగువ మంజిమామోహన్ కూసింత కన్‌ఫ్యూజ్ అయిపోతున్నదట. మామూలుగా మిగతా తారలతో పోల్చితే మంజిమ కొంచెం బొద్దుగా, ముద్దుగా వుంటుందనే చెప్పుకోవాలి.

'ఈ పాత్రకు ఇలా వుంటేనే సూటవుతావ్' అని ఓ దర్శకుడు అంటే, ఫిట్‌గా వుండాలి,బరువు తగ్గాలి అని మరో దర్శకుడు అన్నాడట.

"ఫిజిక్ అనేది పాత్రనుబట్టి వుండాలన్నది నా అభిప్రాయం. దర్శకులు ఎలా వుండమంటే అలా వుండాలి.తగ్గితే ఇంకా బావుంటానని అందరూ అంటుంటే ప్రయత్నాలు ఆరంభించా. మొదట్లో కొంచెం కష్టం అనిపించినా ఇప్పుడు అలవాటయిపోయింది" అంటూ వివరించింది.

"ఏమీ లేకుండా ఎలా ఉంటుంది. సరిగ్గా చూసి ఉన్నది ఉన్నట్లు చెప్పు" అన్నాడు అవినాష్.

"కవర్లో చాందినీచౌక్‌లో ఉన్న ఎలిగెంట్ బార్ అండ్ రెస్టారెంట్ లెటర్ హెడ్ ఒకటి ఉంది.

పైన మే 1, 2016 అని తారీకు వేసి ఉంది. కాగితం మధ్యలో ఒక నక్షత్రం బొమ్మ ఉంది. అయితే... అది తప్ప ఇంకేమీ లేవు"

"నక్షత్రం బొమ్మ ఉందా?" సాలోచనగా అన్నాడు అవినాష్.


"అవును. ఏం? అదేమన్నా కోడా?" అడిగాడు కుమార్.

ఆ మాటల్ని జాగ్రత్తగా ఫాలో అవుతున్నాడు సునీల్ సర్కార్.

"అయిదు కోణాలున్న మామూలు నక్షత్రమా? ఆరు కోణాలు ఉన్న నక్షత్రమా?" అడిగాడు అవినాష్.

> అలివికాని హామీలు ఇచ్చి అధికారంలోకి రావాలనుకుంటున్నారు.
> -చంద్రబాబునాయుడు, ఏ.పి. సి.ఎమ్.





"మళ్ళీ ఇదొకటా?" అంటూ కాగితం చూసి, "ఆరు కోణాలు ఉన్నాయి" అని చెప్పాడు కుమార్.

"అంటే ఒక త్రిభుజం మీద ఇంకో త్రిభుజం పెట్టినట్లు. అంతేనా?"

"ఆ! అంతే...అయితే ఏమిటి? నీకు దానివలన ఏమి అర్థమయింది?"

"కాస్త జనరల్ నాలెడ్జ్ డెవలప్ చేసుకో కుమార్.

అలా ఆరుభుజాలు ఉన్న నక్షత్రాన్ని డేవిడ్ స్టార్ అంటారు"

'అయితే' అనబోయి ఆగిపోయాడు కుమార్. "డేవిడ్ స్టారా? అంటే ఈ మెసేజ్ డేవిడ్ పంపాడంటావా?"

"అందులో అనుమానం ఏముంది? నన్ను ఆ బార్ దగ్గరకు వచ్చి కలుసుకోమంటున్నాడు"

"ఎన్నింటికో చెప్పలేదుగా...? ఎలా కలుసుకుంటావ్?"

"మే 1, 2016 అంటే... 1.5.16. అంటే 1516. అంటే మూడు గంటల పదహారు నిమిషాలకి కలుసుకోమంటున్నాడు" అన్నాడు అవినాష్.

"ఈ ఖాళీ కాగితంలో ఇంత అర్థం ఉందా?" నిజంగా ఆశ్చర్యపోతూ అన్నాడు కుమార్.

"అవును. కానీ ఈ విషయం నువ్వు ఎవరికీ చెప్పవుగా?" అనుమానంగా అడిగాడు అవినాష్.

"మరీ అంత మిత్రద్రోహిలా కని

> గాంధీల కుటుంబంతో నాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఆ కారణంగానే రాహుల్, సోనియాలను కలిశాను.
> -కమలహాసన్, నటుడు

పిస్తున్నానా?" అన్నాడు కుమార్, సునీల్ సర్కార్ వైపు చూసి.

"సరే... ఉంటాను" అని ఫోన్ పెట్టేశాడు అవినాష్.

"డేవిడ్ ఎవరు?" అడిగాడు సునీల్ సర్కార్, కుమార్‌ని.

"పాకిస్తాన్ గూఢచారి. అతన్ని పట్టుకోవటానికి మా డిపార్ట్‌మెంట్ ఎప్పటి నుండో ప్రయత్నిస్తోంది"

అతని మాట పూర్తికాకముందే సునీల్ సర్కార్ వాచీలో టైమ్ చూసుకుంటూ బయటకు పరుగెత్తాడు.

గంటలోపు ఆ అడ్రస్‌లోని బార్ అండ్ రెస్టారెంట్‌కి వెళ్ళాలి మరి.

ఇంకా ఉంది

నేనెవరో తెలుసా!

మేజిస్ట్రేట్ ఉద్యోగం చాలామంది కల. ఇది నాలుగయిదు తరాల ముందు చాలా పెద్ద కల. వందేళ్ళ క్రితం బ్రిటీష్ వారి హయాంలో ఆ పదవి ఎంత గొప్పదో ఊహించుకోవచ్చు.అలా బ్రిటీష్ వారి హయాంలో మేజిస్ట్రేట్‌గాపనిచేస్తున్న ఒకాయనకు తెలుగు అంటే అభిమానం. చరిత్ర అంటే ఇష్టం.

అందుకే తాను అధికారికంగా వెళ్ళిన ప్రతిచోటా తన ఆఫీసుపనితో పాటుగా మిగిలిన కొన్ని ఇతర అంశాల గురించి పదిమందిని అడిగేవాడు. వారేదైనా చిన్న విషయం చెపితే తానే స్వయంగా అక్కడికివెళ్ళి విషయసేకరణ చేసుకునేవారు.

దేవాలయానికి వెళ్ళినవారెవరైనా మూలవిరాట్టుకు నమస్కరించి, పూజలు చేయించుకుని వస్తారేమో! కాని ఈయన అలా కాదు భక్తితోపాటు ఆ దేవాలయ నిర్మాణం గురించి, ఆ నిర్మాణబలం గురించి వాకబు చేస్తుండేవారు. దేవాలయం నిర్మించినవారు ఏదోక చిన్న సూచన తమ గుర్తుగా అక్కడ వదలకుండా ఉంటారా! అని వెతికేవారు.

దేవాలయానికి సంబంధించిన శాసనాలు ఏమైనా వుంటే వెతికేవారు. ఆ శాసనాలను చదివి, నకలు తీసుకుని, ఇంటికి వచ్చి అధ్యయనం చేసి, దాని విశేషాలను తెలుగువారందరికీ అందించేవారు.

ఏ విషయం మీదయినా లోతుగా అధ్యయనం చెయ్యటం ఆయన అలవాటు. తాను వెలుగులోకి తెచ్చిన అంశాలమీద ఇతర పరిశోధకులు అల్లుకుపోవాలన్నది ఆయన కోరిక. కోనసీమ ఆయన పుట్టిన ప్రదేశం.ఆయన పుట్టటానికి మూడేళ్ళముందే భారతదేశంలో విశ్వవిద్యాలయాలు స్థాపించి బ్రిటీష్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టారు నాటి పాలకులు.

పండిత కుటుంబంలో పుట్టిన ఆయన సంస్కృతం, ఇంగ్లీషు భాషలు చదువుకున్నాడు. ఆ తర్వాత ఆంగ్లవిద్య వైపు మొగ్గు చూపి రాజమండ్రిలో చదివి 1882 నాటికే డిగ్రీ సంపాదించారు.

కొంతకాలం పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసినా ఆ తర్వాత బ్రిటీష్‌ప్రభుత్వంలో న్యాయాధికారిగా చేరారు. అలా ప్రభుత్వసేవ చేస్తూనేతెలుగు భాషా సేవ, తెలుగువారి చరిత్ర సేవ చేశారు ఆయన. పలు కీలక శాసనాలు ఆయన సేకరించి అందించినవే. ఆదికవి నన్నయ అనేది ప్రతి తెలుగు పిల్లాడు గర్వంగా చెప్పుకునే విషయం.

పదకొండవ శతాబ్దంలో రాజమహేంద్రవరంలో ఆంధ్ర మహాభారతం రాశాడు నన్నయ. అంతవరకు ఎటువంటి ప్రశ్న వేయకుండా అలా వెళ్ళిపోతున్నది. ఐతే ఏ భాషలో అయినా హఠాత్తుగా అంత గొప్ప కావ్యం పుట్టుకువస్తుందా! అంతకు ముందు ఆ భాషలో అటువంటి పద్య ప్రక్రియ లేకుండా ఒకేసారి నన్నయఅంత గొప్పగా పద్యకవిత్వం సృష్టించగలుగుతాడా! ఈ సందేహం చాలామందికి కలిగే వుండవచ్చు. ఈ మేజిస్ట్రేట్ గారికి కలిగింది.

నన్నయ కన్నా ముందు ఉన్న తెలుగు భాష పరిస్థితి ఏమిటో వెతికి తీయాల్సిన అవసరం వుందనుకున్నాడు. నాటి నుండి కనిపించిన శాసనాలను పరిశీలించడం మొదలైంది. ఆ ప్రయత్నంలో ఆయన వెలుగులోకి తెచ్చినవే దేవులపల్లి శాసనం, బెజవాడ యుద్ధమల్లుని శాసనం.

ఆ రెండింటిలోని పద్యాలను క్రోడీకరించారు ఆయన. వాటిని పుస్తకాలుగా ప్రచురించారు. నన్నయకు ముందే తెలుగు భాష వుంది. అందులో పద్య రచన వుంది. మహాభారతం కన్నాముందే పద్య కవిత్వం వుండేవుంటుంది. అది మరుగునపడివుండవచ్చు. వాటిని వెతికితీయాలని సూత్రీకరించారు.

నాటివరకు మద్రాసు మండల ప్రభుత్వం అక్కడక్కడ కనిపించిన శాసనాలను అలా సేకరించి వుంచారు.

ఎప్పుడైతే శాసనాలమీద ఈయన సాధికారికంగా ఒక పుస్తకం తీసుకువచ్చారో, అది గమనించిన ప్రభుత్వం తమ దగ్గరున్న శాసన పరిష్కారబాధ్యతను 1926లో ఆయనకు అప్పగించారు.

ఆ విధంగా మద్రాసురాష్ట్రంలోని శాసన సేకరణలో తాను అధ్యయనం చేసినవాటిని దక్షిణ హిందూదేశ శాసనాల పేరుతో ఒక సంపుటిని తీసుకువచ్చారు. వృత్తిరీత్యా ఎక్కడ పనిచేస్తున్నా సాహిత్యకార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు.

ఆ ప్రాంతంలోని కవులు, పండితులతో గోష్ఠులు నిర్వహించేవారు. తాము చేస్తున్న సాహిత్యసేవ కోసం ఒక సంస్థ అవసరం అన్నది ఆయన ఆలోచన.

అందుకే నాటికే తెలుగు సాహిత్య పోషణాగుణం కలిగిన బొబ్బిలి, పిఠాపురం, వెంకటగిరి సంస్థానాధీశులను,ఉయ్యూరు జమీందారులను కలుసుకుని, వారి ఆర్థిక సహాయంతో ఒక సంస్థను ఏర్పాటుచేశారు.

తాను వ్యక్తిగతంగా సేకరించినవి, ఇతరులనుండి తీసుకున్నవి కలిపి ఐదు వేల తాళపత్ర గ్రంథాలను ఆ సంస్థకు అందించారు.

అనేక అముద్రిత గ్రంథాలను సేకరించిసంస్థలో వుంచారు. ఆ సంస్థ తరఫున ఒక పత్రికను నడిపి సాహిత్య సమాచారాన్ని వ్యాప్తి చేశారు. ఆ పుస్తకంలో ఎన్నో ప్రత్యేక గ్రంథాలకు స్థానం కల్పించారు.

అలా చెన్నపట్నం ప్రధానకేంద్రంగా ప్రారంభించిన ఆ సంస్థను ఆ తర్వాతికాలంలో కాకినాడకు మార్చారు. తెలుగువారి చరిత్ర పరిశోధన ఆయనకు ఇష్టం.తెలుగువారు గర్వపడే రాజ్యం రాయల రాజ్యం. హంపీ విజయనగరం రాజధానిగా పాలించిన ఆంధ్ర భోజుడు శ్రీకృష్ణదేవరాయలు.

ఆ విజయనగరపాలకుల్లో సాళువవంశం కూడా వుందని బహిరంగపరిచింది ఆయన పరిశోధనే.

జిల్లా మేజిస్ట్రేట్‌గా పనిచేస్తూ ఒక వైపు న్యాయ సేవలు అందిస్తూ మరోవైపు సాహిత్యసేవ, తెలుగు భాషా పరిశోధనలు చేశారు. తన స్వగ్రామం పేరున ఒక శతకం రచించారు. చంపూ రామాయణం,ఉత్తర రామచరితం ఆయన రాసినవే.

ఆంధ్రవాఙ్మయ వికాసం మీద పుస్తకం రచించారు. ఇంగ్లీషులోనూ పుస్తకాలు రాశారు.

ఆ కాలంలో వ్యవహారభాష ఉద్యమం మొదలైంది. పండితవర్గాలు రెండుగా విడిపోయాయి. వ్యవహారభాషలోనే రచనలు సాగాలన్న వాదనతో విభేదించి గ్రాంథికం వైపు మొగ్గుచూపినవారు ఆయన. ఆ వాదన తర్వాతికాలంలో ఓడిపోయినా భాషాపరంగా ఆయన అందించిన విశేషసేవలు నేటికీ నిలిచివున్నాయి. తెలుగుభాషకు అంతగా సేవచేశారు ఆయన. ఇంతకీ...

1. ఆ పరిశోధకుని పేరేమిటి? 2. ఆయన స్థాపించిన సాహిత్య సంస్థ పేరేమిటి?

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు 21 జూలై 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

6.7.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!' శీర్షిక సమాధానాలు :
1. మిథాలిరాజ్, 2. రైల్వేస్
₹ 500/- బహుమతి పొందిన విజేత :
పి.వంశీకిశోర్, టైర్ మెకానిక్, ఆర్.టి.సి. డిపో
భూపాలపల్లి-506 169 జయశంకర్‌జిల్లా

ఆదిత్య హృదయం

ఇంద్రగంటి నరసింహమూర్తి

"నాలుగు నెలలు మూఢమి... ఆ తర్వాతే ఏ శుభకార్యమైనా..." అన్నాడు పురోహితుడు విష్ణుశర్మ.

"అబ్బా... నాలుగు నెలలు వెయిటింగా అనుకుంటూ నిరుత్సాహపడ్డాడు పెళ్ళికొడుకు.

అరుణకుమారి పచ్చని పసిమిఛాయతో మెరిసే గుణాలరాశి. వినయవిధేయతలతో అలరారే సౌందర్యవతి. "మా అరుణ అందరిలాంటి అమ్మాయి కాదు" అని బంధువులందరిచేతా ప్రశంసింపబడే కలువ కంటి. బి.టెక్ చదివిన కుమారి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.

తండ్రి భానుమూర్తి ఇసిఐఎల్‌లో ఆఫీసర్. తల్లి సూర్యలక్ష్మి స్కూల్ టీచర్. తమ్ముడు రవికిరణ్ ఎమ్.బి.బి.ఎస్ రెండో సంవత్సరంలో ఉన్నాడు. అరుణకుమారికి పెళ్ళి చేయాలని తల్లిదండ్రుల ఆరాటం. తగినవరుణ్ణి వెతికేప్రయత్నంలో బిజీగా ఉన్నారు.

చంద్రకాంత్ సెక్రటేరియట్‌లో సీనియర్ ఆఫీసర్. భార్య హేమ గృహిణి. ఆ దంపతులకు ఇద్దరు కొడుకులు. పెద్దవాడు శాంతిస్వరూప్. ఎమ్.టెక్ చేశాడు. మల్టీనేషనల్ కంపెనీ ఉద్యోగి. రెండో కొడుకు విజయకాంత్ మెడిసిన్ రెండో సంవత్సరం.

అరుణకుమారి తమ్ముడు రవికిరణ్, విజయకాంత్‌లు మంచి స్నేహితులు. ఆదివారం రవికిరణ్ ఇంటికి వచ్చాడు విజయకాంత్. అక్క అరుణకుమారిని మిత్రునికి పరిచయం చేశాడు రవికిరణ్.

అరుణకుమారిని చూడగానే అన్నయ్యకు తగిన ఇల్లాలనిపించింది విజయకాంత్‌కి. ఇంటికెళ్ళగానే అరుణకుమారి కుటుంబ వివరాలు తల్లిదండ్రులకు నివేదించాడు విజయకాంత్. అరుణకుమారిపై ప్రశంసలజల్లు కురిపించాడు. తమ్ముడి మాటలు వింటున్న శాంతిస్వరూప్ మదిలో ఆశలు రేగాయి. అరుణకుమారిని చూడాలన్న తహతహ మొదలైంది.

కుమారుని అభిప్రాయం తెలుసుకున్న చంద్రకాంత్ భానుమూర్తిని ఫోనులో సంప్రదించాడు. శాంతిస్వరూప్ బయోడేటా వాట్సాప్‌లో పంపించాడు. కుటుంబసభ్యులకు చంద్రకాంత్ చెప్పిన విషయాలు వివరించాడు భానుమూర్తి. ముగ్గురూ ఆలోచించుకున్నాక పెళ్ళికొడుకుని పెళ్ళిచూపులకు ఆహ్వానించాడు భానుమూర్తి.

వారం రోజుల తర్వాత... ఆదివారం పెళ్ళి చూపుల కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అమ్మాయి అందానికి దాసోహమన్నాడు పెళ్ళికొడుకు.

తల్లిదండ్రుల ఇష్టప్రకారం నడుచుకుంటానంది పెళ్ళికూతురు. భానుమూర్తి, చంద్రకాంత్‌లు ఒకరి కుటుంబవివరాలు మరొకరు తెలుసుకున్నారు. ఇరు కుటుంబాల పెద్దలు సంతోషంగా తాంబూలాలు పుచ్చుకుందామని నిర్ణయించుకున్నారు.

ఇంటి పురోహితుడు విష్ణుశర్మకు కబురందింది. ఆయన వచ్చి "నాలుగు నెలలు మూఢమి. శుభ ముహూర్తాలేం లేవు. ఆ తరువాతే ఏ కార్యక్రమమైనా" అన్నాడు విష్ణుశర్మ. 'అబ్బా! నాలుగు నెలలు వెయిటింగా...' అనుకుంటూ నిరుత్సాహపడ్డాడు పెళ్ళికొడుకు.

"ఎంత... నాలుగు నెలలేగా... పెద్దలం ఒక మాట అనుకున్నామంటే తాంబూలాలు పుచ్చుకున్నట్లే... వెయిట్ చేద్దాం" అన్నాడు చంద్రకాంత్.


ఆఫీసు నుండి వచ్చిన శాంతిస్వరూప్‌కి కాలం గడవడం చాలా కష్టంగా వుంది. అనుక్షణం అరుణకుమారి మది తలుపు తడుతోంది.

ఆగలేక కాబోయే అర్ధాంగిని 'కనులు తెరచినా నీవాయె, కనులు మూసినా నీవాయె...' అంటూ సెల్‌లో పలకరించాడు. "నీ అందం నన్ను పిచ్చివాడ్ని చేస్తోంది" అన్నాడు తమకంగా.

'శాంతిస్వరూప్ సౌందర్యారాధకుడే' అనుకుంది అరుణకుమారి. ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా ఉండిపోయింది. "మౌనమేల దేవీ... మాట్లాడితే ముత్యాలు రాలి పోతాయనా" అన్నాడు మళ్ళీ.

"మీరే ఏమైనా చెప్పండి..." అంది అరుణకుమారి





సిగ్గుపడుతూ.వెంటనే తను ఎంత తెలివైనవాడో... స్కూల్లో కాలేజీలో ఎప్పుడూ నెంబర్ వన్‌గా ఎలా వెలిగిపోయాడో... ఇప్పుడు ఆఫీసులో తన పొజిషన్ ఎంత ప్రాముఖ్యమైనదో అరగంట వివ రించాడు. "నీ గురించి ఏమైనా చెప్పు" అంటాడేమోనని ఎదురుచూసింది నవవధువు.

అలాంటి ఉద్దేశ్యం అతనికున్నట్లు ఆమెకు అనిపించలేదు.అతనిధోరణి ఆమెకు విసుగన్పించింది. సంభాషణకు ముగింపు పలికింది ముద్దుగుమ్మ.రెండు రోజుల తరువాత మళ్ళీ ఫోన్... కాస్సేపు అరుణ కుమారి అందాన్ని పొగిడాడు. కాసేపు తన గురించి గొప్పలు చెప్పాడు. 'ఏం మనిషో... స్వోత్కర్ష తప్ప ఎదుటి మనిషి మనసు తెలుసుకోవాలనే ధ్యాసేలేదు' అనుకుంది అరుణకుమారి.

'నా బాహ్యసౌందర్యానికే ఇంపార్టెన్స్ ఇస్తున్నాడు. ఏ కారణంచేతనైనా నా అందం ఆవిరైతే' అన్న ఊహ రాగానే ఉలిక్కిపడింది అరుణకుమారి.ఆమె మనసు వికలమైంది."మగాళ్ళంతా ఇంతేనేమో" అని సరిపెట్టుకుంది అరుణకుమారి.

నాలుగురోజుల తరువాత... ఉదయం స్నానం చేస్తున్న అరుణకుమారి కంగారుపడింది. ఆమె చేతి మీద రెండు తెల్లమచ్చలు కనిపించాయి. పరిశీలించి చూస్తే పొట్టమీదా అలాంటి మచ్చలే వున్నాయి.

స్నానం గబగబా ముగించి బట్టలు కట్టుకుని తల్లికి మచ్చలు చూపించింది. ఆ మచ్చలు చూడగానే సూర్యలక్ష్మికి ఆందోళన మొదలైంది. భర్తకి విషయం తెలిపింది. భానుమూర్తికి బి.పి. పెరిగింది.

పదిగంటల ప్రాంతంలో సూపర్‌స్పెషాలిటీహాస్పిటల్‌లో అడుగుపెట్టాడు భానుమూర్తి. కుటుంబ సభ్యులతో కలిసి. వేయిరూపాయలు ఫీజు కట్టించుకుని స్కిన్ స్పెషలిస్ట్ రూమ్‌కు పంపించింది రిసెప్షనిస్ట్. స్కిన్ స్పెషలిస్ట్ అరుణకుమారి ఒంటిమీద మచ్చలు పరిశీలించాడు.

"వావ్... వెరీ డేంజరస్... ఇవి ప్రస్తుతానికి చిన్నగానే ఉన్నా రేపు ఒళ్ళంతా పాకవచ్చు. ఉయ్ హేవ్‌టు ట్రీట్ కేర్‌ఫుల్లీ. రూట్ కాజ్ తెలుసుకోవాలి" అంటూ పాతికరకాల టెస్టుల ప్రింట్ చేసివున్నకాగితం ఇచ్చి "ఈ టెస్ట్‌లన్నీ చేయించాలి. బ్లడ్ శాంపుల్స్ ల్యాబ్‌లో ఇచ్చి వెళ్ళండి. సాయంత్రం నాలుగింటికి వస్తే రిపోర్టులు రెడీగా ఉంటాయి. అవి చూసి ట్రీట్‌మెంట్ మొదలెడదాం" అన్నాడు డాక్టర్.

ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను భయపెట్టి వీలైనంత ఎక్కువ ఫీజులు గుంజడమే అక్కడి డాక్టర్ల లక్ష్యం. బ్లడ్ శాంపుల్స్, యూరిన్ శాంపుల్స్ ల్యాబ్‌లోఇచ్చి ఐదువేలు కౌంటర్లో కట్టి ఇంటికి చేరుకున్నారు. అన్నందగ్గర కూర్చున్నా ముద్ద నోటికెక్క లేదు భానుమూర్తి దంపతులకు.

అరుణకుమారికీ మనస్సుస్థిమితం లేదు. 'డాక్టరు

మాటతీరు మారింది

తారగా ఎదిగేకొద్దీ ఎదుటివారి పలకరింపు తీరూ, ధోరణీ మారిపోతాయంటున్నది తమన్నా. తన మాటల్లోకే వెళ్తే-

"పరిశ్రమకు వచ్చిన కొత్తలో నేనెవరో ఎవరికీ తెలియదు. నాపట్ల అంచనాలూ లేవు. బాగా నటిస్తానా? బాగా నాట్యం చేస్తానా? అని ఎవరూ ఆలోచించలేదు. నేనూ ఆలోచించలేదు. కాని రాను రాను ధోరణి మారింది.

నా సినిమాలే నా గురించి తెలియజెప్పాయి. మొదట్లో అంటీముట్టనట్లు మాట్లాడినవారు సైతం తమన్నా మనమ్మాయి అనుకునే పరిస్థితులు వచ్చాయి. నాకు పరిశ్రమ కొత్తగా లేదు" అంటూ తియ్యతియ్యగా చెప్పింది తమ్ము.



ఏం చెబుతాడో" అన్న భయంతో సాయంత్రంవరకు క్షణమొక యుగంలా గడిచింది. నాలుగవుతూనే మళ్ళీ ఆసుపత్రికి చేరుకున్నాడు భానుమూర్తి, సూర్యలక్ష్మి అరుణకుమారి వెంటరాగా. రిపోర్టులు డాక్టర్‌గారి టేబుల్‌మీద ఉన్నాయి. పేషెంట్‌ని చూడగానే డాక్టర్ రిపోర్టులు పరిశీలించాడు.

మచ్చలున్న స్కిన్‌ని పరీక్షించి అరడజనురకాల మాత్రల ప్రిస్క్రిప్షన్ తయారుచేసి భానుమూర్తి చేతికిచ్చాడు. మాత్రలు ఎలా వాడాలో చెప్పాడు.

"ఈ మందులు మన ఆసుపత్రి లోపల ఉన్న మందులషాపులోనే దొరుకుతున్నాయి. కొనుక్కు వెళ్ళండి" అన్నాడు డాక్టర్.

"ఇన్ని మందులా... డాక్టర్ గారూ... మా అమ్మాయికేమైంది" ఖంగారుగా అడిగాడు భానుమూర్తి.

"ఇప్పుడే ఏం చెప్పలేం. ఈ మందులు వారం రోజులు వాడిరండి" అన్నాడు డాక్టర్.

మందులు కొనుక్కుని బరువెక్కిన హృదయాలతో ఇంటిదారి పట్టారు ముగ్గురూ.

ఇంటికి వచ్చాక రిపోర్టులు పరిశీలించింది అరుణకుమారి. అన్నీ నార్మల్‌గానే ఉన్నాయి. 'అయినా ఇన్ని మందులెందుకో' అనుకుంది. తండ్రిని సంప్రదిస్తే "ఈ పరిస్థితిలో రిస్కుతీసుకోలేం. డాక్టర్ చెప్పినట్లు మందులు వాడి చూద్దాం" అన్నాడు భానుమూర్తి. రెండు రోజులు మందులు వాడిన అరుణకుమారికి ఆకలి మందగించింది. తిండి సయించడంలేదు.

తల దిమ్ముగా ఉంటోంది. నీరసం ఆవహించింది. చర్మంపై అక్కడక్కడ దురదలు మొదలయ్యాయి. రెండు వారాలు ఆఫీసుకు సెలవు పెట్టింది.

ఎప్పుడూ నవ్వుతూ హాయిగా తిరిగే కూతురు బాధపడుతున్న తీరు చూసి తల్లి మనసు తల్లడిల్లింది. నాలుగు రోజులు భారంగా గడిచాయి. ఆ రోజు రాత్రి శాంతిస్వరూప్ ఫోన్ చేశాడు. తన మామూలు ధోరణిలో మాట్లాడటం మొదలుపెట్టాడు. అతని మాటలు కట్‌చేసి తన ఒంటి మీద మచ్చలు కనిపించడం దగ్గరనుండి జరిగిందంతా చెప్పింది అరుణకుమారి. కాబోయే భర్తదగ్గర ఏమీ దాచకూడదని ఆమె ఉద్దేశ్యం.

ఆ మాటలు వింటూ హతాశుడయ్యాడు శాంతి స్వరూప్. అతని మనసులో భయం చోటుచేసుకుంది. 'ఈ రోజు రెండుమచ్చలే రేపు పెరిగి ఒళ్ళంతావస్తే' అన్న ఊహతో భయకంపితుడయ్యాడు పెళ్ళికొడుకు. అతని మూడ్ అప్‌సెట్ అయ్యింది.

"ఓ అలాగా... జాగ్రత్తగా మందులు వాడు. మళ్ళీ మాట్లాడదాం" అంటూ హడావుడిగా సెల్ ఆఫ్‌చేశాడు శాంతిస్వరూప్.

"నువ్వేం భయపడకు... నీకు నేను తోడుంటాను" అంటూ ఓదారుస్తాడనుకున్న అరుణకుమారి అతని ప్రవర్తనకు భంగపడింది. కోపంతో ఆమె ముక్కు పుటాలదిరాయి. అతని మనస్తత్వం ఆమెకర్థమైంది. అతను స్వార్థపరుడని ఆమె గ్రహించింది. అరుణ కుమారికి మనసులో అలజడి రేగింది.

వారం రోజులపాటు మందులు వాడిన తర్వాత డాక్టర్‌ని కలిసింది అరుణకుమారి. తన బాధలన్నీ ఏకరువుపెట్టింది. వారంరోజులకే నెల రోజులు నిరాహారదీక్ష చేసినంత నీరసంగా వున్న పేషెంట్‌ని డాక్టర్ పరీక్షించాడు.

"నేను స్కిన్ డాక్టర్‌ని. మీ బాధల చికిత్సకు జనరల్ ఎమ్.డికి రిఫర్ చేస్తున్నాను. సెకండ్ ఫ్లోర్‌లో ఉన్న డాక్టర్‌ని కలవండి. నా మందులు వాడుతూ ఆ డాక్టర్ ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ ఫాలో అవ్వండి. పదిరోజుల తర్వాత కలవండి" అన్నాడు స్పెషలిస్ట్.

ఎమ్.డి. మళ్ళీ టెస్ట్‌లన్నాడు. మరో ఐదువేలు వసూలు చేసి రిపోర్టులిచ్చారు. స్కిన్ డాక్టర్ రాసిన మందులకు మరో నాలుగు రకాల మందులు కలిపాడు ఎమ్.డి. అన్ని మందులూ చెప్పిన ప్రకారం వాడి పదిరోజులకు కలవమన్నాడు.

'ఒక వ్యాధి నయం చేసుకోవడానికి ఆసుపత్రికి వచ్చి పదిరకాల జబ్బులు కొని తెచ్చుకున్నట్లయింది. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్పెషాలిటీ తెలిసింది' అనుకుంటూ ఇంటికి చేరుకుంది అరుణకుమారి.

మరో వారంరోజులు మందులు వాడాక మచ్చలు తగ్గక పోగా దురదలు ఎక్కువయ్యాయి. రాత్రి నిద్ర కరువయ్యింది. 'ఈ మందులు నా ఒంటికి సరి పడవేమో' అనుకుంది అభాగ్యురాలు.

'మందులు వాడాలన్నా భయంగా ఉంది. మానేయాలన్నా ఆందోళనగా ఉంది... ఏం చెయ్యాలి...' ఆలోచించసాగింది అరుణకుమారి. మనసులో చెప్పలేని ఆవేదనతో అబలకళ్ళు గుంటలు పడ్డాయి.


ముఖం పీక్కుపోయింది. చర్మం వన్నె తగ్గింది.


రవికిరణ్ ద్వారా అతని అక్క ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్న విజయకాంత్ తనకు తెలిసిన సమాచారాన్ని అన్నయ్యకు చేరవేశాడు. మచ్చలు తగ్గక పోగా అరుణకుమారి ఆరోగ్యం మరింత క్షీణించిందని తెలుసుకున్న శాంతి స్వరూప్ రెండు రోజులు మనశ్శాంతికి దూరమయ్యాడు.

అందవిహీనమైన అరుణకుమారితో సంసార జీవితం ఊహించుకుంటే భయంకరంగా తోచింది. చివరికి అరుణకుమారిని మరచిపోవాలని నిర్ణయించుకున్నాడు. తల్లిదండ్రులకు తన నిర్ణయం విశదపరిచాడు. "ఒకరకంగా మనం అదృష్టవంతులం. పెళ్ళికాకముందే రోగం బయటపడింది" అంటూ సంబరపడ్డాడు చంద్రకాంత్.

ఫోన్ చేసి సుపుత్రుని నిర్ణయాన్ని భానుమూర్తికి తెలియజేశాడు చంద్రకాంత్.

మనం చేసే పనులన్నింటికీ తల్లిదండ్రుల అనుమతి కోరటం మంచిదే. -దీపికా పడుకొనె, నటి





దేశానికి నేతలు కాదు మంచి విధానాలే ముఖ్యం. -ప్రకాష్ కారత్, సి.పి.ఎమ్. నేత

భానుమూర్తి నిశ్చేష్టుడయ్యాడు. సూర్యలక్ష్మి కనులు వర్షించాయి. 'ఇదీ మనమంచికే... అతని మనస్తత్వం నాకు సరిపోదేమోనని మొదటినుండీ అనుమానంగానే ఉంది' అనుకుని నిర్లిప్తంగా ఉండిపోయింది అరుణకుమారి.



మందులు వాడడం వలన వచ్చిన సైడ్‌ఎఫెక్ట్స్ కూతురు తట్టుకోలేకపోతోందని గ్రహించాడు భానుమూర్తి. సెకండ్ ఒపీనియన్ తీసుకుందామని నిర్ణయించుకున్నాడు.శనివారం ఉదయం ఆప్త మిత్రుడు సత్యానందం ఇంటికి వెళ్ళాడు భానుమూర్తి. కూతురి అనారోగ్యాన్ని వివరించాడు. సలహా అడిగాడు.

"అయ్యో...అలాగా...మా అన్నయ్యకొడుకుఆదిత్యరామ్ ఆయుర్వేద వైద్యుడు. కేరళలోని ఆయుర్వేద కాలేజీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేసి సంవత్సరమైంది. ప్రకృతి చికిత్సాలయం నడుపుతున్నాడు.

ఆ సాయంత్రం భానుమూర్తి, అరుణకుమారిలతో సత్యానందం, ఆదిత్యరామ్ ప్రకృతి చికిత్సాలయం చేరుకున్నాడు.

పెదవులపై మెరుస్తున్న చిరునవ్వుతో పలకరించిన ఆరడుగుల అందగాడిని చూడగానే అరుణకుమారి గుండె జల్లుమంది. మనసు పరవశించింది. అదే సమయంలో అరుణకుమారిని విష్ చేస్తున్న ఆదిత్యరామ్ మనసులోనూ ప్రకంపనలు... ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకున్నారు. చూపులు కలిశాయి. తనువులు పులకరించాయి.


క్షణంలో తేరుకున్నాడు డాక్టర్. కుర్చీల్లో కూర్చున్నారందరూ.వచ్చిన పని వివరించాడు సత్యానందం. అరుణకుమారి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రివారిచ్చిన రిపోర్టులు, ప్రిస్క్రిప్షన్స్ ఫైలు డాక్టర్‌కు అందించింది. రిపోర్టులన్నీ పరిశీలించాడు ఆదిత్యరాం.

అరుణకుమారి ఒంటిపై మచ్చలు పరీక్షించాడు. పేషెంటు జీవనవిధానాన్ని, ఆహార అలవాట్లను నోట్ చేసుకున్నాడు. అన్ని వివరాలు తన నోట్‌ప్యాడ్‌పై రాసుకుని.. చిరునవ్వు నవ్వుతూ...అరుణకుమారి పూర్తి ఆరోగ్యవంతురాలని తేల్చేశాడు. ఆమె ఒంటిపై మచ్చలు ప్రమాదకరమైనవి కావని, కేవలం విటమిన్స్ లోపంవల్ల ఏర్పడినవని వివరించాడు. అనవసరమైన మందులు వాడి ఆరోగ్యాన్ని పాడు చేసుకున్నారని విశ్లేషించాడు.

నిరాశావాదం వినిపించటం నాకు తెలియదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళటమే తెలుసు.

-నరేంద్రమోడీ, ప్రధాని





ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సరికొత్త రాజకీయ వ్యవస్థ అవసరం.

-పవన్ కళ్యాణ్, జనసేన నేత

"ఇప్పుడు నేనేం చేయాలి?" ప్రశ్నించింది అరుణకుమారి.

"చూడండి... అరుణకుమారి గారూ... మీరు ఎసి రూములో కాలం గడుపుతారు. ఎసి కార్లో తిరుగుతున్నారు. జంక్‌ఫుడ్స్‌కు అలవాటుపడ్డారు. విటమిన్ 'ఎ', 'డి' లోపం వల్ల మీకు చర్మరోగం సంక్రమించింది.రక్తహీనత వల్ల నీరసంగా ఉన్నారు.దానికి విరుగుడు... మీ అలవాట్లు మార్చుకోవడమే.

భోజనంతో గోంగూర, బచ్చలివంటి ఆకుకూరలు ఎక్కువగా తీసుకోండి. అన్నిరకాల పండ్లు రోజూ తినండి... రాత్రి పడుకో బోయే ముందు గ్లాసుడు పాలు తాగండి" చెప్పాడు ఆదిత్యరామ్.

"ఇంతేనా.." అంది అరుణకుమారి విస్తుబోతూ.

"మరో ముఖ్య విషయం. నేను ఆయిల్ ఇస్తాను. ప్రతిరోజూ ఉదయం ఆయిల్ చేతులకు, కడుపుమీద బాగా రాసుకుని నీరెండలో పావుగంట గడపండి. సూర్యకిరణాలు ఒంటిమీద పడేలా శ్రద్ధ తీసుకోండి. సూర్యుడికి అభిముఖంగా నుంచొని ఆ పావుగంటలో మూడుసార్లు ఆదిత్యహృదయం పఠించండి.

రెండు నెలల్లో చర్మం కాంతివంతమవుతుంది" అంటూ చకచకా చెప్పాడు ఆదిత్యరామ్.

"చర్మంయొక్కమచ్చల గురించి ఆలోచించకండి. అవి ఉన్నాలేనట్టేఅనుకోండి"అంటూసలహాఇచ్చాడు.

"బాగుందిరా అబ్బాయ్.మా భానుమూర్తి చాలా వర్రీ అవుతున్నాడు. మంచిమాటలు చెప్పి మనోవ్యథ పోగొట్టావు" అని అభినందించాడు సత్యానందం.

"మందులేం అవసరం లేదా" డాక్టర్ పరిశీలనా శక్తిని గమనిస్తూ ఆసక్తిగా అడిగాడు భానుమూర్తి.

"అవసరం లేదు. రోజూ ఉదయం పది నిమిషాలు ఉదయభానుని లేతకిరణాలు శరీరానికి తగిలితే ఆరోగ్యం ఇనుమడిస్తుంది. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది. 'ఆదిత్య హృదయం' మరో ఆలోచనకు తావివ్వకుండా మనసుకు ప్రశాంతతనిస్తుంది" కాన్ఫిడెంట్‌గా వివరించాడు ఆదిత్యరామ్.

ఆతని మాటలు కుమారికి ఎంతో ఊరడింపుని ఇచ్చాయి. అరుణ ఆనందతరంగాలలో తేలిపోయింది. సంతోషం పట్టలేక ఆదిత్యరామ్ చేతిని తన చేతిలోకి తీసుకుని 'థ్యాంక్యూ డాక్టర్' అంది. ప్రమద పాణిగ్రహణంతో ఒక్కక్షణం పరవశించాడు ప్రకృతి వైద్యుడు. మరుక్షణం తేరుకున్నారిద్దరూ.

"మీ రుణం తీర్చుకోలేం డాక్టర్. మీరు చెప్పినట్లు చేసి రెండు నెలలకు మళ్ళీ వచ్చి కలుస్తాం" అన్నాడు భానుమూర్తి.

వారం రోజుల తరువాత... సత్యానందం భానుమూర్తి ఇంటికి వచ్చాడు. "మా ఆదిత్య మీ అరుణకుమారిని ఇష్టపడుతున్నాడు. మీ అమ్మాయి కూడా ఒకేచేస్తేమా అన్నయ్య ఇంటికెళ్ళి మిగతా విషయాలు మాట్లాడుకుందాం" అన్నాడు సత్యానందం.

మరో మూడునెలల తరువాత...ఓ శుభ ముహూర్తాన.... చి.సౌ. అరుణకుమారి... చి. ఆదిత్యరామ్‌ల కళ్యాణమహోత్సవానికి తరలివచ్చిన బంధువులు "ప్రకృతి చికిత్సాలయంలో పెళ్ళి చూపులయ్యాయటగా" అంటూ బుగ్గలు నొక్కుకుని, 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా మెరిసిపోతున్న యువజంటను అభినందించి ఆశీర్వదించారు.

పడకగది ప్రయోగాలే పరమావధి

వివాహం తర్వాత తొలి సంవత్సరాలలో అనుభవించే ఆనందం, తృప్తి అదే స్థాయిలో ఆ తర్వాత కూడా నిలిచివుండేవారు చాలా అదృష్టవంతులు. ఇరు హృదయాలు ఒక్కటై జీవితాలు మొదలవుతాయి. ఆ హృదయాల మధ్య ఒకవేళ తగినంత కలయిక లేకున్నా తొలినాళ్ళలో సెక్స్ ఆనందానికి అడ్డంకి వుండదు.

మిగిలిన సమస్యలను, విభేదాలను పక్కనపెట్టి ఆమెతో హాయిగా ఆనందించగలుగుతాడు మగవాడు. అది అలాగే కొనసాగాలనే కోరిక వున్నప్పటికీ ఏవేవో కారణాలతో పడకగది ఆనందం క్రమంగా వెనకపడుతుంది.

క్రమంగా సెక్స్ యాంత్రికమవుతుంది. ఒకనాటి మజా లేకుండాపోతుంది. ఆమెమీద ఇష్టత తగ్గుతుంది. అందుకు అతగాడే కారణం కాకపోవచ్చు. ఆమెలోని అంశాలూ కారణం అవుతాయి. కోరిక తగ్గిపోతుంది. ఇదివరలో ఆనందించినట్టుగా పడకగదిని ఆనందించలేకపోతున్న వైనం అర్థమవుతుంటుంది. కాని దానిని చక్కదిద్దే యత్నం తెలియక అలా జీవితం వెళ్ళబుచ్చుతుంటారు.

జంటలమధ్య సెక్స్ కోర్కెలు, వారు పొందే ఆనందం, తృప్తి అనే అంశం మీద జరిపిన అధ్యయనంలో 40 వేలకు మందికి పైగా జంటలు పాల్గొన్నారు.

అందులో కాలంతో సెక్స్‌జీవితంలో మార్పురాని వారు కొందరు. అదే స్థాయి ప్రేమ, ఇష్టత, కోరిక, ఆనందం, తృప్తి నిలబెట్టుకున్న జంటలు కొన్నిఅయితే, కోరిక వేడి చల్లారిపోయి సెక్స్ విముఖతలో జీవితం గడుపుతున్నవారు మరికొందరు.

తమతమ సెక్స్ జీవితపు అనుభవాలను ఆ జంటలను వివరంగా ఆ సర్వేరాబట్టింది. సెక్స్ అంశాన్ని విజ్ఞానశాస్త్రపరంగా అధ్యయనం చెయ్యటం ఆ సర్వే లక్ష్యం. ఆ జంటల కోర్కెలస్థాయిని, వారు అనుభవిస్తున్న తృప్తిని ఒకవైపు, ఆ ఆనందం, తృప్తి నిలుపుకునేందుకువారుచేస్తున్న పనులను పోల్చిచూశారు.

ఏదైనా ఒక లక్ష్యం అందుకోవాలంటే అందుకు తగిన శ్రమ చేయాలి.సెక్స్ విషయంలో కూడా అంతే. ఎటువంటి ప్రయత్నం లేకుండా సెక్స్‌లో కోరుకున్న ఆనందం, తృప్తి రావాలంటే రాదు. జంటలు ఒకరి మీద మరొకరు ఇష్టత పెంచుకోవాలి.ఆ ఇష్టత ఆరంభంలో చాలా సహజంగా ఏర్పడవచ్చు.

కాని ఆ ఇష్టత తగ్గకుండా, ప్రేమస్థాయి తగ్గకుండా, తృప్తిలో లోపం ఏర్పడకుండా చూసుకున్న



Courtesy : MAXIMINDIA

జంటలు మాత్రమే కడదాకా సెక్స్‌లో పూర్తిస్థాయి ఆనందం, తృప్తి పొందుతున్నారని తేలింది.

ప్రయోగ ప్రాధాన్యత

సెక్సీ ప్రయోగాలకు తామెంతో ప్రాధాన్యతనిస్తున్నట్టు ఆ సర్వేలో పాల్గొన్న జంటలలో మహిళలు చెప్పారు. మహిళలు కోరుకుంటున్న ఆ సెక్సీ ప్రయోగాలు భిన్నమైనవి. దాదాపు ప్రతి నలుగురు మహిళల్లో ముగ్గురు తాము సెక్సీగా డ్రెస్ వేసుకుని సెక్స్‌లోకి దిగటానికి ఇష్టపడతామని చెప్పారు.

తెల్లచీర మనదేశపు సాంప్రదాయ సెక్సీ డ్రెస్. కాని పడకగది ప్రయోగంలో ఉల్లిపొర లాంటి, పారదర్శక చీరలో కనిపించటం తమకిష్టమన్నారు. అదే విధంగా ప్రయోగాలలో అందమైన బ్రా, అండర్‌వేర్‌తో హఠాత్తుగా ఆయన ఎదుట కనిపించటంలో ఎంతో మజా దాగివుందని అనేవారూ ఉన్నారు.

తాము అలా అర్ధనగ్నంగా,లేదా నగ్నంగాకనిపించినపుడు తమ భర్తల కళ్ళల్లో కనిపించే వెలుగు తమకు బాగా ఇష్టమన్నది వారు చెప్పిన విషయం.

సెక్స్‌కి ముందు చిరుస్పర్శలను, శరీర మర్దనను ఇష్టపడతామని దాదాపు 68 శాతం మంది మహిళలు చెపుతున్నారు. తాము శరీరమర్దనను అందుకోవటానికేకాదు, వారికి అందించటానికి సిద్దమేనంటున్నారు ఆడవారు. శరీరంమీద భాగస్వామి చేతులు సుతిమెత్తగా కదలటమేకాదు, ఎక్కడ ఒత్తిడి పెట్టాలో అక్కడ పెడుతుంటే అప్పుడు కలిగే మజానే వేరు అన్నది వారు అంగీకరించిన విషయం.

పక్కమీదికి చేరేముందు జంటగా స్నానం చెయ్యటాన్ని ఇష్టపడుతున్నవారి శాతం 66 శాతం వరకు వుంది. ఇటువంటి చిరుప్రయోగాల వల్ల సెక్స్ జీవితంలో ఆనందం, తృప్తి పెరుగుతుంది.

ఈ విషయం మీద సైంటిఫిక్‌గా పరిశోధన కొనసాగించారు. మనం చేస్తున్న ప్రతి పని నుండి ప్రతిఫలం పొందినపుడు అది ఒక రకమైన తృప్తిని మిగులుస్తుంది.ఆ తృప్తిఅనేది శరీరంలో రసాయనపరమైనది. తృప్తి, ప్రతిఫలం కలిగినపుడు మెదడు 'డోపమైన్' అనే హార్మోన్‌ని విడుదల చేస్తుంది.

దానివలన ఒక రకమైన మత్తు ఆవహిస్తుంది. కాని ఒకే పనిని, ఒకే పద్ధతిలో అలా చేసుకుంటూపోతే మెదడుకు ఏం జరగబోతుందో తెలిసిపోయి స్పందించటం తగ్గిస్తుంది.

'మెదడుకు బోర్ కొట్టి ఇక చాల్లే తెలిసినదే కదా' అని డోపమైన్ విడుదలను తగ్గిస్తుంది. ఫలితంగా ఒకే రీతిన చేస్తున్న సెక్స్‌లో తృప్తిపడిపోతుంది.

అందుకు భిన్నంగా పడకగదిలో ప్రయోగం చేస్తుంటేప్రతిరోజూ ఒకకొత్తదనం మెదడుకుఅందించినట్టవుతుంది. కొత్తదనాన్ని మెదడు కోరుకుంటుంది. కొత్తదనం అందిస్తే హర్షిస్తుంది.

ఆ సమయంలో డోపమైన్ స్రవించటం అధికమవుతుంది. అందుకే పడకగది ప్రయోగాలను మగువలు ఇష్టపడేది.ఆ కొత్తదనం ఎలావుండాలి అనేది జంటలు కలిసి నిర్ణయించుకోవాలి. అందుకోసమే సెక్సీ మాటలు అవసరం. సెక్సీమాటలు పెరగాలంటే కలిసి గడిపే సమయం పెంచాలి. ఏకాంతంలోనుండే అన్ని రకాల సెక్సీప్రయోగాలు వస్తాయి. బాగా పరిచయమైన తమ ఇంటి పడకగదిలో కన్నా కొత్త ప్రదేశాలకు వెళ్ళినపుడు, సరికొత్త వాతావరణంలో జంటలు రొమాంటిక్‌గా తయారవుతారు, ఆడవారు ప్రయోగాలకు సాహసిస్తారు, సహకరిస్తారు.

సెక్స్‌లో ఆనందం, తృప్తి లేకుంటే జీవితం నిస్సారంగా వుంటుంది. చెడుఆలోచనలు వస్తాయి. అలాగే జంటలమధ్య ఇతర సమస్యలూ వస్తాయి. తమ చేతిలో వున్న సర్దుబాటు ధోరణిని వదులుకుని తమ సెక్స్ అసంతృప్తిని పరిష్కారం లేని సమస్యగా అనుకోవటమే అసలు ఇబ్బంది. సెక్సీ సమస్య పరిష్కారానికి ఇద్దరివైపునుండి చొరవ అవసరం.

ఆనందంతో జీవిస్తున్న జంటలద్వారా అర్థం చేసుకున్న విషయం, దానికి సైంటిఫిక్‌గా లభించిన మద్దతు తెలిసిన తర్వాత ఇక ఆలస్యం ఎందుకు! పడకగదిని ప్రయోగశాలగా మలచుకుని పూర్తిస్థాయి ఆనందంలో చిరకాలం తేలియాడండి.

ఎమ్.మాధవ్

జంటల ఆనందమూలాలు

తమ సెక్స్‌జీవితం చాలా ఆనందంగా తృప్తిగా నడుస్తున్నదని చెప్పిన జంటలలో వున్న ప్రత్యేకతలను ఆ సర్వే వెలుగులోకి తెచ్చింది.

ఆ జంటలు మనసు విప్పి మాట్లాడుకుంటాయి. దాపరికాలు లేని సంభాషణలు చేస్తాయి. ఒకరికొకరిగా జీవిద్దామన్న పెళ్ళినాటి ప్రమాణాన్ని ఎవరైతే చివరివరకు గుర్తుపెట్టుకుంటారో వారి సెక్స్ జీవితం సంపూర్ణంగా వుంటుంది.

సెక్స్ జీవితాన్ని సంతృప్తికరంగా అనుసరిస్తున్న ఐదు అంశాలను ఆ సర్వే వెలుగులోకి తెచ్చింది.

* సెక్స్ అనేది శరీరానికి మాత్రమే సంబంధించినది కాదు అని ఆ జంటలు భావిస్తున్నాయి. సెక్స్‌అనేది పడకగదికి ఆవల ప్రారంభమవుతుంది. పడకగదికి చేర్చేమనసును తెస్తుంది.దానికోసం ఇద్దరూ కలిపి గడిపేసమయం పెరగాలన్నది వారిసూచన.తాము ఎక్కువ సమయం కలిసి గడిపేందుకు ఉపయోగించుకుంటామన్నారు. అది తమని సెక్స్ మూడ్‌లోకి తీసుకువెళుతున్నదని, అలా సమయం కలిసి గడపటం అవసరమన్నది వారిమాట.
* సెక్స్‌కి ముందు సమయంతోపాటు కబుర్లు అవసరం. ఆ కబుర్లు కేవలం పిచ్చాపాటికి సంబంధించినవే కాదు. ఇతర అంశాలతోపాటు సెక్సీ అంశాల మీద తప్పనిసరిగా మాట్లాడుకోవాలి. సెక్స్ గురించిన సందేహాలు తొలగించుకునే కబుర్లు కావాలి. సెక్స్‌ని ఎలా అనుభవించాలనుకుంటున్నది,తమకు ఇష్టమైన సెక్స్ విధానం, ఇష్టంలేని అంశాలను వివరించటం అన్నది ఆ మాటలలో వుంటున్నది. ఆ జంటల మధ్య సెక్స్‌పరమైన మాటలు ఎక్కువగా సాగుతున్నందునే ఒకరికొకరు సహకరించుకుని తృప్తి పొందగలుగుతున్నారు.
* సెక్స్‌లో కొన్ని అంశాలు ఒకరికి ఇష్టంవుండకపోవచ్చు. అయినా అవతలివారికోసం తమ అయిష్టతను తగ్గించుకునే యత్నం చేస్తారు. అందులో ఒక అంశం ఓరల్ సెక్స్. ఈ విషయంలో ఆడవారికి సందేహాలు, అయిష్టత ఎక్కువ.మగవారిలోనూ అటువంటిఇబ్బందులున్నవారు లేకపోలేదు. ఐతే సెక్స్‌నుసంతృప్తితో అనుభవిస్తున్నామని చెప్పేవారంతా ఓరల్ సెక్స్‌కి సై అన్నవారే. సాధారణ సెక్సీ విధానాలను అందరూ అనుభవిస్తారు. కాని ఓరల్ సెక్స్ కొందరికే సాధ్యం.ఆ తేడాకూడా సెక్స్ తృప్తి, ఆనందాలను పెంచే అంశమవుతున్నది.
* మనుషులలో లోపాలనేవి లేనివారుండరు. ఆ విషయం మరచిపోయి తాము మాత్రమే 'పర్‌ఫెక్ట్' అనే అభిప్రాయం కలిగినవారు సెక్స్ జీవితం నష్టపోతారు. భార్యాభర్తల బంధానికి విలువనిచ్చి, ఎక్కడతగ్గాలో తెలుసుకుని అణుకువగా వ్యవహరించే ఆడవారు, అతిగా పెత్తనం చెయ్యని మగవారు జంటగా కుదిరినపుడు వారి సంసార జీవితం ఆనందంగా గడుస్తుంది. పడకగదికి ఆవల తమ అనుబంధంలో ఆనందం అనుభవిస్తున్నవారు పడకగదిలో సంతృప్తిని పొందగలుగుతారు. పడకగదికి ఆవల ఏర్పడిన విభేదాలు గడపదాటి మంచంమీదికివస్తే ఇక ఆ జంటల శారీరకసంబంధం అంతటితో సరి.



* ప్రయోగాలు ఎప్పుడూ ఆనందాన్ని అందించేవే. ఒక కొండ ఎక్కడం,లోయలోకి దిగి అందాలను చూడటం వంటి సాహసం,ప్రయోగంద్వారా ఎంతో మానసిక ఆనందం పొందితీరతారు. అటువంటి ప్రయోగాలు సెక్స్‌లో కూడా చేసేవారిదే ఆనందకర సంసారజీవితం.అలాంటి సెక్సీప్రయోగాలకు సిద్ధమైనవారి సెక్స్‌జీవితం వయసు, కాలం ముందుకు వెళ్ళినా స్థిరమైనఆనందం, తృప్తిని ఇస్తున్నాయి.

ఈ ఐదు అంశాలను పరిశీలించిన నిపుణులు చివరగా తేల్చిన అంశం ఒకటే. సెక్స్ జీవితం సంతృప్తికరంగా సాగాలంటే దానికోసం జంటలిద్దరూసమయం కేటాయించాలి, ప్రయత్నాలు చెయ్యాలి. ■

ఓ భక్తుడు, కాలినడకన తీర్థయాత్రలు చేస్తూ దేశమంతా తిరుగుతున్నాడు.

అలా ఓ దారిపై వెళుతున్నప్పుడు ఒంటిమీద గోచీ మాత్రమే ఉండి, చలికి వణుకుతూ ఉన్న ఓ పదేళ్ళ బాలుడిని చూశాడు. అతనికి వేదన కలిగింది.

చేతులు జోడించి ఆకాశంవంక చూస్తూ-

"దేవా! ఈ పిల్లవాడిని అనాథలా ఎందుకు వదిలివేశావు. ఎందుకు ఏమీ సహాయం చేయటంలేదు?" అని ఎలుగెత్తి అడిగాడు.

పైనుండి సమాధానం వచ్చింది.

"నేను ఏమీ చేయటంలేదని నువ్వెలా అనుకుంటావు, నిన్ను పంపించానుగదా!"

పరమశివుని దర్శనార్థం 'యముడు' కైలాసానికి బయలుదేరాడు.

కైలాసం మరో పది అడుగుల దూరం ఉందనగా, తోవప్రక్కన చెట్టుమీద ఓ అందమైన రామచిలుక కనిపించింది.

యముడు దానివంక ఆశ్చర్యంతో ఓ రెండు నిమిషాలు చూశాడు.

చిలుక కలవరపడింది.

ఓ ఐదునిమిషాల తరువాత ఆ దారిన గరుత్మంతుడు కైలాసానికి వెళుతున్నాడు.

చిలుక ఆయనకు నమస్కరించి, యముని చూపు విషయం తెలియజేసింది.

తన పక్షివర్గంలోనిదైన 'చిలుక'ను యముని బారినుండి కాపాడాలని వెంటనే దానిని తనపై ఎక్కించుకొని, క్షణాలలో సప్తసముద్రాల అవతల ఉన్న ఓ ద్వీపంలో ఉంచాడు.

హమ్మయ్యా! అనుకొని, కైలాసం దగ్గరకు చేరుకున్నాడు. పరమేశ్వరుని దర్శనం చేసుకొని తిరిగి వస్తున్న యముడు ఎదురుపడి పలుకరించాడు.

ఆపై చెట్టువైపు సాలోచనగా చూసి "ఇక్కడ ఓ చిలుక ఉండాలి... ఎటు వెళ్ళిందో నువ్వుగాని చూశావా?" అని అడిగాడు.

అది విని గరుత్మంతుడు- "యమా! రామ చిలుక ప్రాణం తీద్దామనుకున్నావా? నీకు దొరకకుండా సప్తసముద్రాల అవతల ఓ ద్వీపంలో దాచివచ్చాను" అన్నాడు.

యముడు నవ్వి- "ఆ చిలుక మరణం, సప్తసముద్రాల అవతల, నువ్వు దాచిన ద్వీపంలో, ఇదే సమయంలో రాసి పెట్టివుంది.

ఇందాక నేను వెళ్ళేటప్పుడు, ఇంత చిన్న ప్రాణి అరగంటలో సప్తసముద్రాలను ఎలా దాటుతుందా అని ఆశ్చర్యంగా చూశాను గరుత్మంతా! కాగల కార్యం నువ్వు సుగమం చేశావు. మృత్యువును తప్పించటం సాధ్యంకాద"ని వెళ్ళిపోయాడు.

ఓ అమ్మాయి తన వాట్సాప్ స్టేటస్‌ను ఇలా అప్‌డేట్ చేసింది-

"మన దేశంలో మగపిల్లలు తమ తల్లిదండ్రులను చక్కగా చూసుకుంటే వృద్ధాశ్రమాల అవసరమే ఉండదు"

అది చూసిన ఓ సోదరుడు కామెంట్ చేశాడు ఇలా- "ఆడపిల్లలు అత్తామామలను తల్లిదండ్రుల్లా చూసుకుంటే సమస్యే లేదు"



సమకాలీన సత్యాలు :

- మా పిల్లలు ఎలా చదువుతున్నారని, నెలకు 80,000/- రూపాయల జీతం అందుకొనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు నెలకు 8,000/- జీతం తీసుకొనే ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుణ్ణి అడగటం.
- మంచి వెనకాల ఎవరూ వెళ్ళరు. చెడు వెనకే అందరూ పరుగెడతారు.

మద్యం అమ్మేవాడు ఎక్కడికీ కదలడు. వాడి దగ్గరకే అందరూ వెళ్తారు. కానీ పాలు అమ్మేవాడు కొనేవాళ్ళదగ్గరకు తానే వెళ్తాడు. ◆

ఓ కుబేరుడంతటి ధనవంతుడు, తన ఆదాయంలో 1/4వ వంతు దానధర్మాలకు వినియోగించేవాడు.

లోకులు తనను దానకర్ణుడని పొగుడుతూవుంటే ఎంతో పొంగిపోయేవాడు.

మరణం తరువాత స్వర్గానికి వెళ్ళాడు. కొంత సమయం గడిచినతరువాత యమదూతలు నరకానికి లాక్కెళ్ళారు.

నరకంలోనికి వెళుతూనే చిత్రగుప్తునితో గొడవపడ్డాడు.

"నేను ఎన్నో దానధర్మాలు చేశాను. నన్ను నరకానికి ఎలా తీసుకొస్తారు? మీ లెక్కలో ఎక్కడో పొరపాటు దొర్లింది" అన్నాడు.

అది విని చిత్రగుప్తుడు-

"నాయనా! లెక్కలలో పొరపాట్లు జరగవు. నీవు అర్థంచేసుకోవటంలోనే లోపం వుంది. నిజానికి నీవు చేసిన దానధర్మాలవలన నీకు ఎంతో పుణ్యం రావలసింది. కానీ నీవద్దకు దానంకోసం వచ్చినవారిని చులకనగా చూస్తూ ఒకటికి పదిసార్లు తిప్పించుకొని ఇచ్చేవాడివి. అందుచేత నీకు రావలసిన పుణ్యంలో నాలుగవ వంతు పోగొట్టుకున్నావు"

అంతటితో ఆగావా? లేదే, "నేను ఇంత దానం చేశాను, అంతమందికి చేశాను" అంటూ సమయము, సందర్భము లేకుండా ఆత్మస్తుతి చేసుకొనేవాడివి. దానివలన మరో 1/4వ వంతు పుణ్యం నశించిపోయింది.

నీ దగ్గర దానం పుచ్చుకున్నవారు నీకు చేసిన సత్కారాలు, పొగడ్తల మూలంగా మరో 1/4వ వంతు పుణ్యం పోయింది.

దాతగా నీ పేరు, దేవాలయాలు, సత్రాల గోడలపై రాయించుకున్నావు. దానివలన మిగిలిన 1/4వ వంతు పుణ్యంలో సగం పోయింది.

చివరకు మిగిలిన 1/8వ వంతు పుణ్యంవలన కొద్దికాలం స్వర్గంలో ఉండగలిగావు. ఇక నీకు నరకమే" అన్నాడు.

అయినా ధనవంతుని మనసులో సంశయం తీరలేదు. దాంతో చిత్రగుప్తుడు మళ్ళీ ఇలా వివరించాడు-

"సృష్టిలోని సంపద అంతా భగవంతునిదే. పుట్టినపుడు నీతో ఏ సంపదా రాలేదు. అలాగే మరణం తరువాత కూడా నీతో సంపద తీసుకుపోలేవు.


పూర్వం చేసుకున్న పుణ్యంవలన భగవంతుడు కొంత సంపద నీకు ఇచ్చాడు. నీవు వాడుకుంటూ అవసరంలో, ఆపదలో ఉన్న తోటివారిని ఆదుకోమన్నాడు.

కాని కీర్తిప్రతిష్ఠలకోసం ధనాన్ని వాడటం వలన పుణ్యమేదీ రాదు. అందుచేతే నీకు స్వల్పకాలం స్వర్గం. ఆపైన నరకం సంప్రాప్తించాయి.

నీతి : దానం మంచి మనస్సుతో భగవదర్పితంగా, అహంకారం, కీర్తికాంక్ష లేకుండా అవసరం ఉన్నవారికి చేయాలి. అపాత్ర దానం పనికిరాదు. దానం పుచ్చుకునే వారిపై చులకనభావం సరికాదు.



ప్రతీ వారం శ్రీ బాపు బొమ్మ



పరదేశీ ప్రేమకథ

సీరియల్



నాలుగైదు నిమిషాల వ్యవధిలో లేడీస్ హాస్టల్ చేరుకున అటువైపుగా తీసుకెళ్తూ ఒక గదివైపు చూపించి, “ఈ కంగా రెండు ద్వారాలు ఉంటాయి. ఒకటి మనం చూస్తున్నవైపు, లోపలివైపు వరండాలోకి తెరుచుకుంటాయి.

అన్ని గదులకు ఒక్క డోర్ మాత్రమే ఉంటుంది. ఎందుకంటే లికి వెళ్ళడానికి ఒకటే దారి వాడాలి హాస్టలర్స్ అందరూ.

కానీ ఇందిరా ప్రియదర్శినికి ప్రైవసీ కల్పించడంకోసం ఆ ప్రవేశించడానికి రెండో డోర్ పెట్టారు" అని వివరించాడు బెన

ఆశ్చర్యంగా చూశాడు ప్రఫుల్. జవహర్‌లాల్ నెహ్రూసైన గౌరవంతో రవీంద్రనాథ్ టాగోర్ ఇలాంటి ప్రత్యేక వ్యవస్థకు అనుమతించి ఉంటాడు అనిపించింది అతనికి.

"ఇందిరాగాంధీ ఇక్కడ చదువుకోవడానికి వచ్చినప్పుడు రబీంద్రనాథ్ టాగోర్ ఆమెను ఇంటర్వ్యూ చేశాడు. అప్పుడామెను బాగా పరిశీలించిన టాగోర్ ఆమెకు 'ప్రియదర్శిని' అని నామకరణం చేశారు. అప్పట్నుంచి ఆమె 'ఇందిరా ప్రియదర్శిని' అనేపేరుతో ప్రఖ్యాతి చెందింది" గర్వంగా చెప్పాడు బెనర్జీ.

"అలాగా" అన్నాడు ప్రఫుల్ ఆశ్చర్యంగా.

శాంతినికేతన్‌కు ఎంతో చరిత్ర ఉంది. ఉన్నత సాంప్రదాయాలు ఉన్నాయి. బయట మీడియా విశ్వభారతి యూనివర్సిటీగురించి ఏమని అనుకుంటుందో ఏమో గాని ఇక్కడ ఉన్నవాళ్ళకు శాంతినికేతన్ అన్నా, రవీంద్రనాథ్ టాగోర్ అన్నా చాలా ప్రేమ ఉన్నట్లు ఉంది అనుకున్నాడు ప్రఫుల్. అంతలో దూరంగా అమ్మాయిలు హాస్టల్‌వైపు రావడం కనిపించింది.

వాళ్ళల్లో తన బెంగాలీ సుందరి ఉంటుందో లేదో అనుకున్నాడు ప్రఫుల్. కని పెట్టడం కష్టమే! ఎందుకంటే అందరూ ఒకేవిధమైన వస్త్రధారణలో ఉన్నారు. ఎర్ర అంచు తెల్ల చీరలో ఉన్నారు అంతా.

"సరే పద, నిన్ను గేట్‌వరకు తీసుకెళ్తా" అన్నాడు బెనర్జీ.

"ఫరవాలేదు,నేను వెళ్తాను. మిమ్మల్ని సాయంత్రం కలుసుకుంటాను" అన్నాడు ప్రఫుల్.

"ఏమైనా అవసరం అనిపిస్తే నా మొబైల్‌కి కాల్ చెయ్, నేను వెంటనే వస్తా" అన్నాడు బెనర్జీ.

"అలాగే థ్యాంక్యూ" అంటూ అక్కడ నుంచి కదిలాడు ప్రఫుల్.

గుంపులు గుంపులుగా అమ్మాయిలు వస్తుంటే వాళ్ళవైపు చూడాలి అనిపించినా చూడలేకపోయాడు. ప్రవరాఖ్యుడికి పెద్దన్నలా తలదించుకుని ముక్కుసూటిగా నడుచుకుంటూ వెళ్ళాడు.

కాని ఎవరో అమ్మాయి గట్టిగా నవ్వుతుంటే ఆమె నవ్వు మనసుకి ఏవో స్పందనలు కలిగిస్తుంటే కనుకొలకులలోనుంచి అటువైపు చూశాడు.

అతనివైపే చూస్తూ తెల్లటి పలువరస కనబడేలా నవ్వుతూనే ఉంది, అతని హృదయాన్ని ఒక ఊపు ఊపిన సుందరి.

జాబిలిలా వెన్నెలలు కురిపిస్తున్నట్లున్న ఆమెముఖ సౌందర్యం చూడగానే మైమరిచిపోయాడు ప్రఫుల్.

గొర్తి శ్రీనివాసరావు

గత సంచికలో ప్రారంభమైన 'పరదేశీ ప్రేమకథ' జరిగిన కథ

'విశ్వభారతి' శాంతినికేతన్‌లో వున్న విశ్వవిద్యాలయం. ఫైన్ ఆర్ట్స్ కోర్సులో ఒక డిప్లొమా సంపాదించాలని శాంతినికేతన్‌లోని విశ్వభారతిలో చేరతాడు ప్రఫుల్.


చేరిన మొదటిరోజునే అతని కళ్ళను ఆకర్షిస్తుంది ఓ బెంగాలీ యువతి.ప్రఫుల్‌చంద్ర తల్లి పేరు భారతి, తండ్రి మదన్‌మోహన్. భారతికి బెంగాలీ సాహిత్యం అంటే మహా ఇష్టం.

ప్రఫుల్ మాస్టర్ బెనర్జీ. ప్రఫుల్‌ని శాంతినికేతన్‌లో చేర్పేందుకు సాయపడతాడు. హాస్టల్ రూమ్స్‌ను ఎలాట్ చేసే రాజ్‌దా వద్దకు బెనర్జీతో వెళ్తాడు ప్రఫుల్. అయితే ప్రస్తుతం ఖాళీల్లేవని నెక్ట్స్ మంత్‌కు దొరకవచ్చని చెబుతాడు.

కళాభవన్ వద్దకు ప్రఫుల్‌ని తీసుకువెళ్ళి దాన్ని చూపిస్తాడు బెనర్జీ.

గొప్ప కళాతపస్వులు పనిచేసినచోట తను కూడా ఫైన్ ఆర్ట్స్‌లో జాయిన్ అయినందుకు గర్విస్తాడు ప్రఫుల్. లేడీస్ హాస్టల్ వైపుకు ప్రఫుల్‌ను తీసుకువెళ్తాడు బెనర్జీ.

తర్వాత జరగబోయేది చదవండి.





చటుక్కున తల ఎత్తి ఆమెవైపుకి చూశాడు. అప్పటివరకు అతన్ని చూస్తున్న ఆ సుందరి తల పక్కకి తిప్పి తన స్నేహితురాలితో ఏవో మాటలు మొదలుపెట్టింది.

ఆమె ముఖం పక్కకు తిప్పినప్పుడు ఆమె నున్నటి చెంపలు, వంకీలు తిరిగి చెంపలను తాకుతూ ఊగుతున్న శిరోజాలు, బంగారు మేనిఛాయతో మెరిసిపోతున్న ఆమె చెవులకు మిలమిల మెరుస్తూ ఊగుతున్న పెద్దపెద్ద జూకాలు. కళ్ళప్పగించి ఆమెనే చూస్తూ ఉండిపోయాడు.

అమ్మాయిలు గుంపులుగుంపులుగా వెళ్తూ ఉండడంతో అతనికి ఆ బెంగాలీ సుందరి దర్శనభాగ్యం రెండు నిముషాలకు మించి కలగలేదు.

హాస్టల్‌వైపు నడిచిపోతూ ఉన్న ఆమెవంక చూస్తూ ఉండిపోయాడు ప్రఫుల్. కాసేపటికి అందరూ తననే గమనిస్తున్న విషయం తెలుసుకుని వడివడిగా అడుగులు వేసుకుంటూ మెయిన్‌గేట్ దిశగా సాగాడు.

హోటల్‌కి చేరుకుని దొరికిన లంచ్‌చేసి తన గదికి వెళ్ళి బెడ్‌పైన అడ్డంగా పడ్డాడు ప్రఫుల్.

ఉదయం నుంచి తిరుగుతూనే ఉన్న విషయం అప్పుడు గుర్తుకువచ్చింది. చీటికిమాటికి బైక్‌పైన తిరిగే అలవాటు ఉన్న తనకు హఠాత్తుగా కాలినడకన తిరగవలసిరావడం, అయినా తను విసుక్కోకుండా నడవడం ఆశ్చర్యం అనిపించింది అతనికి.

శాంతినికేతన్‌లో తను గడపబోయే సమయంలో నడక చాలా ముఖ్యం కాబోతుందని అనిపించి నవ్వుకున్నాడు.ఆ బెంగాలీ సుందరిని ఒకేరోజు రెండుసార్లు చూడడం, ఆమె కూడా తనవంక ఆసక్తిగా చూడడం అతనికి చాలా నచ్చింది. ఎలాగైనా ఆమెతో పరిచయం చేసుకుని స్నేహం మొదలుపెట్టాలి అనుకున్నాడు. నడిచి నడిచి అలసిపోయిన ప్రఫుల్‌కి అతనికి తెలియకుండానే నిద్రపట్టేసింది.

సాయంత్రం అయిదు అవుతుండగా మెలుకువ వచ్చింది ప్రఫుల్‌కి. ఒళ్ళు తెలియకుండా నిద్రపోయినందుకు ఆశ్చర్యపోతూ రూమ్ సర్వీస్‌కి కాఫీ ఆర్డర్ ఇచ్చి బాత్‌రూమ్‌లోకి వెళ్ళాడు.

చకచకా ఫ్రెష్‌అయి వచ్చేసరికి డోర్‌బెల్‌మోగింది. వెళ్ళి తలుపు తీశాడు ప్రఫుల్.

రూమ్ బాయ్ కాఫీ తీసుకుని వచ్చి కప్పులో పోయమంటారా అని హిందీలో అడిగాడు.

తను బెంగాలీ కానని తెలుసుకుని తనతో హిందీలో మాట్లాడినందుకు మనసులోనే వాడిని అభినందించి, కప్పులో కాఫీ పోయమని చెప్పాడు. కప్పునింపి, ఫ్లాస్క్‌లో ఇంకా ఉంది మళ్ళీ తాగుతానంటే అక్కడే ఉంచుతానని అన్నాడు ఆ రూమ్ బాయ్.

కప్పు తీసుకుని కొంచెం సిప్ చేసేసరికి కాఫీ మళ్ళీ తాగే అంత బాగోలేదని అర్థం అయింది ప్రఫుల్‌కి. అవసరంలేదు ఫ్లాస్క్ తీసుకెళ్ళమని చెప్పి అతన్ని పంపేశాడు.

అతి కష్టంమీద సగం కప్పు కాఫీ తాగి మిగిలినది వాష్‌బేసిన్‌లో పోశాడు. గబగబా బట్టలు మార్చుకుని గదినుంచి బయటపడ్డాడు ప్రఫుల్.

హోటల్ నుంచి బయటకు నడిచేసరికి బయట చీకట్లు ముసురుకోవడం చూసి వాచ్ ఒకసారి చెక్ చేసుకున్నాడు ప్రఫుల్. అయిదు గంటలకే చీకటి పడిందేమిటి అనుకున్నాడు, అప్పుడు గుర్తుకువచ్చింది తను దేశంలో తూర్పు ప్రాంతంలో ఉన్నాడు అనే విషయం. కనీసం ఒక గంట అన్నా తేడా ఉంటుంది, కానీ ఒకే టైమ్‌ఫాలో అవుతుండడం వల్ల ఈ ఇబ్బందులు అనుకున్నాడు.

అమెరికాలో ఉన్నట్లు మనకుకూడా వేరువేరు టైమ్‌జోన్లు ఉండొచ్చు కదా, అప్పుడు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా టైమ్ ఉంటుంది అనుకున్నాడు. గుజరాత్‌లో సాయంత్రం ఏడుగంటలకు కూడా వెలుతురు ఉంటుంది.

అది దేశానికి పడమర కాబట్టి, తన ఆలోచనలు ఎక్కడెక్కడికోపోతున్నాయి. తనముందు ఉన్నముఖ్యమైన సమస్య గురించి ఆలోచించకుండా అనుకున్నాడు. తనముందు ఉన్న ముఖ్యమైన సమస్య రోటీ ఔర్ మకాన్ అని గుర్తుచేసుకున్నాడు.



'సమ్మోహన'పరిచింది

తెలుగువారిని సమ్మోహనపర్చడంలో విజయం సాధించిన అదితీరావ్ హైదరి తానెంతో ఇష్టపడి నటించిన సినిమా ఇదంటూ థ్రిల్లయిపోతున్నది. "నేను నటిగా వందశాతం కష్టపడతాను. 'సమ్మోహనం'లో సమీరాగా నన్ను ఆదరించడం ఎంతో బావుంది. నేను వీలయినంతవరకు నిజాయితీగా, సహజంగా నటించడానికి ప్రయత్నిస్తుంటాను.

చారిత్రక ప్రేమకథ నా డ్రీమ్‌రోల్. నాకు హైదరాబాద్ 'హలీమ్' అంటే భలే ఇష్టం. మనను మనం నమ్ముకుని, కష్టపడి పనిచేయాలన్నది నాసిద్ధాంతం, నేనిచ్చే సలహా" అని మెరిసేకళ్ళతో చెప్పింది.



కపడా కోసం సమస్యలేదు. తను ఉండడానికి తినడానికి సరైన వ్యవస్థ లేకపోతే వాటి గొడవల్లో పడి తను చిత్రలేఖనం పైన ఏకాగ్రత కనబరచ లేడు. త్వరగా ఈ సమస్యలు రెండూ తీర్చుకోవాలి అనుకున్నాడు.

అలా కాళ్ళు తీసుకెళ్తున్న దారిలో నడుచు కుంటూ వెళ్తూ ఉంటే రోడ్డుకి ఇరువైపులా చిన్న చిన్న షాపులు కనిపించాయి.

వాటిల్లో రంగురంగుల సంచులు, హ్యాండ్ బ్యాగులు, కుర్తాలు కనిపించాయి.

అక్కడక్కడా కొందరు ఫారినర్స్ కూడా కనిపించారు ప్రఫుల్‌కి. రకరకాల వేషధారణలో ఉన్న విశ్వభారతి విద్యార్థులు కూడా సాయంత్రం వేళ వ్యాహ్యాళికి వచ్చినట్లున్నారు. తీరుబడిగా కబుర్లు చెప్పుకుంటూ తిరుగుతూ, నచ్చిన వస్తువుల రేట్లు అడుగుతూ బేరాలాడుతున్నారు.

భాష అర్థంకాకపోవడంతో వాళ్ళు మాట్లాడుతున్నదంతా గోలగోలగా అనిపించింది ప్రఫుల్‌కి. వీళ్ళతో పాటు ఒక సంవత్సరం గడపడం అంటే కష్టమే అనుకున్నాడు.

ఇంతమందిలో తెలుగువాడు తనొక్కడేనా, మరెవరూ ఉండరా అన్న ఆలోచన కూడా వచ్చింది.

ఏదో సినిమాలో హీరో ఇలాగే కోల్‌కత వీధులలో తెలుగు వారిని పట్టుకోవడానికి కదనకుతూహలం రాగంలోని త్యాగరాజకీర్తనను కాస్తమార్చి పాడడం గుర్తొచ్చింది. తనుకూడా పాడితే అనుకున్నాడు. వెంటనే అతని పెదవులపైన చిరుదరహాసం వికసించింది.

తను పాట పాడితే అనుకున్నాడు. వెంటనే అతని పెదవులపైన చిరుదరహాసం వికసించింది.

తను పాట పాడితే ఇక్కడి జనాలు కకావికలైపారిపోతారు అనుకున్నాడు మనసులో హాయిగా నవ్వుకుంటూ! తనుకూడా షాపింగ్ చేద్దామని ఒక చిన్ని దుకాణం ముందు ఆగాడు. నచ్చిన వస్తువులు చూస్తూ వాటి రేటు కనుక్కుంటూ ఉన్నాడు. ఏదో టూరిస్ట్ ప్లేస్‌లలో ఉన్నట్లు ఎక్కువ రేట్లు చెప్పడంలేదు.

చాలా రీజనబుల్‌గా ఉన్నాయి రేట్లు. వాటిలో తనకు నచ్చిన పెద్ద హాట్ ఒకటి తీసుకున్నాడు.

బెనర్జీ భుజానికి వేసుకుని తిరిగే గుడ్డ సంచీల లాంటివి చూసి, వాటి రేటు అడిగాడు.

అప్పుడు షాపువాడు అంటుంటే తెలిసింది. దాన్ని 'జోలా' అంటారు అని.

వెంటనే తెలుగులో జోలీ అనేమాట గుర్తుకు వచ్చింది. ఈ రెండు మాటలూ ఒకే వస్తువు గురించి చెప్తున్నాయి. మన దగ్గర ఆ మాట సన్యాసుల గురించి యాచకుల గురించి వాడుతారు,

కాస్త చిన్నచూపు చూస్తారు. కాని ఇక్కడ అలాంటి తక్కువ చూపు లేదు ఇవి వాడటంపైన గాని, ఆ మాటపైన గాని అనుకున్నాడు.

ప్రఫుల్ ఆలోచనలను డిస్టర్బ్ చేస్తూ కిలకిలమంటూ నవ్వుతున్న అమ్మాయిల గుంపు ఆ షాప్ ముందుకి వచ్చింది. ఆ నవ్వుల్లో ఆ బెంగాలీ సుందరి నవ్వు కూడా ఉందనే విషయం అతని మనసు పసికట్టింది. వెంటనే అతని సర్వేంద్రియాలు అప్రమత్తమయ్యాయి. చటుక్కున తల ఎత్తి ఆ అమ్మాయిల వైపు చూశాడు ప్రఫుల్.

అప్పటివరకు అతన్ని గమనిస్తున్న ఆ సుందరి మాత్రంవెంటనే తనపక్కనున్న అమ్మాయిని "ఏయ్ సోహిణి" అంటూ పిలిచి బెంగాలీలో ఏవో మాట్లాడటం మొదలెట్టింది.

ఆమె నున్నటి చెంపలు, ఆ చెవులకు వేలాడుతూ ఆమె చెంపలను మెరిపిస్తున్న ఆ లోలాకులు చూస్తూ మైమరిచిపోయాడు.

అతను అక్కడ నుంచుని ఉన్నాడు అన్న విషయాన్ని పట్టించుకోకుండా షాపులోని వస్తువులను ఒక్కొక్కటి ఎంచి వాటి రేట్లు అడుగుతూ షాపింగ్ మొదలుపెట్టారు వచ్చిన నలుగురు అమ్మాయిలు.

వాళ్ళ షాపింగ్ అవుతూఉండగా ప్రఫుల్ అంత దగ్గరనుంచి ఆమెను చూసే అవకాశం దొరికినందుకు సంతోషిస్తూ ఆమెవైపే దృష్టి నిలిపాడు.

అతన్ని గమనించినట్లు తెలియకుండా మేనేజ్ చేద్దామని చూసిన బెంగాలీ సుందరికి అతనిచూపులను లక్ష్యపెట్టకుండా ఉండలేకపోయింది.

చిరునవ్వుతో అతన్నిచూస్తూ, "న్యూ అడ్మిషన్?" అంది. అలా తనతో నేరుగా మాట్లాడుతుందని ఊహించని ప్రఫుల్‌కి కొంచెం తత్తరపాటు కలిగింది. కానీ వెంటనే సర్దుకుంటూ, "యస్, యస్" అన్నాడు ప్రఫుల్ తనుకూడా నవ్వుతూ.

"నేను మిమ్మల్ని ఉదయం చూశాను" అంది ఆమె ఇంగ్లీషులో.

"అవును. నేను కూడా. సారీ నాకు ఆ పాట గురించి ఏమీ తెలియదు" అన్నాడు ప్రఫుల్ తను కూడా ఇంగ్లీషులో సమాధానం ఇస్తూ.

"ఓ నేనే సారీ చెప్పాలి. మీరు కొత్తవాళ్ళని తెలుస్తూనే ఉంది. కానీ ఆ పాటకి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాలి అని అలా..." అంది ఆమె.

"ఇంతకీ ఏమిటీ ఆ పాటలోని విశేషం" అన్నాడు ప్రఫుల్.

"అదీ గురుదేవ్ ఠాగోర్ శాంతినికేతన్ గురించి రచించిన పాట. శాంతినికేతన్ మనందరిదీ అనీ, ఇక్కడి విషయాలను

ఎన్.డి.ఎకి వ్యతిరేకంగా మావోయిస్టులు, బిన్‌లాడెన్ మద్దతుదారులు ఏకమవుతున్నారు.

-గిరిరాజ్‌సింగ్, కేంద్రమంత్రి





యోగా ఏ ఒక్క మతానికీ చెందినది కాదు. దానికి మతం రంగు పులమొద్దు.

-పినరాయి విజయన్, కేరళ సి.ఎమ్.

గురించి చాలా ఇన్స్పైరింగ్‌గా రాశారు" అంది ఆమె.

"ఏది ఏమైనా మళ్ళీ మనం ఇలా కలుస్తామనుకోలేదు.

మిమ్మల్ని కలిసినందుకు చాలా సంతోషంగా ఉంది.

నా పేరు ప్రఫుల్" అన్నాడు.

"అలాగా. ఎందుకు అంత సంతోషం" అడిగింది ఆమె ఏమీ తెలియనట్లు.

"అదీ, అదీ... మీ పేరు" అన్నాడు ప్రఫుల్ ఆ ఇబ్బందికరమైన సంభాషణ నుంచి బయటపడటానికి.

"శర్మిష్ఠ" అంది ఆమె నోటిని సున్నాలా చుట్టి తన పేరుని పలుకుతూ.

లేత గులాబిరేకుల్లా ఉన్న ఆమె పెదవులను చూస్తూ తానొక భ్రమరం అయితే ఆ గులాబీరేకులపై వాలి ఆమె అధరామృతాన్ని పూదేనెలా సేవించేవాడిని కదా అనుకున్నాడు ప్రఫుల్.

"ఓహ్ చాలా బాగుంది మీ పేరు. శర్మిష్ఠ, దేవయాని క్యారెక్టర్లు మహాభారతంలో వస్తాయి కదూ" అన్నాడు ప్రఫుల్.

"ఏమో నాకు తెలియదు" నిజాయితీగా అంది శర్మిష్ఠ.

ఆమె మాట్లాడుతూ ఉంటే ఆమె విశాలమైన కళ్ళల్లో కనబడే వెన్నెలకాంతులు అతన్ని మైమరిపించాయి. "మీరు కూడా స్టూడెంటా?" అడిగాడు.

"అవును. నేను ఎకనామిక్స్‌లో గ్రాడ్యుయేషన్ చేస్తున్నాను" అంది.

"అలాగా నేను ఫైన్ ఆర్ట్స్‌లో పిజిలో జాయిన్ అయ్యాను. గ్రాడ్యుయేషన్ బెనారస్‌లో చేశాను" అన్నాడు.

"ఫైన్ ఆర్ట్స్? గుడ్! ఏం చేస్తారు?" అంది.

"పెయింటింగ్ అంటే ఒక ప్యాషన్!" అన్నాడు.

"అంత ఇష్టమా!" కొంటెగా అడిగింది.

"అవును" అన్నాడు, ఆమె తనపైన అంత ఇంట్రస్ట్ చూపిస్తున్నందుకు ఆనందిస్తూ.

"అయితే ఈసారి కలుసుకున్నప్పుడు మీ పెయింటింగ్స్ చూడాల్సిందే!

మా ఫ్రెండ్స్‌కి కూడా పెయింటింగ్ ఇష్టం. వాళ్ళను కూడా తీసుకురావచ్చా?" అడిగింది.

"తప్పకుండా. మరి ఎప్పుడు వస్తారు?" అన్నాడు ప్రఫుల్ ఆత్రంగా.

"మీకు హాస్టల్ రూమ్ దొరకలేదటగా!" అంది.

"మీకెలా తెలుసు?" అన్నాడు.

నవ్వేసి ఊరుకుంది. ఈలోగా ఆమె ఫ్రెండ్స్ షాపింగ్ ముగించుకుని ఆమెకోసం వెయిట్ చేస్తున్నారు. వాళ్ళవైపోసారి చూసి "ఓకే బై" అంది వెళ్ళడానికి సిద్ధపడుతూ.

"మళ్ళీ ఎప్పుడు కలుస్తారు?" అడిగాడు.

కాశ్మీర్ లోయలో సైనిక బలగాల కాల్పుల్లో ఉగ్రవాదులకన్నా సామాన్య పౌరులే ఎక్కువగా మరణిస్తున్నారు.
-గులామ్ నబీ ఆజాద్, కాంగ్రెస్ నేత





ఉగ్రవాదులకు నేటికీ పాకిస్తాన్ స్వర్గధామమే.
-నిక్కీ హేలీ, అమెరికా దౌత్యవేత్త

తన గుండెచప్పుడు తనకే వినబడేటంత గట్టిగా హృదయ కుహరంలో మోగుతోంది. ఆమె తనకు దూరంగా వెళ్ళిపోతుంది అన్న ఊహకే తట్టుకోలేనట్లయింది అతని మనసుకి.

"ఏమో ఎప్పుడో, ఎవరికి తెలుసు?" అంటూ నవ్వి వెళ్ళిపోయింది ఆమె.

ఆమె వెళ్ళినవైపే చూస్తూ ఉండిపోయాడు. కాసేపటికి తేరుకుని, తను సెలక్ట్ చేసుకున్న వస్తువులకు డబ్బు చెల్లించి బయటకు నడిచాడు.

అక్కడనుంచి ఇక ఎటూ వెళ్ళబుద్ధిగాక, తిన్నగా హోటల్‌వైపు నడిచాడు. ఆమె ఆలోచనలతో అతని మస్తిష్కం స్తబ్దుగా తయారయింది.

ఆమెకు సంబంధించిన ఆలోచన తప్ప మరో ఆలోచన అతని మనసు తీసుకోవడంలేదు.

అలాంటి మనఃస్థితి అంతకుముందెప్పుడూ అతనికి కలగడం అతను ఎరగడు.

షాపునుంచి కొంచెం దూరం వెళ్ళేవరకు శర్మిష్ఠ ఫ్రెండ్స్ పెద్దగా అల్లరి చేయలేదు కాని ప్రఫుల్ షాప్ నుంచి బయటపడి హోటల్‌వైపు వెళ్ళడం చూసిన తర్వాత గోల మొదలుపెట్టారు.

"హేయ్ శర్మిష్ఠా, ఏంటి విశేషం! ఆ అబ్బాయి అంత నచ్చాడా?" అంటూ అందరూ ఆమెను చుట్టుముట్టారు.

"ఆగండాగండి. కొత్తవాడు అని చూడకుండా పొద్దున్నే అలా కసురుకున్నాను అని అతనికి సారీ చెప్దామనుకున్నాను.

అనుకోకుండా కలిశాడు ఛాన్స్ ఉపయోగించుకున్నాను, అంతే! ఈ చిన్ని విషయానికి మీరు పెద్ద పెద్ద అర్థాలు ఏమీ తీయనక్కర్లేదు అనుకుంటా!" అని ఎదురుదాడి చేసింది శర్మిష్ఠ.

"చాలు చాలు నీ నటన! ఎంత డ్యాన్సర్ నైతేమాత్రం నీ బాడీ లాంగ్వేజ్ మాకు తెలియకపోతే కదా! ఇప్పుడు మా ముందు చేసేది నటన. ఇందాక ఆ అబ్బాయి ముందు నువ్వు ఎలా నుంచున్నావో ఎలా చూశావో, ఎలా మాట్లాడావో, మేము కనిపెట్టలేదు అనుకున్నావా?" అంది సోహిణి.

"హేయ్ మీరు చెప్పండి, అప్పుడు ఎలా ఉంది ఈ అమ్మాయి.

ఇప్పుడు ఏమీ తెలియనట్లు నటిస్తోంది. మీరు కూడా చూశారు కదా! అడగండే!" అంటూ ఇతర స్నేహితులను కూడా రెచ్చగొట్టింది.

"అవును అవును, మా అందరి గ్రూప్‌లో నువ్వే ఆఖరున లవ్‌లో పడ్డావు.

నువ్వు మాకు ట్రీట్ ఇవ్వాల్సివస్తుందని ఏమీ తెలియనట్లు డ్రామా చేస్తున్నావు?" అంది దేబ్‌జాణి అని పిలవబడే దేవయాని.

కిలకిలా నవ్వింది శర్మిష్ఠ. ఆమె స్నేహితురాళ్ళు కూడా ఆమెతోపాటు నవ్వారు. వారి నవ్వుల సంద



ఎంతటి నిబద్ధత

సర్కస్‌లో ట్రాపెజ్ ఆర్టిస్టులు ఏంచేస్తారో తెలుసుగా- తాళ్ళతో వేలాడుతూ స్టంట్స్ చేస్తుంటారు. ఎంతో ప్రాక్టీస్, శ్రమ వుంటే తప్ప ఇలా చెయ్యలేరు. ఇంతకూ విషయం ఏమిటంటే-

'భారత్' అనే సినిమాలో దిశాపటాని ట్రాపెజ్ ఆర్టిస్టు పాత్ర చేస్తున్నది. సదరు పాత్రకోసం ప్రతి రోజూ ఆరుగంటలపాటు తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నదట. ఏళ్ళ తరబడి ప్రాక్టీస్ వుంటే కాని చెయ్యలేని ఫీట్లు నెలలవ్యవధిలో దిశాపటానీ చేయడాన్ని చూసి, ఆమె నిబద్ధతకు దర్శకుడు విస్తుపోతున్నాడట!

డితో అక్కడ వెళ్తున్న వాళ్ళు కాసేపు ఆగి వారిని చూసి తాముకూడా ముసిముసిగా నవ్వుకుంటూ వెళ్ళారు. వాళ్ళ నవ్వు అంతగా అక్కడి వాతావరణాన్ని ఆహ్లాదపరిచింది.

"మీకు ట్రీట్ ఇవ్వాలంటే ఇస్తానుగానీ అది ప్రేమ గాని, దోమగాని కాదు" అంది తన నవ్వు ఆపు కుంటూ. కానీ ఆమె నవ్వు ఆమె కళ్ళల్లో మెరుస్తూనే ఉంది. నవ్వి నవ్వి ఆమె కళ్ళల్లో మరింతగా విప్పారాయి. ఆమె హాసపు జల్లు కళ్ళనుండి వర్షించింది. చేతి రుమాలుతో సుతారంగా వొత్తుకుంది.

స్నేహితురాళ్ళ ఛలోక్తులతో ఆమె మనసు ఆనందడోలికలలో ఊగిసలాడింది.

"సరే ముందు చిన్న ట్రీట్ తీసుకుందాం పదండే, తర్వాత అది ఒప్పుకున్నప్పుడు దీనికంటే పెద్ద ట్రీట్ డిమాండ్ చేద్దాం" అంది సోహిణి.

"ఏం కావాలి, చెప్పండి" అంది శర్మిష్ఠ.

ఆమె స్నేహితులు అటూ ఇటూ చూశారు.

రోడ్డుకి పక్కగా ఒక బండి ఉంది. దానిపై ఐస్‌క్రీమ్ యాడ్ చూడగానే, అందరూ కోరస్‌గా "ఐస్ క్రీమ్" అని అరిచారు.

"పదండి, అయితే" అంటూ అందరినీ తీసుకెళ్ళి వాళ్ళకి కావలసిన ఫ్లేవర్ ఉన్న ఐస్‌క్రీమ్‌లు కొని ఇచ్చింది. అందరూ ఐస్‌క్రీమ్‌లు తింటూ ఉండగా, దేవయాని మళ్ళీ శర్మిష్ఠను ఆటపట్టించడం మొదలుపెట్టింది.

"ఇప్పుడు ఈ చిన్నిట్రీట్‌తో సరిపెట్టేశామని సంబరపడకు. నువ్వు లవ్‌లోపడ్డ విషయం నాకు తెలుసులే" అంది కొంటెగా నవ్వుతూ.

"ఏయ్, ఎలా తెలుసు. నీ దగ్గర మాకు తెలియని సమాచారం ఏమైనా ఉందా ఏమిటి?" అనుమానంగా అడిగింది నందిని.

"అవును" అంది దేవయాని గంభీరంగా!

ఉలిక్కిపడింది శర్మిష్ఠ. కానీ వెంటనే ఆ ఉలికి పాటుని కప్పిపెట్టుకుని,

"ఊరికే బుకాయించకు" అంది.

"లేదు, నిజమే చెప్తున్నా" అంది దేవయాని.

వెంటనే అందరు అమ్మాయిలు దేవయాని చుట్టూ చేరి, "మాకుకూడా చెప్పు" అంటూ పట్టుబట్టారు.

"ఆ అబ్బాయికి హాస్టల్ రూమ్ దొరకలేదట, ఆ విషయం శర్మిష్ఠకు ఎలా తెలిసిందో మరి" అంది దేవయాని కళ్ళు తిప్పుతూ.

ఆ మాట వినగానే, శర్మిష్ఠ స్నేహితురాళ్ళకి ఒక విషయం ఎటువంటి సందేహాలకీ తావులేకుండా అర్థమయింది, తనకి ఆ అబ్బాయి విషయాలు తెలుసుకోవాలని బాగా ఆసక్తి ఉన్న విషయం.

అలా ఒకరి గురించి పర్సనల్ విషయాలు తెలుసుకోవాలి అనిపించిందంటే అది ప్రేమకాక మరేమిటి? అందుకే వాళ్ళంతా శర్మిష్ఠను నిలదీశారు.

"ఇప్పుడేం చెబుతావు. ఇక నువ్వు లవ్‌లో పడిన విషయం నువ్వు ఒప్పుకుని తీరాల్సిందే.

మాకు ట్రీట్ ఎప్పుడు ఇస్తావో కూడా డిసైడ్ చేసి చెప్పాల్సిందే" అన్నారు.

అటుగా చిన్నగ్రూప్‌గా వెళ్తున్న అబ్బాయిలు కొందరు ఒక పక్కగా ఆగి వాళ్ళ సంభాషణను ఆసక్తిగా గమనించసాగారు.

వారందరిలోనూ కాస్త పొడవుగా ఉన్న బిప్లవ్ కళ్ళు తీక్షణంగా శర్మిష్ఠవైపు చూస్తున్నాయి.

"చెప్పాల్సిందే, చెప్పాల్సిందే" అంటూ అల్లరి చేస్తున్న తన స్నేహితురాళ్ళను చిరుకోపంతో గదమాయించింది శర్మిష్ఠ "ఛుప్! ఏంటా అల్లరి. ఇది రోడ్డు తెలుసా?" అంటూ.

"అది సరే, నువ్వు ఒప్పుకో" అన్నారు వాళ్ళు ఆమె కోపానికి ఏమీ వెరవకుండా!

"చెప్పానుగా ఒకసారి కలిసి సారీ చెప్తామని, రాజ్‌దాని అడిగాను అతనిరూమ్‌గురించి.ఇంకా దొరక లేదని చెప్పాడు. అదికూడా పెద్ద విషయమేనా. ఇంకా పెద్దప్రూఫ్ తీసుకురండి అప్పుడు ఒప్పుకుంటాను" అనేసి మళ్ళీ వెన్నెల విరిసినట్లు నవ్వింది.

"సరేలే, ఎంతకాలం బుకాయిస్తావో మేమూ చూస్తాం. మా కళ్ళు కప్పగలవా?" అంటూ ఆమెతో పాటు నడక సాగించారు ఆమె స్నేహితురాళ్ళు.

వాళ్ళు తమను దాటుకునివెళ్ళేటప్పుడు ఏమాత్రం కదలకుండా అలాగే నిలబడ్డారు ఆ యువకులంతా. తమ మాటలు వాళ్ళకి వినిపించనంత దూరం వాళ్ళు వెళ్ళారు అని నమ్మకం చిక్కాక వాళ్ళల్లో వాళ్ళు మాట్లాడుకోవడం మొదలెట్టారు.

బిప్లవ్ మాత్రం శర్మిష్ఠ వెళ్ళిన వైపే చూస్తూ ఉండిపోయాడు.

"ఏంట్రా ఇది. ఎప్పటికైనా నిన్ను మాత్రమే లవ్ చేస్తుంది అనుకున్నాము మేమంతా. నీతో బాగానే మాట్లాడుతుంది కదా. నీపైన ఏమీ నెగెటివ్ ఒపీనియన్ కూడా లేదు.

మరెందుకు సడన్‌గా ఇలా. అంత తొందరగా ఎవరికీ పడదు కదా..."అంటూ ఏవేవో మాట్లాడిఅతన్ని శాంతింపచేయాలనిచూశారు అతని స్నేహితులు.

బిప్లవ్ మాత్రం ఉలుకుపలుకూ లేకుండా ఉండిపోయాడు. కొంచెంసేపటి తర్వాత జేబులోనుంచి సిగరెట్ తీసి వెలిగించి గట్టిగా ఆ పొగ పీల్చి కన్నులు మూసుకుని ఆ పొగను ఊపిరితిత్తులలో అలాగే ఉంచి కొంచెంసేపటికి కళ్ళు తెరిచాడు.

అతని కళ్ళు ఎర్రగా అయిపోయాయి, ఆ సిగరెట్ ఘాటు ఊపిరితిత్తులను ఒక ఊపు ఊపడంతో!

"ఇంతకీ ఎవడు వాడు?" అడిగాడు బిప్లవ్.

అతని ప్రశ్నకు మాకు తెలియదంటే మాకు తెలియదు అన్నారు అతని స్నేహితులు. ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

తమకు తెలియకుండా శర్మిష్ఠను లవ్‌లో పడేసిన వాడెవడు. హాస్టల్‌లో రూమ్ దొరకలేదు అంటే అర్థం న్యూ అడ్మిషన్ వాడా?

లేక ఇంతవరకు బయట ఉండి ఇప్పుడు హాస్టల్‌లో ఉండాలి అనుకునే స్టూడెంటా? వాడు ఎవరైనాగాని వాడిని కనిపెట్టి ముందు వాడికో వార్నింగ్ ఇవ్వాలి అనుకున్నారు మిత్రబృందం.

లేదంటే బిప్లవ్ ఊరుకోడు. వాడు ఊరుకోలేదంటే శాంతినికేతన్‌లో శాంతి కరువైపోతుంది.

"నీకెందుకు బిప్లవ్, రేపు ఉదయంకల్లా మేం వాడెవడో కనిపెట్టేస్తాం. ఈ పూటకి వదిలేద్దాం వాడిని" అన్నారు.

ఇంకా ఉంది



కడుపుబ్బరం

నేటి మన అధునాతన జీవనశైలివల్ల రోజురోజుకూ కడుపుబ్బరం, గ్యాస్ సమస్యలు పెరుగుతున్నాయి. ఎక్కువ పంచదార వున్న ఆహారం తినటం, ఎక్కువ సమయం కదలకుండా ఒకచోటే కూర్చుండిపోవడంవల్ల తిన్న ఆహారంలోని మాంసకృత్తులు అరగకపోవటం జరుగుతోంది.

దాంతో జీర్ణకోశం అంతా కూడా గజిబిజిగా తయారై ఇబ్బందిపెడుతోంది.

అటువంటి ఇబ్బందుల నుంచి బయటపడటానికి కొన్ని ఆహారాలు ఎంతో మనకు సహకరిస్తాయి.

వాటివల్ల కడుపుబ్బరంనుంచి, గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్ నుంచి మంచి ఉపశమనం లభిస్తుంది.

అల్లం :

అల్లం బ్యాక్టీరియాతో పోరాడుతుంది. సహజసిద్ధమైన యాంటీబయాటిక్ మన కడుపులో వుండి ఇబ్బంది కలిగించే చెడ్డ బ్యాక్టీరియాను బయటకు తోసివేస్తుంది. రోజూ క్రమంతప్పకుండా ఒక చిన్న అల్లంముక్క ఏదో రకంగా తింటూ వుంటే గ్యాస్ సమస్యలు తగ్గు ముఖంపడతాయి.

వెల్లుల్లి :

రోజూ ఇబ్బందిపెట్టే ఉబ్బరం, గ్యాస్‌సమస్యలను తగ్గించడంలో వెల్లుల్లి ఎంతో సహకరిస్తుంది. రోజూ కనీసం ఓ రెండురెబ్బల వెల్లుల్లి ఏదోరూపంలో తింటూవుంటే పొట్టలో ఉబ్బరం తగ్గుతుంది.

మషాలా దినుసులు :

భారతదేశంలో ప్రకృతిసహజంగా లభించే నల్లమిరియాలు, ధనియాలు, యాలక్కాయలు, తులసీ లాంటివాటిని ఆహారంలో రోజూ వినియోగిస్తుంటే మంచి రుచి వస్తుంది. ఆకలి పెరుగుతుంది.

కడుపులో ఇబ్బందులు తగ్గుతాయి. అంతేకాక జీర్ణకోశం చక్కగా పనిచేస్తుంది.

పెరుగు :

పెరుగులో మనకు విటమిన్ డి, క్యాల్షియమ్ మరియు ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. అంతేకాక ఇది మంచి 'ప్రోబయాటిక్' ఆహారం.

దానివల్ల కడుపులో వున్న చెడ్డ బ్యాక్టీరియా బయటకు పంపబడుతుంది. అరుగుదలకు సంబంధించే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ప్రతిరోజూ ఆహారంలో రెండు కప్పుల పెరుగు లేదా దానికి సమానంగా మజ్జిగను తీసుకోవాలి.



నిమ్మకాయ నీళ్ళు :

నిమ్మకాయలో వుండే సిట్రిక్‌ఆమ్లం కడుపులో వుండేగ్యాస్ట్రిక్‌ద్రవాలను ఉత్తేజితం చేస్తుంది. దానివల్ల అరుగుదల తేలికగా జరిగి ఉదర సమస్యలు తగ్గుతాయి.

సోంపు :


సోంపు జీర్ణకోశంలో పేరుకుపోయిన గ్యాస్‌ను బయటకు పంపటంలోనూ, దానిని సరిగ్గా పని చేయించటంలోనూ సహకరిస్తుంది. సోంపులోవుండే ఎనటోల్ ఫెంచోన్,ఎస్ట్రగోల్‌అనేమిశ్రమాలు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ స్పాస్ మోడిక్ లక్షణాలు కలిగివున్నాయి. వాటివల్ల జీర్ణ కోశశుద్ధిజరిగి, ఉబ్బరం, గ్యాస్‌సమస్యలు దూరమవుతాయి.



చామంతి టీ :

ఏదైనా పార్టీలోనో, పదిమంది మధ్యలోనో వున్నప్పుడు మననుంచి వచ్చే పులిత్రేనుపులు పదిమందిలో నగుబాటుకు గురిచేస్తాయి.

అలా జరగకుండా వుండాలి అంటే లంచ్ లేదా డిన్నర్‌కు ఒక గంటముందు ఒకటి లేదా రెండు కప్పుల చామంతి పూల టీ తాగాలి.



Courtesy : B+VE

బొప్పాయి :

బొప్పాయిలో అరుగుదలకు సహకరించే ఎంజైములు పుష్కలంగా లభిస్తాయి.

ఆ ఎంజైమ్లులు తిన్న ఆహారంలోవుండే అన్ని రకాల మాంసకృత్తులను చిన్న చిన్న భాగాలుగాచేసి అరుగుదలను తేలిక చేస్తాయి.

ప్రోటీను ఆహారాలు అరిగీ, అరగక జీర్ణకోశంలో వుండిపోవటంవల్లే గ్యాస్ సమస్యలు వస్తాయి. బొప్పాయివల్ల ఆ ఇబ్బంది తొలగిపోతుంది.

వారఫలం

జూలై 12 నుండి 18, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064

జీవితాన్ని ఆశావహ దృక్పథంతో గడపడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.



మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఈ వారమందు ప్రయత్న కార్యాలను పట్టుదలలతో సాగించాలి. స్నేహవర్గంచే ఒత్తిడులను ఎదుర్కోవలసిరావచ్చు. వృత్తి, ఉద్యోగ వర్గాలందు సాధారణ ఉత్సాహాలు కొనసాగుతాయి. ప్రయాణాలు ప్రయోజనాలను ఇచ్చేవిగా సాగుతాయి.సంతానమునకు వారివారి అవసరాలను తీర్చుటయేకాక, వారికై భవిష్యత్ కార్యాలను చేపట్టగలరు. గురు, శుక్ర, బుధ వారాలందు ముఖ్యమైన పనులను చేపట్టుకోండి.



వృషభం : కృత్తిక 2, 3, 4పా, రోహిణి, మృగశిర 1, 2పా. ఈ వారంలో మీరు నైపుణ్యత ప్రదర్శించగలిగినా తగిన గుర్తింపు పొందలేకపోతారు. కాని మీకై మీరు సంతృప్తినేర్పరచుకోగలరు. ఆర్థిక సర్దుబాట్లు జరుగుతాయి. చెల్లింపులను పూర్తిచేసుకోగలుగుతారు. వృత్తి, వ్యాపారాలు నిర్వహించుటకుముందు హనుమాన్ చాలీసా పఠించుట, ఆంజనేయుని దర్శించుట మేలు. శుక్ర, శని, ఆది వారాలు అనువైనవి.



మిథునం : మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా. ఈ వారమందు వృత్తి, ఉద్యోగ, వ్యాపారములందు మార్పుచేర్పులు వుంటాయి. అధికారులపట్ల అసహనాలు ప్రకటించు సూచనలున్నాయి. సంతానపు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించవలసిరావచ్చును. వాహన,యంత్రాల వాడకం విషయంలో రూల్స్‌కు ప్రాధాన్యతనిచ్చుకోండి. సుబ్రహ్మణ్యారాధనలు తప్పనిసరి చేయండి. గురు, ఆది, సోమ వారాలు అనువైనవి.



కర్కాటకం : పునర్వసు 4వపా, పుష్యమి, ఆశ్లేష. వీరికి ఆరోగ్యపరముగా కొంత జాగ్రత్తలు అవసరం. పేరుప్రఖ్యాతులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలందు ఆదనపు ప్రణాళికలను ఏర్పరచుకోగలరు. ప్రయాణాలందు తొందరపడకుండా వ్యవహరించుకోవాలి. స్థిరాస్తుల వ్యవహారాలను వాయిదా వేయుట మంచిది. ఈ రాశివారికి శుక్ర, శని, ఆది, బుధ వారాలు అనువైనవి.



సింహం : మఘ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1పా. ఈ వారం అన్నిటా మేలైన ఫలితములు పొందగలరు. సత్కాలం, పెద్దవైన టార్గెట్స్ సాధించుటకు వీలైన సమయం. ఆర్థికంగా కొంత ఒత్తిడిని ఎదుర్కోవల్సి వచ్చినా సర్దుబాటు చేసుకోగలుగుతారు. కుటుంబ వ్యక్తుల నుండి సహకారాలు పెరుగుతాయి. బృహస్పతి స్తోత్రం నిత్యం చేసుకోండి. ఈ రాశివారికి గురు, ఆది, సోమ వారములు అనువైనవి.



కన్య : ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా. ఈ వారంలో మానసిక ఉత్సాహాలు, మనోధైర్యములు కొనసాగుతాయి. ఉద్యోగాలందు,వృత్తులందు ప్రోత్సాహాలు లభించగలవు. సంతానంచే కొంత ఒత్తిడిని ఎదుర్కొంటారు. మనోభావాలను ప్రకటించుటలో కొంత జాగ్రత్తలు తీసుకోవాలి. భవిష్యత్ కార్యాలోచనలకై తగు ప్రణాళికా రచనలు చేయగలరు. నూతన పెట్టుబడులందు ఆచితూచి వ్యవహరించుకోండి. వీరికి శుక్ర, శని, ఆది, బుధ వారములు అనువైనవి.



తుల : చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. ఈ వారమందు నూతన పరిచయాలు కొన్ని ప్రలోభాలను ఏర్పరచు సూచనలున్నాయి. మీపై అభిమానం చూపేవారిని విస్మరించు సూచనలు కలవు. ఆర్థిక విషయాలందు, భాగస్వామిక వ్యవహారాలందు శ్రేయోభిలాషుల పాత్ర ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోండి. సంతానపు ప్రవర్తనలో మార్పులు మీకు ఆనందమునీయగలవు. వృత్తి, ఉద్యోగ విద్యార్థి వర్గంవారికి మనోధైర్యాలు సిద్ధించగలవు. శుక్ర, శని, ఆది, సోమ వారాలనువైనవి.



వృశ్చికం : విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. ఈ వారంలో ఆరోగ్య పరిరక్షణా చర్యలు తీసుకోండి.కుజస్తంభనచే విశేష ప్రయోజనాలు ఏర్పరచుకోగల అవకాశాలున్నాయి. గతంలో మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేసిన అంశాలను మధ్యేమార్గంగా పరిష్కరించుకొనేందుకు అవకాశాలేర్పడతాయి. స్థిరాస్తుల వ్యవహారాలలో అభివృద్ధినేర్పరచగలరు. ఉద్యోగావకాశాలు కొత్తవి ఏర్పడగలవు.సోమ, బుధ వారాల్లో ముఖ్యమైన పనుల్ని తలపెట్టుకోండి.



ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. ఈ వారంలో ఆరోగ్య పరిరక్షణా చర్యలు, దుందుడుకుతనము లేకుండా తగు జాగ్రత్తలు అవసరం. వృత్తి, ఉద్యోగాలందు పనిభారాలు పెరుగుటయేకాక ఆదాయాలు అంతంతమాత్రంగా ఉంటాయి. విద్యార్థులకు, నిరుద్యోగులకు ప్రోత్సాహాలు ఉంటాయి. ఆదిత్యారాధన తప్పనిసరి చేయండి. శుక్ర, శని, ఆది వారాలలో అన్నిటా ఆలోచనలు అవసరం.



మకరం : ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. గత వారంకంటే ఒకింత అనుకూలతలు పెరుగుతాయి. ఎదుటివారు గౌరవించుట, గుర్తించుటలేదను భావములు, మీకంటే కిందవారు, చిన్నవారు పెరుగుతున్నారనే భావాలు కొంత అలజడిని ఏర్పరచు సూచనలు ఉన్నాయి. అనుకొన్న పనులు పూర్తి కాగలవు. ఆర్థికంగా ఏ లోటూ ఉండదు. నవగ్రహారాధనలు చేసుకోండి. ఆది, సోమ, మంగళ వారాలలో అన్నిటా మెలకువలు అవసరం.



కుంభం : ధనిష్ఠ 3, 4వ పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. ఈ వారంలో వివాదాలను ఏర్పరచు నిర్ణయములకు దూరంగా ఉంటూ మీ ప్రయత్నములను ముమ్మరం చేసుకోండి. సంతానపు ప్రవర్తనలో లోపాలు గుర్తించి సరిదిద్దు ప్రయత్నాలు చేసుకోగలరు. పెద్ద మొత్తములతో వ్యవహారాలందు ఆచితూచి వ్యవహరించుకోండి. ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం. సుబ్రహ్మణ్యారాధన చేయండి. శుక్ర, శని, ఆది, సోమ వారాలు అనుకూలం.



మీనం : పూర్వాభాద్ర 4వపా, ఉత్తరాభాద్ర, రేవతి. అర్ధాష్టమ రవిచే ఆరోగ్యము విషయంలో కొంత ప్రతికూలతలుంటాయి. 'అచ్యుతానంత గోవిందాయ నమః' అనే నామాన్ని ఎక్కువసార్లు జపించుకోండి. లక్ష్యసాధన దిశగా సాగుతారు.వాహన, స్థిరాస్తుల వ్యవహారాలను చక్కదిద్దుకోగలరు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలందు మీ నిర్ణయాలలో వేచివుండు విధానాలకు ప్రాధాన్యతనీయండి.ఆది, సోమ, బుధ వారాలనువైనవి.

అంతా రాజకీయమే

ఘర్ వాపసీ

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని దాదాపుగా ప్రజలు మర్చిపోయారు. అయినా ఇంకా తమ మనుగడ ప్రదర్శించుకోవాలన్నది ఆ పార్టీ యత్నం.

ఏ పార్టీలోనూ చెల్లుబాటు కానివారు ఇంకా కాంగ్రెస్‌పార్టీలో మిగిలారు. హాయిగా నలభై రెండు లోక్‌సభ సీట్లలో బలంగా వున్న పార్టీ చేతులారా విభజన చట్టం తెచ్చి ధ్వంసం చేసుకుంది.

చివరికి ఇప్పుడు మనుగడకోసం 'నువ్వు వస్తావా! నువ్వు వస్తావా?' అని బతిమలాడుకుంటున్నది.

నాలుగేళ్ళుగా పార్టీకి దూరంగా వుంటున్న మాజీలను తిరిగి కాంగ్రెస్‌లోకి తెచ్చే 'ఘర్ వాపసీ' కార్యక్రమం చేపట్టింది. తొలిగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డికి స్వాగతం చెపుతోంది.

అయితే విభజన చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వాడు కిరణ్‌కుమార్‌రెడ్డి. కాబట్టి ఆయన్ని పార్టీలోకి తెచ్చినా రాష్ట్రంలో తిప్పితే పలు ప్రశ్నలు ఎదుర్కోవాల్సివస్తుందన్న భయం హైకమాండ్‌ది.

అందుకే పార్టీలోకి చేర్చుకుని మరో రాష్ట్రానికి ఇన్‌ఛార్జిగా పంపుతారు.

కిరణ్‌కుమార్ తర్వాత ఘర్ వాపసీకి ఒప్పుకునే వారెవరన్నది సందేహమే. మునిగే ఓడ ఎక్కేందుకు ఎవరూ ఇష్టపడరు... అటువంటిది మునిగి వున్న ఓడ ఎక్కమంటే ఎవరు ఎక్కుతారు చెప్పండి! ◆

మళ్లీ అతగాడే

రాజకీయ నేతలు ఒక పార్టీలోనుండి మరో పార్టీలోకి అతిసులభంగా గెంతులేస్తుంటారు. ధనమో, పదవో ఏదో ఒకటి ఆశించి వారు ఫిరాయింపులు చేస్తుంటారు. రాజకీయ నాయకులే కాదు ఇప్పుడు రాజకీయ సిద్ధాంతకర్తలు,రాజకీయ సలహాదారులదీ ఫిరాయింపు బాటే.

2014లో నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారం నడపటంద్వారా వార్తల్లోకి ఎక్కిన ప్రశాంత కిషోర్, ఆపై సంవత్సరంలో బి.జె.పికి వ్యతిరేకంగా బీహార్‌లో 'మహాఘట్ బంధన్'కి వ్యూహకర్త అయ్యాడు.

ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం అందుకుని యు.పిలో ఆ పార్టీకి సలహాలు అందించాడు. అక్కడ నుండి దక్షిణాదికి వచ్చి వై.కా.పాకి గెలుపు ఎత్తుగడలు నేర్పుతున్నాడు. పి.కెగా ప్రసిద్ధుడైన ఆ ప్రశాంత కిషోర్ ఎత్తుగడలమీద వై.ఎస్.జగన్ భారీ ఆశలు పెట్టుకుని పాదయాత్ర చేస్తున్నాడు.

ఇప్పుడు పి.కెకి బీహార్ నుండి కబురు వచ్చింది. నితీష్‌కుమార్‌కి సలహాదారుడిగా పిలుస్తున్నారు. అయితే బీహార్‌లో జె.డి.(యు) దగ్గర ఆగడని తిరిగి 2019 ఎన్నికలనాటికి నరేంద్రమోడీ ఎన్నికల ప్రచారం భుజానికెత్తుకోబోతున్నాడని వినికిడి. ◆

కక్కలేక మింగలేక

ఎన్నికల వేళ కె.సి.ఆర్‌కి కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. కాంగ్రెస్‌లోనుండి టి.ఆర్.ఎస్‌లోకి వచ్చిన డి.శ్రీనివాస్ నుండి తిరుగుబాటు మొదలైంది. నిజామాబాద్ జిల్లా రాజకీయాలు కె.సి.ఆర్. ముంగిట నిలిచాయి. నిజామాబాద్ జిల్లా నాది అనుకుంటుంది కె.సి.ఆర్. కూతురు కవిత.

తన ఎమ్.పి. స్థానాన్ని తన భర్తకి కట్టబెట్టి తాను అసెంబ్లీకి పోటీచేసి మంత్రి అవ్వాలన్నది కవిత ఆలోచన. అది జరగనిస్తే ఇక తన రాజకీయ మనుగడ ప్రశ్నార్థకమన్నది డి.శ్రీనివాస్ ఆలోచన. అందుకే ఒక కొడుకును బి.జె.పిలో చేర్చాడు. తన బి.సి. కార్డును, పాత కాంగ్రెస్ కనెక్షన్‌ని ఉపయోగించి కె.సి.ఆర్. ముద్దుల కూతురు కవితకి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడనేది ఫిర్యాదు.

ఒకవైపు బి.సి. వర్గాలను ఆకట్టుకునేందుకు కె.సి.ఆర్. చాలా కష్టపడుతున్నాడు. భాగ్యనగరంలో నాగేందర్‌ని వలలో వేసుకుని గులాబీ కండువా కప్పేసరికి ఇటు మరో బి.సి. నేత డి.శ్రీనివాస్ జారిపోతున్నాడు. డి.శ్రీనివాస్‌ని సస్పెండ్ చెయ్యలేడు అలాగని కూతురు కవిత డిమాండ్‌ని కాదనలేడు. అది కె.సి.ఆర్. ఇరకాటం. ◆

బయటకు రాని విషయం

జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఆ రాష్ట్ర హోమ్‌శాఖను తన చేతిలోకి తీసుకున్న తర్వాత కేంద్రంతో సహకరించటం ఆపేసింది.

నిఘావర్గాల సమాచారాన్ని ఢిల్లీకి ఇవ్వటం లేదు. సైనికదళాలమీద పోలీసు కేసులు పెట్టిస్తున్నది. పైగా బర్మాకి చెందిన రోహింగ్యా ముస్లిమ్‌లను కాశ్మీర్‌లోకి యథేచ్ఛగా అనుమతిస్తున్నది.

జమ్మూ, లడక్ ప్రాంతాలలో నలభై వేలమంది రోహింగ్యా ముస్లిమ్‌లు చొరబడ్డారు. వీరిలో ఉగ్రవాద వాసనలున్నవారున్నారు.జమ్మూ,లడక్‌లోని స్థానికుల మీద ఉగ్రవాద దాడులకు రోహింగ్యాలను వాడుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల భారతీయులు కాశ్మీర్‌లోకి అడుగుపెట్టనివ్వని ఆర్టికిల్ 370 నిబంధనలు.

కాని బర్మానుండి వచ్చిన రోహింగ్యా ముస్లిమ్‌లకు అనుమతినిస్తోంది మెహబూబా ముఫ్తీ.

ఇక ఇది ప్రమాదకరమైన అంశం కాబట్టి ఆమెను అధికారంలో నుండి తప్పించాల్సివచ్చింది. ◆

రాష్ట్రాలలో అవినీతి

కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వంమీద అవినీతి ఆరోపణలు లేవు. అంతమాత్రంచేత బి.జె.పి. ప్రభుత్వాలన్నీ ఆరోపణారహితంగా వున్నాయనలేం. ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ ఆ యా రాష్ట్రాలలోని అవినీతి అంశాలు వెలుగులోకి వస్తున్నాయి.

ఆ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వాలలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం కూడా వుంది. ఆ రాష్ట్రంలో అధికారంలో వుంది బి.జె.పి. గత పదిహేను సంవత్సరాలుగా. అందులో అధిక కాలం ముఖ్యమంత్రి పదవిలో వున్నాడు శివరాజ్‌సింగ్ చౌహాన్.

ఇదివరలో 'వ్యాపమ్' కుంభకోణం వెలుగు చూసింది.అన్ని రకాల అడ్మిషన్లు,ఉద్యోగాల పరీక్షలు, అభ్యర్థుల ఎంపిక చుట్టూ తిరిగిన కుంభకోణం అది. ఆ కుంభకోణం పూర్తిగా బయటకు రాకుండా గట్టిగా అదిమిపెట్టారు. కాని అంతమాత్రంచేత అది ప్రజలు మరచిపోలేదు. ఈలోగా మరికొన్ని భారీ కుంభకోణాలు బయటపడుతున్నాయి.

తాజాగా ఇ-టెండరింగ్‌లో వెయ్యికోట్ల కుంభకోణం జరిగిందన్నది ఆరోపణ. ఈ ఆరోపణలనుండి ఎన్నికలలోపు బయటపడతారా! అన్నది సందేహం.

వచ్చే ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లో బి.జె.పి ఓడిపోతే ఈ అవినీతే కారణమవుతుంది. ◆

కేరళ దాడులు

కేరళలో నూటికి నూరుశాతం అక్షరాస్యత వుంది. కాని సామాజిక అంశాలలో ముందున్న రాష్ట్రం. అటువంటి కేరళలో మహిళలకు రక్షణ కరువైంది. అసలు భారతదేశమే మహిళలకు భద్రత లేని దేశమైంది. అయితే కేరళలో మహిళలపై దాడులు మతపరంగా, అంతర్గతంగా జరుగుతున్నాయి.

ఇటీవలి కాలంలో కేరళలో క్రైస్తవ సన్యాసినులపై అత్యాచారాలు అధికమవుతున్నాయి. క్రైస్తవ మత బోధకులు అత్యాచారాలకు ఒడిగడుతున్నారు.

తాజాగా ఒక క్రైస్తవసన్యాసిని తనపై బిషప్ అత్యాచారం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అంతకుముందు ఒక మహిళ తానుచేసిన పాపాలను చర్చిపెద్దకు చెప్పుకుంది. దానిని 'కన్ఫెషన్' అంటారు. అది విని చెప్పినవారిని క్షమించి,మంచి మార్గం వైపుకు మళ్ళించాల్సిన మత పెద్దలు, ఆమె చేసిన పాపాన్ని ఆధారంచేసుకుని, మరోసారి మాతో అదే పాపం చెయ్యితప్పులేదంటూ అత్యాచారంచేశారు.

ఇలా ఒకదాని తర్వాత మరొకటి కేరళలో చర్చి పెద్దలు చేస్తున్న లైంగిక దాడుల వార్తలు బయటకు రావటం ఆ రాష్ట్రానికి అప్రదిష్ట అవుతోంది. ◆

దుబాయ్‌లో పుట్టి, పెరిగిన కేథరిన్ థ్రెసా ఐదేళ్ళక్రితం బెంగళూరు చేరింది. డిగ్రీ చదువుకోవడానికి వచ్చి, మోడలింగ్ చేస్తూ, అటు నుంచి చిత్రపరిశ్రమలో ప్రవేశించింది.ప్రతిసినిమా లోనూ ఇద్దరు హీరోయిన్లలో ఒకరిగా క్యూట్‌గా, హాట్‌గా ఒదిగిపోతున్నది. ఆమెతో ఇంటర్వ్యూ.

నటించాలన్నకోరిక మొదటినుంచీ ఉందా?

(నవ్వేస్తూ) పర్‌ఫార్మ్ చేయడమనేది నాకెప్పుడూ ఇష్టం. కాబట్టి నటన ప్రయత్నించాలని భావించాను. అలా గ్లామర్ పరిశ్రమలోకి వచ్చేశా. ముందుగా మూడు కన్నడ సినిమాలు, ఓ మలయాళ చిత్రం చేశాక 'చమ్మకఛలో'తో తెలుగులోకి వచ్చాను.

గ్లామరస్‌గా కనపడడమే ఇష్టమా?

(నవ్వేస్తూ) అవును. గ్లామర్‌డాల్ పాత్ర సరదాగా వుంటుంది. ఇది నాకు సులువుగా వుంటుంది కూడా. అయితే ఇతర రకాల పాత్రలూ ఇష్టమే.

కథ నచ్చితే ఓకే చెపుతా. అంతేకాని, అది ఫస్ట్ లీడా? సెకండ్ హీరోయినా? అని చూడను.

మీరు బాగా నాజూకు తేలారంటే మీ కామెంట్?

'సరైనోడు' సినిమా చేసినప్పుడు నేను ఎక్కువ బరువు వున్నాను. అప్పుడు డ్యాన్సులు చేయాలంటే చాలా ఇబ్బందిగా అనిపించింది.

దాంతో కావాలని బరువు తగ్గాను. ఇప్పుడు డ్యాన్సులు బాగా చెయ్యగలుగుతున్నాను.

థ్యాంక్స్ చెప్పి పంపేశా



సినిమాలు కాక ఇతర ఆసక్తులు లేవా?

అబ్బో! చాలా వున్నాయి. నా తల్లిదండ్రులు ప్రతిదాంట్లోనూ ప్రోత్సహించేవారు. ఐస్-స్కేటింగ్, పియానో, డిబేటింగ్, పాటలు పాడడం, డ్యాన్స్ చేయడంవంటి అనేకవాటిలో శిక్షణ తీసుకున్నాను.

తెలుగులో ఎక్కువ సినిమాలు చెయ్యలేకపోయానన్న అసంతృప్తి ఉందా?

ఉందనే చెప్పుకోవాలి. అవకాశాలు ఎక్కువఎందుకు రాలేదు అంటే స్పష్టమైన కారణాలు నేనూ చెప్పలేను. అనుకున్నస్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయానన్న బాధ అప్పుడప్పుడు కలుగుతుండే మాట నిజం.

మీరు రెండో హీరోయిన్ పాత్రలే చేశారనుకుంటా?

కేవలం అటువంటి పాత్రలే చేయాలని నేనేమీ ప్లాన్ చేసుకోలేదు. సదరు పాత్రకు నేను సరిపోతానని అనుకున్నప్పుడు నన్ను అడుగుతారు.





తమిళంలో బావున్నట్లుందేమో?

అక్కడ విభిన్న పాత్రల అవకాశాలు వస్తున్నాయి. అందువల్ల వాటిపై దృష్టి సారించాను.

మీకు డ్యాన్సులంటే ఇష్టమా?

బాగా ఇష్టం. చిన్నప్పటినుంచే డ్యాన్స్ నేర్చుకోవడంవల్ల ఎంత కష్టమైన స్టెప్ అయినాసరే కొద్దిపాటి ప్రాక్టీస్‌తో చెయ్యగలను.

ట్యూషన్ పెట్టుకుని తెలుగు నేర్చుకున్నారా?

అవునండి. ఉస్మానియా యూనివర్సిటీ లెక్చరర్ వద్ద ట్యూషన్ చెప్పించుకున్నాను. ఆయన తెలుగు చాలా బాగా నేర్పించారు.



ఆ అనుభవంతోనే 'గౌతమ్ నందా' సినిమాలో డబ్బింగ్ చెప్పారేమో?

నేను 'ఇద్దరమ్మాయిలు'తో, 'పైసా' సినిమాలు చేసే సమయంలోనే తెలుగు భాషపట్ల పట్టు సాధించగలిగాను. 'గౌతమ్ నందా'లో డబ్బింగ్ చెప్తాననగానే దర్శకుడు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

యూనిట్ సభ్యులతో తెలుగు మాట్లాడేదాన్ని. డబ్బింగ్ చెపుతున్నప్పుడు కూడా ఇంటిదగ్గర ప్రాక్టీస్



చేసుకువెళ్ళేదాన్ని. నా పాత్రకు నేనే డబ్బింగ్ చెప్పడం నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది.

మీ హీరోల గురించి చెప్పండి?

ఒక్కొక్కరిలో ఒక్కో ప్రత్యేకత వుంది. సినిమాల సంఖ్యలో,నటనలో నేను వారందరికంటే చాలా చిన్నదాన్ని. కాని, ఇవేమీ పట్టించుకోకుండా వాళ్ళందరూ నాకు బాగా సహకరించారు. ఎంతో మంచివాళ్ళు.

ప్రేమపట్ల మీ అభిప్రాయం ఏంటి?

చూడగానే కలిగేది ప్రేమంటే నమ్మను.అది కేవలం ఆకర్షణమాత్రమే. ఓ వ్యక్తితో జీవితాంతం వుండగలమన్న నమ్మకం కలగాలి. ఆ వ్యక్తితో జీవితం సంతోషంగా వుంటుందన్న భావం కలగాలి. ఇవన్నీ బైటకు చెప్పుకునేవి కావు. అంతర్గతంగా కలగాల్సినవి.

ఖాళీ సమయాల్లో ఏం చేస్తారు?

నేను చాలా బద్ధకస్తురాలినండి.ఖాళీ దొరికితే బయటకు వెళ్ళాలన్న ఆసక్తి అంతగా ఉండదు. ఇంట్లో కూర్చుని అమెరికన్ సీరియల్స్ చూస్తుంటాను. నా పెంపుడు కుక్కలతో ఆడుకుంటా.

తినడం ఇష్టంకాని, నేనైతే కిచెన్‌లోకి వెళ్ళను. ఇంట్లోనే నాకు బాగా ఇష్టమైన రకరకాల పదార్థాలు చేయించుకుని తింటుంటా.



మీపైన వచ్చే గాసిప్స్‌కు ఎలా స్పందిస్తారు?

అసలు స్పందించను. అవన్నీ అబద్ధాలే కదా. ఒకవేళ పుకార్లను నేను ఖండించినా పట్టించుకునే వాళ్ళు ఉండరు. వాటిలో నిజాలుంటే మాత్రం తప్పకుండా అంగీకరిస్తాను.


ఇప్పటిదాకా మీకెవరూ ప్రపోజ్ చెయ్యలేదా?

చాలామంది చేశారు. వాళ్ళకు సింపుల్‌గా థ్యాంక్స్ చెప్పి పంపేశా. అయినా నా పెళ్ళికి ఇంకా ఐదేళ్ళ టైముందిలెండి.

మీరు సినీరంగంలోకి వచ్చాక మర్చిపోలేని సంఘటన ఏదైనా ఉందా?

వ్యక్తిగత నష్టం. నా సోదరుడు లేడన్న విషయాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నాను. ఇంతకంటే మరువలేని సంఘటన ఏదీ లేదు అంటూ ముగించింది.

అయినపూరి సుజాత



Courtesy : MERY SAHELI

ఆహారంతో తలనొప్పి

మనుషులకు రకరకాల కారణాలవల్ల తలనొప్పులు వస్తుంటాయి. కొన్నిసార్లు మనం తాగే పానీయాలు, తినే ఆహారం కూడా తలనొప్పికి కారణమవుతాయి.

చాలా సమయంవరకు ఏమీ తినకుండా ఉండటంవల్ల కూడా తలనొప్పి వస్తుంది. కొన్నిరకాల ఆహారాలు తినటంవల్ల తలనొప్పి వచ్చేందుకు అవకాశాలుంటాయని చాలా పరిశోధనలలో నిర్ధారణ అయింది.

డార్క్ చాక్లెట్, నిల్వ వున్న ఛీజ్, ప్రాసెస్ చేసిన మాంసం మరియు ఆల్కాహాల్ లాంటివాటిని తినటంవల్ల తలనొప్పి వచ్చే అవకాశాలు పెరుగుతాయి. అలాగే మోనోసోడియం గ్లుటమెట్, నైట్రేట్స్ కలిగిన పదార్థాలు అలవాటుగా తీసుకోవడంవల్ల కూడా తలనొప్పులు వస్తాయి.

అలా అని ఒక పదార్థంవల్ల కొంతమందికి తలనొప్పి రావచ్చు. మిగిలిన వారికి రాకపోవచ్చు. కాకపోతే సాధారణంగా తలనొప్పికి కారణమయ్యే పదార్థాల గురించి తెలుసుకుందాం.

అమైన్స్ : హిస్టమైన్, టైరమైన్ మరియు ఫినైల్ ఇథైల్ మెయిన్ అనే బయోజెనిక్ ఎమైన్స్ కలిగిన పదార్థాలు కొంతమందిలో తలనొప్పులకు కారణమవుతాయి. టొమేటోలు, అవకాడోలు, పాలకూర చాలా ఎక్కువ పరిణామంలో హిస్టమైన్ మరియు టైరమైన్ కలిగివున్నాయి.

డార్క్ చాక్లెట్‌లో ఫినైల్ ఇథైలమైన్ ఉంది. బయోజెనిక్ ఎమైన్‌లు సాధారణంగా ఎమినో ఆమ్లాలను విభజించే బ్యాక్టీరియా ఎక్కువగా వుండే పదార్థాలలో లభిస్తాయి.

ఫెర్మెన్‌టేషన్ జరిగేటప్పుడో, పదార్థాలు ఎక్కువకాలం నిల్వ వున్నప్పుడో, పండిపోయినప్పుడో లేదా కుళ్ళిపోయినప్పుడో బ్యాక్టీరియాలు అమినో ఆమ్లాలను బాగా విభజిస్తాయి.

ఆల్కాహాల్ వుండే పానీయాలు ఫెర్మెంట్‌చేసిన కాయగూరలు,సలామి లాంటి ప్రాసెస్ చేసిన మాంసాలు,స్విస్ ఛీజ్ లాంటి నిల్వవున్న ఛీజ్, సోయా సాస్ అలాగే కొన్ని రకాలయిన చేపలు, (సరిగ్గా శుద్ధిచేయనివి) బయోజెనిక్ అమినో ఆమ్లాలను ఎక్కువగా కలిగివుంటాయి. చాలామందికి ఇవి తిన్నా ఎటువంటి ఇబ్బందీ రాదు.

వారి జీర్ణాశయంలో వున్న ఎంజైమ్‌లు ఈ ఆమ్లాలను కరిగించేస్తాయి. కొంతమందిలో ఎంజైములు తక్కువ వుండటంవల్ల వారికి తలనొప్పి వచ్చే అవకాశాలు పెరుగుతాయి.

మామూలు మనుషుల కంటే మైగ్రేన్‌తో బాధపడేవారిలో హిస్టమైన్ ఆమ్లాన్ని శోషణం చేయగలిగే ఎంజైములు తక్కువ వున్నాయి.

ఆల్కాహాల్ పానీయాలు : ఆల్కాహాల్ తాగటం వల్ల రక్తనాళాలు వ్యాకోచిస్తాయి. ఎప్పుడైతే మెదడులోని రక్తనాళాలు వ్యాకోచిస్తాయో, వాటిని చుట్టుకునివుండే నరాలు సాగుతాయి. దానివలన ఇన్‌ఫ్లమేషన్‌కు, నొప్పికి కారణమయ్యే రసాయనాలు విడుదల అవుతాయి.

ఆల్కాహాల్‌తో పాటు హిస్టమైన్ మరియు థైరమైన్ కలిగివుండే పులియబెట్టిన విస్కీ, బీర్, వైన్‌లాంటిపానీయాల వలన కూడా తలనొప్పి వస్తుంది.

ఎక్కువ శాతం పులియబెట్టిన పదార్థాలు, రక్తనాళాలను ఉబ్బేటట్టుగా చేస్తాయి. రెడ్‌వైన్‌లో కంటే వైట్‌వైన్‌లో సల్ఫైట్‌లు ఎక్కువఉంటాయి. టానిన్స్ లాంటి ఫెనోలిక్ ఫ్లేవనాయిడ్స్ రెడ్ వైన్‌లో వుండి తలనొప్పికి కారణమవుతాయి. అలాగే వైట్ వైన్‌లో కంటే రెడ్ వైన్‌లో 200 రెట్లు అధికంగా హిస్టమైన్ వుంటుంది.ఇదీ తలనొప్పికి కారణం.

గ్లుటెన్ : కొంతమందిలో వంశపారం పర్యంగా గ్లుటెన్ పడకపోవడం వుం టుంది.వారు గ్లుటెన్‌వున్న ఆహార పదార్థాలను పూర్తిగా దూరంపెట్టాలి.

గ్లుటెన్ ఒక ప్రొటీన్. గోధుమలలోను, బార్లీలోను, రై ధాన్యంలోనూ ఇది వుంటుంది.ఇలా జెనిటిక్‌గా ఇబ్బందిపడే మనుషుల్లో ప్రతి ఐదుగురిలో ఒకరికి తలనొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. దీని మీద జరిగే పరిశోధనలలో గ్లుటెన్ లేని ఆహారం తిన్నవారిలో 57 నుంచి 71 శాతం మందిలో తలనొప్పి రావడం తగ్గింది. కొంతమందికి గోధుమలు తింటే పడదు. దానివల్ల వాళ్ళకు తలనొప్పి వస్తూవుంటుంది.

కారణాలు : ఆహారం తినగానే వెంటనే తలనొప్పి రాదు. కొన్ని గంటల తర్వాత మొదలవుతుంది. కొన్ని సందర్భాలలో తరువాత రోజున తలనొప్పి రావచ్చు.అందుచేత తినే ఆహారంగురించిన డైరీరాసుకుంటూ వుండాలి.

డాక్టర్లు తలనొప్పి రావటానికి ఏవి కారణమవుతాయో గ్రహించి సరయిన సలహాలు ఇస్తారు.కొన్నిసార్లు ఆహారం వలనకాక, కండరాల ఒత్తిడి, డీహైడ్రేషన్,స్త్రీలలో ఋతుక్రమంలో మార్పుల వల్లకూడా తలనొప్పులు వస్తుంటాయి. డాక్టర్‌సలహా తీసుకోవటం మంచిది.

వదిలించుకునేదెలా? : ఆహారం వల్ల తలనొప్పులు వస్తున్నాయని తెలిసినప్పుడు వాటిని వదిలించుకోవడానికి, ఎందువల్ల వస్తున్నాయో తెల్సుకోవటానికి ఈక్రింది పనులు మనకు ఉపయోగపడతాయి.

తినే ఆహారం తాగే పానీయాలగురించిన వివరాలు ఎప్పటికప్పుడు డైరీలో రాసిపెట్టుకోవాలి. ఏ కంపెనీది, ఎంత పరిమాణంలో తీసుకున్నారు? లాంటివి రాసుకోవాలి.

అవి తినటంవల్ల ఆహారంలో కల్గిన ఇబ్బందులను, మార్పులను నోట్‌చేసుకోవాలి. అలా కొంతకాలం క్రమంతప్పక చేయడంవల్ల తలనొప్పికి కారణమైన ఆహారాన్ని గుర్తించగల్గుతాం.

ఆహార నిషేధం : పై పద్ధతిలో గుర్తించిన ఆహారాన్ని కనీసం నాలుగు వారాలపాటు పూర్తిగా తినకూడదు లేదా తాగకూడదు. ఆ తరువాత రోజుకో పదార్థాన్ని మళ్ళీ తినటం మొదలు పెట్టండి. తలనొప్పి వస్తుందో లేదో గమనించండి.

రక్తపరీక్షలు : కొంతమంది డాక్టర్లు మనం శరీరానికి ఏమి తింటే పడవో, రక్తపరీక్షల ద్వారా తెలుసుకోవచ్చని చెబుతారు. ఆ పరీక్షలలో ఏ పదార్థాలు పడవని తెలుస్తుందో వాటిని తినవద్దని సూచిస్తారు.

కానీ, ఈ విధానంవల్ల వచ్చేటువంటి ఫలితాలు పూర్తిస్థాయిలో నిర్ధారించబడలేదు. అలాగే, మీకు ఎలర్జీ కలిగించే ఏరకమైన ఆహారాన్నైనా,పానీయాన్నైనా తప్పనిసరిగా దూరం పెట్టాలి.

ఎవరేమనుకుంటే నాకేంటి



ఎవరేమనుకుంటే నాకేంటి కేర్‌నాట్ అన్నట్లు కొలువుదీరిందీ నవనాయిక. వస్త్రధారణలో ఎంత నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనపడుతుందో కూర్చున్న తీరూ అంతే. విశాలంగా పరుచుకుని కూర్చుని, చేతుల్ని స్వేచ్ఛగా జాలు వార్చేసింది. శిరోజాలూ అలాగే నిర్లక్ష్య పాదిలో దూరిపోయాయి. ఎర్రని పెద్దాలు, కాటుక కళ్ళు ఏవో ఊసులాడుతున్నాయి. అయినా సరే, స్టయిల్ అదిరిపోతూ, ఇదో ఫ్యాషన్ అన్నట్లు లేదూ...!

సీరియల్

మనిషిలో మనిషి


"తెలుసు. ఏం చేయమంటావ్... వింటేగా. ఆ పెంకిపిల్ల గురించి నీకు తెలీదా ఏమిటి? ఎక్కడయినా పెళ్ళయినతర్వాత నా మొగుడు నా సంసారమంటూ ఆడపిల్లలు వేరుపడిపోవడం చూస్తాం. నా కూతురు పెళ్ళిగాకుండానే 'నా బావ నా ఇల్లు' అంటూ వెళ్ళిపోయింది. ఏమయినా ఈ కాలం అమ్మాయిలకి ఇంత స్వార్థం ఉండకూడదురా. ఇంతకీ ఎప్పుడొస్తున్నావో చెప్పు?" అని అడిగారు రాజావారు.

"ఎలా రాను? పర్లాకిమిడి వస్తే హత్యానేరంకింద, ఎస్కేపైన నేరం కింద పోలీసులు అరెస్ట్ చేస్తారుగా" అన్నాడు కార్తికేయ.

"డామిట్. ఇంతకీ అసలు విషయం నీకు చెప్పనే లేదు కదూ. ఇప్పుడు నీమీద ఏ కేసూ లేదు. ఎందుకంటే అప్పుడు వర్మను, కృష్ణశాస్త్రిని కిరాతకంగా చంపిన హంతకులు ఇద్దరూ నన్నుకూడా చంపాలని చూశారు" అని చెప్పారు రాజావారు.

"ఓ మైగాడ్.... మిమ్మల్ని... మిమ్మల్ని కూడా చంపబోయారా" అన్నాడు కార్తికేయ.

"అవును. కోటలో నక్కి గన్‌తో షూట్ చేశారు. అదృష్టంకొద్దీ తప్పించుకున్నాను. వాళ్ళిద్దర్నీ మిలటరీ



E-mail: Suryadevaranovelist@gmail.com

బంధించి పోలీసులకు అప్పగించింది... గత నేరాలను వాళ్లు ఒప్పుకున్నారు. దాంతో ఇప్పుడు నీమీద ఎలాంటి కేసూ లేదు. నేరుగా ప్యాలెస్‌కు వచ్చెయ్" అన్నారు.

"వాళ్ళని పంపించిందికూడా స్వామీజీయేనా?"

"ఆ నీచుడి పేరు వాళ్ళు బయటపెట్టలేదు. కాని అది ఖచ్చితంగా వాడి పనే... నేను పోతే ఆలనా పాలనా చూసేవాళ్ళు లేక సంజనా త్వరగా చనిపోతుందన్న ప్లాన్‌తో వాళ్ళని పంపించివుంటాడు" అని చెప్పాడు రాజావారు.

"స్వామీజీకి టైమ్ దగ్గరపడింది మావయ్యా. వాడి సంగతి కూడా చూస్తా. అలాంటి నీచుడికి బ్రతికే అర్హత లేదు" అన్నాడు కార్తికేయ.

"అవును. వాడిని ఏదోకటి చేయకపోతే మరో ప్రయత్నం చేస్తాడు. ఇంతకీ ఎప్పుడు బయులుదేరుతున్నావ్?" అని అడిగాడు రాజావారు.

"వచ్చేస్తాను. కాసేపట్లో బయలుదేరుతున్నాను. అయితే సంజూకి ఈ విషయం ఫోన్ చేసి మీరు చెప్పొద్దు. నేరుగా ఇంటికి వెళ్ళి సంజూను చూస్తాను. ఇద్దరం కలిసే ప్యాలెస్‌కు వస్తాం"

సూర్యదేవర రామ్మోహనరావు





35 జరిగిన కథ

కచ్ ప్రాంతానికి వచ్చి అక్కడ మిగతా కొంగలతో విశ్రాంతి తీసుకుంటున్న బక రూపుడు కార్తికేయను ఓ గ్రామవాసి తన నాటు తుపాకితో షూట్ చేస్తాడు.

తుపాకీ బారెల్ నుండి వచ్చిన ఓ సీసపు రవ్వ కొంగ రూపంలో ఉన్న కార్తికేయ రెక్కకు తగులుతుంది. గాయపడ్డ రెక్కతో ద్వారకా నగరానికి చేరి సోమనాథ దేవాలయంలో పడి పోతాడు. ఆ దేవాలయంలో ఉన్న ఓ డాక్టరు ఆ కొంగకు ప్రథమ చికిత్స చేస్తాడు.

కోలుకున్న కార్తికేయ ఎగురుకుంటూ చోటా రామ్‌పూర్‌వద్ద ఉన్న మణిసిద్ధుని గుహ లోకి ప్రవేశించి ఆయన ఆజ్ఞమేర తన నిజ శరీరంలోకి ప్రవేశిస్తాడు కార్తికేయ.

మణిసిద్ధులవారి ఆశీర్వచనాలు అందుకుని తన జీప్‌లో బయల్దేరతాడు. సంజనా ప్రస్తుతం ఇంటివద్దనే ఉందని ఫోన్‌లో కార్తికేయకు చెబు తారు రాజావారు. ఇక చదవండి.

"సరిసరి. చాలా సంతోషంగా ఉంది. త్వరగా బయలుదేరు" అంటూ అవతల లైన్ కట్ చేశారు రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్.

ఆయనతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నాక కార్తికేయ మనసు నెమ్మదించింది. ఉత్సాహంగా హోటల్ గదికి చేరుకున్నాడు.

అప్పటికింకా ఫోన్ ఛార్జింగ్‌లోనే ఉంది. దాన్నలాగే స్విచ్ఛాఫ్‌లో ఉంచాడు. రూమ్ సర్వీస్‌ను పిలిచి భోజనం గదిలోకే పట్రమ్మని ఆర్డర్ చేసి సోఫాలో రిలాక్స్ అవుతూ యథాలాపంగా టీవీ ఆన్‌చేశాడు.

ఇన్నిరోజులూ తన వెనకాల ఏం జరిగిందో దేశ కాల పరిస్థితులు ఏమిటో ఏవీ కార్తికేయకు తెలీదు. న్యూస్ ఛానల్స్ తిరగేస్తుంటే ఒక ఛానల్‌మీద చూపు నిలిచిపోయింది. అది ఒరియా ఛానల్.

అది న్యూస్ టైమ్ కాదు గాబట్టి అంతవరకు ఒక చర్చా కార్యక్రమం జరుగుతోంది. అదికూడా అప్పుడే ఆరంభమైంది. చర్చలో టీవీ యాంకర్‌తోపాటు ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జి, ఒక ప్రొఫెసరు, ఒక హేతువాది అయిన డాక్టరు, ఒక పండితుడు ఇలా మొత్తం అయిదుగురు పాల్గొంటున్న చర్చావేదిక.

చర్చా విషయం ఏమంటే- పరకాయప్రవేశ విద్య అనేది నిజంగా ఉందా? అష్టసిద్ధులున్నాయా లేదా? వెరీ ఇంట్రెస్టింగ్.

అక్కడ వున్నది సామాన్యులు కాదు. ఆ యా రంగాల్లో నిష్ణాతులు. వాళ్ళు ఏం చెపుతారో వినా లనే కుతూహలంకొద్దీ టీవీచూస్తూ కూర్చున్నాడు కార్తికేయ. టీవీ యాంకర్ విషయ పరిచయంతోపాటు ఆహూతుల్ని పరిచయం చేస్తున్నాడు.

"ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు మా ఛానల్ తరఫున ప్రేక్షకుల తరఫున కూడా మీకు

పారితోషికం పెంచింది

'పంతం'తో మరోసారి క్రేజ్ పెంచేసుకుంటున్నది మెహరీన్ కౌర్. ఇప్పటికే వరుస అవకాశాల మెరుపులు అద్దుకున్న మెహరీన్ ఈ సినిమాతో భారీగా పారితోషికాన్నీ పెంచేసిందన్నది వినికిడి.

డెబ్బైలక్షల రూపాయలు ఇస్తేనే కొత్త సినిమాకు సంతకం అంటున్నదట. ఇప్పటిదాకా అరకోటికి అంగీకరించిన మెహరీన్ ఇకపై ఈ రెమ్యునరేషన్‌కు 'నో' చెపుతున్నదని అంటున్నారు.

కళ్యాణ్‌రామ్ హీరోగా నటించబోయే చిత్రానికి ఈమేరకు డిమాండ్ చెయ్యడంతో నిర్మాతలు సరేననక తప్పలేదు. తమిళంలోనూ ఈ పిల్లకు అవకాశాలు బావున్నాయి. మరి డిమాండ్ ఉన్నప్పుడు అవకాశాన్ని వాడుకోవాలి కదా!



మా కృతజ్ఞతలు ముందుగా తెలియజేసుకుంటున్నాము. టాపిక్ ఏమిటో మీకు తెలుసు.

మీరేం చెబుతారో వినాలని మాతోపాటు మా ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మనం విషయంలోకి వెళ్ళేముందు అసలు ఈ టాపిక్‌మీదే చర్చ ఎందుకు అవసరమయిందో వివరించాలి. అంతా గాకపోయినా కొంతమందయినా అనుకోవచ్చు.

ఇలాంటి కార్యక్రమం దేనికి...? ఎవరికన్నా ఉపయోగం ఉందా ఏమన్నానా అని.

కాని సంఘటనలు జరిగాయిగాబట్టి ఇలా చర్చించవలసిన అవసరం ఏర్పడింది.

మనలో చాలామందికి తెల్సు. మూడు మాసాలకుపైగా ఈ టాపిక్ చర్చకొస్తూనే వుంది. మన దేశంలోనే కాదు అమెరికా, యూరప్, ఆసియా దేశాలంతటా ఏదోకచోట జరుగుతున్న చర్చ.

ఎందుకంటే సంచలనం కలిగించిన సంఘటనలు అలాంటివి. నమ్మజాలని వింతలు. అందుకే ఇలా మేధావుల మధ్య చర్చ అవసరమైంది. ఈ ఆధునికయుగంలో మాయలు మంత్రాలు లేవు అనుకొంటున్న సమయంలో సడెన్‌గా పరకాయ ప్రవేశమనే టాపిక్ తెరమీదికొచ్చింది. ఇది ఎంతవరకు నిజం. తెల్సుకోవలసిన అవసరమెంతైనా ఉంది.

మహిళలకు క్యాబ్‌లు ఎంతమాత్రం సురక్షితం కాదు. క్యాబ్‌ల సెంట్రల్ లాకింగ్ తొలగించాలి.

-మేనకాగాంధీ, కేంద్రమంత్రి



మేధోపరంగా ఎంతో సాధించామనుకొంటున్నవాళ్ళు కూడా నివ్వెరపోయే వింతలు జరిగాయి. దీని అంతటికీ మూలకారకుడు ఢిల్లీకి చెందిన సాదూభాయ్ అనే డ్రగ్ మాఫియా డాన్. ముందుగా కొన్ని వీడియో క్లిప్పింగ్స్ చూడబోతున్నాం. అవి చూసిన తర్వాత చర్చ ప్రారంభించవచ్చు" అంటూ వివరించాడు యాంకర్.



నరేంద్రమోడీని గద్దె దించేందుకు భావసారూప్యత వున్న పార్టీలు కలిస్తే తప్పేముంది.

-ఆనంద్ శర్మ, కాంగ్రెస్ నేత

అటు తిరిగి ఇటు తిరిగి- టాపిక్ సాదూభాయ్‌మీదికి రావటంతో విస్తుపోతూ సోఫాలో నిటారుగా కూర్చున్నాడు కార్తికేయ. టీవీలో వెంటవెంటనే వస్తున్న క్లిప్పింగ్స్ చూస్తుంటే మతిపోతోంది. గాంధీ ఆస్పత్రి మార్చురీ, ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో సాదూభాయ్.

గాంధీ ఆస్పత్రివద్ద నిరాహారదీక్ష చేస్తున్న సుదీప, ఆమె నిరాహారదీక్షను భగ్నం చేస్తున్న పోలీసుల లాఠీ ఛార్జీ, కొలంబియా అడవుల్లో మెషీన్‌గన్‌తో చింపాంజీ వీరవిహారం... అవన్నీ చూస్తూ తనను తాను మర్చిపోయాడు కార్తికేయ... మర్చిపోవాలని చూస్తున్న సుదీప జ్ఞాపకాలను తిరిగి కళ్ళముందుకు తెచ్చింది టీవీ. అసలు తను చింపాంజీగా ఉండగా వీడియో తీసిన సంగతే తెలీదు.

బహుశా అక్కడ ఆ సమయంలో హెలికాప్టర్‌లో వచ్చినవాళ్ళు తీసుండాలి. కార్తికేయ ఆలోచనలను చెదరగొడుతూ రూమ్ సర్వీస్ కుర్రాళ్ళిద్దరు ఆర్డర్ చేసిన భోజనం ఐటమ్స్‌తో ట్రాలీ తోసుకుంటూ గదిలోకొచ్చారు. టీవీలో చింపాంజీని చూడగానే ఒకడు కార్తికేయను ఉత్సాహంగా తిలకించాడు.

"సార్! మీరు కూడా మా చింపాంజీ ఫ్యాన్స్ అసోసియేషన్ మెంబరా?" అనడిగాడు.

నివ్వెరపోయి చూశాడు కార్తికేయ.

"వ్వాట్? చింపాంజీ ఫ్యాన్స్ అసోసియేషనా. అది ఎక్కడుంది?" అనడిగాడు.

విచిత్రంగా చూశాడు రూమ్ సర్వీస్‌బోయ్.

"ఏంటి సార్. ఏ గ్రహంనుంచి వచ్చారు మీరు? మీకు విషయమే తెలిసినట్టులేదే. ఒక్క టీవీఛానల్స్ ఏంటి. ఇంటర్నెట్, యూ ట్యూబ్, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్, సెల్‌ఫోన్‌లు ఇలా ఎక్కడచూసినా కూడా మీకు చింపాంజీ వీరుడే దర్శనమిస్తాడు.

యూత్ దానికి దాసోహమయిపోయింది సార్. అందుకే ప్రపంచవ్యాప్తంగా దానికి అభిమానులు, అభిమానసంఘాలూ ఏర్పడ్డాయి. ఒక మూగప్రాణి చింపాంజీ వీరోచితంగా పోరాడి మానవాళికి శాపంలా మారిన డ్రగ్స్ మాఫియామీద తిరగబడింది.

కొలంబియా డ్రగ్ మాఫియాకింగ్ పాబ్లో ఎస్కోబార్ మాఫియా సామ్రాజ్యాన్ని కూల్చేసింది. అందుకే ఆ చింపాంజీ మాకు ఆదర్శమయింది. అందుకే చింపాంజీ ఫ్యాన్స్ అసోసియేషన్‌లు వెలిశాయి.

డ్రగ్స్‌మీద తిరుగుబాటు మా ఎజెండా. సీక్రెట్‌గా సాగుతున్న మాదకద్రవ్యాల వ్యాపారంమీద తిరుగుబాటు. డ్రగ్స్ అమ్మేవాళ్ళుగాని, కొనేవాళ్ళుగాని, వినియోగిస్తున్నవాళ్ళుగాని ఎక్కడ కన్పించినా మా అసోసియేషన్‌వాళ్ళు దాడిచేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగిస్తాం. మేం బరిలోకి దిగాక మా ఊళ్ళోనే కాదు, ఏ ఊళ్ళోనూ డ్రగ్స్ లభించటంలేదు సార్. పరిస్థితి చాలావరకు కంట్రోల్లోకి వచ్చింది" అంటూ అతను ఆవేశంగా వివరిస్తుంటే నిజంగానే విభ్రాంతి చెందాడు కార్తికేయ.

తను చేసిన పని ఇంతమందికి స్ఫూర్తిని ఇచ్చి కార్యోన్ముఖుల్ని చేసిందంటే నమ్మలేకపోతున్నాడు. 'అసలు ఆ చింపాంజీలో ఉంది నేనేరా బాబూ' అంటే నమ్ముతారా. తనను ఓ పిచ్చోడిలా చూస్తారు. అదే తమాషా.

"వెరీగుడ్. చింపాంజీ స్ఫూర్తితో మీరింత మంచి పనులు చేస్తున్నందుకు మిమ్మల్ని,మీ అసోసియేషన్‌ని అభినందించాలి. ఇక మీరెళ్ళండి.

భోంచేశాక పిలుస్తాను" అంటూ వాళ్ళని పంపించేశాడు కార్తికేయ.

టీవీలో చర్చా వేదిక కార్యక్రమం హాట్ హాట్‌గా సాగుతోంది.

అనుభవానికి రానిదే మనిషి దేన్నీ నమ్మడు. కోర్టుకూడా అంతే. సాక్ష్యాలు ఆధారాలు లేకుండా తీర్పుచెప్పదు.

కాబట్టి రిటైర్డ్ హైకోర్టు జడ్జి గారి వాదన ఆ పంథాలోనే సాగుతోంది. ఇక హేతువాది అయిన డాక్టరు తీరువేరు. 'అసలు దేవుడే లేడు.భూతాలు దయ్యాలు అభూతకల్పన' అంటూంటే- 'ఈ పరకాయప్రవేశ విద్య ఎక్కడుందండీ. ఉంటే చూపించండి.

లోకంలో అప్పుడప్పుడూ కొన్ని వింతలు జరుగుతూంటాయి. వాటికి ఏవో పేరుపెట్టి రచ్చ చేయటం సరికాదు' అంటూ అడ్డంగా వాదించేస్తున్నాడు. ఇక ప్రొఫెసర్-

ఆయనది గోడమీది పిల్లివాటంగా ఉంది. ఉన్నాయనుకునేవాళ్ళకి ఉన్నాయి. లేవు అనుకునేవాళ్ళకి లేవు. మనకు తెలియనంతమాత్రాన లేవనుకోవటం అవివేకం. దేన్నీ కొట్టిపారేయలేం అంటూ తటస్థంగా వాదిస్తున్నాడు ఆయన.

అష్టసిద్ధులు పరకాయప్రవేశ విద్యలు ఖచ్చితంగా వున్నాయంటూ అక్కడ బల్లగుద్ది వాదిస్తోంది వేద వేదాంగాలు తెలిసిన పండితుడు ఒక్కడే.

"ఇక్కడ మీకు ఓ విషయం చెప్పాలి. నిప్పు లేందే పొగ రాదంటారు. అలాగే ఉంది గాబట్టే దీన్ని పరకాయప్రవేశ విద్య అన్నారు. ఎవరు నమ్మినా నమ్మకపోయినా ఇది నిజం.

అయితే ఒక్కటి ఆలోచించాలి. సాదూభాయ్ ఎవరు? ఒక మాఫియా డాన్. నీచుడు దుర్మార్గుడు, నీచస్వభావి. అలాంటి ఒక దుష్టుడికి ఏ నిష్ఠా లేని వాడికి పరకాయప్రవేశవిద్య తెలిసుంటుందంటే ఎలా నమ్మటం? నా అభిప్రాయంలో ఇక్కడ జరిగింది వేరు. సాదూభాయ్ అరెస్ట్ అవడానికి ముందే ఎప్పుడో ఎక్కడో అతను మరణించాడు.

అతడి శరీరంలోకి ఏదో ప్రయోజనాన్ని ఆశించి ఎవరో పరకాయప్రవేశం చేసున్నారు అనుకుంటే- అప్పుడు మనం అనుకుంటున్నట్టు ఈ జరిగిందంతా సాధ్యమే. తనదిగాని శరీరంగాబట్టే కాల్పుల్లో తన శరీరం ఛిద్రమైనా తను తిరిగి చనిపోయిన చింపాంజీలో ప్రవేశించి తను ఆశించిన లక్ష్యాన్ని పూర్తిచేశాడు. ఇలాగే జరిగివుంటుందన్నది నా అభిప్రాయం" అంటూ వివరిస్తూంటే-

టీవీ యాంకర్ కుతూహలంగా చూస్తూ "అంటే ఆ అజ్ఞాత వ్యక్తి ఇంకా చింపాంజీ శరీరంలోనే ఉండి కొలంబియా అడవుల్లో సంచరిస్తున్నాడంటారా?" అని అడిగాడు.

"ఏమో... సంచరిస్తున్నాడో లేక దాన్నికూడా వదిలి తన నిజశరీరంలోకి చేరుకున్నాడో ఎవరికి తెలుసు" అంటూ నవ్వాడు పండితుడు.

టీవీ వీక్షిస్తున్న కార్తికేయకు అనిపించింది, అక్కడున్నవాళ్ళలో జరిగిందానికి దగ్గరగా ఊహించగలిగిన వ్యక్తి పండితుడు ఒక్కడేనని. తను పరకాయప్రవేశ విద్యను నిరూపించగలడు. కాని దానివల్ల ఎవరికీ ఏ ప్రయోజనమూ లేదు. ఆపైన ఈ విద్యను అత్యంత రహస్యంగానే ఉంచమని గురుదేవుడు మణిసిద్ధుల వారి ఆనతి. కాబట్టి ఇక ఆ చర్చావేదిక కార్యక్రమం చూడ్డం ఇష్టంలేక టీవీ ఆఫ్‌చేశాడు కార్తికేయ.

కాసేపు కళ్ళుమూసుకొని సోఫాకు జేరబడ్డాడు. అనూహ్యంగా కళ్ళముందు సుదీప మెదిలింది. సాదూభాయ్ ఇక లేడన్న సంగతి ఈపాటికి ఆమెకు తెలిసిపోయే ఉంటుంది. పాపం జంటబాసిన పక్షిలా ఇప్పుడెంత బాధపడుతుందో ఎలా ఉందోగదా.

విచిత్రం ఏమంటే ఆమె తనకు తెలుసు. కాని తను ఆమెకు తెలీదు.ఎదురుగా వెళ్ళినా గుర్తించలేదు. ఏది ఏమయినా మాటిచ్చాడు గాబట్టి ఓసారి పరామర్శించిరావటం మంచిదనిపిస్తోంది.

బలవంతంగా సుదీప ఆలోచనల్ని పక్కకుపెట్టి లేచాడు. ఇక ఆలస్యం చేయకుండా త్వరగా భోజనం చేశాడు. రూమ్ వెకేట్ చేసి కిందికొచ్చాడు.

హోటల్లో బిల్లు పే చేసి జీప్‌లో పర్లాకిమిడికి బయలుదేరాడు. చివరంటా లాగి వదిలిన బాణంలా శరవేగంతో హైవేలో దూసుకు పోసాగింది జీప్.

పర్లాకిమిడి వీధులలోకి జీప్ ఎంటరయ్యేసరికి సాయంత్రము ఐదుగంటలు దాటుతోంది సమయం... దారిలో ఉండగానే ఆకాశం మారింది. మబ్బులు పట్టి ఒక జడివాన కురిసి వెలిసింది.

అయినా చినుకు చినుకు ఒళ్ళుతడిసే జల్లు రాలుతూనే ఉంది. వాతావరణం చల్లబడింది. తమ వీధి సమీపించేకొద్దీ కార్తికేయలో ఆత్రుత అధికమిస్తోంది. ఎప్పుడు ఇంటికెళ్తానా ఎప్పుడు సంజనాను చూస్తానా అని ఒకటే ఆరాటంగా ఉంది.

ఒకటి కాదు, రెండు కాదు మూడుమాసాలపైగా ఎడబాటు. సంజనా తనవద్ద జాబ్‌లో చేరినప్పట్నుంచి ఇంత ఎడబాటు ఎప్పుడూ అనుభవించలేదు.

అదీ మృత్యుకోరల్లోంచి బయటపడిన సంజనాను



జి.ఎస్.టి. అనేది దేశంలోని రెండో అతిపెద్ద పన్ను సంస్కరణ. వ్యాట్ స్ఫూర్తితో కేంద్రం జి.ఎస్.టి. తెచ్చింది.

-యనమల రామకృష్ణుడు, ఏ.పి. మంత్రి



ప్రజలు పెట్టుకున్న అత్యున్నత ఆశలను, నైతిక విలువలను చేరుకోవటంలో బ్యాంక్‌లు విఫలమయ్యాయి.

-పీయూష్ గోయల్, కేంద్రమంత్రి

ఎనిమిది ఆడిషన్లు

బెంగాలీ తార దర్శనబనిక్ తెలుగు పరిశ్రమలోకి రావడానికి బోలెడన్ని ఆడిషన్‌లు చేయాల్సి వచ్చింది. ఇన్ని పూర్తిచేసుకుని 'ఆటగాళ్ళు' చిత్రంతో టాలీవుడ్ అరంగేట్రం చేసింది.

"డైలాగ్స్ డెలివరీ, డిక్షన్, ఎక్స్‌ప్రెషన్లు, రూపం తదితరాలకు సంబంధించి ఎనిమిది రౌండ్లు ఆడిషన్ చేశారు. ఏదైతేనేం తెలుగు సినిమాలో నటించగలగడం గొప్ప అనుభూతిని ఇస్తున్నది" అంటున్న నటిగా మారిన ఈ మోడల్ కొన్ని బెంగాలీ సినిమాలు చేసింది. ఆరు ప్రాజెక్టులకు సంతకాలు చేసింది.



కథ కథ కథ
కథల పోటీ ఫలితాలు

శరీరం ఎంతో ముఖ్యం. ఆ శరీరంలోని ఆర్గాన్స్ మరీ ముఖ్యం. ఐతే ఏ ఆర్గాన్‌కి సంబంధించని అతిముఖ్యమైనది ఒకటుంది. అదే మనసు. అటువంటి మనసును ఆనందం, దుఃఖం, కరుణ, కోపం, ఆవేశం ఇలా ఎన్నో భావోద్వేగాలతో రంజింపచేసి, ఆలోచింపచేసి మనిషిని సంపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దేదే రచన.

అందుకు అత్యంత ముఖ్యమైన సాహిత్య ప్రక్రియగా భావించి ప్రతి ఏటా 'కథ కథ కథ కథల పోటీ'ని నిర్వహిస్తూ వస్తున్నాం.

చక్కటి సబ్జెక్టులను ఎనిమిదింటిని ఎంచి రచయిత(త్రు)లకు ఛాయిస్‌గా 'మీకిష్టమైన ఇతివృత్తం' అంటూ మరో అంశాన్ని కూడా జోడించి మొత్తం 9 అంశాలను ఒక్కొక్కదానికి ₹9,999 చొప్పున మొత్తం 9 కథలకు బహుమతులు ప్రకటించాం.

లబ్ధప్రతిష్ఠులైన రచయిత(త్రు)లతో పాటు కొత్తవారు కూడా పాల్గొని ఈ పోటీని గొప్పగా విజయవంతం చేశారు.

₹9,999 చొప్పున బహుమతి పొందిన కథల వివరాలు

1. సర్కారీ కొలువు (ఉద్యోగి) — యం.రమేష్‌కుమార్
2. అమ్మా, మా ఇంటికి రావద్దు (వ్యాపారి) — శ్రీ జ్యేష్ఠ
3. ది ఓత్ (డాక్టర్) — వల్లూరు శివప్రసాద్
4. దృష్టి (ఇంజనీర్) — సుగుణ-రాజేష్
5. పైకప్పు (ఆర్కిటెక్ట్) — సింహప్రసాద్
6. నేర్చుకుంటా (రైటర్) — శివకుమార్ ఆదెళ్ళ
7. చిగురంత ఆశ... (ఎన్ఆర్ఐ) — జొన్నలగడ్డ రమాదేవి
8. చిరంజీవి (ఇండియన్) — పుట్టగంటి గోపీకృష్ణ
9. 'ఆది'శక్తి (ఇష్టమైన ఇతివృత్తం) — రవళి

ఏ పోటీని ప్రకటించినా ఆ పోటీలో పాల్గొని సక్సెస్ చేయడం స్వాతి రచయిత(త్రు)లకే చెల్లింది. ప్రకటించిన ప్రకారం 9 కథలకు బహుమతులను అందజేశాం. సాధారణ ప్రచురణకు తీసుకున్న రచనల గురించి ఆ యా రచయిత(త్రు)లకు వ్యక్తిగతంగా తెలియజేశాం. విజేతలకు అభినందనలు– పోటీలో పాల్గొన్నవారందరికీ కృతజ్ఞతలు. -ఎడిటర్

చూడాలని అక్కున చేర్చుకుని విరహవేదన నుంచి ఉపశమనం పొందాలని ఆరాటపడడంలో ఆశ్చర్యం లేదు.

క్రమంగా తమ వీధి సమీపిస్తుండగా ఎందుకో అనీజీగా ఫీలయ్యాడు కార్తికేయ. తన సిక్స్‌సెన్స్ హెచ్చరిస్తోంది. ఏదో కీడు జరగబోతోందనిపిస్తోంది. కంగారుపడుతూ వేగంగా జీప్‌ను వీధిలోకి మలుపు తిప్పాడు.

అలా తిరిగీ తిరుగుతూండగానే ఎగువనుంచి వెంటవెంటనే గ్రనేడ్స్ పేలిన శబ్దాలు రెండు వినవచ్చాయి. అదిరిపడ్డాడు కార్తికేయ.

ఆ వెనకే 'ధన్‌ధన్' మంటూ రివాల్వర్ షూటింగ్ శబ్దం. వీధిలో జనం భీకభీకలై గగ్గోలుగా అరుచుకుంటూ జీప్‌కి ఎదురు పరుగులెత్తుకు వస్తున్నారు.

నిర్ఘాంతపోయాడు కార్తికేయ. ఏం జరుగుతోంది...? జీప్ వేగం తగ్గించకుండానే ఎగువకు దృష్టిసారించాడు.

చూస్తూవుంటే తన అనుమానమే నిజమయినట్టుంది. కాల్పులు జరుగుతోంది ఎక్కడో కాదు... తమ గేటు ముందే. సంజనాను అంతం చేయటానికి మరో ప్రయత్నం జరుగుతున్నట్టుంది. మరికాస్త ముందుకు వెళ్ళగానే పరిస్థితి అర్థమయింది.

సంజనా రక్షణకోసం నలుగురు జవాన్‌లను కాపలా ఉంచినట్టున్నారు మావయ్య. గ్రనేడ్స్ తాకిడికి తన ఇంటి పోర్టికో పాక్షికంగా కూలిపోయింది. కాంపౌండ్ గేటు ధ్వంసమైంది.

గోడ వెనుకనుంచి జవానులు కాల్పులు జరుపుతున్నారు. ఎదురుగా కొంతదూరంలో స్కార్పియో వ్యాన్ ఒకటి నిలిపి ఉంది. దానికి ఇవతలగా ఒక ఇంటిగోడ వెనక్కి వెనక్కి ఆరుగురు దుండగులు జవాన్‌లవైపు కాల్పులు జరుపుతున్నారు.

వాళ్ళు ఇంట్లో ప్రవేశింపకుండా సమర్థవంతంగా జవాన్లు నిలవరించగలిగినా ప్రత్యర్థులు హ్యాండ్ గ్రనేడ్స్ కొంత విధ్వంసం సృష్టించాయి.

లోన సంజనా, వృద్ధదంపతులు అంతా ఎలా ఉన్నారో తెలీదు.

పరిస్థితి అర్థంకాగానే ఆగ్రహంతో రెచ్చిపోయాడు కార్తికేయ. వెంటనే రివాల్వర్ అందుకుని జీప్‌ని నేరుగా గోడవైపు పోనిస్తూ దుండగులవైపు కాల్పులు ఆరంభించాడు. వాళ్ళలో ఒకడు మరో హ్యాండ్ గ్రనేడ్‌ని జవాన్లనక్కి కాల్పులు జరుపుతున్న మిలిటరీ జీప్‌మీదకు విసరబోతున్నాడు.

అది గమనిస్తూనే వాడి చేతిని షూట్ చేశాడు కార్తికేయ.

బుల్లెట్ చేతి మణికట్టువద్దకు విరిచేసింది. చేతిలోని గ్రనేడ్ ఎగిరి వీధి మధ్యలోపడిదారుణ విస్ఫోటనంచెందింది. గ్రనేడ్ శబ్దం మారుమ్రోగుతూండగా వీధి మధ్యలో అడుగు లోతు గొయ్యి ఏర్పడి మంటలు ఎగశాయి. వస్తున్న జీప్ ఎవరిదో అందులో ఎవరు ఉన్నారో దుండగులకు అర్థంకాలేదు.

జవాన్ల బుల్లెట్లు తాకకుండా అంతవరకు గోడ రక్షణగా ఉంది. కాని జీప్‌లో వస్తున్నవారికి గోడవెనక తామంతా స్పష్టంగా కన్పిస్తున్నారు.

జీప్‌వైపు కాల్పులు జరిపేలోపల కార్తికేయ రివాల్వర్ బుల్లెట్‌లు ముగ్గురిని తాకాయి. ఒకడికి భుజం గాయమైంది. ఒకడి తొడ చీరుకుపోయింది. ఒకడి చెవి తెగిపడింది. వాళ్ళని ప్రాణాలతో పట్టుకోవాలని కార్తికేయ ప్రయత్నం.

అయితే అటునుంచి జవాన్లు, ఇటునుంచి జీప్‌లోంచి ఇరువంకలా కాల్పులతో ఆగంతకులు కంగారుపడ్డారు.

పట్టుబడే ప్రమాదము వుందని గ్రహిస్తూనే ఒకరినొకరు హెచ్చరించుకుంటూ ప్రతి కాల్పులు జరుపుతూనే వెంటవెంటనే గోడదూకి తమ వ్యాన్ వైపు పరుగులెత్తారు.


అందులో డ్రైవరు రెడీగా ఉన్నాడు. ఆ ముగ్గురూ వ్యాన్‌లో జొరబడగానే శరవేగంతో దూకించాడు. వాళ్ళు పారిపోవడం గమనించి వీధిలోకి వచ్చిన జవాన్లు కాల్పులు జరుపుతూ వ్యాన్ వెంట వీధిచివరివరకు పరుగెత్తారుగాని వాళ్ళు తప్పించుకున్నారు. తన జీప్‌లో వాళ్ళకి తరుముకువెళ్ళి పట్టుకోవాలని ఉన్నా ఆ పని చేయలేదు కార్తికేయ.

ఇప్పుడు వాళ్ళు తనకి ముఖ్యంకాదు. తన సంజనా ముఖ్యం. ఆమెతోపాటు లోన వృద్ధదంపతులు ఎలా ఉన్నారో చూడాలి. వ్యాన్‌ని తన ఇంటి కూలిన గేటుముందు ఆపి వేగంగా లోనకు పరుగెత్తాడు. పోర్టికో శిథిలాలమీదుగా దూకి ముఖద్వారం చేరుకున్నాడు.

తలుపులు లోన బంధించివున్నాయి. దబదబా తలుపు తట్టాడు కార్తికేయ. "ఎ... ఎవరు?" లోపల్నుంచి పనిమనిషి జయమ్మ గొంతు వణుకుతూ వినవచ్చింది.

ఇంకా ఉంది

హెల్త్ బిట్స్



గుడ్డు గుండెకు మంచిదే

డయాబెటిక్ రోగులకు గుండె సమస్యలు తలెత్తే అవకాశం అధికం. ఆ సమస్యలను గుడ్డు తినటం ద్వారా పెరుగుతుందేమోనన్నది సందేహం.

డయాబెటిస్ వున్నవారిలో హానికర కొలెస్ట్రాల్ అధికంగా వుంటుంది. గుడ్డు కూడా కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి కాబట్టి మంచిది కాదనేవారు.

కాని ఆస్ట్రేలియాలో జరిపిన పరిశోధనలో గుడ్డు ప్రభావం అంతగా లేదని తేలింది. గుడ్డువల్ల రక్తంలో కొలెస్ట్రాల్ పెరగటం జరగలేదని తేల్చారు.

గుడ్డులో ప్రొటీన్లు, పలు సూక్ష్మపోషక పదార్థాలు వుంటాయి. గుడ్డు కొవ్వులు, పిండిపదార్థాలు తీసుకోవటాన్ని నియంత్రిస్తుంది. పైగా గుండె, కంటి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

రక్తనాళాల సమస్యలు తలెత్తనివ్వదు. గర్భిణీ స్త్రీలకు ఇది మంచిది. కాబట్టి ఏదో ఒక మూల మనసులో భయం నింపుకుని గుడ్డుకు దూరం కానక్కరలేదని రోజుకు ఒక గుడ్డు తినటం కొనసాగించవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు. ◆

స్నేహ ఆరోగ్యాలు

ఇంటికి వచ్చే స్నేహితులను పెద్దలు అంచనా వేసి 'ఫలానావాడితో తిరగొద్దు' అంటూ తమ పిల్లలను హెచ్చరించేవారు గతంలో. అదంతా అర్థంలేని విషయమని, స్నేహితులలో తేడాలేమిటని అనుకుని తిరగబడేవారు పిల్లలు.

కాని వాస్తవంలో మనం ఎవరితో తిరుగుతున్నాము, ఎవరితో స్నేహం చేస్తున్నామనే దానినిబట్టి ఆరోగ్యంలో తేడాలు వస్తాయి.ఆరోగ్యవంతులతో ఎక్కువ సమయం గడపమంటున్నది సైన్స్. అనారోగ్యంగలవారితో తిరిగితే అంటురోగాలు అంటవచ్చు.

ఆహారపు అలవాట్లు సరిగ్గా లేనివారితో తిరిగితే చెడు ఆహారపు అలవాట్లు వచ్చి ఆరోగ్యం చెడుతుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ వుండి జాగ్రత్తగా ఎంచుకుని తినే స్నేహితులు వుంటే వారివల్ల ఆరోగ్యంయొక్క ప్రాముఖ్యత అర్థమవుతుంది.

ఈత, జిమ్ వంటి అలవాట్లున్నవారు స్నేహితులైతే శారీరక ఆరోగ్యం మెరుగుపరుచుకోవటం చూసి నేర్చుకుంటారు. మానసిక అనారోగ్యంగలవారితో చేరితే వారి వ్యతిరేక భావాలను మీకు అంటిస్తారు. అందుకే చిన్నతనంనుండి మంచి స్నేహాలగురించి మన పెద్దలు అంతగా మొత్తుకునేది. ◆

మనసుకు లాభం




Courtesy : GRIHASHOBA

పుష్అప్, వెయిట్ లిఫ్టింగ్ వంటి వ్యాయామాలు కేవలం శరీరానికే కాక మనసుకుకూడా ఆ వ్యాయామాలు మేలుచేస్తాయి. వ్యాయామాలవల్ల కుంగుబాటుకు త్వరగా గురికారు.మూడ్ త్వరగా మారటం, పనులపట్ల ఆసక్తి లేకపోవటంవంటి మానసిక సమస్యలనుండి వ్యాయామం బయటకు తెస్తుంది.

ఇది ఏ వయసువారికైనా, లింగభేదానికి అతీతంగా అందించే లాభం. ముఖ్యంగా 20-40 ఏళ్ళ మధ్య వయసువారికి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఈ తరహా వ్యాయామం రక్తప్రసరణ మెరుగుపరిచి, మెదడుకు ఆక్సిజన్ సరఫరాను పెంచటంవల్ల, మంచి మూడ్‌లోకి మనసును తీసుకువెళ్ళే హార్మోన్ ఎండార్ఫిన్‌ల విడుదల జరుగుతుంది.


అందుకే డిప్రెషన్ లక్షణాలున్నవారికి మంచి గాలిని పీల్చమని, చిన్న చిన్న వ్యాయామాలు చెయ్యమని చెపుతారు వైద్యులు. ◆



మీకు తెలుసా!


హోటల్స్‌లో, ఎయిర్‌పోర్ట్స్‌లో చేతులు కడుక్కునేచోట చేతులు తుడుచుకోవాల్సిన అవసరం లేకుండా చేయి ఇలా పెడితే అలా వేడిగాలిని వెదజల్లే యంత్రాలు వచ్చాయి. వీటిని 'హ్యాండ్ డ్రయర్స్' అంటున్నారు. వాటివల్ల సూక్ష్మజీవులు వ్యాప్తి చెందటం పెరిగింది.

బాత్‌రూమ్, టాయిలెట్స్, వాష్ బేసిన్స్ ఒకచోటే వుంటాయి. అక్కడ సూక్ష్మజీవులు అధికం. ఆ సూక్ష్మజీవులను ఆ యంత్రాలు వదిలే వేడిగాలివల్ల మరింత దూరం వ్యాప్తి చెందేలా చేస్తున్నాయి. మనుషుల చేతికి అంటుకుని వుండే సూక్ష్మజీవులు ఆ వేడిగాలి దెబ్బకు గాలిలో ఎగిరి మరొకరిని చేరతాయి.రోగాలనువ్యాప్తి చెయ్యటంలో పాత్ర వహిస్తున్నాయి హ్యాండ్ డ్రయర్స్.



Courtesy : MAXIMINDIA





కదిలే బొమ్మల కబుర్లు

Review

పాత సీసాలో పాత సరుకు

"చెప్పుకోవడానికి ఇదేమీ కొత్తకథ కాదు..." ఇదీ 'పంతం' సినిమా పతాక సన్నివేశంలో ఓ డైలాగు. ఈ సినిమా హీరో పతాక సన్నివేశంలో చెబుతాడు కానీ, సినిమా ప్రారంభమైన పావుగంటకే ప్రేక్షకుడికి తెలిసిపోతుంది.

ఈ సినిమాకథ ఏమీ కొత్తదికాదని. "లోపలిదిబయటకు తీస్తాం, బయటది లోపలికి తోస్తాం" అన్నది ఇదే సినిమాలో పదేపదే వినిపించే మరో డైలాగు.

కొత్తదర్శకుడు చక్రవర్తికి లోపలనుంచి తీయడానికి ఏమీలేక, బయట కనిపించిన చాలా సినిమాల్లోంచి ఐడియాలు లేపేసి, లోపలకు తోశాడు. ఇలా పుట్టింది 'పంతం'అనే సినిమా. గోపీచంద్, మెహరీన్‌ల కాంబినేషన్‌లో ఈ వారం విడుదలైందీ సినిమా.

ఈ సినిమా చూసినవాడు, చూడనివాడు ఇద్దరూ పక్కపక్కన కూర్చుని ముచ్చటించుకుంటున్నారు అనుకోండి. చూసినవాడు ఒక లైను చెబితే, చూడనివాడు దానికి కంటిన్యూషన్ లైన్ చెప్పేయచ్చు.

ఆ వెంటనే చూసినవాడు మరో లైను చెబితే, చూడనివాడు దానికి ఇంకోలైను చెప్పి అతుకువేసేయవచ్చు. అంతలా జనాలకు నరనరానా పట్టేసిన కథతో తయారైన సినిమానే 'పంతం'.

'రాబిన్ హుడ్' కథాకాలంనుంచి 'జంటిల్ మన్' మీదుగా ఆ మధ్య వచ్చిన 'కిక్' సినిమా వరకు ఇదే లైన్. హీరో తెలివిగా బడాబాబుల డబ్బు దోచేస్తుంటాడు. దాన్ని అనాథలకోసం లేదా అన్నార్తులకోసం ఖర్చుచేసేస్తుంటాడు. అతన్ని పట్టుకోవడానికి పోలీసులు విశ్వప్రయత్నం చేస్తుంటారు. పతాక సన్నివేశంలో పట్టుకుని కోర్టులో పెడితే, సమాజం, దానికి పట్టుకున్న జాడ్యాలు, వాటికి పరిష్కార మార్గాలు వంటివి సుదీర్ఘ ఉపన్యాసంతో వివరించడంతో సినిమా ముగుస్తుంది.

'పంతం' సినిమా కూడా ఇలాంటిదే.ఎటొచ్చీ దీనికి కాస్త కొత్త అతుకులు వేద్దాం అనుకున్నారు. కానీ అవి కూడా పాత అతుకుల మాదిరిగానే కనిపించాయి తప్ప కొత్తగా తయారుకాలేదు.

దీనికి తోడు సినిమా అన్నాక హీరో, హీరో అన్నాక హీరోయిన్ తప్పనిసరి అన్నది టాలీవుడ్ రాజ్యాంగం. అందుకోసం ఒక హీరోయిన్ (మెహరీన్)ను కూడా జోడించారు. అయితే ఆ జోడింపు కేవలం ఆమె ఇలారావడం, ఓ పాటేసుకోవడం, మళ్ళీ తెర వెనక్కు వెళ్ళిపోవడం, ఇదే కార్యక్రమం.

'పంతం' సినిమాకు రెండు సమస్యలు. ఒకటి పరమ పాత కథ. రెండవది కొత్త దర్శకుడు. ఈ పరమ పాత కథను కాస్తయినా కొత్తగా, మరి కాస్తయినా జనరంజకంగా, ఇంకాస్తయినా ఉత్కంఠభరితంగా తెరకు ఎక్కించడంలో కొత్త దర్శకుడు చక్రవర్తి పూర్తిగా విఫలమయ్యాడు.

నిజానికి ఈ పాత లైనును కొత్తగా చూపించే అవకాశాలు పుష్కలంగా వున్నాయి.

ఎందుకంటే ఈ పాత లైను అత్యంత నమ్మకమైనది. అందుకే ఇప్పటి వరకు ఈ రాబిన్ హుడ్ టైపు సినిమాలు చాలా వచ్చాయి.

పెయిన్ కిల్లర్స్

సైలెంట్‌గా నలభై ఐదు సినిమాల్లో నటించేసిన సంజనాగల్రాని టెలివిజన్‌లో 'స్వర్ణఖడ్గం'లో నటించడం తన అదృష్టం అని సంబరపడిపోతున్నది.

"ఇటువంటి మంచి అవకాశం రావడం అంత సులువైన విషయం కాదు. మహాధాత్రి పాత్రకోసం గుర్రపుస్వారీ నేర్చుకున్నాను. కత్తియుద్ధాలు నేర్చుకున్నాను. యుద్ధసమయాల్లో శరీరం హూనం అయిపోయేది. పెయిన్ కిల్లర్స్ వాడాను.


ఫిజియోథెరపిస్టును పెట్టుకున్నాను. అంటే ఈ సీరియల్‌కోసం లేడీ ప్రభాస్ మాదిరి కష్టపడ్డానన్న మాట. కాని, నన్ను మహాధాత్రి పాత్రలో చూసుకుంటుంటే పడిన కష్టం అంతా ఎగిరిపోయింది" అంటూ సంబరంగా చెప్పింది. ◆

నిర్మాతనవుతా

ప్రేక్షకులగురించి బోల్డెంత ఆదరణ పొంది, తద్వారా గుర్తింపు గడిస్తూ, ఎంతో సంపాదిస్తున్న దీపికా పడుకొనె తిరిగి వారికోసం ఏదో ఒకటి అందించాలనుకుంటున్నదట.

మంచి సినిమాతీయడం అనేది నిర్మాతచేతుల్లో వుంటుంది కాబట్టి, తనను మెచ్చిన ప్రేక్షకులకు మంచిసినిమా అందివ్వడంకోసం తానూ నిర్మాతను అవుతానంటున్నది.

"ప్రేక్షకులు నన్నెంతో ఆదరించారు. మంచి చిత్రాలను అందించడంద్వారానేవాళ్ళ ప్రేమను తిరిగిఇవ్వగలను. ఇందుకోసం చిత్రనిర్మాణ సంస్థనుస్థాపించి, విభిన్నచిత్రాలు తెరపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాను" అని చెప్పింది. ◆



రాబిన్ హుడ్ టైపు చోరీలు కొత్తగా, ఆసక్తి కరంగా, ఉత్కంఠభరితంగా వుండాలి.

హీరోకు, సమర్థుడైన పోలీస్ అధికారికి మధ్య గట్టి పోటీ వుండాలి.

ఏ క్షణం హీరో దొరికిపోతాడో అని ప్రేక్షకుడు కాస్త ఉత్కంఠకు గురికావాలి. అసలు హీరో ఇలాంటి దొంగతనాల ట్రాక్ ఎందుకు పట్టాడు అన్నదానికి బలమైన భావోద్వేగ గతం వుండాలి.

ఇవన్నీ సమపాళ్ళలో కుదిరి, ఆ సన్నివేశాలు అన్నీ పండితే, అదిగో అప్పుడు పాత చింతకాయపచ్చడి అయినా జనం లొట్టలువేసుకుని రుచిచూసేస్తారు.

అయితే కొత్త దర్శకుడు చక్రవర్తికి అంతస్థామినా వున్నట్లు, ఏ ఒక్క సీన్‌కూడా వన్ పర్సంట్ కూడా చెప్పవు.

ఎందుకంటే కొత్తగా ఆలోచించడం మాత్రమే కాదు, అసలు సన్నివేశాలను ఎలా ఎగ్జిక్యూట్ చేయాలో అన్నది కూడా అతనికి అంతగా చేతకాలేదనే చెప్పాలి.

కూతురి ఆరోగ్యంకోసం వృద్ధురాలు, కోరి ఆత్మార్పణ చేసుకునే సీన్ ఒకటి వుంది. అలాంటి సీన్‌ను కూడా అలా అలా తీసేశాడు దర్శకుడు.

ఏమాత్రం ప్రేక్షకులమీద ముద్రవేసే ప్రయత్నం చేయకుండా.

ఇలా అడుగుఅడుగునా కొత్త దర్శకుడి అనుభవ రాహిత్యం, దానివల్ల పాత కథ మరింత పాతగా కనిపించడంవంటి వ్యవహారాలు తొంగిచూస్తుంటాయి.

ఏ ఒక్క సీన్‌లోకూడా ప్రేక్షకుడు కొత్తదనాన్ని ఫీలవ్వడు. ఏ ఒక్క సన్నివేశం కూడా ప్రేక్షకుడిని ఉత్కంఠకు గురిచేయదు.

సినిమా నేపథ్యసంగీతం ధమ... ధమ మోగుతుంటుంది కానీ, సీన్లో అంత సీన్ వుండదు.

హీరోయిన్ పెళ్ళి ఎంగేజ్‌మెంట్ సీన్ వరకు పరమ సిల్లీగా వుంటుంది.

కామెడీకోసం దర్శకుడు ఎంచుకున్న మ్యానరిజమ్‌లు, పాత్రలు కూడా పులిని చూసి పెట్టుకున్న వాతల మాదిరిగానే కనిపిస్తాయి.

ఇలాంటి కథలో ఏం చూసి చేయడానికి ఒప్పుకున్నాడో హీరో గోపీచంద్‌కే తెలియాలి. అతగాడు కూడా పొరపాటున కొత్తగా ట్రయ్‌చేయకుండా, తనకు అలవాటైన దారిలోనే చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

మెహరీన్ సంగతి సరేసరి, పొరపాటున సరిగ్గా నటించేస్తే ఎక్కడ ప్రమాదమో అన్నట్లు చేసుకుంటూ వెళ్ళింది. ఇక శ్రీనివాసరెడ్డి, పృథ్వీ, జయప్రకాష్‌రెడ్డి, సంపత్ వీళ్ళంతా అలవాటైన బండి బాటలో అలా అలా సాగిపోయారు.

సినిమాకు ఖర్చుచేశారని సినిమాటోగ్రఫీ చెబుతుంది. కానీ సంగీత దర్శకుడు గోపీ సుందర్ నుంచి సరైన ట్యూన్లు, పాటలు, వాటికి సాహిత్యం అన్నవి దర్శకుడు చక్రవర్తి వన్ పర్సంట్ కూడా రాబట్టుకోలేకపోయాడు.

దర్శకుడికి ఆయన పనే సరిగ్గా రానప్పుడు, మిగిలినవారినుంచి సరైన పని ఎలా తెచ్చుకోగలడు. అందుకే అన్నీ అంతంతమాత్రంగానే సమకూరాయి. ఏదో ఖాళీగా వున్నాం, కలర్‌ఫుల్ బొమ్మ, మూడు పాటలు, ఆరు ఫైట్లు, ఓసారి చూసేస్తే పోలా? అనుకునేవారికి అయితే ఓకె.

ప్లస్‌పాయింట్స్...
భారీగా కనిపించే ఖర్చు

మైనస్‌పాయింట్స్...
కథ, కథనం
ఇంకా చాలా... చాలా

పంచ్‌లైన్
పంతం కాదు అంతం ◆



మంచి నిర్ణయం

అమ్మ శ్రీదేవి అందంతోపాటు ఆమె తెలివితేటలనూ, ముందుచూపు ధోరణినికూడా జాన్వీకపూర్ పుణికి పుచ్చుకున్నట్లుంది.

కెరీర్ ఆరంభంనుంచి సినిమాల ఎంపికలో శ్రీదేవి చాలా జాగ్రత్తగా వ్యవహరించేది. అందుకే ఆమె సినిమాలు దాదాపు అన్నీ హిట్టయ్యాయి.

జాన్వీ కూడా ఇదే ధోరణిని చూపుతున్నది. అన్ని భాషల్లో రీమేక్ అవుతున్న 'అర్జున్‌రెడ్డి' హిందీ సినిమాలో నటించాల్సిందిగా జాన్వీని ముందుగా సంప్రదించారట. అయితే ఆమె సున్నితంగానే తిరస్కరించిందనేది టాక్. ఇంత సూపర్ హిట్ సినిమా రీమేక్ అవకాశాన్ని కెరీర్ తొలిదశలోనే తిరస్కరించడానికి కారణాన్ని ఆమె సన్నిహితులు వివరించారు.

కెరీర్ ప్రారంభంలోనే ఇటువంటి సినిమాలో నటిస్తే బోల్డ్ ఇమేజ్ వస్తుందని, దాన్నుంచి బయటపడడం కష్టమని ఈ నిర్ణయం తీసుకున్నదట. జాన్వీకపూర్ చిన్నవయస్సులో పెద్ద ఆలోచన గ్రేట్ కదా! ◆

Review

పాత సీన్లు... పనికిరాని ఎమోషన్లు

'ఖర్చుపెట్టి తీశామని, ఫ్లాప్ సినిమానుకూడా హిట్ చేయమంటే ఎలా'- ఈ డైలాగు 'తేజ్ ఐ లవ్ యూ' సినిమా ప్రారంభంలో వినిపిస్తుంది. 'ఇంకా ఎంతసేపు...(పరీక్ష రాస్తావ్), బయటకు రా' అని సినిమా ముగింపు టైమ్‌లో వినిపిస్తుంది. ఈ రెండు డైలాగులు వింటే, సినిమా స్క్రిప్ట్‌మీద మాటలు రాసిన డార్లింగ్ స్వామికి ఎంత నమ్మకమో అనిపిస్తుంది.

ఎందుకంటే మొదటి డైలాగు సినిమా గురించి చెబుతుంది. రెండో డైలాగు సినిమాలో కూర్చున్న ప్రేక్షకుడి పరిస్థితి గురించి చెబుతుంది.

ప్రయాసపడి బోలెడుదూరం వచ్చేశాం, విజయాలు సాధించేశాం అనుకుంటే, చరిత్రగా మిగులుతారు. అదే ముందుకు సాగుతూ కొత్త విజయాలు సాధిస్తూవుంటే, చరిత్ర సృష్టిస్తూనే వుంటారు. దర్శకుడు కరుణాకరన్ ఎప్పుడో తీసిన 'తొలి ప్రేమ' నుంచి ఆ మధ్య తీసిన 'ఎందుకంటే ప్రేమంట' వరకు బోలెడు సినిమాలు తీసిన అనుభవం వుంది.

అయితే ఆ అనుభవానికి మరింత సానపెట్టుకుని, కొత్తగా ఆలోచించి, సరికొత్తగా తీయాలి సినిమాను. అంతేకానీ అదే అనుభవాన్ని అలా పలవరిస్తూ పోకూడదు. అలాచేస్తే తాతల మూతుల నేతులు వాసన చూసినట్లు వుంటుంది తప్ప, తాజా నేతివాసన గుబాళింపులు ఘుమఘుమలు వుండవు.

ఇదంతా ఎందుకు చెప్పుకోవడం అంటే, 'తేజ్ ఐ లవ్ యూ' అనే సినిమా ఈవారం విడుదలయింది. సాయిధరమ్ తేజ్, అనుపమా పరమేశ్వరన్ హీరో హీరోయిన్లు. కరుణాకరన్ దర్శకుడు. ఈ సినిమా చూసిన తరువాత సగటు ప్రేక్షకుడికి కలిగేవి పై పేరాగ్రాఫ్‌లోని ఆలోచనలే.

ప్రేమించిన అమ్మాయి, అనుకోకుండా ప్రేమికుడిని మరిచిపోతే, ఆ ప్రేమికుడు ఏం చేశాడు అన్నది లైను. ఈ లైనుకు అసలుకన్నా కొసరుమిన్న అన్నట్లు అనేక పిట్టకథలు జోడించారు.

దాంతో ఈ కథ ఎక్కడినుంచి ఎక్కడికో వెళ్తూనే ఉంటుంది. ఎక్కడికి వెళ్తుందో అన్నది తెలుసు.

కానీ వెళ్ళేదారి మాత్రం నానా బీభత్సంగా వుంటుంది. అదే ఈ సినిమా సమస్య.

తేజ్(సాయి ధరమ్ తేజ్) ది ఉమ్మడి కుటుంబం. అమ్మ నాన్న లేకపోయినా, అయినవాళ్ళందరూ అతగాడిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు. కానీ చిన్నప్పుడే ఒకావిడను కాపాడబోయి, హత్య చేసి జైలుకు వెళ్ళివస్తాడు. ఆ తరువాత అక్కకోసం లేని నింద తలపై వేసుకుని, ఇంటికి దూరం అవుతాడు. ఆపైన ప్రేమించిన అమ్మాయి(అనుపమ), ప్రమాదం కారణంగా, ప్రేమను మరచిపోతుంది.



తీరా ఆమెకు ప్రేమను గుర్తుచేసి, ఆమె కూడా ప్రేమించే పరిస్థితివచ్చేసరికి, అసలు ఆమె ఎవరు, ఆమె ఏ పనిపై ఇండియా వచ్చిందన్నది తెలుస్తోంది. దాంతో మళ్ళీ వెనకడుగు. ఇలా సినిమానిండా సవాలక్ష వ్యవహారాలు వున్నాయి. ఇలాంటికథ చివరకు ఏమవుతుంది. సింపుల్... హీరో హీరోయిన్లు ఒకటవుతారు.

ఇలాంటి సబ్జెక్ట్‌ను కరుణాకరన్ లాంటి దర్శకుడు అన్నప్పుడు సినిమా యూత్‌ఫుల్ వ్యవహారాలు ఒక పక్క, ప్రేమికుల మధ్య భావోద్వేగాలు మరోపక్క, వీటన్నింటికీ తోడు ఫ్యామిలీ ఎమోషన్లు అన్నీ కలిసి మాంచి ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీని తెరపైకి తేవాలి.

కానీ అక్కడ అంత లేదు. సినిమా ప్రథమార్థం చకచకా సాగిపోతోంది. సినిమా ఎత్తుగడ, ఆ పైన హీరో పెద్దయిన తర్వాత ఓ అమ్మాయిని చూసి ఇష్టపడడం, ఆ అమ్మాయి ఇతగాడిని, ఈ కుర్రాడు ఆ అమ్మాయిని టీజ్ చేసుకుంటూ కాలక్షేపంచేయడం, ఇలా అమ్మాయికి ప్రమాదం జరిగేవరకు కాలక్షేపం బటానీ మాదిరిగా సాగిపోతుంది.

ఎలా ఆడుతున్నాయి?

- 'ఈ నగరానికి ఏమయింది' చాలా తక్కువ బడ్జెట్‌లో తీసిన సినిమా. అందువల్ల తక్కువ కలెక్షన్లు అయినా సేఫ్ అయిపోయినట్లే.
- 'సమ్మోహనం' సినిమా అమ్మకాల మేరకు డబ్బులు వచ్చాయి. కానీ నిర్మాతకు మాత్రం అంతంతమాత్రమే.
- 'జంబలకిడి పంబ' సినిమా కొన్నవాళ్ళు, తీసిన వాళ్ళు కూడా నష్టపోయారు. 'శంభోశంకర' చిన్న సినిమా, చిన్న రేంజ్ అమ్మకాలు. అందువల్ల ఏదో అలా అలా గట్టెక్కింది. ◆

ఇదంతా కూడా ఎక్కడా ప్రేక్షకుడిని టచ్ చేసేలా ఏమీవుండదు. ప్రేక్షకుడే అలాఅలా చూసుకుంటూఉండడమే. సరే సినిమా ఓ మలుపు తీసుకున్నాక, అసలువ్యవహారం స్టార్ట్ అవుతుంది. అక్కడి నుంచి దర్శకుడు తనకు ఏదితోస్తే, అది తీసుకుంటూవెళ్ళినట్లు అనిపిస్తుంది.

ప్రేమను మరచిపోయిన హీరోయిన్‌కు ప్రేమను గుర్తుచేయడం కోసం హీరో ఫ్రెండ్స్ చెప్పే అబద్దాలు, వాటిని తెరపైన సజీవంగా చూపించడం, మధ్యలో పాటలు, ఇలా ఏవేవో వస్తుంటాయి. పోతుంటాయి. ఏది రియల్, ఏదికాదు, అన్నవాటితోసంబంధం లేకుండా తెరమీద వస్తున్నవాటిని చూస్తూపోవడమే ప్రేక్షకుడి వంతు అవుతుంది.

సినిమాను రెండుగంటలకుపైగా ఖచ్చితంగా తీయకపోతే, పాపం అన్నట్లు, ప్రేక్షకుడి టికెట్ డబ్బులకు లోపం అన్నట్లు, ఎక్కడినుంచి ఎక్కడికో కథనుతీసుకుంటూపోయాడు దర్శకుడు.

అవి చాలదన్నట్లు, కొంచెం దాచిపెట్టి, క్లైమాక్స్‌లో, 'అసలు అప్పుడు ఏమయిందంటే' అంటూ చూపించడం. ఇలాంటి సినిమా చూసి, 'ఆహా... ఏమి సినిమా' అని అనుకోవడం. ఇలాంటిసినిమాలోలెక్కకు మించినంతమంది నటులు వున్నారు. హీరో కుటుంబంలో కొందరు, హీరోఫ్రెండ్స్‌గా మరికొందరు, హీరో బావనైపు ఇంకొందరు, ఇలా రకరకాలుగా.

కానీ ఎవ్వరికీ ఏమాత్రం చాన్స్‌లేదు నటించడానికి, హీరోగా సాయిధరమ్ తేజ్, హీరోయిన్‌గా అనుపమాపరమేశ్వరన్, నవ్వించే ప్రయత్నంలో కొందరు కమెడియన్స్, కన్నీళ్ళు పెట్టించేస్తాం జాగ్రత్త అనేందుకు హీరో కుటుంబసభ్యులుగా కొందరికి ఛాన్స్ దొరికింది.

సినిమా మొత్తం ఒక్కచోటకూడా ఎవరి నటన సహజంగా అనిపించదు. సన్నివేశాల్లో ఆత్మ అనేదే వుండదు. అంతా ఫోర్స్‌డ్‌గా వుంటుంది. దాంతో ప్రేక్షకుడికి ఇసుమంత ఫీల్ రమ్మన్నా రాదు.

దీనికి తోడు డార్లింగ్ స్వామి అందించిన డైలాగులు కూడా ఓల్డ్ టచ్‌తోనే వుంటాయి. ఇక గోపీసుందర్ రీరికార్డింగ్ మాత్రం... ఢామ్...ఢామ్ అని 'బాదేస్తూ' వినిపిస్తుంది. పాటలు వినాలంటే 'బాదేస్తూ' వుంటుంది. సినిమాటోగ్రఫీ మాత్రం నిర్మాత పెట్టిన కోట్ల ఖర్చును చూపించింది.

మరి అలాంటప్పుడు సినిమా ఏం బాగుంటుంది. 'తేజ్ ఐ లవ్ యూ' అని ప్రేక్షకులు అనాలని అనుకున్నా కూడా అనలేరు. సినిమా అలాంటిది.

ప్లస్‌పాయింట్స్...
కలర్‌ఫుల్ చిత్రీకరణ, స్టార్ కాస్ట్

మైనస్‌పాయింట్స్...
ఏజ్ ఓల్డ్ స్క్రిప్ట్, డైరెక్షన్

పంచ్‌లైన్
తేజ్... ఐ హేట్ యూ

ఆసుపత్రిలో చేర్పించిన కొడుకు రాజ్, ఇప్పుడే ఎ.టి.ఎమ్.లో డబ్బులు తీసుకునివస్తాను, బిల్లు కడతాను అని తల్లికి, ఆసుపత్రివారికి చెప్పి వెళ్ళిపోయాడు. ఇక ఆ తర్వాత తిరిగి ఆసుపత్రి ముఖం చూడలేదు. తన కొడుకు ఎప్పటికైనా వస్తాడని ఎదురుచూపులు చూస్తుండేది.

చివరి రోజుల్లో...



గీతాకపూర్ (1951-2018)

సినీరంగంలోకి అడుగుపెట్టేవారంతా ఆ తారా లోకంలో విహరించి చిరస్థాయిగా తారగా ఒక ప్రత్యేక వెలుగు వెలుగుదామనే. కాని తారలుగా నిలిచేవారు బహు తక్కువ.

ఆర్థికంగా చితికిపోయి, మానసికంగా కుంగిపోయి, ఆయినవారెవరూ కనిపించక ఒంటరితనంతో పిచ్చెక్కి, అనామకురాలుగా జీవితం అంతంచేసుకున్న సినీ కళాకారుల్లో తాజా ఉదాహరణ గీతాకపూర్.

రెండునెలలక్రితం గీతాకపూర్ మరణించినపుడు ఆమె గురించిన వార్త రాసేందుకు పత్రికలవారి దగ్గర తగిన సమాచారం కూడా లేదు. ఆమె ఎక్కడ పుట్టింది, ఎక్కడ పెరిగింది, సినీరంగంలోకి ఎలా వచ్చిందనే విషయాలు కూడా సక్రమంగా తెలియని పరిస్థితి. అందరికీ తెలిసింది ఆమె నటించిన వంద సినిమాలలో 'పాకీజా' సినిమా ఒక్కదానిగురించే.

1972లో వచ్చిన 'పాకీజా' సినిమా ఒక గొప్ప సినిమాగా నిలిచిపోయింది. కమల్ అమ్రోహి దర్శకత్వంలో ఆయన నుండి దూరంగా జరిగిన భార్య మీనాకుమారి తిరిగి నటించటం, ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నా ఆ సినిమాని ముగించటానికి ముందుకు రావటం అందరికీ తెలిసిందే.

ఆ సినిమాలో మీనాకుమారి పక్కన ఒక చిన్న పాత్రలో కొంచెం ఎక్కువసేపు నటించి, గుర్తింపు తెచ్చుకున్న నటి గీతాకపూర్. అందులో రాజ్‌కపూర్ సరసన నటించింది. వయసులో ఉండగా అంద ముంది. కాని అవకాశాలు రాలేదు.

గంటలతరబడి హీరోయిన్లకోసం ఎదురుచూసే ఎక్స్‌ట్రాలలో ఒకరైంది. హీరోయిన్ రాగానే కెమెరాతో సహ అన్నీ వారివైపు తిరిగితే, ఫ్రేమ్‌లో ఒకమూల నిలబడాల్సిన తన దుస్థితి చూసి ఎన్నో రాత్రులు గీతాకపూర్ నిద్రపోలేక, ఏడ్చుకుంటూ గడిపింది.

ఇక ఇంతకన్నా సినీరంగంలో సాధించేది ఏదీ లేదు అనుకున్నప్పుడు మిగిలిన సినీతారలలాగానే వివాహం గురించి ఆలోచించింది.

సంసార జీవితంలో ఆనందం ఎంతో కాలం నిలవలేదు. ఒక కొడుకు, ఒక కూతురు, ఆర్థిక సమస్యలు మిగిలాయి. పిల్లలను చూసుకుంటూ వారిని పెంచి పెద్ద చెయ్యటంకోసం నానాతంటాలు పడింది. స్టూడియోలను అంటిపెట్టుకుని తిరిగింది.

రాను రాను ఆ చిన్న చిన్న పాత్రల అవకాశాలు తగ్గిపోయాయి. సినీతారలకు శరీరానికి తగిన పోషణ ఉంటేనే గ్లామర్. ముఖంలో కొంచెం తేడా వచ్చినా ఇక సినీరంగం వారిని ఆదరించదు. పైగా ఛీ కొడుతుంది. అలాంటి పరిస్థితిలో చేతికి అందివచ్చిన పిల్లలు ఆదుకుంటారని భావించింది గీతాకపూర్.

కొడుకును సినీరంగంలో కొరియోగ్రాఫర్ దగ్గర సహాయకుడిగా చేర్పించింది. కొడుకు కొద్ది కొద్దిగా సినీరంగంలో ఎదిగాడు. కాని అతనికి ఆదాయం తక్కువే. అతని నిరాశానిస్పృహలన్నీ తల్లిమీదికి నెట్టేవాడు. తల్లిని కొట్టేవాడు. ఆహారం పెట్టేవాడు కాదు. కూతురుకూడా ఆదరించేది కాదు.

సరైన తిండిలేక బక్కచిక్కిపోయింది శరీరం. అనారోగ్యాలు సోకాయి. వాటికి చికిత్స చేయించటం భారమనిపించిందో లేక నిజంగానే వారికి భారమైందో తెలియదుకాని 2016లో గీతాకపూర్‌ని బొంబాయిలోని ఒక ఆసుపత్రిలో చేర్పించాడు.

అప్పటికే కూతురు చదువు ముగించి ఒక విమానయాన సంస్థలో ఎయిర్‌హోస్టెస్‌గా కుదురుకుని తన జీవితం తాను చూసుకుంది. ఆసుపత్రిలో చేర్పిన కొడుకు రాజ్, 'ఇప్పుడే ఎ.టి.ఎమ్.లో డబ్బులు తీసుకునివస్తాను, బిల్లు కడతాను' అని తల్లికి, ఆసుపత్రి వారికి చెప్పి వెళ్ళిపోయాడు. ఇక ఆ తర్వాత తిరిగి ఆసుపత్రి ముఖం చూడలేదు. తన కొడుకు ఎప్పటికైనా వస్తాడని ఎదురుచూపులు చూస్తుండేది.

ఆసుపత్రి సిబ్బంది చెప్పినా నిద్రపోయేది కాదు. కొడుకు వస్తే ముందుగా అతడిని చూడాలన్నది ఆమె కోరిక. రోజులు వారాలయ్యాయి. నెలలుగా మారాయి. కాని గీతాకపూర్ కొడుకు రాలేదు.

ఆమెకు జ్ఞాపకశక్తి మందగించింది. ఆసుపత్రి బిల్లు వసులుకుంటాంగాని, ఆమెను ఆసుపత్రిలో ఉంచుకోలేమన్నారు. సరిగ్గా ఆ సమయంలో సినీ నిర్మాత అశోక్ పండిట్‌కి గీతాకపూర్ విషయం తెలిసింది. అతను, మరొక స్నేహితుడు కలిసి ఆమెను ఆసుపత్రి నుండి బయటకు తీసుకువచ్చి 'జీవన్ ఆశ' అనే వృద్ధాశ్రమంలో చేర్చారు.

అక్కడ అవసరమైన ఏర్పాట్లుచేశారు. డబ్బు ఇచ్చారు. ఈలోగా ఆమెకు జ్ఞాపకశక్తి అలా రావటం, ఇలా పోవటం మొదలైంది.

జ్ఞాపకశక్తి వచ్చినపుడు కొడుకుగురించే అడిగేది. కూతురు గురించి అడిగేది కాదు. ఆమె నటించిన సినిమాలలో ఒక్కదాని పేరూ గుర్తులేదు. అసలు తాను సినీనటినన్న విషయమే జ్ఞాపకం లేదు.

అశోక్ పండిట్ ఒక్కడే అప్పుడప్పుడూ వెళ్ళి వస్తుండేవాడు. కాని అతడిని ఆమె ఎన్నడూ గుర్తించింది లేదు. కాని ఎవరో తెలిసినవాడని మాటలు మాట్లాడేది. అందులో కూడా కొడుకు గురించిన మాటలే. కొడుకు వస్తాడు. ఇంటికి తీసుకువెళతాడు అన్నదే ఆమె మాట. తనకు ఒక కూతురు ఉందన్న విషయం ఆమెకు గుర్తులేదు.

సంవత్సరంపాటు అలా వృద్ధాశ్రమంలో ఉండి, మరల ఆరోగ్యం చెడి కూపర్ ఆసుపత్రికి తరలించబడింది గీతాకపూర్. అక్కడే కొడుకుకోసం అలా ఎదురుచూస్తూ చూస్తూ కన్నుమూసింది.

గీతాకపూర్ మరణవార్తను పత్రికల్లో వేయించినా కొడుకు రాజ్ రాలేదు. మూడు రోజులు, కూతురు కోసం ఆమె శవం దాచివుంచారు.

అప్పుడు ఒక సాయంత్రం వేళ వచ్చిన కూతురు తన ఆధార్ కార్డును సాక్ష్యంగా చూపించి, గీతాకపూర్‌కి గుట్టుచప్పుడుకాకుండా రాత్రివేళ అంత్యక్రియలు జరిపించి వెళ్ళిపోయింది.

తారలా వెలగాలనుకున్న గీతాకపూర్ ఉల్కలా జారిపడిపోయింది. ఆమె ఎదురుచూసిన కొడుకు మరణం తర్వాత కూడా రాలేదు.